శనివారం 13-5-2023



'ప్రజల జీవన ప్రమాణాలు ఇంకా మెరుగు పడాలి. అందుకు అధికారులు నిబద్ధత, పారదర్శకత, కార్యదీక్షతో పనిచేయాలి.'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 20 వెల: ₹ 5.50

సంపుటి: 16
సంచిక: 51

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

జోయాలుక్కాస్
వరల్డ్స్ ఫేవరేట్ జ్యువెలర్



సాక్షి ఫ్యామిలీ
హైదరాబాద్
శనివారం II 13-5-2023

రేపు మదర్స్ డే

ప్రపంచ విజేత అయినా... 'ఆమె' బందీ అయ్యేది మాతృత్వానికి మాత్రమే.
అది అందమైన బంధం... అనురాగాల సుమగంధం.
ఉద్యోగంలో ఎదిగిన స్థానమా... అమ్మతనమా?
ఈ తరం మహిళ ముందున్న సవాల్ ఇది.
మదర్స్ డే సందర్భంగా నవతరం తల్లుల మనోగతం ఇలా ఉంది.

నేను 'అమ్మ'ని...

ఇది 21వ శతాబ్దం. 'మా అమ్మ అబల కాదు సబల' అనే నినాదం ఈ తరానిది. మార్పు ఒక తరం నుంచి మరో తరానికి మధ్య బేరీజువేసే రోజులు కావివి. పదేళ్లకో రకంగా ఆలోచనలు మారిపోతున్న వేగమైన కాలం. మహిళ ఆలోచన కూడా విస్తృతం అయింది. ఆమె గెలుస్తున్న ప్రపంచం పెద్దదైంది. ఆమెను విజేతగా నిలుపుతున్న అవకాశాలు పెరిగాయి. వాటిని అందిపుచ్చుకోవడంలో మహిళ ముందడుగు వేసింది కూడా. ఈ నేపథ్యంలో గడచిన దశాబ్ద కాలంగా మహిళకు మాతృత్వం పెద్ద ప్రశ్నార్థకంగా మారుతోంది. కెరీర్‌లో ఎదిగిన మెట్లన్నీ ఒక్కసారిగా ఇసుకమేడలా కూలిపోతున్న భావనకు లోనవుతోంది. ఒక మహిళ తనతోపాటు ఉద్యోగంలో చేరిన మేల్ కొలీగ్‌తో పోలిస్తే కొంత వెనుకబడడానికి కారణం మాతృత్వం కోసం తీసుకున్న విరామమే అయి ఉంటోంది. దాంతో నవతరం మహిళ కెరీర్ కోసం మాతృత్వాన్ని వాయిదా వేసుకుంటోంది. ఈ విషయాన్ని అంతర్జాతీయస్థాయిలో 'ద నాట్ మామ్, టీటీ కమ్యూనిటీ, ద బంప్' చేసిన అధ్యయనాల్లో ఈ విషయం నిర్ధారణ అయింది. ఉద్యోగం చేసే సంస్థలు, కుటుంబం మహిళకు మద్దతుగా నిలిస్తే ఆమె మాతృత్వాన్ని వాయిదా వేసుకోదు... అనే అభిప్రాయం వ్యక్తం అయింది. మనదేశంలో కుటుంబ వ్యవస్థ పటిష్ఠంగా ఉండడంతో మన నవతరం మహిళ సరైన వయసులో మాతృత్వాన్ని స్వాగతిస్తోంది. కొత్తగా తల్లులైన ఈ యువతులు వెలిబుచ్చిన అభిప్రాయాలే ఇందుకు నిదర్శనం.



అమ్మగా నన్ను ఎంచుకుంది!

మాతృత్వం అత్యంత విలువైనది... అని ఎన్నోసార్లు విన్నాను. ఆ మాటకు అర్థం పాప పుట్టాక తెలిసింది. ఎంతో విలువైన బహుమతిని అందుకున్న అనుభూతి కలిగింది. ఇంజనీరింగ్ పూర్తయిన వెంటనే పెళ్లి, ఆ తర్వాత రెండున్నరేళ్లకు తల్లినయ్యాను. ఈ రోజుల్లో పాతికేళ్ల లోపు తల్లికావడం అంటే ఎర్లీ అంటారేమో, కానీ నాకు సంతోషంగా ఉంది. సిజేరియన్ కావడం, డెలివరీ తర్వాత ఎక్కువ సేపు మత్తుగా ఉండడంతో పాపను ఓ సారి చూపించారు కానీ చేతికిచ్చింది పన్నెండు గంటల తర్వాత. ఆ క్షణాలను ఎలా వివరించాలో మాటలు తెలియడం లేదు. కానీ నన్ను 'అమ్మ'గా ఎంచుకుని, తన మనసు నిండా ఉన్న ప్రేమను నాకు పంచుతోంది నా పాప. నన్ను గుర్తు పట్టడం, నేను ఎటు వెళ్తుంటే కళ్లు తిప్పి అటు వైపే చూస్తూ ఉండడం, నేను కనిపించకపోతే కళ్లను అటూ ఇటూ తిప్పుతూ నన్ను వెతకడం, నేను కనిపించగానే సంతోషంగా ముఖాన్ని విప్పార్చి నవ్వడం... ఇలా ఎన్ని సంతోషాలో చెప్పలేను.

జీవితంలో ఒకటి- రెండుసార్లు మాత్రమే లభించే ఈ అదృష్టాన్ని ఏ మహిళా వదులుకోకూడదు. పాపకు పేరు పెట్టుకోవడం దగ్గర్నుంచి అన్నీ నా ఎంపికే.

– కూతురు హనికతో కీర్తి

మహాలక్ష్మికి స్వాగతం పలికారు!



కెరీర్‌పరంగా ఎన్నో మైలురాళ్లను చేరుకున్నాను. చదువు, ఉద్యోగం, ప్రమోషన్ ప్రతిదీ సంతోషాన్నిచ్చిన విషయాలే. కానీ తల్లి కావడంలో ఉన్న సంతోషంతో పోలిస్తే అవన్నీ చాలా చిన్నవని నేను తల్లిని అయిన తర్వాత తెలిసింది. నిజానికి తల్లి కావడానికి తొలి దశ నుంచి ప్రతి మూమెంట్‌నీ ఆస్వాదించాను. పీరియడ్ మిస్ కాగానే ప్రెగ్నెన్సీ కిట్‌లో టెస్ట్ చేసుకున్నప్పుడు బ్లూ నుంచి పింక్ కలర్‌కి మారుతున్న క్షణం నా మాతృత్వంలో తొలి ఉద్వేగ క్షణం. అప్పటి నుంచి పాపాయిని చూడడం, పాలివ్వడం, చేతుల్లోకి తీసుకోవడం... ఒక్కొక్కటీ ఒక్కో మధురానుభూతి. నేను బెడ్ మీద ఉండగానే సిస్టర్ పాపాయిని నా దగ్గరకు తెచ్చి పాలు పట్టించింది. లేచి కూర్చుని పాపను చేతుల్లోకి తీసుకోవాలని ఎంతగా అనిపించిందో. రెండు గంటల తర్వాత చేతికిచ్చారు.

ఉద్యోగంలో నైట్ షిఫ్ట్ డ్యూటీ కారణంగా నిద్ర మేల్కోవడంలో జీతం ఒక్కటే మన లక్ష్యం. పాప కోసం ఇంట్లో అందరం ఒకరి తర్వాత ఒకరు నిద్ర మేల్కొనేవాళ్లం. మొదటి నెల కొంచెం కష్టమైంది, కానీ తరవాత అలవాటయిపోయింది. మా అత్తగారికి ఇద్దరూ అబ్బాయిలు కావడంతో మా పాపాయి పుట్టగానే ఇంటికి మహాలక్ష్మి వచ్చిందని ఆనందంలో మునిగిపోయారంతా. బిడ్డ ఆరోగ్యంగా పుట్టాలంటే ముప్పైలోపే తల్లి కావడం మంచిదనే డాక్టర్ల సూచన మేరకు 27 ఏళ్లకు తల్లినయ్యాను.

పాపాయి నా గొంతు విని రెస్పాండ్ కావడం, గుర్తు పట్టి నవ్వడం, బోర్లాపడడం, పాకడానికి ప్రయత్నిస్తూ ముందుకు వెళ్లలేక ఏడుస్తూ దిగులుగా ముఖం పెట్టి నా కోసం వెతకడం... ప్రతి సంతోషాన్ని ఆస్వాదిస్తున్నాను. కెరీర్‌లో గ్యాప్ వచ్చిన మాట నిజమే. కానీ రెండేళ్లపాటు పాపతోనే ఉండాలనుకుంటున్నాను. ఆ తర్వాత పాపాయిని అత్తయ్యగారి చేతిలో పెట్టి మళ్లీ ఉద్యోగంలో చేరతాను.

– కూతురు ఈశానితో వైష్ణవి

జీవితకాలపు సంతోషం



నేను తల్లి కావాలనే నిర్ణయానికి రావడానికి ముందు మదర్‌హుడ్ గురించి ఎంతో చదివాను. తల్లి కావడానికి ముందు మానసికంగా సిద్ధం కావాలి. బేబీ కోసం ఎదురు చూపులోనే ఆనందం ఉంటుంది. మరే ఎదురు చూపులోనూ ఆనందం ఉండదు, ఆందోళన మాత్రమే ఉంటుంది. బిడ్డ కోసం ఎదురు చూపు ఇంట్లో అందరినీ దగ్గర చేస్తుంది. కుటుంబం అంటే ఏమిటో తెలుస్తుంది.

మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే అనే మాట ఎన్నింటికి వర్తిస్తుందో నాకు తెలియదు, కానీ మాతృత్వానికి మాత్రం వర్తించదు. సాఫ్ట్‌వేర్ ఎంప్లాయ్‌గా ఎన్నో ఒత్తిడుల మధ్య పని చేశాను. జీవితం ఆర్థికంగా సౌకర్యవంతంగా ఉండడం కోసమే ఆ కష్టాన్ని భరిస్తాం. బిడ్డ కోసం పడే కష్టం ఇంకా తీవ్రంగా ఉంటుంది. కానీ బిడ్డను చూసుకున్న తర్వాత కలిగే ఆనందం కష్టాన్ని మరిపిస్తుంది. ఉద్యోగంలో బెస్ట్ ఎంప్లాయ్‌గా ప్రశంసలందుకున్నాను. అప్పట్లో అదే పెద్ద సంతోషం అనుకున్నాను. కానీ తల్లిని కావడంలో జీవితకాలపు సంతోషాన్ని ఒక్కసారే పొందినట్లయింది. ప్రసవం కోసం పద్దెనిమిది గంటల పాటు నొప్పులు పడ్డాను. చివరి రోజు వరకు రోజూ గంటల కొద్దీ వాకింగ్, ఎక్సర్‌సైజ్, యోగ చేశాను. అంత కష్టం ఎందుకు అంటూ, భవిష్యత్తులో ఇతర కారణాలేవో చూపిస్తూ కొంతమంది నార్మల్ డెలివరీని అవాయిడ్ చేస్తుంటారు. కానీ నార్మల్ డెలివరీ కావాలనే కోరుకున్నాను. కానీ నాకు ఇతర కారణాల వల్ల సిజేరియన్ తప్పలేదు.

– కొడుకు త్రివిక్రమ్‌తో మృణాళిని శ్రీవాత్సవ్

సమన్వయం చేసుకోవాలి!



నేను బీఎస్సీ న్యూట్రిషన్ చేశాను. గత ఏడాది పెళ్లయింది. నాకిప్పుడు నెలల బాబు. గృహిణిని, కాబట్టి కెరీర్‌లో విరామం తీసుకోవడం అనే ప్రశ్నే తలెత్తలేదు. కానీ ఉద్యోగం చేసే వాళ్లు కూడా రెండింటినీ సమన్వయం చేసుకుంటూ సరైన వయసులో మాతృత్వాన్ని స్వాగతించాలి.

– కొడుకు మహమ్మద్ హమ్‌దాన్ ఖాన్‌తో సానియా

బిడ్డ కోసం ఉద్యోగం మానేశాను



నేను బీకామ్ చేసి కొంత కాలం ఉద్యోగం చేశాను. బిడ్డ పుట్టిన తర్వాత తనకు 'అమ్మ'గా నా అవసరం ఉందనిపించి ఉద్యోగం మానేశాను. పిల్లల కంటే మరేదీ ముఖ్యం కాదు, మాతృత్వాన్ని ఆస్వాదిస్తున్నాను. మా వారు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఒక జీతమే అయినా ఇబ్బందేమీ లేదు, పిల్లలు పెద్దయిన తర్వాత మళ్లీ ఉద్యోగంలో చేరడం అనే ఆప్షన్ మన చేతిలోనే ఉంటుంది కాబట్టి ఏదో కోల్పోయాననే బెంగ లేదు. నేను కేరళలో పుట్టి పెరిగాను, డిగ్రీ హైదరాబాద్ లో చదివాను. తెలుగబ్బాయినే పెళ్లి చేసుకున్నాను. జీవితంలో ప్రతి దశనూ ఎంజాయ్ చేస్తున్నాను. బాబుకి మా తాత కృష్ణ గుర్తుగా కృషిత్ అని పెట్టుకున్నాను. నేను తాత దగ్గరే పెరిగాను. ఇప్పుడు తాత నా చేతిలో పెరుగుతున్నాడని మురిసిపోతున్నాను.

– కొడుకు కృషిత్‌తో లావణ్య

కాలం వెనక్కి రాదు!



జీవితంలో ప్రతిదీ ముఖ్యమే. ఒకదాని కోసం మరొకటి వదులుకోకూడదు. కాలం మళ్లీ తిరిగి వచ్చేది కాదు. నేను బీటెక్ చేసి కొంతకాలం ఉద్యోగం చేశాను. సివిల్స్ ప్రిపరేషన్ కోసం ఉద్యోగం నుంచి విరామం తీసుకున్నాను. తొలి ప్రయత్నంలో సాధించలేకపోయాను. ఏ వయసులో జరగాల్సినది ఆ వయసులో జరగాలని పెళ్లి వయసు దాటకూడదని అమ్మానాన్నలు పట్టుపట్టడంతో కెరీర్‌లో గ్యాప్ వచ్చింది. పెళ్లి తర్వాత మాతృత్వాన్ని వాయిదా వేయడానికి ఏ ప్రయత్నమూ చేయలేదు. మా ఫ్యామిలీ డాక్టర్ మాతృత్వం గురించి అందరికీ కౌన్సెలింగ్ ఇస్తుంటారు. కనీసం ముప్పై లోపు డెలివరీ ప్లాన్ చేసుకోకపోతే ఎలాగ? అని కోప్పడుతుంటారు కూడా.

రీ ఇగ్రెట్ అనేది కూడా ఆలోచించుకుని ప్రెగ్నెన్సీ ప్లాన్ చేసుకోవడం మంచిదే. ఏదైనా సరే ఆలోచన క్లియర్‌గా ఉండాలి. ఆ తరవాత రిగ్రెట్స్ ఉండకూడదు. నా మటుకు నేను బిజినెస్ ప్లాన్ చేసుకోవాలనుకుంటున్నాను. మాతృత్వం కోసం తీసుకున్న ఈ గ్యాప్‌లో బాబుతో చక్కగా ఎంజాయ్ చేస్తున్నాను.

– కొడుకు దర్శిత్‌తో ప్రజ్వల

– వాకా మంజులారెడ్డి

ఆలోచింప చేసే అమ్మ కథ

'అమ్మను మసిగుడ్డలా చూస్తున్నామా?'
అని ప్రశ్నిస్తుందో తెలుగు కథ.
'ఇంట్లో నుంచి బయటకు పో అని
అమ్మను నాన్న ఎందుకు అంటుంటాడు'
అని నిలదీస్తుంది మరో కథ.
'అమ్మ ఒంటి నిండా మందులు చేరడానికి
కారణం ఎవరు?' అని వేదన చెందుతుంది ఇంకో కథ.
'అమ్మకు కంటి నిండా నిద్రన్నా ఉంటుందా?'
అని కన్నీరు కారుస్తుంది కథ.
'మదర్స్ డే' రోజున అమ్మను తలచుకోవడం,
గౌరవించడం అందరూ చేసేదే.
కాని ఆమె గురించి ఆలోచించాలి. సరిగా ఆలోచించాలి.
ఆమె శ్రమను, గౌరవాన్ని, స్థానాన్ని సమస్థాయిలో
ఉంచడం గురించి తెలుగులో వచ్చిన
కొన్ని గొప్ప కథల ప్రస్తావన...

ఆమె పేరు ఏమిటో ఆమెకు గుర్తు లేదు. భర్త 'అది' అంటాడు. ఇంటికి రాగానే 'అదెక్కడా?' అని కొడుకును అడుగుతాడు. కొడుక్కు కూడా 'అది' అనడం అలవాటే. 'పిల్లల బాధ నీకెందుకు? అది చూసుకుంటుంది కదా' అని అంటుంటాడు. ఈ 'అది' ఆ ఇంట్లో ఏనాడూ కూచోవడానికి వీల్లేదు. నిలబడి చేస్తూ ఉండాల్సిందే. భర్త రిటైరైనా పార్ట్‌టైమ్ జాబ్ చేస్తూ సంపాదిస్తూ ఉంటాడు కాబట్టి అతను ఇంట్లో హాయిగా కూచోగలడు. కొడుకు, కోడలు ఉద్యోగాలు చేస్తారు. డబ్బు ఉంది. వాళ్లు కూచుంటారు. ఈ 'అది'కే ఏ సంపాదనా లేదు. 'నేను తల్లిని కదా' అనుకుంటుంది. అయితే? 'నేను అత్తగారిని, నానమ్మని కదా' అనుకుంటుంది. అయితే? ఇంట్లో ఎవరికీ ఏ విలువా లేదు. 'అది.. ఇది' అనడమే. ఒకరోజు ఆమె గేటు దగ్గర నిలబడి ఉంటే ఇద్దరు పనమ్మాయిలు మాట్లాడుకుంటూ వెళుతుంటారు. ఒకమ్మాయి అంటుంటుంది- 'ఆ ఇంట్లో పని మానేశాను. ఆదివారం కూడా చేయిస్తున్నారు' అని. విన్న ఆమె దిగ్భ్రమ చెందుతుంది. ఇన్నేళ్లుగా ఇంత చాకిరీ చేస్తున్నా ప్రతిఫలం లేకపోగా చులకనగా చూడటమా? ఉన్నది ఉన్నట్టుగా ఆ పని మనుషుల వెంట నడుస్తుంది. 'మనలాంటి వాళ్ల కోసం ఒక మేడమ్ మంచి హోమ్ నడుపుతున్నారు. అక్కడ చేర్పిస్తాం. పద' అని వాళ్లు తీసుకెళ్లి చేర్పిస్తారు. ఆ మేడమ్ ఆమెను పేరు అడుగుతుంది. ఏనాడో మర్చిపోయిన పేరును గుర్తు చేసుకోవడం వల్ల ఆ తల్లి కొత్త అస్తిత్వం, ఆత్మగౌరవం పొందుతుంది. కె.రామలక్ష్మి రాసిన 'అదెక్కడ' కథ ఇది. ఇలా ఇంట్లో అమ్మను చూసుకుంటున్నవారు ఉంటే ఈ కథ చెప్పే నీతి ఏమిటో గ్రహించాలి.



ఒక ఇంట్లో ఒక తల్లి మరణిస్తుంది. దుప్పటి తీసి చూసిన భర్త అదిరిపోతాడు. ఎందుకంటే ఆమె శరీరం మొత్తం సుద్దముక్కలా తెల్లగా అయిపోయి ఉంటుంది. ఇలా ఎందుకు జరిగింది? ఇదేం వింత జబ్బు? ఆ కాలనీలో ఉన్న ఒక చురుకైన అమ్మాయి ఆ తల్లి ఒంటి నుంచి చిన్న ముక్క తీసి ల్యాబ్‌కు పరిగెత్తి పరీక్ష చేయిస్తే ఆ ముక్క 'ఆస్ప్రిన్' టాబ్లెట్ అని తేలుతుంది. అంటే ఆమె శరీరం మొత్తం మందు బిళ్లలతో నిండిపోయిందా? అందుకే సుద్దముక్కలా మారిందా? నిజానికి ఆ చనిపోయినామెకు 'సూపర్ మామ్' అని పేరు. పిల్లల్ని బాగా పెంచేది. భర్తను బాగా చూసుకునేది. ఇల్లు బాగా పెట్టుకునేది. పైగా ఉద్యోగం చేస్తూ ఇవన్నీ చేసేది. పిల్లల్ని చదివించి, ప్రయోజకుల్ని చేసి, అమెరికా సంబంధాలు చూసి సెటిల్ చేసి... ఇన్ని చేసి అందరి ప్రశంసలు పొందిన ఆమె కొన్ని విషయాలు దాచింది. ఏమిటవి? ఆఫీసు పని వొత్తిడితో రోజూ ఒక తలనొప్పి మాత్ర వేసుకునేది. ఇంటి పనులకు ఆటంకం రాకుండా ఒళ్లు ఏమాత్రం వెచ్చబడినా ఒక మాత్ర వేసుకునేది. శుభ కార్యాలకు అడ్డు రాకుండా నెలసరిని వెనక్కు నెట్టడానికి మాత్రలు వేసుకునేది. గర్భసంచి తీయించేస్తే సప్లిమెంట్లు తెగ మింగింది. హార్మోనల్ ఇంబేలెన్స్ అంటే అందుకు మళ్లీ మందులు. అనారోగ్యం గురించి చెప్పి భర్తను, పిల్లల్ని డిస్టర్బ్ చేయకుండా ఏ ఇబ్బంది వచ్చినా మాత్రలే మాత్రలు. అందుకే మరణించగానే ఒళ్లు అలా తెల్లబడింది. తేలిపోయింది. ఇది అర్థమయ్యాక, ఆమె సూపర్‌మామ్ సిండ్రోమ్‌తో మరణించిందని అర్థమయ్యాక ఆ కాలనీ అమ్మాయి తన తల్లి దగ్గరకు పరిగెడుతుంది. 'అమ్మా... నువ్వు గొప్పల కోసం నిన్ను నువ్వు బలిపెట్టుకోకు. కొద్దిగానే పని చెయ్. విశ్రాంతి తీసుకో. ఆరోగ్యం మెరుగు పర్చుకో' అని చెప్పడానికి. కె.సత్యవతి రాసిన 'సూపర్‌మామ్ సిండ్రోమ్' ఇస్తున్న సందేశం అర్థమైందిగా.

ఒక భర్త భార్య మీద కోపం వచ్చిన ప్రతిసారీ 'పో నా ఇంటి నుంచి' అంటుంటాడు. అది అతని ఊతపదం. ఏ ఇల్లయినా భర్తదే. భార్యది కాదు. తండ్రిదే. తల్లిది కాదు. అందుకే భర్తలు భార్యల్ని ఇంటి నుంచి గెంటేస్తుంటారు. లేదా గెంటేస్తానని బెదిరిస్తుంటారు. పిల్లల్ని కన్నా, పొదుపు చేసి ఆ డబ్బు భర్త చేతిలో పెట్టినా, ఇల్లు దగ్గరుండి కట్టించినా, అందులో సంసారం చేసినా ఆ ఇల్లు మాత్రం ఆమెది కాదు. అతనిదే. ఒకరోజు ఆమెకు చివుక్కుమంటుంది. ఇంటి నుంచి రెండు మూడు చీరలతో బయటపడి దూరంగా ఒక గది అద్దెకు తీసుకుంటుంది. చిన్న ఉద్యోగం వెతుక్కుంటుంది. స్టవ్వు గివ్వు పెట్టుకుని ఇంకెవరూ తనని బెదిరించలేని తన ఇంట్లో ఉంటుంది. దాంతో ఆ భర్త తెగ కంగారు పడిపోతాడు. కాలనీ కంగారు పడుతుంది. బంధువులు కంగారు పడతారు. కాని ఆమె మాత్రం 'అతడికి విడాకులు ఇవ్వను. కావాలంటే నా దగ్గరకు వచ్చి నా ఇంట్లో ఉండమనండి' అని వర్తమానం పంపుతుంది. ఏం కథ ఇది. ఏ ఇంట్లో అయినా అమ్మ ఈ మూడ్‌లో ఉందేమో ఎవరు గమనించాలి? ఇది కవన శర్మ 'ఆమె ఇల్లు' కథ.

పాటిబండ్ల రజని రాసిన 'జేబు' కథ ఉంటుంది. అందులో ఒకామె అందరూ జేబు రమణమ్మ అని పిలుస్తూ ఉంటారు. దాని కారణం ఆమె తన బాల్యంలో తల్లి ప్రతి రూపాయి కోసం తండ్రి దగ్గర చేయిజాస్తూ ఉండటమే. అలా తాను ఉండకుండా తన రవికకో, చీర కుచ్చిళ్లకో ఒక జేబు ఉండాలని భావిస్తుందామె. అలా జేబులాంటి గుడ్డ సంచిని దోపుకునే బతుకుతుంది. పసుపు కుంకాలుగా కోడలు తెచ్చిన భూమిని భర్త, కొడుకు అమ్మబోతే వారించి 'అది కోడలి ఆర్థిక భద్రత కోసం ఉండాలి' అని గట్టిగా నిలబడుతుంది. అమ్మకు ఉండాల్సిన ఆర్థిక స్వాతంత్ర్యం గురించి ఆర్థిక గౌరవం గురించి ఆలోచిస్తున్నామా మనం.

'మసిగుడ్డ' లేకుండా వంట చేయడం అసాధ్యం. కాని మసిగుడ్డకు ఏ విలువా ఉండదు. పిల్లల్ని తల్లి పెంచుతుంది. కాని ప్రోగ్రెస్ కార్డ్ మీద తండ్రి సంతకం చేస్తాడు. పిల్లలకు తల్లి ఒండి పెడుతుంది. కాని పిల్లలు వెచ్చాలకు డబ్బులిచ్చే తండ్రినే గౌరవిస్తారు. బంధువులు శుభలేఖ ఇస్తూ దానిపై అతని పేరే రాస్తారు. ఆస్తి పన్ను, కరెంటు బిల్లు, ఇంటి గడపకు నేమ్‌ప్లేట్ అన్నీ అతనివే. ఆమె మసిగుడ్డ. కాని అది లేకపోతే ఏ పనీ జరగదు. కుప్పిలి పద్మ రాసిన 'మసిగుడ్డ' కథ ఇది. కిచెన్‌లోకి నేడు వెళ్లి చూసినా అమ్మ పాత జాకెట్టే మసిగుడ్డగా కనిపిస్తుంది. నాన్న పాత చొక్కా కాదు. అమ్మకు గౌరవం ఇవ్వలేమా?

బతికినంత కాలం ఇంటి చాకిరీలో పడి, తెల్లవారుజామునే లేస్తూ, రాత్రి లేటుగా వంట గది సర్దుకుని పడుకుంటూ, చంటి పిల్లల వల్ల, వృద్ధులైన అత్తమామల వల్ల, వేరే సవాలక్ష బాధ్యతల వల్ల కంటి నిండుగా నిద్రపోని ఒక తల్లి తనకు నిద్ర కావాలని, కనీసం ఈ వృద్ధాప్యంలో అయినా హాయిగా నిద్రపోవాలని గుప్పెడు నిద్ర మాత్రలు మింగుతుంది. కంటి నిండా నిద్ర పోయే 'లగ్జరీ' ఇవాళ్టికీ అమ్మకు ఉందా?

అమ్మ గురించి మదర్స్ డే సందర్భంగా ఆలోచిద్దాం. అమ్మను మొదట మనిషిగా చూస్తే, వ్యక్తిగా చూస్తే, పౌరురాలిగా చూస్తే ఆమె హక్కులు అర్థమవుతాయి. ఆ హక్కులు ఆమెకు మిగల్చడమే అందరి విధి.

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 20 వెల: ₹ 5.50
సంపుటి: 16 సంచిక: 51
శనివారం 13-5-2023
SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



'ప్రజల రుణం తీర్చుకునేందుకు ఎంతటి కృషికైనా సిద్ధంగా ఉండాలి'



రిటైల్ ధరలు దిగొచ్చాయ్..
ఏప్రిల్‌లో 4.7 శాతానికి తగ్గిన రిటైల్ ద్రవ్యోల్బణం - 15లో



కాంస్యాలతో ముగించారు..
సెమీస్‌లో ఓడిన దీపక్, నిశాంత్, గాయంతో బరిలోకి దిగని హుసాముద్దీన్. - 16లో



ఇమ్రాన్‌ఖాన్‌కు 2 వారాలు బెయిల్
అల్-ఖదీర్ ట్రస్టుకు భూబదలాయింపు కేసులో పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు తాత్కాలిక ఊరట లభించింది.
- వివరాలు 6లో



వదిలేయాలంటే రూ.25 కోట్లు!
ఆర్యన్‌ఖాన్‌ను డ్రగ్స్ కేసులో ఇరికించకుండా ఉండేందుకు 25 కోట్లు అడిగారన్న ఆరోపణపై ఎన్‌సీబీ మాజీ అధికారిపై సీబీఐ కేసు పెట్టింది.
- వివరాలు 6లో



ఎన్‌ఈపీతో 'ప్రాక్టికల్' బోధన
కొత్త జాతీయ విద్యా విధానాన్ని క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని ప్రధాని మోదీ ఉపాధ్యాయుల సదస్సులో అన్నారు.
- వివరాలు 6లో



ఇక వైద్యమంతా ఏఐమయమే!
ఆరోగ్య రంగంలోనూ కృత్రిమ మేధ వాడకం నానాటికీ పెరిగిపోతోంది. మున్ముందు దీని పరిణామాలెలా ఉంటాయన్నది ఆసక్తికరం.
- వివరాలు 6లో

జేపీఎస్‌ల సమ్మె ఉధృతం!

నేటి నుంచి వినూత్న పద్ధతుల్లో నిరసనలు

- జిల్లాల్లో తీవ్రస్థాయిలో ఆందోళన కార్యక్రమాలు
- రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, సర్పంచ్‌ల సంఘీభావం
- నేటి మధ్యాహ్నంలోగా జేపీఎస్‌లు విధుల్లో చేరాలన్న సీఎస్
- 15 రోజులుగా సమ్మెతో గ్రామాల్లో పేరుకుపోతున్న సమస్యలు!

సాక్షి, హైదరాబాద్: జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల (జేపీఎస్/ఓపీఎస్) సమ్మె తీవ్రరూపం దాల్చుతోంది. తమ సర్వీసు రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఇప్పటిదాకా జిల్లా, మండల కేంద్రాల్లో నిరసనలు తెలిపిన జేపీఎస్‌లు, ఇకముందు ఆందోళన కార్యక్రమాలు ముమ్మరం చేయనున్నారు. వినూత్న పద్ధతుల్లో నిరసనలు కొనసాగించాలనే నిర్ణయానికి వచ్చారు. వివిధ రాజకీయ పార్టీలు, సంఘాలు, సర్పంచ్‌లు,
మిగతా 2వ పేజీలో ▶

నేడు 12 గంటల్లోగా విధుల్లో చేరండి

- చర్చలకు పిలిచేది లేదు: సీఎస్
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు ఆదేశం
- సమ్మెపై తగ్గేది లేదు: జేపీఎస్‌లు

- వివరాలు 2లో



శుక్రవారం రాత్రి నర్సంపేటలో కొవ్వొత్తులతో జేపీఎస్‌ల నిరసన

మహిళా జేపీఎస్ ఆత్మహత్య

- వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలో ఘటన
- ఉద్యోగ భద్రత లేదన్న భయంతోనే బలవన్మరణం: బంధువులు
- పోస్టుమార్టం గది వద్ద ఆందోళనకు దిగిన జేపీఎస్‌లు.. కొవ్వొత్తులతో నిరసన
- పలువురి అరెస్ట్.. స్టేషన్‌కు తరలింపు
- భర్త వేధింపులే కారణమని కేసు నమోదు చేసిన పోలీసులు - 2లో



వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి వద్ద భార్య లక్ష్మిని భుజంపై మోసుకెళ్తున్న భర్త

కాలులేని భార్యను భుజంపై మోసుకొని..

- వరంగల్ ఎంజీఎంలో స్ట్రెచర్‌లేక రోగి అవస్థ.. చికిత్స కోసం వచ్చి తిరిగి వెళ్లే క్రమంలో ఘటన

- వివరాలు 13లో

నేడే కర్ణాటక తీర్పు..

- ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం
- కౌంటింగ్ కోసం 36 కేంద్రాలు ఏర్పాటు
- మధ్యాహ్నంకల్లా తుది ఫలితాలపై రానున్న స్పష్టత

- వివరాలు 6లో

బ్యాంకింగ్, బీమాలో ఏటా వెయ్యి జాబ్స్

- హైదరాబాద్‌లో లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ గ్రూప్ 'టెక్నాలజీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు
- మంత్రి కేటీఆర్ లండన్ పర్యటనలో భాగంగా ఒప్పందం

- వివరాలు 14లో

NECC Vencobb Chicken
Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

Eggs Retail Rate	Ex Farm Live Bird	122 kg	Dressed with Skin	200 kg
₹ 61 per dozen	Retail Live Bird	144 kg	Skin Less	238 kg

Issued in the interest of consumers





క్లుప్తంగా...

బీఆర్‌ఎస్‌తో పొత్తు ఉండొచ్చు.. ఉండకపోవచ్చు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



సాక్షి ప్రతినిధి, ఖమ్మం: వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌తో పొత్తు ఉన్నా.. ఉండకపోయినా సీపీఐ, సీపీఎం మాత్రం ఉమ్మడిగా ముందుకెళ్తాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. అంశాల వారీగా బీఆర్‌ఎస్‌తో కలవొచ్చని, కలవపోవచ్చునని, కమ్యూనిస్టులుగా తమ బలం తమకుందని పేర్కొన్నారు. ఖమ్మంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలపై పోరులో భాగంగా ఈనెల 15న సీపీఐ ఆధ్వర్యంలో హుస్నాబాద్‌లో, వచ్చే నెల 4న కొత్తగూడెంలో నిర్వహించే భారీ బహిరంగ సభలకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, నేతలు నారాయణ, అజీజ్‌పాషా, చాడ వెంకట్‌రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మనవడిని కూడా ఆహ్వానించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు కూనంనేని తెలిపారు.

యాదవులకు రేవంత్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

యాదవ, కురుమ సంఘాల జేఏసీ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్



పంజగుట్ట (హైదరాబాద్): యాదవ సామాజిక వర్గాన్ని కించపరిచేలా మాట్లాడిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని యాదవ, కురుమ సంఘాల జేఏసీ చైర్మన్ గోసుల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ నెల 24వ తేదీ అర్ధరాత్రిలోపు ఆయన క్షమాపణ చెప్పకపోతే 25వ తేదీన వేలాది దున్నపోతులు, బర్రెలు, గొర్రెలు, మేకలతో గాంధీభవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జేఏసీ కో చైర్మన్‌లు రాజారాం యాదవ్, మేకల రాములు యాదవ్‌లతో కలసి ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఒక జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్న రేవంత్ రెడ్డి అగ్రకుల అహంకారంతో యాదవులను, యాదవ వృత్తిని కించపరిచేలా మాట్లాడడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. 'రాష్ట్రంలో 20 శాతం ఉన్న యాదవులు ఓట్లు వేయకపోతే నీవు, నీ పార్టీ అధికారంలోకి వస్తారా ?'అని ప్రశ్నించారు. రాజకీయంగా ఏదైనా ఉంటే రాజకీయంగా చూసుకోవాలని, కానీ జాతిని కించపరిచేలా ఎలా మాట్లాడతారని ప్రశ్నించారు. వెంటనే క్షమాపణ చెప్పకపోతే, ఏ పెండ పిసుక్కుంటావో.. అన్నావో అదే పెండతో దాడులు చేస్తామని, ఏ గ్రామంలో తిరిగినా యాదవులు పెండతో దాడి చేస్తారని హెచ్చరించారు. ఈ నెల 24వ తేదీ వరకు అన్ని జిల్లాకేంద్రాల్లో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మల దగ్ధం, ధర్నాలు చేస్తామని, 25న గాంధీభవన్‌ను ముట్టడిస్తామని పేర్కొన్నారు.

రూ.1,534 కోట్లతో అచ్చంపేట ఎత్తిపోతల

పరిపాలనామోదం తెలిపిన ప్రభుత్వం

సాక్షి, హైదరాబాద్: అచ్చంపేట నియోజకవర్గం పరిధిలో 75,200 ఎకరాలకు సాగునీరు, పలు గ్రామాలకు తాగునీటిని అందించడానికి వీలుగా రూ.1,534.50 కోట్లతో అచ్చంపేట ఎత్తిపోతల పథకం ఒకటో దశ పనులు చేపట్టడానికి ప్రభుత్వం పరిపాలనామోదం తెలిపింది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో చేపట్టిన ఏదుల జలాశయం నుంచి 5 టీఎంసీలను ఈ పథకం కింద ఉమామహేశ్వర జలాశయానికి తరలించనున్నారు. దీని కింద సీఎం అండ్ సీడీ పనులు, అప్రోచ్ ఛానల్, కెనాల్ లైనింగ్ వంటి పనులు చేపట్టనున్నారు. ఈ పనుల టెండర్లకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం కేసీఆర్ ఇటీవల జరిగిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం సమీక్షలో ఆదేశించడం తెలిసిందే.



టీడీపీతో పొత్తు ఖరారయ్యిందంటేనే మీరు సీఎం రేసులో లేరని అర్థమైంది!

2022లో 175 మంది లాకప్ డెత్...


పెరుగుతున్న కస్టడీ మరణాలు • అత్యధిక లాకప్‌డెత్‌లు గుజరాత్‌లోనే


80 గత ఐదేళ్లలో గుజరాత్‌లో మృతి చెందిన వారి సంఖ్య

669 దేశవ్యాప్తంగా 5 ఏళ్లలో మృతిచెందిన వారి సంఖ్య



సాక్షి, హైదరాబాద్: పోలీసుల అదుపులో ఉన్నప్పుడు పలు కారణాలతో జరుగుతున్న మరణాలు.. లాకప్‌డెత్‌లు ఏటికేడాది పెరుగుతున్నాయి. 2022లో ఒక్క ఏడాదిలోనే దేశవ్యాప్తంగా 175 మంది లాకప్‌డెత్ కావడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఈ మేరకు లాకప్‌డెత్‌లపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్సీ) గణాంకాలను కేంద్ర హోంశాఖ.. పార్లమెంట్‌కు సమర్పించింది. హోంశాఖ నివేదిక ప్రకారం.. గత ఐదేళ్లలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో కలిపి 669 మంది లాకప్‌డెత్ అయ్యారు. రాష్ట్రంలో ఇటీవల మెదక్ జిల్లాలో జరిగిన ఖదీర్‌ఖాన్ లాకప్‌డెత్ సంచలనంగా మారిన విషయం తెలిసిందే. గతంలోనూ రాచకొండ కమిషనరేట్ పరిధిలో మరియమ్మ కస్టోడియల్ డెత్ సంచనాలకు దారితీసింది. గుజరాత్ రాష్ట్రంలో గత అయిదేళ్లలో 80 మంది కస్టోడియల్ డెత్‌కు గురయినట్లు ఆ నివేదిక పేర్కొంది. కాగా, దేశంలో అత్యధికంగా లాకప్‌డెత్‌లు గుజరాత్‌లోనే నమోదయ్యాయి. మహారాష్ట్ర, రాజస్తాన్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లోనూ లాకప్‌డెత్‌లు ఎక్కువే నమోదవుతున్నాయి. కస్టడీలో ఉన్న వారి మృతికి పోలీసుల చిత్రహింసలే ప్రధాన కారణమని ఆరోపణలు వస్తున్నాయి. లాకప్‌డెత్‌ల విషయంలో నామమాత్రంగా చర్యలు మినహా పోలీసులపై కఠిన చర్యలు ఉండడం లేదన్న విమర్శలు ఉన్నాయి. జాతీయ మానవ హక్కుల కమిషన్ ప్రతిపాదనల మేరకు 201 కేసులలో బాధిత కుటుంబాలకు రూ. 5,80,74,998 పరిహారాన్ని ప్రభుత్వాలు ఇచ్చినట్లు తెలుస్తోంది.





ఉగ్ర భానుడు

44.7 డిగ్రీల సెల్సియస్ నమోదు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో శుక్రవారం రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు అత్యధికంగా కరీంనగర్ జిల్లా వీణవంకలో 44.7 డిగ్రీల సెల్సియస్, పెద్దపల్లి జిల్లా మల్యాలలో 44.5 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. రానున్న రెండ్రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ కంటే అధికంగా నమోదయ్యే అవకాశం ఉన్నట్లు స్పష్టం చేసింది. గ్రేటర్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 37 డిగ్రీల సెల్సియస్ నుంచి 40 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదు కావొచ్చని వివరించింది. శుక్రవారం గరిష్ట ఉష్ణోగ్రత ఆదిలాబాద్‌లో 42.3 డిగ్రీల సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రత నల్లగొండలో 24.4 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి.

రాష్ట్రంలోని ప్రధాన కేంద్రాల్లో నమోదైన గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు (సెల్సియస్‌లో)

కేంద్రం	గరిష్టం	కనిష్టం
ఆదిలాబాద్	42.3	20.7
నల్లగొండ	42.0	24.4
మెదక్	41.0	24.8
నిజామాబాద్	40.8	24.9
రామగుండం	40.6	20.5
ఖమ్మం	40.0	27.4
హనుమకొండ	39.5	24.5
హైదరాబాద్	38.7	24.5
భద్రాచలం	38.6	28.0
మహబూబ్‌నగర్	38.5	26.1
దుండిగల్	38.4	23.3
హకీంపేట్	38.2	25.4

జూనియర్ పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్య

ఉద్యోగ భద్రత లేదన్న భయంతోనే: బంధువులు

- పోస్టుమార్టం గది వద్ద ఆందోళనకు దిగిన జేపీఎస్‌లు
- కొవ్వొత్తులతో నిరసన.. న్యాయం చేయాలని డిమాండ్
- పలువురి అరెస్టు.. స్టేషన్‌కు తరలింపు
- భర్త వేధింపులే కారణమని పోలీసుల కేసు నమోదు
- వరంగల్ జిల్లాలో ఖానాపురం మండలంలో ఘటన



ఖానాపురం/నర్సంపేట రూరల్: వరంగల్ జిల్లా ఖానాపురం మండలం రంగాపురం గ్రామ జూనియర్ పంచాయతీ కార్యదర్శి బైరి సోని(31) శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆర్థిక ఇబ్బందులతో పాటు ఉద్యోగ అభద్రతాభావం కారణంగానే ఆమె బలవన్మరణానికి పాల్పడిందని, ఆ కుటుంబానికి న్యాయం చేయాలని జేపీఎస్‌లు, మృతురాలి తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. కాగా, భర్త వేధింపులే కారణమని పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలిలా.. నర్సంపేట పట్టణానికి చెందిన బైరి మంజుల-శ్రీనివాస్ దంపతుల కుమార్తె బైరి(రంగు) సోనికి పదేళ్ల క్రితం రంగశాయిపేటకు చెందిన రంగు ప్రసాద్‌తో వివాహం జరిగింది. వీరికి ఒక కుమార్తె శ్లోక ఉంది. సోనికి 2019 ఏప్రిల్‌లో జూనియర్ పంచాయతీ కార్యదర్శి(జేపీఎస్) ఉద్యోగం వచ్చింది. ఖానాపురం మండలం రంగాపురం గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇటీవల జేపీఎస్‌లు చేపట్టిన సమ్మెలో పాల్గొన్నారు. తిరిగి ఈనెల 6న మళ్లీ విధుల్లో చేరారు. కాగా కొంతకాలం కితం వరకు భార్యాభర్తలు నర్సంపేటలోనే ఉన్నారు. ఆరు నెలల క్రితం నుంచి భర్త ప్రసాద్ రంగశాయిపేటలో ఉంటూ భార్య వద్దకు వచ్చి వెళుతున్నాడు. ఈ క్రమంలోనే శుక్రవారం రంగాపురం విధుల్లోకి వెళ్లిన సోని గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే పురుగుల మందు తాగి తోటి కార్యదర్శులకు సమాచారం ఇచ్చింది. వారు వెంటనే వచ్చి అపస్మారకస్థితిలో ఉన్న ఆమెను నర్సంపేట ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు నిర్ధారించారు.

భర్తపై పోలీసుల కేసు

రంగశాయిపేటలోనే ఉందామని, ఉద్యోగం వదిలేయాలంటూ భార్య సోనితో భర్త ప్రసాద్ విభేదిస్తున్నాడని, శుక్రవారంలోగా ఉద్యోగం వదిలేసి రావాలని హెచ్చరించాడని ఏసీపీ సంపత్‌రావు తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఆమె ఉన్న క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. సోనిపై అనుమానం వ్యక్తం చేస్తూ ఇబ్బందులకు గురి చేయడంతోనే ఆత్మహత్య చేసుకుందని తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు అతనిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

పోస్టుమార్టం గది వద్ద ఉద్రిక్తత..

సోని మృతదేహానికి హడావుడిగా పోస్టుమార్టం చేయించడంతో పాటు తల్లిదండ్రుల సమక్షంలో పోలీసులే దగ్గరుండి పిటిషన్ రాయించడాన్ని జేపీఎస్‌లు తప్పు పట్టారు. పిటిషన్‌లో ఏమని రాయించారనే విషయాన్ని తమకు తెలియజేయాలంటూ ఏసీపీ సంపత్‌రావుతో వాగ్వాదానికి దిగారు. మృతదేహం తరలిస్తున్న అంబులెన్స్‌కు అడ్డు తగిలారు. సోని తల్లిదండ్రులు మంజుల, శ్రీనివాస్ సైతం అంబులెన్స్ అడ్డంగా పడుకున్నారు. ఉద్రిక్తత చోటుచేసుకోవడంతో ఆర్డీఓ శ్రీనివాసులు మృతురాలి తల్లిదండ్రులను పిలిచి కలెక్టర్ ప్రావీణ్యతో మాట్లాడించారు. తల్లికి అటెండర్ ఉద్యోగంతో పాటు కుమార్తెకు పీజీ వరకు ఉచిత విద్యకు అయ్యే ఖర్చు ప్రభుత్వం భరిస్తుందని, ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని బెనిఫిట్స్ వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



అంబులెన్స్ ఎదురుగా పడుకుంటున్న తండ్రి శ్రీనివాస్

నేడు రాష్ట్రవ్యాప్తంగా కొవ్వొత్తులతో ర్యాలీ: సంజయ్

కరీంనగర్‌టౌన్: ఆత్మహత్యకు పాల్పడ్డ జూనియర్ పంచాయతీ కార్యదర్శి సోనీ ఆత్మకు శాంతికలుగాలని కోరుతూ.. శనివారం సాయంత్రం 6 గంటలకు బీజేపీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా కొవ్వొత్తులతో ర్యాలీలు నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోని కుటుంబసభ్యులకు శుక్రవారం ఫోన్ చేసిన బండి సంజయ్ ఆత్మహత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బీజేపీ అండగా ఉంటుందని ఓదార్చారు.

ఆర్థిక ఇబ్బందులు, ఉద్యోగ భద్రత లేకపోవడంతోనే..

తన కుమార్తె ఆర్థిక ఇబ్బందులు, ఉద్యోగ భద్రత లేకపోవడంతో నిత్యం బాధపడుతూ ఉండేదని సోని తల్లి మంజుల మీడియాకు తెలిపింది. ఇంటి నిర్మాణం కోసం రూ.20లక్షల రుణం తీసుకుందని, నెలకు కిస్తీ, వడ్డీకింద రూ.24వేలు చెల్లించేదని వాపోయింది. ఉద్యోగం నుంచి తొలగిస్తే రుణం ఎలా చెల్లించాలనే ఆందోళనతోనే ఆత్మహత్యకు పాల్పడిందని రోదిస్తూ తెలిపింది.

సమ్మెతో ఎలాంటి సంబంధం లేదు: కల్పన, డీపీఓ

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెతో జేపీఎస్ సోని మృతికి ఎలాంటి సంబంధం లేదని డీపీఓ కల్పన తెలిపారు. ఆమె సమ్మెలో కొద్ది రోజులు పాల్గొన్న విషయం వాస్తవమేనని, ప్రభుత్వ సూచన మేరకు విధుల్లో చేరాలని నోటీసులు ఇవ్వడంతో ఆమె విధుల్లో చేరిందని తెలిపారు.

పర్మినెంట్ చేయడం లేదనే ఆత్మహత్య: భర్త, ప్రసాద్

"ఉద్యోగాన్ని ప్రభుత్వం పర్మినెంట్ చేయకపోవడంతో నెల నెలా ఈఎంఐలు కట్టలేక ఇబ్బందులు పడుతూ బాధపడేది. ఇటీవల జీతం రాలేదని, ఈఎంఐ ఎలా కట్టాలని బాధపడుతుండగా నేనే కట్టాను. అని భర్త ప్రసాద్ చెప్పుకొచ్చారు.

జేపీఎస్‌ల సమ్మె ఉధృతం!



సమస్యలు పరిష్కరించాలంటూ శుక్రవారం గోదావరిలో దిగి నిరసన తెలుపుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు. అనంతరం భద్రాద్రి రామయ్యకు వినతిపత్రం సమర్పించారు. - భద్రాచలం అర్బన్

జేపీఎస్‌ల డిమాండ్లు ఇవీ..

- సర్వీసుల క్రమబద్ధీకరణ జీవో జారీ చేయాలి.
- నాలుగేళ్ల ప్రొబేషనరీ కాలాన్ని సర్వీసుగా పరిగణించాలి.
- ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జేపీఎస్‌లుగా ప్రమోట్ చేయాలి.
- వారు పనిచేసిన కాలాన్ని ప్రొబేషన్‌గా పరిగణించి పర్మినెంట్ చేయాలి.

▶ మొదటి పేజీ తరువాయి

వార్డు సభ్యులు, గ్రామస్తుల నుంచి వీరికి మద్దతు పెరుగుతోంది. మరోవైపు ఓ మహిళా జేపీఎస్ ఆత్మహత్యకు పాల్పడటం కలకలం రేపింది. తన ఉద్యోగం ఇక పర్మినెంట్ కాదనే బెంగతోనే ఆమె బలవన్మరణానికి పాల్పడిందని జేపీఎస్‌లు చెబుతున్నారు. ఇదిలాఉండగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరసన కార్యక్రమాలు వరుసగా 15వ రోజు శుక్రవారం కూడా కొనసాగాయి. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లాలో ట్యాంక్‌బండ్‌పై బతుకమ్మ ఆడి, ర్యాలీ తీసి ప్రదర్శనలు నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 'భద్రాద్రి రామయ్యా.. రెగ్యులరైజేషన్ జీవో ఇప్పించయ్యా' అనే బ్యానర్‌ను ప్రదర్శిస్తూ గోదావరి నదిలో దిగి నిరసన తెలిపారు.

తొమ్మిది వేల మందికిపైగా సమ్మెలోనే..

రాష్ట్రంలోని మొత్తం 12,769 పంచాయతీలకు గాను మూడువేల మందికిపైగా పంచాయతీ కార్యదర్శులు (పర్మినెంట్ ఉద్యోగులు) ఉన్నారు. మిగతా 9,350 గ్రామపంచాయతీల్లో 8 వేలకుపైగా జేపీఎస్‌లు, వెయ్యిమంది దాకా ఓపీఎస్‌లు విధులు నిర్వహిస్తున్నారు. గతనెల 11వ తేదీతో దాదాపు 6వేల మంది జేపీఎస్‌లు నాలుగేళ్ల ప్రొబేషనరీ పీరియడ్‌ను పూర్తి చేసుకున్నారు. ఆ తర్వాత చేపట్టాల్సిన ప్రక్రియపై ప్రభుత్వపరంగా ఎలాంటి కసరత్తు మొదలెట్టకపోవడంతో వారిలో ఆందోళన మొదలైంది. దీంతో తమ సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలంటూ సమ్మె నోటీస్ ఇవ్వడంతో పాటు గత నెల 28 నుంచి సమ్మె ప్రారంభించారు.

టర్మినేషన్ హెచ్చరికలు బేఖాతర్..

గత మంగళవారం సాయంత్రంలోగా విధుల్లో చేరకపోతే ఉద్యోగాల్లోంచి తొలగిస్తామంటూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హెచ్చరించారు. దీంతో అయిదారు వందల మంది జేపీఎస్‌లు తిరిగి విధుల్లో చేరినట్టు అధికారవర్గాలు చెబుతున్నాయి. అయితే వారిలో పలువురు తిరిగి సమ్మెలో పాల్గొంటున్నట్టు తెలుస్తోంది. జేపీఎస్‌ల డిమాండ్ల పరిష్కారానికి అనుసరించాల్సిన విధానంపై స్పష్టత లేకపోవడం వల్లే సమస్య జటిలమైందని అంటున్నారు. అయితే, ప్రభుత్వపరంగా ఏ హామీ లభించినా సమ్మె విరమించి విధుల్లో చేరతామని జేపీఎస్‌లు చెబుతున్నారు.

అన్ని పనులకూ వారే..

గ్రామాల్లో దాదాపు అన్ని పనులు పంచాయతీ కార్యదర్శుల ద్వారానే జరుగుతుంటాయి. రోజువారీ పారిశుధ్యం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సంబంధిత పనులన్నీ పర్యవేక్షిస్తుంటారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, వివాహ సర్టిఫికెట్లు, ఇళ్ల కట్టుకునేందుకు అనుమతులు, మ్యుటేషన్ల జారీ వంటి అనేక విధులను పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం వీరి సమ్మెతో గ్రామాల్లో సమస్యలు ఎక్కడివక్కడ పేరుకుపోతున్నాయి. జేపీఎస్‌ల స్థానంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, కారోబార్లు, సెర్ప్ సిబ్బంది, ఇతర గ్రామ స్థాయిల్లోని కాంట్రాక్ట్, ఇతర విధులు నిర్వహిస్తున్న వారికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించినా ప్రయోజనం కనిపించడం లేదని అంటున్నారు. మరోపక్క జేపీఎస్ సోనీ ఆత్మహత్య ఘటన నేపథ్యంలో జేపీఎస్, ఓపీఎస్‌లు ఆత్మస్థైర్యం కోల్పోయి తీవ్రమైన చర్యలకు దిగొద్దని తెలంగాణ పంచాయత్ సెక్రటరీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఎ.శ్రీకాంత్‌గౌడ్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సోని ఆత్మహత్య దురదృష్టకరమని, ఆమె మొన్నటి దాకా సమ్మెలో పాల్గొని మళ్లీ ఉద్యోగంలో చేరిందని తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ తెలిపింది.

నేడు 12 గంటల్లోగా విధుల్లో చేరండి

- చర్చలకు పిలిచేది లేదు: సీఎస్
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు ఆదేశం
- సమ్మెపై తగ్గేది లేదు: జేపీఎస్‌లు

సాక్షి, హైదరాబాద్: జేపీఎస్, ఓపీఎస్‌లు శనివారం మధ్యాహ్నం 12 గంటల్లోగా విధుల్లో చేరాలని సీఎస్ శాంతికుమారి ఆదేశించారు. వారిని చర్చలకు పిలిచేది లేదని స్పష్టం చేశారు. విధుల్లో చేరని జేపీఎస్, ఓపీఎస్‌ల జాబితాలను జిల్లాల వారీగా డీపీవోలు సేకరించి పంపించాలని సీఎస్ సూచించారు. జేపీఎస్‌ల స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శుక్రవారం రాత్రి పీఆర్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, డైరెక్టర్ హనుమంతరావు, అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, డీపీవోలతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

విధుల్లోకి కొత్తవారు..!

జేపీఎస్‌లను తొలగించకుండానే వారి స్థానాల్లో కొత్తవారిని తీసుకునేందుకు జిల్లా కలెక్టర్ల నుంచి డీపీవోలకు ఉత్తర్వులు వచ్చినట్టు చెబుతున్నారు. గతంలో జేపీఎస్ రిక్రూట్‌మెంట్ పరీక్ష రాసి ఎంపికైన వారిని విధుల్లో నియమించే ప్రయత్నాలను పంచాయతీరాజ్ శాఖ సాగిస్తోంది. శనివారం ఏ గ్రామంలోనైతే కార్యదర్శులు విధులకు హాజరుకాలేదో వారి స్థానంలో అదే గ్రామానికి చెంది డిగ్రీ పూర్తిచేసి, కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన వారిని కొత్త సెక్రటరీలుగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచించారు.

సమ్మెపై ముందుకే..

మరోపక్క జేసీఎస్‌లు సమ్మె విరమించేందుకు ససేమిరా అంటున్నారు. ఈ అంశంపై శుక్రవారం అర్ధరాత్రి దాకా అన్ని జిల్లాల కార్యవర్గాలతో టీపీఎస్ఎఫ్ గూగుల్ మీట్‌లో చర్చించింది. అయితే తమ డిమాండ్లను సాధించే వరకు నిరవధిక సమ్మెను కొనసాగించాలని మెజారిటీ జేపీఎస్‌లు అభిప్రాయపడినట్టు సమాచారం.

రాష్ట్రంలో భూ సంస్కరణ చట్టం అమలవుతోందా?

ధరణి పోర్టల్ పెద్ద భూ కుంభకోణం

- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ధ్వజం
- పాదయాత్ర 700 కి.మీ. పూర్తి

షాబాద్/శంషాబాద్ రూరల్: తెలంగాణలో భూసంస్కరణల చట్టం అమలవుతుందా అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రశ్నించారు. ప్రభుత్వం.. పేదోడి భూములను లాక్కొని కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తోందని మండిపడ్డారు. భూముల పంపిణీపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పీపుల్స్‌మార్చ్‌లో భాగంగా భట్టి చేపట్టిన పాదయాత్ర శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాబాద్‌కు చేరుకున్న సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. ధరణి పోర్టల్ ఏర్పాటు ఓ పెద్ద కుంభకోణమని, అది పేదల పాలిట శాపంగా మారిందని దుయ్యబట్టారు. షాబాద్ మండలం చందనవెల్లిలో పేద రైతులకు చెందిన 2 వేల ఎకరాల భూమిని ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీలకు ధారాదత్తం చేసిందని మండిపడ్డారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని చెప్పిన కేసీఆర్.. అధికారం చేపట్టాక వారి భూములే లాక్కోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ దోపిడీకి రూపకర్త అయిన సోమేశ్‌కుమార్‌ను మళ్లీ ఎందుకు తెలంగాణకు తెచ్చుకున్నారని భట్టి ప్రశ్నించారు.



షాబాద్‌లో బోనమెత్తిన భట్టి

సీఎం కేసీఆర్ డ్రామాలు..

దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో శ్రీకారం చుట్టిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుతో 17.50 లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు వచ్చేదని, సీఎం కేసీఆర్ దాన్ని పక్కన పెట్టేసి గోదావరి, కృష్ణా జలాలంటూ డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. ఏ జలాలు రాక రంగారెడ్డి జిల్లా ఎడారిలా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. పాలమూరు-రంగారెడ్డి రిజర్వాయర్ మొదటి పంపునకూ ఇంకా శ్రీకారం చుట్టలేదని, లక్ష్మీదేవి రిజర్వాయర్ భూసేకరణ ఇప్పటికీ పూర్తి కాలేదని మండిపడ్డారు. అప్పట్లో ప్రాణహిత చేవెళ్ల కోసం ధర్నా చేసిన సబితారెడ్డి, మంత్రి పదవి రాగానే ప్రాణహితను మర్చిపోయారా? అని నిలదీశారు. నీళ్లు తెస్తేనే ఓటు వేస్తామని బీఆర్‌ఎస్‌ను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాగా, షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ వద్ద కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ జరిగింది. తమ నియోజకవర్గానికి ఎందుకు వచ్చారని కొంత మంది కాంగ్రెస్ నాయకులు రాచమల్ల సిద్దేశ్వర్‌ను నిలదీశారు. సిద్దేశ్వర్ ఏర్పాటు చేసిన బ్యానర్లను చించివేశారు. అయితే అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని సిద్దేశ్వర్ స్పష్టం చేశారు.

కౌలు రైతులతో ముచ్చట..

గురువారం రాత్రి రామంజపూర్ శివారులో బస చేసిన భట్టి శుక్రవారం ఉదయం గ్రామంలోని రైతులు, ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అకాల వర్షాలతో పంటలన్నీ దెబ్బ తిన్నాయని రైతులు తెలిపారు. వారికి పరిహారం అందేలా చూస్తానని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. యాత్ర 700 కి.మీ. పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన స్థానిక పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇన్‌చార్జి జ్ఞానేశ్వర్, మండల అధ్యక్షుడు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ధరణి పేరిట సర్కారు భూఆక్రమణలు

- ప్రగతిభవన్ కేంద్రంగా సెటిల్‌మెంట్లు
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆరోపణ

సాక్షి, హైదరాబాద్: ధరణి పోర్టల్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వమే భూ ఆక్రమణలకు పాల్పడుతోందని కేంద్ర పర్యాటక, సాంస్కృతికశాఖల మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. ప్రగతిభవన్ కేంద్రంగా సెటిల్‌మెంట్లు చేస్తున్నారని ఆరోపించారు. ధరణి పేరుతో రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ.. వేలాది ఎకరాల భూమిని బినామీ కంపెనీలకు, రియల్ ఎస్టేట్ అనుచరులకు దోచి పెట్టడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కుమ్మక్కై హైదరాబాద్ చుట్టుపక్కల ప్రభుత్వ భూములను ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారని ధ్వజమెత్తారు. కిషన్‌రెడ్డి శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఎలాంటి లిటిగేషన్ లేని భూములను సైతం రాత్రికి రాత్రే ధరణి పోర్టల్‌లో ప్రొహిబిటెడ్ ల్యాండ్‌గా రికార్డ్ చేసి ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యపై దాదాపు 10 లక్షల దరఖాస్తులు అధికారులు, ప్రగతి భవన్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయంటే సమస్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చన్నారు. శుక్రవారం కూడా పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ వద్ద ఒకరు ఆత్మహత్యాయత్నం చేశారని తెలిపార. బీజేపీ అధికారంలోకి వచ్చాక ధరణితోపాటు అనేక విషయాల్లో ప్రజానుకూల నిర్ణయాలు తీసుకుంటామని ఒక ప్రశ్నకు బదులిచ్చారు.



ఓల్డ్ సిటీలో అధికారులకు స్వేచ్ఛలేదు

వందల కోట్లు పెట్టి కమాండ్ కంట్రోల్ రూమ్ కట్టిన రాష్ట్ర ప్రభుత్వం.. హైదరాబాద్‌లో టెర్రరిస్టులను గుర్తించకుండా ఏం చేస్తున్నట్టని నిలదీశారు. ఓల్డ్ సిటీలో అధికారులు స్వేచ్ఛగా పని చేసే పరిస్థితి లేదని, వారి మీద దాడులు జరుగుతున్నాయని తెలిపారు. ధర్నాలు, ఆందోళనలను అణచివేయడానికి, ఫోన్లను ట్యాప్ చేయడానికి ప్రభుత్వం పోలీసులను వాడుకుంటున్నది తప్పితే.. శాంతి భద్రతలపై పని చేయనీయడం లేదని మండిపడ్డారు. దీనికి జగిత్యాల సంఘటనే తాజా నిదర్శనమన్నారు. బీఆర్‌ఎస్ సర్కార్ స్టీరింగ్ తన చేతుల్లో ఉందని, ఫ్లడ్‌లైట్స్ వేయాలన్నా, తీయాలన్నా తామే చేయాలని ఓ ఎంపీ పేర్కొనడం చూస్తుంటే.. ప్రభుత్వం మజ్లిస్ చేతుల్లో బందీ అయిందని స్పష్టమౌతోందన్నారు.

సెక్రటేరియట్‌కు వెళతారా?

మహారాష్ట్ర బీఆర్‌ఎస్ నాయకుల బృందాన్ని స్పెషల్‌గా బస్సులో తీసుకెళ్లి నూతన సచివాలయాన్ని చూపుతారని, ఎమ్మెల్యే రాజాసింగ్‌ను మాత్రం సెక్రటేరియట్‌లోకి వెళ్లకుండా ఎందుకు అరెస్ట్ చేస్తారని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. టెక్స్‌టైల్ పార్కు తెలంగాణకు ప్రకటించి డ్రాఫ్టింగ్ తయారైనా.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అతీగతీ లేదని, ఎస్సీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇద్దామని కేంద్రం అనుకున్నా అకౌంట్ల వివరాలు పంపకుండా అడ్డుకుంటోందని కిషన్‌రెడ్డి మండిపడ్డారు.


CITROËN
PRESENTING THE
CITROËN C3
WITH 13 NEW FEATURES
More power to #ExpressYourStyle
SUMMER NIGHTS
CARNIVAL
13th - 14th MAY
10:00 AM - 10:00 PM
Book your C3 to participate in the
SCRATCH & WIN CONTEST
and win assured gifts*
NEW CITROËN C3
WINNER
WORLD URBAN CAR
2023 WORLD CAR AWARDS
RANGE STARTS @ ₹6.16 LAKH*
TURBO STARTS @ ₹8.28 LAKH*
PURETECH 82: 19.3 km/l*
PURETECH TURBO 110: 19.3 km/l*
WIN
ASSURED GIFTS* &
BENEFITS UP TO
₹60,000*
PURETECH
WITH HILL HOLD ASSIST
Best-in-class* 1.2L Gen 3 Turbo Engine
190Nm Torque & 110ps Power
with Auto Stop/Start
New MyCitroën Connect App
with 35 smart features
Advanced Safety Features
Hill Hold Assist, ESP,
ABS & TPMS
26cm Info10ment
with Wireless Mirroring &
Rear Parking Camera
FAST EXPANDING NETWORK
62 TOUCHPOINTS ACROSS THE COUNTRY
La Maison Citroën, Hyderabad: Banjara Hills, Ph. No. 72888 89949 | La Maison Citroën, Hyderabad: Nagole, Ph. No. 95053 68811 | La Maison Citroën, Visakhapatnam: NH-5, Akkayapalem, Ph. No. 79979 90561 La Maison Citroën, Chennai: Mount Road, Ph. No. 95009 44470 | La Maison Citroën, Chennai: OMR Road, Ph. No. 95009 88904 | La Maison Citroen, Mangalore: Old Kannur Check Post, Mangalore-Bangalore Highway, Ph. No. 80949 34243 | La Maison Citroën, Bengaluru: Hosur Road & Millers Road, Ph. No. 70755 52216 | La Maison Citroën, Coimbatore: Mettupalayam Road, Ph. No. 95007 24411 | La Maison Citroën, Calicut: Puthiyangadi, Ph. No. 97440 35353 | La Maison Citroën, Kochi: Maradu, Ph. No. 85939 77777 | For corporate/bulk bookings please reach out to sudeep.chakraborty@stellantis.com
*Ex-showroom Price. The mileage is certified by test agency under Central Motor Vehicle Rules, 1989. Images and illustrations are indicative and for informative purposes only. Actual color of vehicle & upholstery might differ. Accessories shown and features mentioned may not be part of the standard equipment. Citroën C3 was awarded "World Urban Car" at 2023 World Car awards on 5th April 2023, for more details please visit the official website of World Car Awards - https://www.worldcarawards.com/web/2023_results.asp. All benefits available from Citroën India dealers. Benefits on Citroën C3 upto ₹60,000 may vary from variant to variant. The Assured gift through scratch and win contest is valid for all India except for Tamil Nadu. Every Citroën C3 booking during 13th & 14th May 2023 will be able to participate in this contest but the gift redemption is valid for booking done on 13th & 14th May 2023 with full payment on or before 31st May 2023. The gifts included Choose Your Gift Voucher(Philips Juicer, IFB Microwave Oven, Philips Channel Speaker, Philips Mixer Grinder, Eureka Forbes Vacuum Cleaner), Amazon Pay Gift Card of ₹15,000, Fitbit Versa 4 Fitness Watch, JBL Cinema SB190 Deep Bass Soundbar, Amazon Pay Gift Card of ₹20,000, Fuel Voucher of ₹20,000, Gold Voucher of ₹20,000, Amazon Pay Gift Card of ₹25,000, Apple iPad with Wifi 9th Generation - 64GB & Apple iPhone13 - 128GB. The scheme is subject to change without prior notice.


Reliance
Reliance digital
PERSONALISING TECHNOLOGY
క్రికెట్ పై మరింత ప్రేమ పెరుగుతుంది
టెక్ పై ఇష్టం పెరుగుతుంది.
#MakeFriendsWithTechnology
₹5000 వరకు
ఇన్‌స్టెంట్ డిస్కౌంట్*
ఎంపికైన బ్యాంక్ కార్డులపై
NEVER BEFORE PRICE
UHD ANDROID LED
139.7 CM (55) JSW55ASUHD
₹53290 ₹32990
TCL Google TV
SMART UHD TV
165 CM (65) 65P635
₹124990 ₹46990*
*Price after Cashback
2 Year
LG NanoCell
139 CM (55) 55NANO
₹62990*
SAMSUNG
Neo QLED
139 CM (55) AND ABOVE
EMIs of ₹1990*
FREE** Samsung Sbar worth ₹59990 with Select NeoQled TVs
FROST-FREE
BPL 260 L
₹21990*
EMIs of ₹1833/-
LG 260L
₹24690*
EMIs of ₹2058/-
SAMSUNG 301 L
₹31490*
EMIs of ₹2624/-
*Prices are after bank cashback
SIDE BY SIDE
KELVINATOR 584 L
₹58990*
EMIs of ₹4916/-
LG 655L
₹96490*
EMIs of ₹8041/-
FREE* 46L MINI REFRIGERATOR WORTH ₹10990
*Prices are after bank cashback
COMBO OFFER
1.5T 5 STAR INVERTER AC
+
165L DIRECT COOL REFRIGERATOR
₹39990*
1.5T 3 STAR INVERTER AC
Starting from
₹27990*
LG INVERTER 1.5T RS-Q19CNZE EMIs of ₹1999*
LG INVERTER 1.5T RS-Q19KWZE EMIs of ₹1999*
FLAT ₹1000/- INSTANT DISCOUNT*
NEW LAUNCH
VIVO
X90 Series
₹64999*
Starting from
₹55999*
*Price post bank cashback
BENEFIT SMART CAMERA OR TWS WORTH UPTO ₹7999 @ ₹1
iPhone
14 PRO 512GB
₹159900*
Starting from
₹139900*
14 PRO MAX 512GB
₹169900*
Starting from
₹149900*
FREE* ONE MEMORY UPGRADE
DESERT COOLER
BAJAJ 55L
₹15290
₹9190*
HAVELLS 75L
₹17890
₹10699*
SYMPHONY 70L
₹14999
₹12990*
UP TO ₹20 000* CASHBACK ON LEADING BANKS ON SELECT TELEVISIONS & REFRIGERATORS
ALSO SHOP ON:
reliancedigital.in
MY JIO STORE
Jio DIGITAL LIFE
VISIT US AT: •NARSINGI,NEXT TO OM CONVECTION •NEXUS HYDERABAD MALL, GROUND FLOOR, KPHB • MIYAPUR, OPP. K.S. BAKERS, NEAR MIYAPUR X ROAD.• KONDAPUR X ROADS, BESIDE RATNADEEP SUPER MARKET •TOLICHOWKI, NEXT TO RELIANCE SMART BUILDING• NAGOLE, KINARA GRAND BUILDING, NEAR ALKAPURI X ROAD, OPP. GREEN HONDA CAR SHOWROOM •DILSHUKNAGAR, PILLAR NO: 1521, OPP.TO IDEAL JR.COLLEGE, VIJAYA DIAGNOSTICS LANE •GOWLIDODDY, Q CITY ROAD, BESIDE APARNA SHANGRILLA •NALLAGANDALA, TOWARDS CITIZEN HOSPITAL ROAD • MADINAGUDA, BESIDE HYUNDAI SHOWROOM • KUKATPALLY, OPP BJP OFFICE • BALANAGAR, A2A CENTRAL, OPP IDPL WATER TANK • NSL MALL, KPHB PHASE 5 • INORBIT MALL, LOWER GROUND FLOOR • KONDAPUR, SARATH CITY CAPITAL MALL• GACHIBOWLI, RELIANCE SMART BUILDING • ATTAPUR, BESIDE SOUTHINDIA SHOPPING MALL•SUN CITY, OPP HP PETROL PUMP • BANJARA HILLS, ROAD NO 12, BESIDE OHRIS• S R NAGAR, BESIDE METRO STATION • PUNJAGUTTA, BESIDE HYDERABAD CENTRAL• SECUNDRABAD,SD ROAD, BESIDE BASERAA HOTEL• EAST MARREDPALLY, NEAR GEETHA NURSING HOME• VIKRAMPURI, NEXT TO VACS BAKERY• SUCHITRA, SWAGATH GRAND BUILDING • ASRAO NAGAR, BESIDE PARIWAR RESTAURANT • NAGARAM, BESIDE SHIVALAYAM TEMPLE • NACHARAM, OPP TO ESI HOSPITAL • SHIVAM ROAD, SURABHI GRAND BUILDING • KACHIGUDA, BESIDE BALAJI RATANLAL SWEET HOUSE• HIMAYAT NAGAR, MPM MALL • MALAKPET, BESIDE MALAKPET GUNJ• SANTOSH NAGAR, NEAR IS SADAN X ROADS • RK PURAM: NEAR VICTORIA MEMORIAL METRO STATION• KOTHAPET: OPP PVT MARKET • HASTINAPURAM, NEAR TRAFFIC SIGNALS• VANASTHALIPURAM, BESIDE MANGALAYA SHOPPING MALL • UPPAL, HEMA DURGA MALL• RAMANTHAPUR, NEAR DOORDARSHAN. • NARAPALLY, MJR MALL • SIDDIPET: OPP GOVT HIGH SCHOOL, MOHINPURA STREET, MEDAK ROAD• JAGTIAL: NEAR ANGADI BAZAR, KRISHNA NAGAR • KARIMNAGAR: NEAR KAMAN CIRCLE, RAGHAVENDRA NAGAR.• ADILABAD: BESIDE TIRUMALA FILLING STATION, DASNAPUR.• KARIMNAGAR: OPP. SRR GOVT. COLLEGE, VIVEKANANDAPURI• MANCHERIAL: CCC ROAD, THOLLAVAGU• KHAMMAM: YST MALL, NST ROAD, OLD REVATHI THEATER AREA • RR COMPLEX, BESIDE DISTRICT COURT, VYRA ROAD, KHANAPURAM • MAHABUBNAGAR: CLOCK TOWER CIRCLE, BESIDE CMR MALL •ARMOOR: JR MALL, BESIDE RTC BUS STAND • NIZAMABAD: 2ND FLOOR, REALIANCE MALL, VINAYAK NAGAR • KAMAREDDY: BESIDE MUNICIPAL OFFICE, MAIN ROAD• NALGONDA: METRO COMPLEX, PRAKASSAM BAZAR, NEAR MAISAIH STATUE • SURYAPET: KUDA KUDA ROAD, BESIDE INDIAN OIL PETROL PUMP • WARANGAL: JAKOTIA COMPLEX, POCHAMMAMAIDAN, OPP RATNA HOTEL, MGM ROAD • HANUMAKONDA: ASIAN SRIDEVI MALL, FIRST FLOOR •KAKATIYA UNIVERSITY CROSS ROAD, NAYEEMNAGAR. | ALSO VISIT US AT: JAGTIAL | ADILABAD | WARANGAL | HANUMAKONDA | NIZAMABAD | SIDDIPET | KARIMNAGAR | MANCHERIAL | NALGONDA | KHAMMAM | MAHBUBNAGAR | KAMAREDDY | SURYAPET | ARMOOR | HYDERABAD | TO LOCATE YOUR NEAREST MYJIO STORE, SMS LOCATE <PINCODE> TO 561611
Unless specified, the retail prices shown are for 1 unit of the product.



నిందాస్తుతులను తుల్యంగా ఎంచేవాడు,
మౌనంగా ఉండేవాడు, ఉన్నదానితో సంతృప్తి పడేవాడు స్థిరమైన
బుద్ధి కల భక్తుడు నాకు ప్రియుడు.
– భగవద్గీత

సాక్షి

శనివారం, 13 మే 2023

కేజ్రీవాల్‌దే పైచేయి

ప్రజలెన్నుకున్న ప్రభుత్వానికి ఉండాల్సిన అధికారాలపై ఎనిమిదేళ్లుగా సాగిస్తున్న పోరులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎట్టకేలకు విజయం సాధించారు. మహారాష్ట్ర రాజకీయ సంక్షోభంలో అక్కడి గవర్నర్ వ్యవహారశైలిని తప్పుబడుతూ తీర్పునిచ్చిన గురువారం రోజే ఢిల్లీలో లెఫ్టినెంట్ గవర్నర్‌కీ(ఎల్‌జీ), అక్కడి ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ప్రభుత్వానికీ మధ్య సాగుతున్న వివాదంపై కూడా నిర్ణయాత్మక తీర్పు వెలువడింది. ఈ రెండు తీర్పులూ రెండు వేర్వేరు రాజ్యాంగ ధర్మాసనాలు ఇచ్చినా... ప్రాతినిధ్య ప్రజాస్వామ్య ప్రాధాన్యతనూ, ఎన్నికైన ప్రభుత్వాల విషయంలో వ్యవహరించాల్సిన తీరుతెన్నులనూ ఆ తీర్పులు నిర్దేశించాయి. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వానికెదురైన సమస్య ప్రత్యేకమైనది. అధికారుల బదిలీకి కూడా ప్రభుత్వానికి అధికారం లేదన్నట్టు అక్కడి ఎల్‌జీ వీకే సక్సేనా ప్రవర్తించారు. ఆ వివాదం పైనే ప్రస్తుత తీర్పు వెలువడింది. పోలీసు వ్యవస్థ, శాంతిభద్రతలు, భూసంబంధ అంశాల్లో మినహా ఇతర అధికారాల విషయంలో ఎల్‌జీకి అజమాయిషీ ఉండదనీ, ఢిల్లీ ప్రభుత్వ కేబినెట్ సలహాలకు ఆయన లోబడి ఉండాల్సిందేననీ ఈ ఏకగ్రీవ తీర్పు స్పష్టం చేసింది. ఆ వెంటనే కేజ్రీవాల్ సర్వీసు వ్యవహారాల కార్యదర్శిని బదిలీ చేశారు. రాగల రోజుల్లో మరిన్ని బదిలీలు ఉంటాయని ఆయన సంకేతాలిచ్చారు. వాస్తవానికి 2018లో అయిదుగురు సభ్యుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం వెలువరించిన మెజారిటీ తీర్పు ఇలాంటి సమస్యలకు ముగింపు పలికిందని అందరూ భావించారు. కానీ ఆ తర్వాత ఆప్ ప్రభుత్వం కొంతమంది అధికారులకు ఇచ్చిన బదిలీ ఉత్తర్వుల అమలు సాధ్యపడదని సర్వీసు వ్యవహారాల కార్యదర్శి చెప్పటంతో సమస్య మొదటికొచ్చింది. దానిపై ఆప్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టేయటం, సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనంలోని న్యాయమూర్తులిద్దరూ భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేయటంతో రాజ్యాంగ ధర్మాసనం ముందుకు ఈ కేసు వెళ్లింది. ఈలోగా 2021లో కేంద్రం 1991నాటి ఢిల్లీ ప్రభుత్వ రాజధాని ప్రాంత చట్టానికి సవరణలు తీసుకురావటం ద్వారా పాలనాపరమైన నిర్ణయాలపై ఎల్‌జీ ఆధిపత్యాన్ని ప్రతిష్ఠించింది. 2018 నాటి సుప్రీం తీర్పును వమ్ము చేయటమే ఈ సవరణ ఆంతర్యమని ఎవరికైనా అర్థమవుతుంది. అయితే ఢిల్లీ కూడా ఇతర కేంద్ర పాలిత ప్రాంతాల వంటిదేనన్న కేంద్రం వాదనతో 2018 లోనూ, ఇప్పుడూ కూడా సుప్రీంకోర్టు ఏకీభవించలేదు. 1991లో 69వ సవరణ ద్వారా రాజ్యాంగంలో చేరిన 239 ఏఏ అధికరణ ఇతర కేంద్ర పాలిత ప్రాంతాలకు భిన్నంగా ఢిల్లీ సర్కారుకు ప్రత్యేక ప్రతిపత్తినిచ్చిందని గుర్తుచేసింది. 2018 తీర్పులో ప్రస్తావించిన కేంద్ర పరిధిలోని మూడు అంశాల్లో సర్వీసు వ్యవహారాల గురించి ప్రత్యేకించి చెప్పకపోయినా అది కూడా అంతర్లీనంగా ఉన్నట్టేనని కేంద్రం వాదిస్తూ వస్తోంది. అయితే 239 ఏఏ అధికరణంలోని క్లాజు (3)(ఏ) ఢిల్లీ సర్కారుకు విస్తృతాధికారాలిస్తోందని తాజా తీర్పు స్పష్టం చేసింది.

దేశ రాజధాని కావటం వల్ల ఢిల్లీ ప్రభుత్వానికి ఉండే అధికారాలు పరిమితమైనవే. పూర్తి ప్రతిపత్తి ఉన్న రాష్ట్రాల అధికారాలే కుంచించుకుపోతున్న వర్తమానంలో, పరిమితుల చట్రంలో ఉండే ఆప్ ప్రభుత్వం తనదైన విధానాలను అమలు చేయటం ఎంత కష్టమో ఊహించుకోవచ్చు. ఢిల్లీ ప్రభుత్వానికి తగిన అధికారాలివ్వటంలో పార్టీలతో సంబంధం లేకుండా కేంద్రంలో ఉండే ప్రభుత్వాలు అలసత్వాన్నే ప్రదర్శిస్తూ వచ్చాయి. 1993లో ఢిల్లీలో అసెంబ్లీని పునరుద్ధరించిన నాటి నుంచీ ఈ డిమాండు వినిపిస్తూనే ఉంది. చిత్రమేమంటే కేంద్రంలో ఇతర ప్రభుత్వాలున్నప్పటి మాట అటుంచి వాజ్‌పేయి నాయకత్వంలోని ఎన్‌డీఏ ఏలుబడిలోగానీ, మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ఏలుబడిలోగానీ ఢిల్లీలో తమ పార్టీ సర్కార్లే నడుస్తున్నా ఏ నాయకత్వమూ ఢిల్లీ సర్కారుకు తగిన అధికారాలివ్వటానికి ముందుకు రాలేదు. ఢిల్లీలో బీజేపీ నేతలు మదన్‌లాల్ ఖురానా, సాహిబ్ సింగ్ వర్మ, సుష్మా స్వరాజ్‌లు ముఖ్యమంత్రులుగా పనిచేశారు. కాంగ్రెస్‌కు చెందిన షీలా దీక్షిత్ దీర్ఘకాలం ముఖ్యమంత్రిగా ఉన్నారు. ప్రజలెన్నుకున్న ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్నా తమను నామమాత్రావశిష్టం చేయటమేమిటన్నదే వీరందరి ప్రశ్న. ప్రజల ద్వారా ఎన్నికైన ఢిల్లీ దేశ రాజధాని ప్రాంత(ఎన్‌సీటీడీ) ప్రభుత్వాన్ని ప్రజలకు జవాబుదారీగా చేయాలని, అందుకోసం దానికి తగిన అధికారాలను కట్టబెట్టాలని దేశ కార్యనిర్వాహక వ్యవస్థ భావించలేదంటే... ఆ విషయంలో అయిదేళ్ల వ్యవధిలో రెండుసార్లు న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోక తప్పలేదంటే పరిస్థితెలా ఉందో అర్థమవుతుంది.

తాజా తీర్పు ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వానిదే పైచేయి తప్ప ఎల్‌జీది కాదని తేల్చింది. మూడు అంశాలు మినహా ఇతర విషయాల్లో ఢిల్లీ సర్కారుకు వేరే రాష్ట్రాలతో సమానంగా అధికారాలుంటాయని ఈ తీర్పు స్పష్టం చేసింది గనుక రెండు పక్షాలూ అనవసర వివాదాలకు స్వస్తి పలకాలి. కేజ్రీవాల్ స్థానంలో ఒక రాజకీయ నేత సీఎంగా ఉంటే ఇంత పట్టుదలగా పోరాడే వారు కాదేమో! ఆ సంగతలావుంచి ఆప్ సర్కారు చిన్నచూపు చూస్తున్నదని అక్కడ పనిచేసే ఐఏఎస్‌లు ఆరోపిస్తుంటారు. ఇద్దరు ఆప్ ఎమ్మెల్యేలు తమపై దౌర్జన్యం చేశారంటూ 2018లో సమ్మెకు కూడా దిగారు. రోజువారీ వ్యవహారాల్లో పట్టువిడుపులుండాలనీ, అధికారులతో సామరస్యంగా పోవాలనీ కేజ్రీవాల్ గుర్తించటం అవసరం. రాజకీయ నాయకత్వానికీ, పాలనా వ్యవస్థకూ మధ్య సామరస్యత ఉన్నప్పుడే ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించటం సాధ్యపడుతుందని ఆయన గ్రహించాలి. ఇకపై ఎల్‌జీ కూడా తన పరిధులకు లోబడి వ్యవహరించటం అవసరమని తెలుసుకోవాలి.

చరిత్రను మార్చడం ఏమార్చడమే!

విశ్లేషణ




డా॥ కత్తి పద్మారావు

చరిత్రను సృష్టించకపోయినా ఫరవాలేదు. కాని, దానికి మసిపూసి మారేడుకాయ చేయడం, లేదా అసలు పాఠ్యగ్రంథాల నుంచీ, చరిత్రపుస్తకాల నుంచీ తీసివేయడం కూడదు కదా! ఇవ్వాళ కేంద్ర పాలకులు ఈ దుశ్చర్యకు పూనుకున్నారు. 'ఒకే దేశం, ఒకే జాతి, ఒకే సంస్కృతి' వంటి నినాదాలతో రాజకీయాలు చేస్తున్న పెద్దల మాటలు నీటి మూటలని కొన్ని చారిత్రక అంశాలు తేల్చి చెబుతున్నాయి. అందుకే వీరు తమ సిద్ధాంతాల డొల్లతనాన్ని బయటపెట్టే చారిత్రక అంశాలకు తిలోదకాలు ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చారు. మానవ పరిణామ క్రమం, మొగలాయీ చక్రవర్తుల పాలనా కాలంలోని ఘట్టాలు వంటి అనేక అంశాలు ఆ విధంగా వీరి కత్తిరింపునకు బలయ్యాయి.

భారతదేశంలో పాలకులు చరిత్రను వక్రీకరించాలనే దుర్వ్యూహాలు పన్నుతున్నారు. హిందు మతవాద భావజాలం ఆధారంగా చరిత్రను బోధించాలనుకోవడం ఒక అసంబద్ధ చర్యే అవుతుంది. క్రీస్తు పూర్వం 7000 నుంచి 1500 మధ్యలో ఆవిర్భవించిన వైదిక సాహిత్యం... క్రీస్తు పూర్వం 50 వేల ఏళ్ల చరిత్రను కుదించి... భారతీయ మూలాలను దెబ్బతీసింది. రాతియుగాల నుంచీ మానవుడు నేటి ఆధునిక యుగాల వరకూ ఎలా పరిణామం చెందాడనేది మానవ మహాచరిత్రలో అందరూ తెలుసుకోవలసిన ముఖ్యమైన అంశం. ప్రస్తుతం మానవుడు ఉన్న స్థితికి... వందలు, వేల తరాల మానవులు అనుభవ పూర్వకంగా తెలుసుకున్న విజ్ఞానం, దాని ఆధారంగా చేసిన ఆవిష్కరణలు ఎలా కారణమయ్యాయనేది మానవ భవిష్యత్ గమనానికి అద్భుతమైన పాఠం. కానీ ఇవ్వాళ ఇంతటి ప్రాముఖ్యం ఉన్న మానవ పరిణామ క్రమాన్నీ, ఇతర చారిత్రక అంశాలనూ ఎన్‌సీఈఆర్టీ పుస్తకాల నుంచి కేంద్ర ప్రభుత్వం తొలగించడానికి నిర్ణయించడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి.

సంస్కృత భాషా గ్రంథాల్లో చేసిన కృత్రిమ కల్పనలు, వ్యుత్పత్తులు, నీచార్థాల ద్వారా భారతీయ మూలవాసుల సాంస్కృతిక మూలాలను దెబ్బతీయడానికి ప్రయత్నాలు జరిగాయి. సామర్థ్యమూ, శాంతి, సమన్వయము ప్రేమతో కూడిన మూలవాసుల భావనలను ధ్వంసం చేసే క్రమంలో బీభత్స, భయానక రసాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ చాలా చరిత్ర వక్రీకరణకు గురయ్యింది. భారతదేశానికి ఆర్యుల రాక ముందటి చరిత్ర భారతీయ మూలవాసులదీ, దళితులదీ అని హిందూవాద రచయితలకు తెలుసు. అయినా దాని ప్రస్తావన చరిత్ర రచనలో రానివ్వడం లేదు. చరిత్ర నిర్మాణానికి అవసరమైన పరికరాలనూ, ఆధారాలనూ పరిగణనలోకి తీసుకోకపోవడం సరి కాదు. చరిత్రతో మానవ పరిణామానికి, పురాతత్త్వ శాస్త్రానికి, శాసనాలకు, నాణేలకు ఉన్న అనుబంధాన్ని నిరాకరించి నెట్టివేయడం చారిత్రక ద్రోహమే. ఇప్పుడు పాఠ్యపుస్తకాల నుంచి కొన్ని అంశాలను తొలగించడాన్ని ఈ కోణంలోనే చూడాలి.

భారతదేశ చరిత్ర, సంస్కృతులను నిర్మించడంలో పురావస్తు శాస్త్రానిది తిరుగులేని పాత్ర. 19వ శతాబ్దపు చతుర్థ పాదంలో దేశంలో ఈ శాస్త్రం అడుగిడింది. ఎందరో ప్రముఖులైన బ్రిటిష్, పురాతత్వ వేత్తలు ఈ విజ్ఞానం అభివృద్ధి పొందటానికి ఎంతో తోడ్పడ్డారు. పురావస్తు శాస్త్రం వెలుగులో బయటపడ్డ కొత్త కొత్త మానవ అవశేషాలు, వాడిన పనిముట్లను ఆధారం చేసుకుని నాటి మనిషి ఆర్థిక, సామాజిక, విశ్వాస వ్యవస్థలను నిర్మిస్తూ వస్తున్నారు. అటువంటి చరిత్ర... మతాలు చెప్పే విషయాలకు పూర్తి భిన్నంగా ఉంటుంది. అందుకే మత తత్త్వవాదులు తమకు ఇబ్బంది అనుకున్న అంశాలను పాఠాల నుండి, చరిత్ర గంథాల నుండి మాయం చేయడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. లేదా తప్పుడు వ్యాఖ్యానాలు



చేస్తూ ఉంటారు. ఇప్పుడు చరిత్ర పాఠ్యాంశాల నుంచి మానవ పరిణామ క్రమాన్ని తొలగించడం ఇందుకు మంచి ఉదాహరణ.

ప్రసిద్ధ చరిత్రకారులు డీడీ కోశాంబి హిందూ పునరుద్ధరణ వాదం వల్ల వచ్చిన అనేక పరిణామాలను మన ముందుకు పరిశోధనాత్మకంగా తెచ్చారు. మూఢాచారాలు మానవ పరిణామాన్ని అడ్డుకుంటాయి అని చెప్పారు. వైదికవాదులు వ్యవసాయ సంస్కృతిని నిరసిస్తారు. కానీ వ్యవసాయం మీద వచ్చే అన్ని ఫలితాలు అనుభవిస్తారు. వాటిని దానం రూపంలో పొందుతారు. అయితే వ్యవసాయదారులను శూద్రులుగాను, వ్యవసాయ కూలీలగానూ, అతిశూద్రులుగానూ చూస్తారు. వీరు ఎంతో బౌద్ధ సాహిత్యాన్ని నాశనం చేశారు. బౌద్ధంలో దాగివున్న సమానతావాదం వీరికి వ్యతిరేకం. గుప్తుల కాలంలో అశ్వమేధ యాగాలతో క్రూరమైన హింస భారతదేశంలో కొనసాగింది. శూద్రులు, అతిశూద్రులు తీవ్ర వధకు గురయ్యారని ఆయన అన్నారు.

భారతదేశ చరిత్రలో నూతన అధ్యాయాన్ని నిర్మించిన అశోకుని మానవతావాద పాలనాముద్రను చెరిపివేయాలని గుప్త వంశంలో ప్రసిద్ధుడైన సముద్ర గుప్తుడు ఎలా ప్రయత్నించాడో రొమిల్లా థాపర్ తన 'భారతదేశ చరిత్ర'లో విశ్లేషణాత్మకంగా వివరించారు. 'ఈ శాసనం అశోకుని ఇతర శాసనాలతో విభేదిస్తుంది. మౌర్యపాలకుడు, గుప్తులకన్నా విశాలమైన సామ్రాజ్యాన్ని పరిపాలించినా అతడు తన అధికారాన్ని అమలు పరచటంలో చాలా సాత్వికంగా ప్రవర్తించాడు. అశోకుడు దిగ్విజయ యాత్రను వదులుకుంటే, సముద్ర గుప్తుడు దిగ్విజయాలలో తేలియాడాడు. అతడు ఉత్తర రాజస్థాన్‌లోని చిన్న చిన్న రాజ్యాల అధికారాన్ని కూలద్రోశాడు. ఫలితంగా వాయవ్య భారతంపై హూణుల దండయాత్ర, చివరి గుప్త రాజులకు దురదృష్టకరంగా పరిణమించింది'.

చరిత్రను వక్రీకరించాలనే ప్రయత్నం వలన భారతదేశ వ్యక్తిత్వానికి దెబ్బ తగులుతుందని తెలుసుకోలేక పోతున్నారు పాలకులు. ఇలా చేస్తే ఉత్పత్తి పరికరాలు కనిపెట్టిన దేశీయుల చరిత్ర మసకబారుతుంది. నదీ నదాలూ, కొండ కోనలూ, దట్టమైన అరణ్యాలూ, సారవంతమైన మైదానాలూ, చిట్టడవులూ... ఇలా విభిన్న ప్రాంతాల్లో ఎక్కడికక్కడ పరిస్థితులకు అనుకూలమైన జీవన పోరాట పద్ధతులు (స్ట్రాటజీస్)ను రూపొందించుకుని విభిన్న సాంస్కృతిక సమూహాలుగా జనం మనుగడ సాగించే క్రమంలో... అటువంటి సమూహాలను జయించి ఒకే రాజ్యంగానో, సామ్రాజ్యంగానో చేయాలని చేసిన ప్రయత్నాలు చరిత్రలో ఉన్నాయి. ఆ ప్రయత్నాలు కొన్నిసార్లు ఫలించినా... అదను చూసుకుని దేశీ సమూహాలు ఎక్కడి కక్కడ తిరుగుబాట్లు చేసి తమ అస్తిత్వాన్ని కాపాడుకుంటూ వచ్చాయి. మొగలాయీల కాలం కావచ్చు, బ్రిటిష్ వాళ్ల కాలం కావచ్చు... మూలవాసులైన ఆదివాసుల తిరుగుబాట్లు ఎన్నో మనకు ఇందుకు ఉదాహరణలుగా కనిపిస్తాయి.

ఈ చరిత్రను మరచి ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం 'ఒకే దేశం, ఒకే మతం, ఒకే జాతి, ఒకే సంస్కృతి' అనే నినాదాన్ని భుజానికి ఎత్తుకొని చరిత్రలోని ముఖ్యమైన ఘటనలను మాయం చేసే ప్రయత్నాలు చేస్తోంది. భారతదేశ మూలవాసులు ఏ మతాధిపత్యానికి, కులాధిపత్యానికి లొంగలేదు. స్వతంత్ర ప్రతిపత్తితో జీవించారు. మతం అనేది వ్యక్తిగత విశ్వాసంగానే మానవ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు... అత్యధిక కాలం మనుగడ సాగించింది.

చరిత్రకారుడు తారాచంద్ చెప్పినట్లు చరిత్ర అనేది అనేక వైవిధ్యాలను సమన్వయం చేస్తుంది. అంతేకాదు అనేక జాతులను, అనేక సంస్కృతులను, అనేక ధర్మాలను, అనేక వ్యక్తిత్వాలను, అనేక ప్రాంతాలను సమన్వయం చేస్తూ గమిస్తుంది. మొగల్ చక్రవర్తి అక్బర్ ఒక గొప్ప చక్రవర్తి. ఆయన చరిత్రను పాఠ్యాంశాల నుండి తొలగించినందువల్ల ఎంతో విలువైన చారిత్రక జ్ఞానాన్ని కోల్పోతాం. ఆయన కాలంలో భారతదేశంలో అనేకమైన మార్పులు జరిగాయి. అక్బరు పాలించిన సుదీర్ఘకాలంలో ఆయన ప్రతి 10 ఏళ్లకు ఒకసారి మారుతూ వచ్చాడు. మొదట హిందూ రాజ్యాలపై కత్తి దూసిన అక్బర్... ఆ తరువాత హిందూ రాజ్యాలతో సమన్వయానికి ఎక్కువ పనిచేశాడు. ఇటువంటి రాజనీతిజ్ఞుడి పాఠం సిలబస్ నుంచి తీసివేస్తే విద్యార్థులకు భారత చరిత్రపై సరైన అవగాహన కలుగదు.

నిజానికి అంబేడ్కర్, మహాత్మాఫూలే, పెరియార్ రామస్వామి నాయకర్, నారాయణ గురు, ఝల్కారీ బాయి... ఇలా అనేక మంది సామాజిక విప్లవకారుల ప్రభావం దేశం మీద ఎంతో ఉంది. వారి జీవన చిత్రాలను కూడా మన చరిత్రలో ప్రజ్వలింపచేయాలి. అప్పుడే దేశానికి మేలు. ప్రతీ విద్యార్థికి చరిత్ర అనే వెలుగు దిక్సూచి అవుతుంది. చరిత్రను వాస్తవంగా అర్థం చేసుకున్నప్పుడే, భారతదేశాన్ని గానీ, ప్రపంచాన్ని గానీ, పునఃనిర్మించే పనిలో విద్యార్థులు, ప్రజలు విజేతలు అవుతారు. అందుకే చరిత్రను రక్షించుకుందాం, దేశాన్ని రక్షించుకుందాం!

వ్యాసకర్త దళిత ఉద్యమ నేత । 98497 41695

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

యోధులకు జేజేలు



సీబీఎస్ఈ పదో తరగతి పరీక్షల్లో పాస్ అయిన 'పరీక్ష యోధులందరికీ' అభినందనలు. వారి తర్వాతి లక్ష్యాలు సఫలం కావాలని కోరుకుంటున్నాను. వాళ్లకు చక్కటి అకాడెమిక్ కెరియర్ ప్రాప్తించుగాక. తరగతి గదిని దాటి వాళ్లు ఇతర ఆకాంక్షలు కూడా ప్రయత్నించాలి.

– నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

డాలరే నయం



డాలర్‌ను మారకంగా లేకుండా చేయడాన్ని (డీ-డాలరైజేషన్) కోరుకోవడంలో భారతీయులు చిట్టచివర ఉండాలి. ఎందుకంటే అది చైనాకు అడ్వాంటేజీ అవుతుంది. చైనా లాంటి శత్రువుకీ; ఆధారపడలేని, ఆధిపత్య భావనను ప్రదర్శించే అమెరికా లాంటి 'మిత్రుడికీ' మధ్య నేను ఏ రోజైనా అమెరికానే ఎంపిక చేసుకుంటాను.

– సుశాంత్ సరీన్, సీనియర్ ఫెలో

అప్పుడే కాదు



'డీ-డాలరైజేషన్' అనేది చైనా ఆకాంక్ష. నిజమే, డాలర్ కఠినమైన దారిలో ప్రయాణించాల్సి ఉంది. కానీ ప్రపంచం అప్పుడే టెక్ దిగ్గజాలను కూడా జపాన్ యూనివర్సిటీ ప్రొఫెసర్లుగా మార్చే నియంతృత్వ చైనాకు తాళాలు అప్పగించడానికి సిద్ధంగా లేదు.

– మోనికా హాలన్, కాలమిస్ట్

ప్రచార సాధనాలు



కశ్మీర్ ఫైల్స్, కేరళ స్టోరీ అనేవి సినిమాలు కావు; రాజ్యం అండ కలిగిన దుష్ప్రచార సాధనాలు. ఒక్కో సినిమాతో సమాజంలోకి మతాన్ని ఎక్కిస్తున్నారు. లవ్ జిహాద్ అనేది ఇస్లామోఫోబిక్ కుట్ర సిద్ధాంతం తప్ప మరేమీ కాదు.

– ఆర్ఫా ఖానమ్ షేర్వానీ, జర్నలిస్ట్

పోటీ ఉండాలి



బీజేపీ తరఫున 2024 ఎన్నికల్లో మోదీకి ఎందుకు నేరుగా ప్రధాని అభ్యర్థిత్వం ఇవ్వాలి? ప్రధాని అభ్యర్థిని ఎన్నుకోవడానికి బీజేపీలోనే ఎందుకు నిష్పక్షపాత ఎన్నిక జరగకూడదు? పార్టీలో ఆయనకు ఎంత మద్దతుందో అసలు విషయం అప్పుడు తెలిసిపోతుందిగా!

– ఖుషీ సింగ్, వ్యాఖ్యాత

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ-మెయిల్: editpage@sakshi.com

ఇన్‌బాక్స్

బిగించిన పిడికిలి!

కార్మిక దినమైన మే ఒకటిన హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానాలో తుది శ్వాస విడిచిన అత్తినేని చిన్న ఓంకార్ పీడీయస్‌యూ చిహ్నమైన 'బిగించిన పిడికిలి' గుర్తులో కదలాడుతూనే ఉంటాడు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలోని కాలేజీ, హాస్టళ్ల భవనాలు, అటు విద్యానగర్, ఇటు తార్నాక చౌరస్తా దాకా ఉన్న ప్రహరీ గోడలపై ఓంకార్ వేసిన పిడికిలి బొమ్మలే కనబడేవి. విద్యార్థి ఉద్యమాలు వేడిని, రూపుని మార్చుకున్నా పాతకాలపు వైభవ శకలాలు వివిధ సందర్భాల్లో లేచి నిలబడుతుంటాయి. అలా ప్రగతిశీల విద్యార్థిగా లెఫ్ట్ భావజాలాన్ని ప్రచారం చేసిన ఓంకార్ మరణం ఓ సందర్భం.



అత్తినేని చిన్న ఓంకార్

1978లో జగిత్యాల నుండి ఉస్మానియా యూనివర్సిటీలో అడుగు పెట్టిన ఓంకార్ ఎంఏ జాగ్రఫీలో చేరాడు. వ్యక్తిగా ఆయన స్నేహశీలి, మాటల చెలిమె. ఆయన మాట్లాడే తీరు, వాడే భాష విలక్షణం. మాటమాటకీ మధ్య కొత్త సామెతను జోడించి అందరి దృష్టిని ఆకర్షించేవాడు. ఆయన పీడీఎస్‌యూ తరఫున పెయింటర్‌గా పనిచేయడానికే వర్సిటీకి వచ్చాడా అన్నంతగా తన పనిలో లీనమయ్యాడు.

ఉద్యమ బాటనే తప్ప ఉద్యోగం పట్ల ధ్యాస పెట్టని ఓంకార్ జాగ్రఫీలోనే పీహెచ్‌డీ చేసి యూనివర్సిటీలోని వివిధ విభాగాల్లో తాత్కాలిక పనులతో కాలం గడిపాడు. కొంతకాలం జాగ్రఫీ డిపార్ట్‌మెంట్‌లో ప్రొఫెసర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందాడు. అవివాహితుడిగానే జీవితం గడిపిన ఆయన 40 ఏళ్లకుపైగా యూనివర్సిటీని, ఉద్యమ గమనాన్ని పెనవేసుకొనే బతికాడు. గత కొంత కాలంగా వాస్క్యులార్ వ్యాధితో బాధపడుతున్న ఆయన ఇటీవల రెండు రోజులు నిమ్స్‌లో చికిత్స పొందుతూ గుండెపోటుతో మరణించాడు. ఆ విషాద వార్త తెలియగానే ఉద్యమ నేతలు, సహచరులు, మిత్రులు ఆసుపత్రి చేరుకొని తగిన ఏర్పాటు చేసి వీడ్కోలు పలికారు. 1978 జగిత్యాల జైత్రయాత్ర స్ఫూర్తితో రగిలిన వేడి రక్తపు ఉత్సాహాన్ని సమాజ మార్పునకు అప్పగించిన తరంలో ఒకడైన ఓంకార్ సార్థక జీవి.

– బి. నర్సన్, రచయిత

(నేడు హైదరాబాద్ ఎస్‌వీకేలో ఓంకార్ సంతాప సభ)

సారాంశం

సరికొండ చలపతి

...ఆఫర్ల కళకళ

ముందుగా ఎన్నికల భారతం అను ఓ వాట్సాప్ కథ..

ఒక ఊళ్లో సర్పంచ్ ఎన్నికలు జరగబోతున్నాయి, ఆ ఊరికి గత మూడుసార్లూ వరుసగా ఒకాయన సర్పంచ్‌గా పనిచేశాడు. ఈసారి కూడా ఆయనే అని ప్రజలు అనుకోసాగారు.


కానీ కొందరు యువనాయకులు, ఆయన మూడుసార్లూ గెలిచి తాను బాగుపడటం తప్ప ఊరికేమీ చేయలేదనీ, కాబట్టి తమకు అవకాశం ఇవ్వాలనీ ప్రచారం చేయసాగారు. అనేకానేక ఉచితాలు హామీగా ఇచ్చేస్తున్నారు. చెరువు తవ్విస్తామని, ఇంటింటికీ నీళ్ల ఇస్తామని, ఫ్రీ సిలిండర్లు ఇస్తామని, పక్కా ఇళ్లు నిర్మిస్తామని ప్రచారం చేసేస్తున్నారు. ప్రజలు కూడా క్రమక్రమంగా అటువైపు ఆలోచించసాగారు. వీళ్ల గెలిస్తే కాస్తో కూస్తో ఏమైనా చెయ్యక పోతారా అని ఆశ మొదలయ్యింది. దానితో కొత్త నాయకులకు బలం పెరగసాగింది.

....అయినా సర్పంచ్ గారు ఏమీ కంగారు పడకుండా నింపాదిగా ఉన్నాడు. ఉచితాలు, హామీలు పనిచేసి ఈసారి పదవి పోవడం ఖాయమని సర్పంచ్ అనుయాయులు ఆందోళన పడి సర్పంచ్ గారికి విషయం అంతా ఏకరువు పెట్టారు. సీన్ మారబోతోందని, జనం క్రమంగా ప్రతిపక్షం వైపు మొగ్గు చూపుతున్నారని ఆందోళన పడ్డారు. **ఆయన చిద్విలాసంగా నవ్వి ఈసారీ మనమే.. అని భరోసా ఇచ్చాడు.**

ప్రచారం క్లైమాక్స్‌కు వచ్చాక ఓ రోజు మీటింగ్ పెట్టి జనం అందరినీ పిలిచి అసలు విషయం చెప్పేశాడు. అంతే సీన్ మొత్తం రివర్సయింది. జనం మూడ్ మారిపోయింది.

ఏం చెప్పాడో చివరన చూద్దాం..

....



కన్స్యూమర్ భారతం..

ఆన్‌లైన్‌లో సమ్మర్ సేల్ బొనాంజా నడుస్తోంది. భారత్ కావాల్సినంత పెద్ద మార్కెట్. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, అర్బన్‌లాడర్... ఇలా అన్నీ పోటీలు పడి ఆఫర్‌లు ప్రకటిస్తున్నాయి. కొన్ని డిస్కౌంట్లు, కొన్ని గిఫ్ట్ కూపన్లు, కొన్ని ఫ్రీ ఆఫర్లు. నో కాస్ట్ ఈఎంఐలు.

అమ్మకాల హడావుడి..

మళ్లీ ఎన్నికల భారతానికి వస్తే దాదాపు ఇలాంటి ఆఫర్‌లే కనిపిస్తున్నాయి.. అనేక ఉచితాలు అనుచితాలు..

''రియల్ ఎస్టేట్, ఇతర వ్యాపారాల కన్నా లాభసాటిగా రాజకీయం మారినట్టుంది. ఇక్కడా బాగా లాభాలు వస్తాయనే భావన పెరుగుతోంది. ఓటర్లకు ఎంతిచ్చినా సులువుగా సంపాదించుకోవచ్చనే నమ్మకం రాజకీయాల్లో కలుగుతోంది. యూత్ రాజకీయాల్లోకి మొగ్గు చూపడానికి, ఓ కెరీర్‌గా తీసుకోవడానికి ఇదెంతో అనుకూలం..'

– ఎన్నికల ధోరణిని చూసిన ఓ పెద్దమనిషి కామెంట్. అవునవును అనిపించేలా.. పక్క స్టేట్‌లో ఆఫర్ల హడావుడి చూడండి

''యువతులు దొరకడం లేదని బాధపడకండి, మా నియోజక వర్గ పరిధిలో ఉన్న పెళ్లి కాని యువకులందరికీ పెళ్లిళ్లు జరిపిస్తాం...''

– ఇండిపెండెంట్ల హామీ.. ఎన్నికల పాంప్లెట్లలోనూ ముద్రించి మాట ఇస్తున్నారు.

....

ఉచితాలకు వ్యతిరేకం అని ప్రకటిస్తూ వచ్చిన బీజేపీ,. మూడు పండుగలకు మూడు ఉచిత సిలిండర్లు,.. రోజూ అరలీటరు నందిని పాలు ఆఫర్ చేసింది.

... మూడేం ఖర్మ ఐదు సిలిండర్లు ఇస్తామన్న జేడీఎస్

– ప్రతినెలా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ప్రతినెలా 10 కిలోల ఉచిత బియ్యం

నిరుద్యోగులకు రూ.4,500 భృతి ఇస్తామన్న కర్ణాటక కాంగ్రెస్..

– ఇలా ఆఫర్‌లు నడుస్తూనే ఉంటాయి. మార్కెట్ ఎకానమీలో కన్స్యూమర్‌కు చాయిస్‌లు పెరుగుతాయంటారు. ఇండియాలో ఎన్నికలు మంచి మార్కెట్ అయినట్టుంది. పార్టీలు పోటీ పడి ఆఫర్‌లు ఇస్తున్నాయి..

....

ఇంకా ఎన్నికలు కాసింత దూరంలో ఉన్న తెలంగాణలో కూడా ఆఫర్ సీజన్ ఎర్లీగానే మొదలయ్యింది.

– శానిటేషన్ సిబ్బందికి బీఆర్ఎస్ జీతం వెయ్యి పెంచితే.. ''ఇదేం గొప్ప.. మేం అధికారంలోకి వస్తే 2వేలు ఇస్తాం. ఉద్యోగ భద్రత కూడా కల్పిస్తాం.. '' అని బండి సంజయ్ హామీ ఇచ్చేశారు.

–''వంటగ్యాస్ సిలిండర్ రేట్లు తెగ పెరిగిపోయాయి.. మేం అధికారంలోకి వస్తే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని,,'' పాదయాత్రలో భట్టి చెప్పేశారు

....

– 18 ఏళ్లు నిండిన ప్రతి విద్యార్థినికి ఉచితంగా విద్యుత్ స్కూటర్

– నిరుద్యోగులకు నాలుగువేల భృతి

– తొలి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు

– నిరుద్యోగులకు 10 లక్షల దాకా వడ్డీలేని రుణం

... కాంగ్రెస్ హైదరాబాద్ డిక్లరేషన్

....

''ప్రజాస్వామ్యం ఎన్నికల మార్కెట్ అయి, ఓటర్ కన్స్యూమర్ అయి.. ప్రజా సేవ వ్యాపారం అయి....'' ...అంటూ బాధ పడే పాత చింతకాయ పచ్చడి మనుషులు ఇంకా ఉంటారు కానీ, ట్రెండ్‌ను ఫాలో అవడమే మనం చేయగలిగే పని.

– ఆ ట్రెండ్ నుంచి వచ్చిందే మనం పైన చెప్పుకున్న సర్పంచ్ ఐడియా. ఆ ఊరివారు ఆ ట్రెండ్ ఆకళింపు చేసుకున్నారు కనుకే సర్పంచ్ మాటకు ఓకే అనుకున్నారు.

ఇంతకీ సర్పంచ్ చెప్పిందేమిటంటారా..

'నేను మూడుసార్లు ఎన్నికయ్యాను – మన ఊరికి పెద్దగా ఏం చెయ్యలేదు. ఒప్పుకుంటాను. మొదటిసారి ఎన్నికయినప్పుడు ఓ ఇల్లూ, కాస్త పొలమూ సంపాదించుకున్నాను. రెండోసారి సర్పంచ్‌గా చేసి కూతురికి పెళ్లి చేశాను. అల్లుడికి అంతో ఇంతో ముట్టజెప్పాను. మూడోసారి అయ్యాక కొడుకుతో ఓ వ్యాపారం పెట్టించి మనవాళ్లలో కొందరికి ఉద్యోగాలిప్పించాను.

ఇక నాకంటూ సొంత బాధ్యతలు ఏమీ లేవు..

... కనుక నేను ఇక ముందు ఏం చేసినా మీ కోసమే చేస్తాను.

నన్ను కాదని కొత్తవాళ్లను ఎన్నుకుంటారా ... అది మీ ఇష్టం. నాకొచ్చే నష్టమేమీ లేదు. కాకపోతే నాలాగే కొత్తవాళ్లు ఇవన్నీ చేసుకుని, కాస్తో కూస్తో వెనకేసుకునే సరికి మరోపదిహేనేళ్లు పడుతుంది. ఆ పదిహేనేళ్లు మీకు ఖాళీ చేతులే... ఆ తర్వాత మీ ఖర్మ...

– అని కండువా దులుపుకుని లేచి వెళ్లిపోయాడు


ఇదీ ఫ్రీ ఆఫరే.. ఈ సారి ప్రజా సేవ ఫ్రీ..

మీకూ తెలిసి పోయిందిగా ఎవరు గెలిచారో..

....

సుందర హనుమ

హనుమంతుడు శక్తిశాలి. వ్యాకరణ పండితుడు. సూర్యదేవుడినే గురువుగా చేసుకొని విద్య నేర్చుకున్న ధీశాలి. గొప్ప స్నేహితుడు. భాషను ఎంతవరకు ఉపయోగించాలో తెలిసినవాడు. మహాభారత యుద్ధ సమయంలో అర్జునుని రథకేతనంపై కపిధ్వజంగా నిలిచి ఆయనకు విజయాన్ని సమకూర్చాడు. అష్టసిద్ధి, నవనిధులకు హనుమను యజమానిగా కీర్తిస్తారు.



రామాయణంలో హనుమను వాల్మీకి గొప్ప మాటల చతురునిగా నిర్మించారు. మైనాకుడు ఆతిథ్యం స్వీకరించమని అడిగిన సందర్భంలో సమయం లేని కారణంగా ఒకటిన్నర శ్లోకాలలో ఏడు వాక్యాలను ఇమిడ్చి చెప్పడంలో కపివరుని చాతుర్యం తెలుస్తుంది. మంచి స్నేహానికి గొప్ప ఔదార్యానికి ఏడు మాటలు సరిపోవూ?

'సుందరకాండ'కు ప్రధానమైన పాత్ర హనుమ. ఈ పేరును ఊహించి కథను గుర్తించలేము. దీనికో అర్థవివరణ ఉంది. 'సుందరః వానరో కపిః' సుందర శబ్దం వానరానికి మరో పేరు. 'సుతరాం ఆద్రియతే ఇతి సున్దరః'

మిక్కిలి ఆదరింపబడే వారు సుందరులు. అందమంటే ఆనందాన్ని కలిగించేది. సుందరకాండలో హనుమ అందమైన వాడు. రామాయణమంతా ఆయన మనో సౌందర్యం దృశ్యమానమవుతుంది. సుందరకాండలో మరింత శోభాయమానంగా వర్ణిస్తారు వాల్మీకి. పోయిన వస్తువు దొరికినప్పుడు కలిగే ఆనందం సుందరం! సీతాన్వేషణలో హనుమకు తాను అనుకున్నది దొరికింది, అనగా కనిపించడం జరిగింది కదా!

– భమిడిపాటి గౌరీశంకర్

(రేపు హనుమజ్జయంతి)

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు, వైశాఖ మాసం, **తిథి:** బ.అష్టమి ఉ.8.09 వరకు, తదుపరి నవమి, **నక్షత్రం:** ధనిష్ఠ ప.12.59 వరకు, తదుపరి శతభిషం, **వర్జ్యం:** రా.7.46 నుండి 9.11 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.5.32 నుండి7.14 వరకు, **అమృతఘడియలు:** తె.4.42 నుండి 6.10 వరకు (తెల్లవారితే ఆదివారం); **రాహుకాలం:** ఉ.9.00 నుండి 10.30 వరకు, **యమగండం:** ప.1.30 నుండి 3.00 వరకు, **సూర్యోదయం:** 5.32, **సూర్యాస్తమయం:** 6.19.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును. టోల్ ఫ్రీ నం: 1800 425 9899


Reliance
Growth is Life
FASHION FACTORY
BRANDS FOR LESS
TILL 21ST MAY
BUY 2 GET 3
FREE
ON ALMOST EVERYTHING
Pepe Jeans LONDON
Levi's
Lee
Lee Cooper
Wrangler
Raymond
johnplayers jeans
KILLER
TWILLS
avaasa
TIGC THE INDIAN GARAGE CO
FASHION FACTORY
BRANDS FOR LESS
STORES IN HYDERABAD: ATTAPUR, PILLAR NO. 125 | JUBILEE HILLS, BESIDE MADHAPUR METRO STATION
KARKHANA, BESIDE MCDONALD'S | KOTHAPET, NEAR VICTORIA MEMORIAL METRO STATION | KUKATPALLY, NSL MALL
LINGAMPALLY, BHEL CROSS ROAD | TOLICHOWKI, ABOVE PASSPORT OFFICE
Scan for store location
STORE MANAGER: 7670804964 / 63010999909
@rel_fashionfactory
@FashionF_IND
@rel.fashionfactory

క్లుప్తంగా

ఎదురుకాల్పుల్లో మావోయిస్టు మృతి

దుమ్ముగూడెం(తెలంగాణ): ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా కేర్లపాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సిరిసెట్టి సమీపంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఓ మావోయిస్టు మృతి చెందాడు. సిమెల్, గోగుండా కొండలపై పెద్ద ఎత్తున మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో ఎస్టీఎఫ్, సీఆర్పీఎఫ్, డీఆర్జీ బలగాలు గాలింపు చేపట్టాయి. గురువారం రాత్రి భద్రతా బలగాలు కూంబింగ్ ముగించుకుని వస్తుండగా కోడెల్‌పరా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు దాడి చేశారు. వెంటనే భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరపగా, మావోయిస్టులు కాల్పులు జరుపుతూనే పారిపోయారు. అనంతరం ఘటనాస్థలంలో ఓ మావోయిస్టు మృతదేహంతో పాటు ఆయుధాలు, మందుగుండు సామగ్రి లభ్యమయ్యాయని, మరో ఐదుగురు మావోయిస్టులకు గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు.

సిసోడియా కస్టడీ పొడిగింపు

న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలెదుర్కొంటున్న ఆప్ నేత మనీశ్ సిసోడియా కస్టడీని కోర్టు మరోసారి పొడిగించింది. జ్యుడీషియల్ కస్టడీ గడువు ముగియడంతో అధికారులు శుక్రవారం సిసోడియాను రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు జడ్జి ఎంకే నాగ్‌పాల్ ఎదుట హాజరుపరిచారు. అధికారుల వినతి మేరకు సిసోడియా కస్టడీని జూన్ 2వ తేదీ వరకు పొడిగిస్తూ జడ్జి ఆదేశాలిచ్చారు. ఈ కేసులో ఆరోపణలకు ప్రాథమిక ఆధారాలున్నాయన్న కోర్టు మార్చి 31న సిసోడియా పెట్టుకున్న బెయిల్ దరఖాస్తును కొట్టివేసిన విషయం తెలిసిందే.

ఆ ఎమ్మెల్యేల అనర్హతపై తొందరగా తేల్చాలి: ఉద్ధవ్

ముంబై: శివసేనపై తిరుగుబాటు చేసిన 16 మంది ఎమ్మెల్యేల అనర్హతపై అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నర్వేకర్ తొందరగా నిర్ణయం తీసుకోవాలని శివసేన(యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే డిమాండ్ చేశారు. మహారాష్ట్ర రాజకీయ సంక్షోభంపై గురువారం సుప్రీంకోర్టు కీలక ఉత్వర్తులు జారీ చేసిన నేపథ్యంలో శుక్రవారం ఉద్ధవ్ ఠాక్రే తాజా డిమాండ్ చేశారు. ఇదే అంశంపై స్పీకర్‌కు లేఖ రాస్తామని చెప్పారు. సుప్రీంకోర్టు కాల పరిమితి విధించినందున 16 మంది ఎమ్మెల్యేల రాజకీయ భవితవ్యాన్ని స్పీకర్‌సాధ్యమైనంత త్వరితంగా తేల్చాల్సి ఉందన్నారు. ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం చట్ట విరుద్ధమని సుప్రీంకోర్టు వ్యాఖ్యలను బట్టి అర్థం చేసుకోవచ్చని చెప్పారు. చేతనైతే ఎన్నికలు పెట్టి ప్రజల తీర్పును కోరేందుకు సిద్ధం కావాలంటూ ఉద్ధవ్ బీజేపీకి కూడా సవాల్ విసిరారు.

ముమ్ముందు వైద్యమంతా.. ఏఐమయమే!



మనిషి మెదడు, కృత్రిమ మేధ రెండింట్లో ఏది గొప్ప అన్న చర్చ ఇప్పటిది కాదు. ఏఐ చాట్‌బాట్ల రాకతో ఇది మరింత ఊపందుకుంది. ఏఐ వల్ల ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావనేది ఒక వాదన. దీనివల ఉద్యోగావకాశాలు తగ్గిపోవడమే గాక తప్పుడు సమాచారం మొదలుకుని ప్రాణహాని దాకా ఎన్నో సమస్యలు తలెత్తవచ్చనే వాదన మరొకటి. వెనకాముందూ చూసుకోని పక్షంలో అంతిమంగా కృత్రిమ మేధ మానవాళిని పూర్తిగా తన గుప్పెట్లో పెట్టుకుంటుందని భయపడేవాళ్లూ ఉన్నారు. ఈ చర్చోపచర్చలతో నిమిత్తం లేకుండా ఏఐ ఇప్పటికే మన జీవితాల్లోకి పూర్తిగా చొచ్చుకొస్తోంది. కీలకమైన ఆరోగ్య రంగంలోనూ కృత్రిమ మేధ వాడకం నానాటికీ పెరిగిపోతోంది. ముమ్ముందు దీని పరిణామాలెలా ఉంటాయన్నది ఆసక్తికరం...

కృత్రిమ మేధతో ఉపయోగాలెన్నో..
అలాగని సమస్యలూ లేకపోలేదు
విచక్షణతో వాడుకోవడమే కీలకం

ఏ కంప్యూటరో, మరోటో తనకిచ్చిన సమాచారాన్ని అర్థం చేసుకొని, పూర్తిగా విశ్లేషించి అచ్చం మనిషి మాదిరిగా ప్రతిస్పందించగలగడమే కృత్రిమ మేధ అని చెప్పుకోవచ్చు. అలా చూస్తే ఆరోగ్య రంగంలో కృత్రిమ మేధ వాడకం ఈనాటిది కాదు. గుండె పరీక్షల్లో మొదటిదైన ఈసీజీ మొదలుకుని అల్ట్రా సౌండ్, ఎకో కార్డియోగ్రఫీ, సీటీ స్కాన్, ఎమ్మారై వంటి పరికరాల్లో ఏఐ వాడకం ఏళ్లుగా ఉన్నదే. వీటిల్లో మొత్తం ప్రక్రియను పర్యవేక్షించి రిపోర్టు జనరేట్ చేసేది ఏఐ సాయంతోనే. కంటిలోని రెటీనా ఫొటోలను చూసి సమస్యను పసిగట్టడంలో ఏఐ ఇప్పటికే కంటి డాక్టర్లతో పోటీపడుతోంది. రొమ్ము క్యాన్సర్లను ప్రాథమిక దశలోనే గుర్తించడంలోనూ కీలకపాత్ర

ఇప్పటికే వినియోగంలో...

పోషిస్తోంది. యాంజియోగ్రాం తదితర అతి సంక్లిష్టమైన వైద్య వీడియోలను కూడా సమగ్రంగా చక్కని చికిత్స మార్గాలను సూచించే దిశగా దూసుకుపోతోంది ఏఐ! మెదడులోని న్యూరాన్ల ఆధారంగా కనిపెట్టిన డీప్ లెర్నింగ్ కాన్సెప్టు ఏఐలో అత్యంత కీలకం. ఇచ్చిన సమాచారాన్ని అర్థం చేసుకోవడంతో సరిపెట్టకుండా తన దగ్గర అప్పటికే ఉన్న సమాచారంతో క్రోడీకరించి, విశ్లేషించి, మరింత మెరుగైన, సమగ్రమైన ఫలితాలు వెల్లడించడం దీని ప్రత్యేకత.

ఎన్నో ఉపయోగాలు...

- వైద్యులు–రోగి సంభాషణను, పరీక్ష ఫలితాలను బట్టి కచ్చితమైన రోగ నిర్ధారణ చాట్ జీపీటీ ఫోర్ వంటి చాట్‌బాట్లతో ఇప్పటికే సాధ్యపడుతోంది.
- డిశ్చార్జ్ సమయంలో ఇచ్చే ట్రీట్మెంట్ చార్ట్‌లోని మందులను గుర్తించి, వాటి సైడ్ ఎఫెక్టులు తదితరాలను రోగికి స్పష్టంగా చెబుతుంది. డ్రగ్స్ తాలూకు నెగెటివ్ ఇంటరాక్షన్స్‌పై అలర్ట్ చేయగలుగుతుంది.
- మెడికల్ రికార్డుల నిర్వహణలో ఏఐ బాగా ఉపయోగపడనుంది. తద్వారా డాక్టర్లకు ఎంతో సమయం ఆదా చేయడమేగాక రోగి సమాచారాన్నంతా లోతుగా విశ్లేషించి సమగ్రమైన డిశ్చార్జ్ సమ్మరీని అలవోకగా అందిస్తుంది.
- ఇన్సూరెన్స్ పేపర్లను సరిగా విశ్లేషించి క్లెయిం సులువుగా, త్వరగా జరిగేలా చూస్తుంది. మెడికల్ డిసీజ్ కోడింగ్‌లోనూ బాగా ఉపయోగపడుతుంది.
- వైద్య విద్యలోనైతే ఏఐ విప్లవాన్నే తేనుంది! సంక్లిష్టమైన అంశాలను బొమ్మలు, టేబుల్స్‌లా, చార్టుల రూపంలో విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా చెప్పటంలో, మెడికల్ రీసర్చ్‌లో కీలక పాత్ర పోషించనుంది.
- రోబోటిక్ పరికరాలతో మమేకమై సంక్లిష్టమైన ఆపరేషన్లలో వైద్యులకు సహకరించనుంది.
- కోవిడ్ వంటి మహమ్మారులను ముందుగానే గుర్తించడంలోనూ ఏఐ ఉపయోగపడొచ్చు.
- టెలీ మెడిసిన్‌నూ ఏఐ కొత్త పుంతలు తొక్కించగలదు. రోగి ఆస్పత్రికి వచ్చే పని లేకుండానే సమస్య గుర్తింపు, వైద్యం, పర్యవేక్షణ జరిగిపోతాయి.
- కొత్త మందులను కనిపెట్టడం మొదలుకుని జన్యు అధ్యయనం ద్వారా ప్రతి వ్యక్తికీ పర్సనలైజ్డ్ మెడిసిన్ సూచించగలదు.



సమస్యలూ తక్కువేమీ కాదు...

- ఆరోగ్య సమాచారం తాలూకు గోప్యత చాలా కీలకం. ఏఐతో దీనికి చాలా ముప్పుంటుంది.
- ఏఐ సలహాలు అన్నివేళలా కరెక్టుగా కాకపోవచ్చు. కొన్ని రకాల వైద్య సలహాలివ్వడంలో చాట్‌జీపీటీ వంటివి చిత్త భ్రాంతికి గురైనట్టు ఇప్పటికే తేలింది. అలాగని వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సి వస్తే వైద్యులకు అదో అదనపు బరువుగా మారొచ్చు.
- డ్యూటీ డాక్టర్ల పనులను ఏఐ ఇప్పటికే చేసేస్తోంది. కనుక మెడికల్ ట్రాన్స్‌క్రిప్షన్ వంటి హెచ్చు నైపుణ్యం అక్కర్లేని ఉపాధి అవకాశాలకైతే ఏఐ సమీప భవిష్యత్తులోనే పూర్తిగా గండి కొట్టవచ్చు.
- ప్రజారోగ్యానికి సంబంధించిన విధాన నిర్ణయాలను ఏఐ ప్రభావితం చేస్తే వాటిలో వ్యక్తి స్వేచ్ఛ వంటివాటికి ప్రాధాన్యం లేకుండా పోవచ్చు.


చివరగా...
ఆరోగ్య రంగంపై ఏఐ ప్రభావాన్ని అధ్యయనం చేసేందుకు ప్రఖ్యాత న్యూ ఇంగ్లండ్ జనరల్ ఆఫ్ మెడిసిన్ ఓ కొత్త జర్నల్‌నే ప్రారంభించనుంది. ఇరువైపులా పదునున్న కత్తి వంటి ఏఐని విచక్షణతో వాడుకోవాల్సిన బాధ్యత మాత్రం అంతిమంగా మనదే.



ఇన్‌పుట్స్- డాక్టర్ ఎం.ఎస్.ఎస్.ముఖర్జీ, సీనియర్ కార్డియాలజిస్ట్

ఆయనో జంటిల్మన్ జడ్జి

జస్టిస్ మహేశ్వరి వీడ్కోలు కార్యక్రమంలో సీజేఐ





జస్టిస్ మహేశ్వరి వీడ్కోలు కార్యక్రమంలో మాట్లాడుతున్న సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్

న్యూఢిల్లీ: జస్టిస్ దినేశ్ మహేశ్వరిని 'జెంటిల్‌మ్యాన్ జడ్జి'అంటూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ డీవై చంద్రచూడ్ అభివర్ణించారు. 2019లో సుప్రీంకోర్టులో నియమితులై నాలుగేళ్ల కు పైగా సేవలందించిన జస్టిస్ మహేశ్వరి ఈ నెల 14న పదవీ విరమణ చేయనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటైన జస్టిస్ మహేశ్వరి వీడ్కోలు కార్యక్రమానికి జస్టిస్ డీవై చంద్రచూడ్ అధ్యక్షత వహించారు. 'అలహాబాద్ హైకోర్టులో ఉన్నప్పటి నుంచి జస్టిస్ మహేశ్వరితో నాకు పరిచయం ఉంది. ఇద్దరం అలహాబాద్, లక్నో బెంచ్‌ల్లో ఉండేవాళ్లం. లక్నోలో ఆయన నా సీనియర్. జస్టిస్ మహేశ్వరి జెంటిల్‌మ్యాన్ జడ్జి, ఫ్రెండ్లీ జడ్జి'అని జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు.'విధుల్లో ఉండగా చివరిసారిగా నిగ్రహాన్ని ఎప్పుడు కోల్పోయారనే విషయం ఆయనకు కూడా గుర్తులేదని కచ్చితంగా చెప్పగలను. టెంపర్ అనేది జస్టిస్ మహేశ్వరి డిక్షనరీలోనే లేదు. ఆయన అంతటి సహనం, ప్రశాంతతలతో ఉంటారు'అని కొనియాడారు. అనంతరం జస్టిస్ మహేశ్వరి ప్రసంగించారు. 'ఇతరుల సహకారం లేకుండా ఏ వ్యక్తి ఈ విధులను నిర్వహించలేడు. మనమంతా కలిసి పనిచేశాం'అంటూ ఉద్విగ్నభరితమయ్యారు. సుప్రీంకోర్టులో మోస్ట్ సీనియర్ జడ్జిల్లో జస్టిస్ మహేశ్వరి ఆరోవారు. ప్రస్తుతం పూర్తి సామర్థ్యంతో నడుస్తున్న సుప్రీంకోర్టులో జస్టిస్ మహేశ్వరి రిటైర్‌మెంట్‌తో జడ్జీల సంఖ్య 33కు తగ్గనుంది.

'ఈ-ఫైలింగ్ 2.0' ప్రారంభం

సుప్రీంకోర్టు ప్రాంగణంలో ఈ-ఫైలింగ్ 2.0 సదుపాయాన్ని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ శుక్రవారం ప్రారంభించారు. దీనిద్వారా న్యాయవాదులు ఏ సమయంలోనైనా కేసులు ఆన్‌లైన్ ద్వారా ఫైల్ చేయొచ్చన్నారు. దీన్ని అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ-ఫైలింగ్ సాఫ్ట్‌వేర్ ద్వారా కేసులు ఫైల్ చేయడంతోపాటు తర్వాత వాటి స్థితిగతులను ఇతర కోర్టులు, ట్రిబ్యునళ్లలో ఉన్న కేసుల స్టేటస్‌ను సైతం తెలుసుకోవచ్చని వెల్లడించారు.

ఇమ్రాన్‌కు రెండు వారాలు బెయిల్



ఇస్లామాబాద్: అల్-ఖదీర్ ట్రస్టుకు భూమి బదలాయింపు కేసులో పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి, తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పీటీఐ) పార్టీ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్‌కు ఊరట లభించింది. ఇస్లామాబాద్ హైకోర్టు డివిజన్ బెంచ్ ఆయనకు రెండు వారాలపాటు బెయిల్ మంజూరు చేసింది. దేశంలో నమోదైన ఇతర ఏ కేసుల్లోనూ ఆయనను సోమవారం వరకు అరెస్టు చేయొద్దని ఆదేశించింది. అలాగే ఈ నెల 9వ తేదీ తర్వాత ఇమ్రాన్‌పై నమోదైన అన్ని కేసుల్లో ఈ నెల 17 బెయిల్ మంజూరు చేసింది. జిలే షా హత్య కేసులో మరో ధర్మాసనం ఇమ్రాన్‌కు ఈ నెల 22 దాకా బెయిల్ ఇచ్చింది. ఇమ్రాన్‌ను అరెస్టు చేయడం చట్టవిరుద్ధమని పాకిస్తాన్ సుప్రీంకోర్టు తేల్చిచెప్పిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు సూచన మేరకు ఆయన ఇస్లామాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ నిమిత్తం ఇమ్రాన్‌ను అధికారులు పటిష్టమైన భద్రత మధ్య శుక్రవారం హైకోర్టులో హాజరుపర్చారు. ఆయనకు రెండు వారాలపాటు బెయిల్ మంజూరు చేస్తూ డివిజన్ బెంచ్ ఉత్తర్వు జారీ చేసింది.


పీటీఐ నేతల అరెస్టు

ఇమ్రాన్ ఖాన్ పార్టీ పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ నేతలపై షహబాజ్ సర్కారు గురిపెట్టింది. ఇద్దరు పీటీఐ కీలక నేతలను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఇమ్రాన్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన షిరీన్ మజారీని, ఆమె కుమార్తె, లాయర్ ఇమాన్ హజీర్-మజారీని అదుపులోకి తీసుకున్నారు. వారిద్దరూ పీటీఐలో కీలకంగా పనిచేస్తున్నారు. పలువురు ఇతర నేతలను ఇప్పటికే అరెస్టు చేశారు.

నేడే కర్ణాటక తీర్పు

ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం

మధ్యాహ్నం కల్లా తుది ఫలితాలపై స్పష్టత	తేలనున్న 2,615 మంది అభ్యర్థుల భవితవ్యం	హంగ్ వస్తే ఏం చేయాలన్న దానిపై పార్టీల సమాలోచనలు	ఎమ్మెల్యేలను రిసార్టులకు తరలించేందుకు ఏర్పాట్లు



సాక్షి, బెంగళూరు: ఉత్కంఠకు మరికొన్ని గంటల్లో తెరపడనుంది. మొత్తం 2,615 మంది అభ్యర్థుల తలరాత ఏమిటో తేలిపోనుంది. రాజకీయ పార్టీలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న కర్ణాటక శాసనసభ ఎన్నికల ఫలితాలు శనివారం వెలువడనున్నాయి. ఓట్ల లెక్కింపునకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఉదయం 8 గంటలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల(ఈవీఎం) తెరపై ఎన్నికల ఫలితం కనిపించడం ప్రారంభం కానుంది. కౌంటింగ్ కోసం రాష్ట్రవ్యాప్తంగా 36 కేంద్రాలు ఏర్పాటు చేశారు. తుది ఫలితాలపై మధ్యాహ్నం కల్లా ఒక స్పష్టమైన చిత్రం ఆవిష్కృతం అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో రాష్ట్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

ప్రభుత్వం మాదే: బొమ్మై

ఎన్నికల్లో తమకే సంపూర్ణ మెజార్టీ లభిస్తుందని కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ధీమా వ్యక్తం చేశారు.సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటయ్యే ప్రసక్తే లేదన్నారు. పార్టీ సహచర నాయకులతో కలిసి మాజీ సీఎం బీఎస్ యడియూరప్పను శుక్రవారం ఆయన నివాసంలో కలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తమ పార్టీ సొంతంగా పోలింగ్ బూత్ స్థాయిలో ఓటింగ్ సరళిని పరిశీలించిందని మేజిక్ ఫిగర్ దాటుతామన్న విశ్వాసం తమకి ఉందన్నారు. హంగ్ అసెంబ్లీ వస్తే బీజేపీ వైఖరి ఎలా ఉంటుందన్న ప్రశ్నకు ఊహాగానాలను తాను విశ్వసించనని చెప్పారు. తమకి మెజార్టీ ఖాయమని స్పష్టం చేశారు. ఈ సారి ఎన్నికల్లో అత్యధికంగా 73.19% పోలింగ్ నమోదైంది. ఎగ్జిట్ పోల్స్‌లో అత్యధిక సంస్థలు కాంగ్రెస్‌కే స్వల్ప మొగ్గు వస్తుందని వెల్లడించాయి.

సంప్రదింపులు.. బేరసారాలు

కర్ణాటకలో అధికారం చేజిక్కించుకునేందుకు ఇప్పటికే పార్టీలు తీవ్ర కసరత్తు చేస్తున్నాయి. నేతలు వరుసగా సమావేశాలు, చర్చలు జరుపుతున్నారు. గెలుపోటముల లెక్కలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 224 సీట్లను గాను 113 సీట్లు సాధించాలి. కనీసం సాధారణ మెజార్టీ సాధిస్తామని బీజేపీ, కాంగ్రెస్ ధీమాగా చెబుతున్నాయి. మ్యాజిక్ ఫిగర్‌కు చేరువగా వచ్చి ఆగిపోతే హంగ్ పరిస్థితులు రానున్నాయి. అందుకే కచ్చితంగా గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థులపై పార్టీలు కన్నేశాయి. స్వతంత్ర అభ్యర్థులపైనా దృష్టి పెట్టాయి. వారితో సంప్రదింపులు, బేరసారాలు జరుపుతున్నట్లు తెలిసింది. హంగ్ ఏర్పడితే చేపట్టాల్సిన కార్యాచరణపై కాంగ్రెస్ పెద్దలు చర్చించారు. ఇక బీజేపీ నేతలు కూడా సమాలోచనాల్లో మునిగిపోయారు. శుక్రవారం ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై మాజీ సీఎం యడియూరప్ప నివాసానికి వెళ్లి మాట్లాడారు. జేడీ(ఎస్)లో ఇంకా ఎలాంటి సమావేశాలు నిర్వహించలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో అందరి చూపు ఆ పార్టీ పైనే ఉంది. జేడీ(ఎస్) నేత, మాజీ సీఎం కుమారస్వామి సింగపూర్ పర్యటనకు వెళ్లారు. రాష్ట్రంలో హంగ్ వస్తే తమ ఎమ్మెల్యేలను రిసార్టులకు తరలించేందుకు పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. ఎమ్మెల్యేగా నెగ్గిన వారంతా శనివారం సాయంత్రంలోగా బెంగళూరుకు చేరుకోవాలని ప్రధాన పార్టీల నుంచి ఆదేశాలు వెళ్లినట్లు తెలిసింది.

బుధవారం జరిగిన ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 73.19 శాతం పోలింగ్ నమోదైన సంగతి తెలిసిందే.

ప్రధాన పార్టీల నడుమ హోరాహోరీ

ఈ ఎన్నికల్లో అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోరు ఉంటుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. కొన్ని సర్వేలు బీజేపీ మళ్లీ గెలుస్తుందని తెలియజేశాయి. స్వల్ప మెజార్టీతో కాంగ్రెస్ నెగ్గే అవకాశం ఉన్నట్లు మరికొన్ని సర్వేల్లో వెల్లడయ్యింది. జేడీ(ఎస్) కింగ్‌మేకర్ మారే అవకాశాలు కొట్టిపారేయలేమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కర్ణాటకలో గత 38 ఏళ్లుగా అధికార పార్టీ వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చిన దాఖలాలు లేవు. ఆ ఆనవాయితీని బద్దలు కొట్టాలన్న లక్ష్యంతో అధికార బీజేపీ శ్రమించింది. మరోవైపు ఈ ఎన్నికలపై కాంగ్రెస్‌కు భారీ ఆశలే ఉన్నాయి. వీటిలో గెలిస్తే పార్టీల్లో కొత్త ఉత్సాహం వస్తుందని, వచ్చే ఏడాది జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో తామే అతిపెద్ద పార్టీగా అవతరిస్తామని కాంగ్రెస్ లెక్కలు వేసుకుంటోంది. తీర్పు ఎవరికి అనుకూలంగా ఉండనుందన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

ఆర్యన్‌ఖాన్‌ను వదిలేసేందుకు రూ.25 కోట్లు!

ఎన్సీబీ మాజీ అధికారి వాంఖెడేపై సీబీఐ అభియోగాలు

న్యూఢిల్లీ: బాలీవుడ్ బాద్‌షా షారూక్‌ఖాన్ కుమారుడు ఆర్యన్‌ఖాన్‌ను మాదకద్రవ్యాల కేసులో ఇరికించకుండా ఉండడానికి రూ.25 కోట్లు డిమాండ్ చేశారన్న ఆరోపణలపై ఎన్సీబీ మాజీ అధికారి సమీర్ వాంఖేడెపై సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. శుక్రవారం ముంబై, ఢిల్లీ, రాంచీ, కాన్పూర్‌లలో మొత్తం 29 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. 2021, అక్టోబర్ 2న ఒక క్రూయిజ్ షిప్‌లో డ్రగ్స్‌ని సేవించాడన్న ఆరోపణలపై ఆర్యన్‌ఖాన్‌ను ఎన్సీబీ అరెస్ట్ చేయడం, ఆ తర్వాత క్లీన్ చిట్ ఇవ్వడం తెలిసిందే. వాంఖెడే దర్యాప్తు చేసిన ఈ కేసులో తప్పులుతడకలు ఉన్నాయని సిట్ దర్యాప్తులో ఇప్పటికే తేలింది. ఆర్యన్‌ను కేసు నుంచి వదిలేయడానికి రూ.25 కోట్లు డిమాండ్ చేశారన్న ఆరోపణలపై సీబీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలు పెట్టింది. వాంఖెడె అడ్వాన్స్ కింద రూ.50 లక్షలు తీసుకున్నారని తమకు సమాచారం ఉందని సీబీఐ అధికారులు తెలిపారు.

లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరి పోటీ: బీజేడీ

భువనేశ్వర్: ఏ పార్టీతోనూ తమకు పొత్తు లేదని, ఏ కూటమిలోనూ తాము భాగస్వామి కాదని ఒడిశాలో అధికార బిజూ జనతాదళ్(బీజేడీ) సీనియర్ నాయకుడు ఒకరు చెప్పారు. వచ్చే ఏడాది జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని, దీనిపై తమ అధినేత నవీన్ పట్నాయక్ ఇప్పటికే స్పష్టత ఇచ్చారని తెలియజేశారు. అన్ని పార్టీలతో సమదూరం పాటిస్తున్నామని వివరించారు. ఒడిశా రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధే తమ ప్రధాన అజెండా అని వెల్లడించారు. నవీన్ పట్నాయక్ మిత్రుడైన బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ప్రతిపాదిస్తున్న థర్డ్ ఫ్రంట్‌కు దూరంగా ఉంటామని అన్నారు. నవీన్ పట్నాయక్ గురువారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. థర్డ్ ఫ్రంట్‌లో తమ పాత్ర ఏమీ ఉండదని స్పష్టం చేశారు. నవీన్ పట్నాయక్ అంతకుముందు నితీశ్ కుమార్‌తో భేటీ అయ్యారు. వారు ఏం మాట్లాడుకున్నారన్నది తెలియరాలేదు.

ఎన్ఈపీతో 'ప్రాక్టికల్' బోధన

అఖిలభారత ఉపాధ్యాయుల సదస్సులో మోదీ



గాంధీనగర్: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం గుజరాత్ పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. వివిధ కార్యక్రమాల్లో ఆయన పాలుపంచుకున్నారు. అఖిల భారత ఉపాధ్యాయుల సదస్సులో ప్రధాని మాట్లాడుతూ కొత్త జాతీయ విద్యా విధానంతో (ఎన్ఈపీ) బోధనలో సమూల మార్పులు వస్తాయని చెప్పారు. ఒకప్పుడు విద్యార్థులు పుస్తకాలు చూసి బట్టీ పట్టడమే ఉండేదని కానీ ఈ కొత్త విద్యావిధానం ప్రాక్టికల్ లెర్నింగ్‌పై దృష్టి పెట్టిందని అన్నారు. దీనిని క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. ప్రాథమిక విద్య విద్యార్థులకు వారి వారి మాతృభాషలోనే ఉండాలని అప్పుడే విద్యార్థుల్లో ప్రతిభాపాటవాలు వెలికి వస్తాయని చెప్పారు. మన దేశంలో ఆంగ్ల భాషలో బోధనకే అధిక ప్రాధాన్యం ఉందని ప్రస్తుతమున్న పోటీ ప్రపంచంలో తల్లిదండ్రులు కూడా పిల్లల్ని ఇంగ్లీషు మీడియంలో చదివించడానికి ఇష్టపడుతున్నారని ప్రధాని చెప్పారు. దీని వల్ల గ్రామాల్లోని ప్రతిభ ఉన్న ఉపాధ్యాయులు, నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వారికి సరైన అవకాశాలు రావడం లేదన్నారు. ఎన్ఈపీతో ఈ సమస్యలన్నీ తొలగిపోతాయని ప్రధాని మోదీ వివరించారు.

ప్రభుత్వ పథకాల్లో వివక్షకు తావు లేదు

గాంధీనగర్‌లో మహాత్మా మందిర్ ప్రారంభోత్సవంతో పాటు రూ.4,400 కోట్ల విలువైన ప్రాజెక్టులకి ప్రధాని శంకుస్థాపన చేశా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల్లో కుల, మత వివక్షకు తావు లేదని అర్హులైన అందరికీ అవి చేరుతున్నాయని చెప్పారు. నిజమైన లౌకికవాదం ఉన్న చోట వివక్ష కనిపించదని అన్నారు. అందరూ సంతోషంగా ఉండడానికి కృషి చేయడం కంటే మించిన సామాజిక న్యాయం మరొకటి లేదని అభిప్రాయపడ్డారు. 70% మంది మహిళల సాధికారతకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) పథకం ఒక పనిముట్టులా నిలిచిందని ప్రభుత్వ పథకాలన్నీ నూటికి నూరు శాతం లబ్ధి దారులకు చేరేలా చర్యలు చేపట్టామన్నారు.

డిఫాల్ట్ బెయిల్ పిటిషన్లను విచారించవచ్చు

న్యూఢిల్లీ: డిఫాల్ట్ బెయిల్ కోరుతూ దాఖలయ్యే పిటిషన్ల విచారణపై సుప్రీంకోర్టు శుక్రవారం స్పష్టతనిచ్చింది. క్రిమినల్ కేసుల్లో దర్యాప్తు అధికారులు గడువులోగా చార్జిషీట్ దాఖలు చేయకపోతే డిఫాల్ట్ బెయిల్ కోరుతూ నిందితులు దాఖలు చేసే పిటిషన్లను హైకోర్టులు, ట్రయల్ కోర్టులు విచారించవచ్చంది. 60 నుంచి 90 రోజుల్లో చార్జిషీట్ దాఖలు చేయకుంటే నిందితులు డిఫాల్ట్ బెయిల్‌కు అర్హులు. విచారణ పూర్తవకుండానే అసంపూర్తి చార్జిషీట్‌ను దాఖలు చేసినా డిఫాల్ట్ బెయిల్ పొందవచ్చని రీతూ ఛాబ్రియా కేసులో జస్టిస్ కృష్ణమురారి, జస్టిస్ సీటీ రవికుమార్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఏప్రిల్ 26న తీర్పు వెలువరించింది. కేవలం నిందితులకు డిఫాల్ట్ రావొద్దన్న కారణంతో చార్జిషీట్ దాఖలు చేయొద్దని సూచించింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ తీర్పును ఉపసంహరించుకోవాలని కోరింది. ఈడీ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. కింది కోర్టులు రీతూ ఛాబ్రియా కేసు తీర్పుపై ఆధారపడాల్సిన అవసరం లేదని, డిఫాల్ట్ బెయిల్ పిటిషన్లపై విచారణ కొనసాగించవచ్చని స్పష్టం చేసింది.

కేంద్రంపై సుప్రీంకు ఆప్

ఢిల్లీ ప్రభుత్వాధికారులపై పాలనపరమైన అధికారాలన్నీ రాష్ట్ర ప్రభుత్వానివేనంటూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా ఈ విషయమై కేంద్రానికి, ఆప్ సర్కారుకు మధ్య గొడవలు సద్దుమణగడం లేదు. ప్రభుత్వ సేవల శాఖ కార్యదర్శి ఆశిష్ మోరే బదిలీని కేంద్రం అడ్డుకుంటోందని కేజ్రీవాల్ ప్రభుత్వం శుక్రవారం సుప్రీంకోర్టుకు ఫిర్యాదు చేసింది. దీనిపై విచారణకు వచ్చే వారం ధర్మాసనాన్ని ఏర్పాటు చేస్తామని సీజేఐ పేర్కొన్నారు.

'అదానీ' విచారణకు 3 నెలలు?

అదానీ గ్రూప్ అవకతవకల ఆరోపణలపై విచారణకు సెబీకి మరో మూడు నెలలు గడువివ్వాలని యోచిస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. విచారణలో సెబీ వైఫల్యముందన్న వాదనలను తిరస్కరించింది. సెబీ నివేదికను తమ నిపుణుల కమిటీ అధ్యయనం చేశాక దానిపై తేలుస్తామని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ ధర్మాసనం స్పష్టం చేసింది.

కేరళ స్టోరీపై నిషేధం ఎందుకు?

ది కేరళ స్టోరీ సినిమాను ఎందుకు నిషేధించారో చెప్పాలంటూ తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు సీజేఐ ధర్మాసనం నోటీసులిచ్చింది. ''ఇతర రాష్ట్రాలు ఏ సమస్యా లేకుండా సినిమాను ప్రదర్శిస్తున్నాయిగా! దానివల్ల ఏమీ జరగలేదు. మరి మీరెందుకు నిలిపివేశారు? సినిమా నచ్చకపోతే ప్రజలే తిరస్కరిస్తారు'' అని వ్యాఖ్యానించింది.



హక్కుల వీరుని యాదిలో

మూలవాసుల హక్కుల కోసం జీవితాంతం ఉద్యమించిన స్టాండింగ్ బేర్ గౌరవార్థం అమెరికా శుక్రవారం విడుదల చేసిన పోస్టల్ స్టాంప్ ఇది. నేటివ్ అమెరికన్లు కూడా మనుషులేనని, వారికీ అన్ని విషయాల్లోనూ చట్టప్రకారం అందరి మాదిరిగానే సమాన హక్కులుంటాయని వాదించి, 1879లో ఆ మేరకు చరిత్రాత్మక కోర్టు తీర్పు రావడానికి ప్రధాన కారకునిగా నిలిచారాయన.

జస్టిస్ అభిషేక్‌రెడ్డికి హైకోర్టు వీడ్కోలు



జస్టిస్ అభిషేక్‌రెడ్డి దంపతులను సత్కరించి, జ్ఞాపికను అందిస్తున్న చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ దంపతులు

సాక్షి, హైదరాబాద్: బదిలీపై పట్నా హైకోర్టుకు వెళుతున్న న్యాయమూర్తి జస్టిస్ ఎ.అభిషేక్‌రెడ్డికి హైకోర్టు శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ అధ్యక్షతన మొదటి కోర్టుహాల్‌లో సమావేశమైన న్యాయమూర్తులు.. అభిషేక్‌రెడ్డి సేవల్ని కొనియాడారు. అడ్వొకేట్ జనరల్(ఏజీ) బీఎస్ ప్రసాద్, ఇతరులు ప్రసంగించారు. ఇన్నాళ్లు తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ జస్టిస్ అభిషేక్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అభిషేక్‌రెడ్డి దంపతులను జస్టిస్ ఉజ్జల్ భూయాన్ దంపతులు సత్కరించి జ్ఞాపికను అందజేశారు. బార్ అసోసియేషన్ కూడా జస్టిస్ అభిషేక్‌రెడ్డిని సత్కరించింది.

ఆస్తుల విభజనకు కమిటీ నియమించండి

- సుప్రీంకోర్టుకు ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి
- తెలంగాణ, కేంద్ర ప్రభుత్వాలకు నోటీసులు

సాక్షి, న్యూఢిల్లీ: తెలుగు రాష్ట్రాల మధ్య ఆస్తుల విభజనకు సంబంధించి విశ్రాంత న్యాయమూర్తితో కమిటీ వేయాలని సుప్రీంకోర్టుకు ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. కేంద్రం అభిప్రాయం తెలుసుకున్న సుప్రీంకోర్టు ఈ అంశాన్ని పరిశీలిస్తామని పేర్కొంది. రూ.1.42 లక్షల కోట్లకు సంబంధించిన ఆస్తుల విభజనపై ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ ఎంఎం సుందరేశ్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారించింది. ఏపీ ప్రభుత్వం తరఫు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. నోటీసులు ఇచ్చి ఐదు నెలలు గడిచినా తెలంగాణ ప్రభుత్వం ఇంకా కౌంటరు దాఖలు చేయలేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించగలదా అని అదనపు సొలిసిటర్ జనరల్ (ఏఎస్జీ) నటరాజన్‌ను అడిగిన ధర్మాసనం కౌంటరు ఎందుకు దాఖలు చేయలేదని తెలంగాణ తరఫు న్యాయవాదిని ప్రశ్నించింది. నాలుగు వారాలు గడువు ఇవ్వాలని తెలంగాణ న్యాయవాది ధర్మాసనాన్ని కోరారు. ఈ విషయమై నటరాజన్‌ను ధర్మాసనం ప్రశ్నించగా.. చేసే అవకాశం ఉందని ఏఎస్జీ సమాధానమిచ్చారు. వాదనల అనంతరం నాలుగు వారాల్లో కౌంటరు దాఖలు చేయాలని తెలంగాణ, కేంద్ర ప్రభుత్వాలను ధర్మాసనం ఆదేశించింది. రిజాయిండర్ దాఖలకు రెండు వారాలు గడువిచ్చిన ధర్మాసనం తదుపరి విచారణ జులై చివరి వారానికి వాయిదా వేసింది.

హిందూ శక్తిని చాటేందుకే 'ఏక్తా యాత్ర'

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్
- బస్సు గొడవలో ఎస్ఐ సస్పెన్షన్‌ను ఖండించిన సంజయ్



కరీంనగర్‌టౌన్: తెలంగాణలో హిందూ సంఘటిత శక్తిని చాటేందుకు ఈనెల 14న కరీంనగర్‌లో లక్ష మందితో 'హిందూ ఏక్తా యాత్ర'నిర్వహిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తెలిపారు. అసోం సీఎం హిమంత బిశ్వశర్మ, బీజేపీ తెలంగాణ ఇన్‌చార్జి తరుణ్ ఛుగ్ తోపాటు 'ది కేరళ స్టోరీ'సినిమా యూనిట్ హిందూ ఏక్తా యాత్రకు రానున్నట్లు ఆయన చెప్పారు. హిందువులంతా స్వచ్ఛందంగా హాజరై సంఘటిత శక్తిని చాటాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మాజీ ఎంపీ చాడ సురేశ్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మరో నేత డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి తదితరులతో కలసి ఆయన వైశ్యభవన్ వద్ద హిందూ ఏక్తా యాత్ర ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సు గొడవ ఘటనలో జగిత్యాల ఎస్ఐని సస్పెండ్ చేయడంతోపాటు ఆయన భార్యపైనా కేసులు నమోదు చేయడాన్ని ఖండించారు. దీనిపై శనివారం జగిత్యాల బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ప్రకటించారు. నర్సంపేటలో జూనియర్ పంచాయతీ కార్యదర్శి సోనీ ఆత్మహత్యపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.





బౌద్ధ శిల్పాలను తరలించొద్దు

అడ్డుకున్న ఫణిగిరి వాసులు



ఫణిగిరిలో పురావస్తు శాఖాధికారులను అడ్డుకుంటున్న గ్రామస్తులు

నాగారం: దక్షిణ కొరియా, న్యూయార్క్‌లో జరగనున్న అంతర్జాతీయ ప్రదర్శనలకు సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఫణిగిరి బౌద్ధ క్షేత్రం బౌద్ధ శిల్పాలు, విగ్రహాలను శుక్రవారం తరలిస్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ మేరకు పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు, అసిస్టెంట్ డైరెక్టర్ బుజ్జి, టీఏ అనిత, ఢిల్లీ పురావస్తు మ్యూజియం క్యూరేటర్ ఉద్గల్ విగ్రహాలను తరలించేందుకు ప్రయత్నించగా గ్రామస్తులు అడ్డుకున్నారు. గతంలో కూడా ఫణిగిరి బౌద్ధక్షేత్రంలో లభించిన బౌద్ధ విగ్రహాలను అంతర్జాతీయ ప్రదర్శనలకు తరలించి, తిరిగి గ్రామానికి తీసుకురాలేదని ఆరోపించారు. గ్రామంలోనే శాశ్వత మ్యూజియం నిర్మించి బౌద్ధ శిల్పసంపద, చారిత్రక ఆధారాలను భద్రపరచాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ ప్రదర్శనకు విగ్రహాలను తరలించడం ద్వారా గ్రామానికి గుర్తింపు వచ్చేలా చర్యలు తీసుకుంటామని పురావస్తు శాఖాధికారులు లిఖిత పూర్వకంగా హామీ ఇచ్చినా గ్రామస్తులు అంగీకరించకపోవడంతో చేసేదిలేక విరమించుకున్నారు.

15న జిల్లా కేంద్రాల్లో కాంగ్రెస్ కిసాన్‌సెల్ నిరసనలు

సాక్షి, హైదరాబాద్: ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈనెల 15న అన్ని జిల్లా కేంద్రాల్లో ఆందోళనలు చేపట్టాలని టీపీసీసీ కిసాన్ సెల్ పిలుపునిచ్చింది. తడిసిన ధాన్యం కొనుగోలు, తరుగు పేరిట 10 కిలోల వరకు దోపిడీ, మొక్కజొన్న కేంద్రాల ఏర్పాటు తదితర డిమాండ్లతో ఈ ఆందోళన చేపట్టనున్నట్లు టీపీసీసీ కిసాన్‌సెల్ అధ్యక్షుడు సుంకెట అన్వేశ్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తూకం వేయగానే రైతులకు ట్రాక్‌షీట్ ఇవ్వాలని, మిల్లర్లతో రైతులకు ఎలాంటి సంబంధం లేకుండా కొనుగోళ్లు చేపట్టాలని అన్వేశ్‌రెడ్డి డిమాండ్ చేశారు.



shop.bajajelectricals.com | +91 70399 20000 | ఉచిత హోమ్ సర్వీస్* 022 4128 0000 | consumercare@bajajelectricals.com
*నియమ నిబంధనలు వర్తిస్తాయి. 'సూపర్‌టఫ్'™ టెక్నాలజీ అనేది బజాజ్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ యొక్క ట్రేడ్‌మార్క్. సూపర్‌టఫ్™ టెక్నాలజీలో ఉంటాయి. సెల్ఫ్‌గార్డ్ కెపాసిటర్, ఫియరోషీల్డ్ బేరింగ్, సర్జ్‌ప్రొటెక్ట్ మోటారు, డ్యూరాకోట్ కాపర్ మరియు కరోసేఫ్ లాక్కర్ లను. **IS 1709 ప్రకారం పరీక్షించబడినది. ^ASTM B117 ప్రకారం పరీక్షించబడినది.
^^IEC 61000-4-5 ప్రకారం పరీక్షించబడినది. ఉపకరణాల చిత్రాలు ప్రాతినిధ్యం వహించేవి. మరిన్ని వివరాల కొరకు సందర్శించండి: www.bajajelectricals.com/terms-and-conditions/2023
SCAN TO KNOW MORE

మళ్లీ గోవా 'మద్యం' కలకలం

కూకట్‌పల్లి పరిధిలో పట్టుకున్న ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్

సాక్షి, హైదరాబాద్, శంషాబాద్: రాష్ట్రంలో గోవా మద్యం కలకలం రేపుతోంది. కామారెడ్డి జిల్లాలో గోవా మద్యాన్ని పట్టుకుని వారం రోజులు గడవకముందే హైదరాబాద్‌లో మళ్లీ ఈ మద్యం పట్టుపడింది. కూకట్‌పల్లిలో బుధవారం రాత్రి 100 కేసుల వరకు గోవా మద్యం పట్టుబడ్డట్టు రికార్డుల్లో చూపారు. కానీ వాస్తవానికి రెండు కంటెయినర్ల మద్యం దొరికిందని తెలుస్తోంది. ఎక్సైజ్ అధికారులు మాత్రం కేవలం 100కేసులే చూపించారని అంటున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వెల్లువలా వస్తున్న మద్యాన్ని నియంత్రించడంలో ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం విఫలం అయిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మన రాష్ట్రంలో ధరలు ఎక్కువగా ఉండడంతో ఇతర రాష్ట్రాల నుంచి మద్యం వస్తుందన్న కారణంతో రాష్ట్రంలో మద్యం ధరలు తగ్గిస్తూ ఇటీవల సర్కారు నిర్ణయం తీసుకున్నప్పటికీ ఈ మద్యం ప్రవాహం ఆగకపోవడం ఎక్సైజ్ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది.

ఎయిర్‌పోర్టులో 111 మద్యం బాటిళ్ల స్వాధీనం..

శంషాబాద్, చేవెళ్ల, శేరిలింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్ అధికారులు సంయుక్తంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టులో గురు, శుక్రవారాల్లో తనిఖీలు చేపట్టగా గోవా నుంచి ఎక్సైజ్ సుంకం చెల్లించకుండా తీసుకువచ్చిన మొత్తం 111 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు గోవా నుంచి వచ్చిన ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు.

राष्ट्रीय उर्दू भाषा विकास परिषद्

قومی کونسل برائے فروغِ اردو زبان

NATIONAL COUNCIL FOR PROMOTION OF URDU LANGUAGE
Ministry of Education, Department of Higher Education, Government of India
Farogh-e-Urdu Bhawan, FC-33/9, Institutional Area, Jasola, New Delhi-110 025
Ph.:011-49539000, Fax:49539099

Admission Notice

Diploma in "Computer Applications, Business Accounting and Multilingual DTP"- CABA-MDTP
Joint Certification by NCPUL & NIELIT Chandigarh

NCPUL Ministry of Education, Govt. of India

NIELIT Chandigarh Centre Ministry of Electronics and Information Technology, Govt. of India

Important Dates for the session July, 2023

Submission of Registration form by the students	: 1st June,2023
Interview by selection committee	: 2nd & 3rd June,2023
Display of final list of selected candidates	: 6th June,2023
Payment of fees by selected candidates	: 9th June,2023
Receipt of list of candidates with Registration fees at NCPUL	: 19th June,2023
Commencement of Classes	: 3rd July,2023

Course Contents:
Module I: Fundamentals of Information Technology **Module II:** Internet Technology and Web Designing **Module III:** Financial Accounting Using Tally & Personality Development **Module IV:** Emerging trends in IT **Module V:** Multilingual DTP **Module VI:** Artificial Intelligence and Machine Learning Python **Module VII:** Practical & Project Work

Eligibility: For admission to CABA-MDTP course eligibility will be Matric or recognized equivalent qualifications. Students should have attained age of 15 years for Matric & 17 years for 10+2 and must be below the age of 35 years on the date of application.

Duration: one year. No. of seats : 40

Fee: Students admitted will be required to pay a monthly fee of Rs. 250/-p.m. However in case of "A class" cities fee will be Rs.500/- P.M. (Accredited Centres could charge double amount).

The Council has launched One Year Diploma in Urdu Language on Distance Education mode through English & Hindi Medium. Passing in Diploma in Urdu Language is compulsory.

For Prospectus please contact the CABA-MDTP centres of your locality. The list of CABA- MDTP Centres with all details is available on Council's website www.urducouncil.nic.in

Dr. Aquil Ahmad
Director

నవోదయ విద్యాలయ సమితి

విద్యా మంత్రిత్వ శాఖ, పాఠశాల విద్యా మరియు అక్షరాస్యత శాఖ,
భారత ప్రభుత్వం పరిధిలోని స్వయం ప్రతిపత్తి గల సంస్థ

G20 భారత 2023 INDIA

జవహర్ నవోదయ విద్యాలయాలలో ఖాళీ సీట్ల నిమిత్తం సెషన్ 2023-24 కోసం తరగతి - XI కోసం ప్రవేశ ప్రకటన

సెషన్ 2023-24 కోసం లేటరల్ ఎంట్రీ పరీక్ష ద్వారా అందుబాటులో ఉండే అవకాశం ఉన్న ఖాళీ సీట్ల నిమిత్తం జవహర్ నవోదయ విద్యాలయాలలో తరగతి XIకు ప్రవేశం కోసం అర్హులైన అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరబడుతున్నవి.

దరఖాస్తు చేయుటకు ఆఖరి తేది: 31-05-2023   **ఎంపిక పరీక్ష తేది: 22-07-2023**

అర్హత

- ❖ అభ్యర్థి ప్రభుత్వ/ జవహర్ నవోదయ విద్యాలయ పని చేస్తున్న జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు కలిగిన పాఠశాల నుండి అకడమిక్ సెషన్ 2022-23 (ఏప్రిల్ 2022 నుండి మార్చి 2023 సెషన్)/ 2022 (జనవరి నుండి డిసెంబర్ 2022 సెషన్) కాలంలో X తరగతి చదివి ఉండవలెను.
- ❖ 01-06-2006 నుండి 31-07-2008 మధ్య జన్మించి ఉండవలెను (రెండు తేదీలు కలిపి)

సాధారణ ముఖ్యంశాలు

- ❖ VI తరగతి నుండి XII తరగతి వరకు కో-ఎడ్యుకేషనల్ మరియు పూర్తిగా రెసిడెన్షియల్
- ❖ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రతిభావంతులైన బాలబాలికలకు మంచి నాణ్యమైన అధునిక విద్య.
- ❖ CBSEకి అనుబంధంగా ఉంది. బోర్డ్ పరీక్షలలో ఉత్తమ ప్రదర్శన.
- ❖ బాలురు మరియు బాలికలకు వేర్వేరుగా హాస్టళ్లు. లొకేషన్ - సాధారణంగా గ్రామీణ ప్రాంతాలలో
- ❖ వసతి, బస, యునిఫారాలు, టెక్స్ట్‌బుక్స్, స్టేషనరీ మొ॥వాటితో పాటు ఉచిత విద్య.
- ❖ పరిపూర్ణ వ్యక్తిగత వికాసం కోసం సహ-పాఠ్యాంశ కార్యకలాపాలు, గేమ్స్ & స్పోర్ట్స్, NCC, NSS, యోగా మొ॥వాటిపై దృష్టి.



ప్రత్యేకాంశాలు

నాణ్యమైన విద్యపై ప్రత్యేక దృష్టి వలన ఫలితాలు:

- ❖ JEE మెయిన్స్ - 2022: 7585 మందిలో 4296 (56.6%) మంది విద్యార్థులు అర్హత సాధించారు. JEE అడ్వాన్స్‌డ్ - 2022: 3000 మందిలో 1010 (33.7%) మంది విద్యార్థులు అర్హత సాధించారు.
- ❖ NEET - 2022: 24807 మందిలో 19352 (78.0%) విద్యార్థులు అర్హత సాధించారు.



- ❖ తరగతి X మరియు XII (2021-22) బోర్డ్‌లో ఉత్తమ ఫలితాలు

X తరగతి : 99.71%   XII తరగతి : 98.93%

- ❖ ప్రతి ఏటా UPSC పరీక్షల ద్వారా సుమారు 25 మంది NVS విద్యార్థులు ఎంపిక.

ఎంపిక పరీక్ష

- ❖ మెంటల్ ఎబిలిటీ, ఇంగ్లీష్, మ్యాథమ్యాటిక్స్, సైన్స్ & సోషల్ సైన్స్
- ❖ OMR బేస్డ్ ఆబ్జెక్టివ్ టైప్
- ❖ ద్విభాషా ప్రశ్నాపత్రం (హిందీ మరియు ఇంగ్లీష్)
- ❖ సిలబస్ మరియు ఎంపిక ప్రమాణాల కోసం, NVS ప్రకటన చూడండి.
- ❖ తరగతి X చదివిన మరియు నివాసం ఉంటున్న జిల్లా ఒకటే అయినప్పుడు మాత్రమే అభ్యర్థి జిల్లా స్థాయి మెరిట్ కోసం పరిగణించబడతారు.

వివరమైన ప్రాస్పెక్టస్-కమ్-నోటిఫికేషన్ మరియు రిజిస్ట్రేషన్ కోసం www.navodaya.gov.in కు లాగిన్ అవండి

జారీ చేసినవారు: నవోదయ విద్యాలయ సమితి

ఆరు గంటలు.. ఇంట్లోనే మకాం వేసి..
10 లక్షలు దోచేసి.. క్యాబ్‌లో చెక్కేసి..

- నాటకీయ ఫక్కీలో జూబ్లీహిల్స్‌లో దొంగతనం
- తెల్లవారుజామున 4గంటల సమయంలో వ్యాపారి ఇంట్లోకి ప్రవేశం
- తల్లీ, కుమార్తెలను బెదిరించి.. రూ. 10 లక్షలు కావాలని బెదిరింపు
- నగలు ఇస్తానన్నా.. క్యాషే కావాలని డిమాండ్
- అవసరమైతే.. ఎవరికైనా ఫోన్ చేసి తెప్పించాలన్న ముసుగు దొంగ..
- తన భర్తను అడిగి.. డబ్బు తెప్పించిన కుమార్తె
- 10 లక్షలు వచ్చాక.. కుమార్తె ఫోన్‌లోనే క్యాబ్ బుక్ చేయించుకొని ఉడాయింపు



దొంగతనం జరిగిన ఇల్లు

బంజారాహిల్స్ (హైదరాబాద్): తల్లి, కూతురును కత్తితో బెదిరించి ఓ ఆగంతకుడు రూ.10 లక్షలతో ఉడాయించాడు. నిందితుడి కోసం జూబ్లీహిల్స్ పోలీసులు గాలిస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నం. 52లో ప్రముఖ వ్యాపారి ఎస్.ఎస్.ఎన్.రాజు నివాసం ఉంటున్నారు. కుటుంబం అంతా గురువారం రాత్రి ఓ శుభకార్యానికి వెళ్లి శుక్రవారం తెల్లవారు జామున 3.30 గంటలకు ఇంటికి తిరిగి వచ్చింది. అప్పటి వరకు ఇంటి పరిసరాల్లో కాపుకాసిన ముసుగు ధరించిన ఓ యువకుడు.. గోడ మీదుగా నిచ్చెన వేసుకొని ఇంటి ఆవరణలో దిగాడు. రాజు కుటుంబ సభ్యులు ఇంట్లోకి వెళ్తున్న సమయంలోనే వారి కళ్లుగప్పి లోనికి ప్రవేశించాడు. తెల్లవారు జామున 4 గంటల ప్రాంతంలో రాజు కూతురు నడింపల్లి నవ్య (30) ఉంటున్న గదిలోకి వెళ్లి కత్తి చూపించి బెదిరించాడు. ఈ హఠాత్ పరిణామంతో ఎనిమిదిన్నర నెలల నిండు గర్భిణి అయిన నవ్య.. ఆ ఆగంతకుడిని చూసి వణికిపోయింది. అరిచేందుకు యత్నించగా.. ఆమెను కత్తితో పొడుస్తానని హెచ్చరించాడు. రూ.10 లక్షలు ఇవ్వాలంటూ డిమాండ్ చేశాడు. తన ఒంటి మీద, బీరువాలో ఉన్న నగలు ఇస్తానని తన దగ్గర నగదు లేదని ఆమె వేడుకుంది. అయినాసరే ఆ దొంగ వినిపించుకోలేదు. ఈ క్రమంలో నవ్య పెట్టిన కేకలతో అప్రమత్తమైన ఆమె తల్లి లీల(54) ఆ గదిలోకి పరిగెత్తుకురాగా.. ఆ ఆగంతకుడు ఆమెను కూడా కత్తితో బెదిరించి ఓ మూలన కూర్చోబెట్టాడు. ఎవరికైనా కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి డబ్బులు తెప్పించాల్సిందిగా బెదిరించాడు. దీంతో నవ్య డబ్బులు కావాలని తన భర్తకు ఫోన్ చేసింది. ఆయన రూ. 8 లక్షలు ఆమె బావతో పంపించాడు. దీంతో లీల గేటు వద్దకు వచ్చి అతడి నుంచి నగదు తీసుకొని లోనికి వెళ్లింది. ఈ విషయం ఎవరికైనా చెప్తే కూతురును హత్య చేస్తానని బెదిరించడంతో ఆమె రూ. 8 లక్షలు తీసుకొచ్చిన అల్లుడికి ఈ విషయం చెప్పలేదు. ఈ విషయాలు ఏమీ తెలియని ఎస్.ఎస్.ఎన్.రాజు తన గదిలో నిద్రిస్తున్నారు. ఇదిలా ఉండగా ఉదయం 10 గంటల సమయానికి తల్లీ, కూతురు ఇంట్లో ఉన్న రూ. 2 లక్షల నగదు కలిపి మొత్తం రూ.10 లక్షలను నిందితుడి చేతిలో పెట్టారు. అనంతరం నవ్య మొబైల్ ఫోన్ నుంచి ఓలా క్యాబ్ బుక్ చేయగా ఆగంతకుడు అందులో పరారయ్యాడు. షాక్ నుంచి తేరుకున్న బాధితులు ఉదయం 11 గంటల సమయంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఓలా క్యాబ్‌లో నిందితుడు షాద్‌నగర్ బస్టాప్‌లో దిగినట్లుగా పోలీసులు గుర్తించారు. ఆరుగంటల పాటు తల్లీ, కూతురును గదిలో బంధించి రూ. 10 లక్షలతో ఉడాయించిన ఆగంతకుడిని పట్టుకోవడానికి పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. క్లూస్‌టీమ్, డాగ్‌స్క్వాడ్ సిబ్బంది ఆధారాలు సేకరించారు. క్యాబ్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. నిందితుడు తెలుగు, ఇంగ్లిష్‌లో మాట్లాడినట్లు క్యాబ్ డ్రైవర్ వెల్లడించడంతో పోలీసులు పాత నేరస్తుల వివరాలను పరిశీలిస్తున్నారు.

'బీఎఫ్‌హెచ్' గుర్తింపుపై మంత్రి హరీశ్‌రావు అభినందనలు

సాక్షి, హైదరాబాద్: ఖమ్మం జిల్లా దవాఖానకు 'బ్రెస్ట్ ఫీడింగ్ ఫ్రెండ్లీ హాస్పిటల్' గుర్తింపు దక్కడంపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అభినందనలు తెలిపారు. ఖమ్మంతో కలిపి రాష్ట్రంలో ఆరు దవాఖానలు ఈ గుర్తింపు పొందాయి. బాన్సువాడలోని ఎంసీహెచ్ మొదటి బీఎఫ్‌హెచ్ఐ సర్టిఫికెట్‌ను ఈ ఏడాది ఫిబ్రవరిలోనే సాధించగా, ఆ తర్వాత జనగామ, గజ్వేల్, సూర్యాపేట, జహీరాబాద్ ఆసుపత్రులు ఈ గుర్తింపు పొందాయి. దీంతో దేశంలోనే అత్యధిక బీఎఫ్‌హెచ్ఐ అక్రిడేటెడ్ ప్రభుత్వ దవాఖానలున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సాధించింది.

సోమేశ్‌ను కలిసిన ట్రెసా ప్రతినిధులు



సాక్షి, హైదరాబాద్: ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారుడిగా బాధ్యతలు చేపట్టిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సోమేశ్‌కుమార్‌ను రెవెన్యూ సంఘాల నేతలు కలిశారు. శుక్రవారం సచివాలయంలోని ఆయన చాంబర్‌లో రాష్ట్ర రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) అధ్యక్షుడు వంగ రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. గౌతమ్‌కుమార్‌లు సోమేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

భార్యను గొంతుకోసి చంపిన కానిస్టేబుల్

అడ్డువచ్చిన కొడుకుపై కూడా దాడి ● వనస్థలిపురంలో ఘటన



మృతురాలు శోభ (ఫైల్)



నిందితుడు రాజ్‌కుమార్(ఫైల్)

హస్తినాపురం: మనస్పర్థలతో భార్యపై పగ పెంచుకున్న పోలీసు కానిస్టేబుల్ ఆమె గొంతుకోసి దారుణంగా హత్య చేసిన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా మునగాల మండలం నర్సింహులుగూడెం గ్రామానికి చెందిన కుంచం రాజ్‌కుమార్‌కి శోభ (37)తో పదిహేనేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు. నాలుగేళ్ల కితం యాదగిరిగుట్టలో ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం చేస్తున్న సమయంలో రాజ్‌కుమార్ తరుచూ వేధింపులకు గురి చేస్తున్నాడంటూ శోభ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అప్పట్లో పోలీసులు ఇద్దరినీ పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఆ తర్వాత హైకోర్టుకు బదిలీ కావడంతో కుటుంబమంతా వనస్థలిపురంలోని గౌతమినగర్‌లో నివాసం ఉంటోంది. శుక్రవారం విధులు ముగించుకుని వచ్చిన రాజ్‌కుమార్‌కు శోభకు స్వల్ప ఘర్షణ చోటుచేసుకుంది. మాటమాట పెరగడంతో శోభపై దాడి చేసేందుకు ఆవేశంగా ముందుకు రాగా, ఆమె తప్పించుకుని ఇంటి పైనుంచి కిందికి పారిపోయేందుకు యత్నించింది. రాజ్‌కుమార్ వెంబడించి భార్య జుట్టు పట్టుకుని కిందపడేసి మెడపై కాలు పెట్టి కత్తితో గొంతుకోయడంతో అక్కడికక్కడే ఆమె మృతి చెందిందని సీఐ డి.జలేంధర్‌రెడ్డి తెలిపారు. అడ్డుకోబోయిన కొడుకు సాత్విక్‌పై కూడా దాడి చేయడంతో గాయాలు కాగా, ఆసుపత్రిలో చేర్పించామని, నిందితుడు రాజ్‌కుమార్ కోసం గాలిస్తున్నామని చెప్పారు.

ఉద్యోగం రాదని.. యువకుడి బలవన్మరణం



పుట్ట శివ (ఫైల్)

కోడేరు: ప్రభుత్వ ఉద్యోగం రాదన్న నిరాశతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలం కొండ్రావుపల్లిలో శుక్రవారం ఈ ఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ రాజు కథనం మేరకు.. గ్రామానికి చెందిన తెలుగు పుట్ట రాములు, రేణుకమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. రాములు రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా.. రేణుకమ్మ బతుకుదెరువు కోసం పిల్లలతో కలసి హైదరాబాద్‌కు వెళ్లింది. పెద్ద కుమారుడు పుట్ట శివ(24) ఇటీవల ఎస్ఐ, కానిస్టేబుల్ పోటీ పరీక్ష రాశాడు. గురువారం ఎస్ఐ పరీక్ష కీ విడుదల కావడంతో చూసుకొని.. మార్కులు తక్కువగా వస్తాయని మనస్తాపానికి గురయ్యాడు. అదేరోజు స్వగ్రామమైన కొండ్రావుపల్లికి వచ్చాడు. వంట చేసుకునేందుకు సిలిండర్ కావాలని మేనమామ కృష్ణకు ఫోన్ చేసి అడిగాడు. శుక్రవారం ఉదయం సిలిండర్ తీసుకొని వచ్చిన కృష్ణ.. ఎంత పిలిచినా శివ పలకకపోవడంతో తలుపులు తెరచి చూసే సరికి ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని శివ రాసిన సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. 'ప్రభుత్వ ఉద్యోగం రాదు.. మళ్లీ నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుందో తెలియదు.. అంతవరకు ఆగే ఓపిక లేదు. నన్ను క్షమించమ్మ' అని నోట్‌లో రాసినట్లు పోలీసులు తెలిపారు.

లొంగిపోయిన మావోయిస్టు జ్యోతక్క



వివరాలు వెల్లడిస్తున్న సీపీ సుబ్బారాయుడు

కరీంనగర్ క్రైం: సీపీఐ మావోయిస్టు పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు (తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రెస్ ఇన్‌చార్జి) నేరెళ్ల జ్యోతి ఉరఫ్ జ్యోతక్క కరీంనగర్ పోలీసుల ఎదుట లొంగిపోయింది. సీపీ ఎల్.సుబ్బారాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం శివంగులపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల జ్యోతి ఉరఫ్ జ్యోతక్క (38) 2004లో సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న రోజుల్లో విప్లవ గీతాలకు ఆకర్షితురాలైంది. అడవివదిరలోని తన సోదరి వద్దకు వెళ్లిన సందర్భంగా అప్పటి దళ కమాండర్ రఘు ద్వారా దళంలో చేరింది. కొద్దిరోజులు సిరిసిల్ల ఏరియాలో పనిచేసింది. మానాల ఎన్‌కౌంటర్ తరువాత, ఆదిలాబాద్ జిల్లా మంగి దళంలోకి వెళ్లింది. 2011లో ఆదిలాబాద్ జిల్లా కర్రిగుట్ట ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ తరువాత జంపన్నతో కలిసి ఒడిశా వెళ్లి ప్రెస్ కమిటీ సభ్యురాలిగా పనిచేసింది. దళంలో కొనసాగుతూనే ఎర్రగొల్ల రవి ఉరఫ్ దినేశ్‌ను వివాహం చేసుకుంది. అతని వేధింపులు తాళలేక 2012లో విడిపోయింది. ఇరవయ్యేళ్లు వివిధ హోదాల్లో పనిచేసింది. లొంగిపోయిన జ్యోతిపైన ఉన్న రూ.5 లక్షల రివార్డు, ప్రభుత్వం తరఫున పునరావాసం, జీవనోపాధి, ఇతర సౌకర్యాలు అందిస్తామని సీపీ సుబ్బారాయుడు తెలిపారు.

వెల్లంల జలాశయం ప్రారంభోత్సవానికి రండి

సాక్షి, హైదరాబాద్: నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల ప్రజలు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న బ్రాహ్మణవెల్లంల జలాశయం ప్రారంభోత్సవానికి హాజరు కావాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సీఎం కేసీఆర్‌ను ఆహ్వానించారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం ప్రగతిభవన్‌లో సీఎంను కలిశారు. ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ వెల్లంల జలాశయం ట్రయల్ రన్ విజయవంతమైందని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం
మిషన్ భగీరథ శాఖ
చీఫ్ ఇంజనీర్ - I, కార్యాలయం, మిషన్ భగీరథ, హైదరాబాద్
టెండరు ప్రకటన
No.02/AEE-IV/DEE-I/CE-I/SDPT/R&R Colony/Tender/2023-24   తేది: 11-05-2023
పని పేరు: ముల్లాకత్తివల్లిలోని R&R కాలనీ వద్ద 300KL ELSR నిర్మాణం. అంచనా వ్యయం: రూ.85.00 లక్షలు. టెండర్ డాక్యుమెంట్లు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ https://tender.telangana.gov.in/ లో 15-05-2023 నుండి 24-05-2023 మ.3.00 గం. వరకు లభిస్తాయి. టెండర్ 24-05-2023 మ.3.30 గం.వరకు స్వీకరించబడును. సాంకేతిక బిడ్ తెరుచు తేది: 24-05-2023 సా.4.00 గం. ఆర్థిక బిడ్ తెరుచు తేది: 29-05-2023 ఉ.11.30గం. సంప్రదించు నం.: 9100121970. గమనిక: ఏవేని తదుపరి అనుబంధములు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌లో మాత్రమే ప్రకటించబడును.
DIPR RO No.349-DP/CL/Advt/1/2023-24, Dt: 12.05.2023   సం/- చీఫ్ ఇంజనీర్ -I

Andhra Pradesh State FiberNet Limited
NTR Administrative Block, 3rd Floor, PNBS, Vijayawada-520010
Web address: www.apsfl.in; Email: apsfl@ap.gov.in
Andhra Pradesh State FiberNet Limited (APSFL) invites proposals from prospective vendors having experience of providing services/items for ***"LEASING OF OPTICAL FIBER CABLE NETWORK (DARK FIBER) UNDER BHARATNET PHASE-II, ANDHRA PRADESH".*** Interested firms are requested to submit their proposals for the above work. The RfP document & other details can be downloaded from the website: **www.apsfl.in** & **www.apeprocurement.gov.in**
DIPR RO No.2078PP/CL/ADVT/1/1/2021-22, Dt: 12-05-2023

సిద్దిపేట అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, సిద్దిపేట
సిద్దిపేట జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
NIT No. E1/36 to 38/2023-SUDA   తేది: 12-05-2023
SUDA ఫండ్స్ క్రింద మొత్తం 03 పనులు. బిడ్ దాఖలు ప్రారంభ తేది మరియు సమయం: 13-05-2023 ఉ. 11.00 గం. బిడ్ దాఖలు ముగింపు తేది మరియు సమయం: 20-05-2023 సా. 4.30 గం. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.eprocurement.telangana.gov.in లో చూడవచ్చును. ఫోన్ నం.: Dy.EE SUDA: 9505507243
సం/- వైస్ చైర్మన్, SUDA సిద్దిపేట
DIPR RO No. 1655-PP/CL/ADVT/1/2023-24, Dt: 12-05-2023

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, రంగారెడ్డి జిల్లా
No.E1/28/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన తేది: 12.05.2023
వివిధ ఫండ్స్ క్రింద బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అభివృద్ధి పనుల కోసం నమోదిత కాంట్రాక్టర్ల నుండి దిగువ సంతకందారుచే ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. పనుల సంఖ్య : 07. పని వ్యయం : రూ.80.00 లక్షలు. బిడ్ దాఖలు ప్రారంభ తేది : 13.05.2023 ఉ.11.00 గం. బిడ్ దాఖలు ముగింపు తేది : 20.05.2023 మ.03.00 గం. సైట్‌ను వెబ్‌లో 13.05.2023 నుండి చూడవచ్చును. పని వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ tender.telangana.gov.in లో చూడవచ్చును. తదుపరి వివరాలను మరియు స్పష్టీకరణలను మున్సిపల్ ఇంజనీర్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి అన్ని పనిరోజులలో కార్యాలయ వేళలలో పొందవచ్చును. డిప్యూటీ EE : 9121106495   సం/- కమిషనర్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్
DIPR RO No.1656-PP/CL/Advt/1/2023-24, Dt: 12.05.2023

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా
Lr.No.E1/11/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ తేది: 12.05.2023
9 సివిల్ పనుల కోసం నమోదిత కాంట్రాక్టర్ల నుండి టెండర్లు కోరబడుచున్నవి. అంచనా వ్యయం: రూ.110.00 లక్షలు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 16-05-2023 ఉ.10.30 గం. కమిషనర్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వారిచే టెండర్ 23-05-2023 ఉ.10.30 గం.కు స్వీకరించబడును. కమిషనర్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లేదా మున్సిపల్ ఇంజనీర్ వారిచే 23-05-2023న 10.30గం.కు బిడ్ తెరువబడును. తదుపరి వివరాల కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్లాట్‌ఫామ్ https://tender.telangana.gov.in ను దర్శించండి. లేదా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సంప్రదించండి.   సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్
DIPR RO No.1636-PP/CL/Advt/1/2023-24, Dt: 12.05.2023

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
శ్రీ వేంకటేశ్వర సాంప్రదాయ ఆలయ శిల్పకళాశాల
(ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యాశాఖ గుర్తింపు మరియు అనుమతి పొందిన సంస్థ)
ప్రవేశ ప్రకటన
... 17.05.2023 నుండి 20.06.2023 ... www.tirumala.org ... ఫోన్ నెం. 0877-2264637, మొబైల్ నెం. 9866997290.
Roc No: PR4/13954/Adv.No.48/PRO/2023, Dt: 12.05.2023
కార్యనిర్వహణాధికారి

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
No. 03/CE/DEE/HRDCL/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన తేది: 11-05-2023
4 లేన్ ఫ్లెక్సిబుల్ పేవ్‌మెంట్‌తో నోవాటెల్ హోటల్ నుండి KPHB రోడ్ వరకు మిస్సింగ్ లింక్ కారిడార్ నిర్మించే ఒక (1) రోడ్ పని కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. ప్రాజెక్ట్ వ్యయం: రూ. 20.00 కోట్లు. 1) టెండరుదారు టెండరు షెడ్యూల్స్‌ను 16-05-2023, సా.4.00 గం.ల నుండి ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.tender.telangana.gov.in లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చును, 2) బిడ్ల స్వీకరణకు ఆఖరి తేది, సమయం: 31-05-2023న సా. 4.00 గం. వరకు లేదా అలోగా, 3) సాంకేతిక బిడ్ తెరచు తేది: 31-05-2023న సా. 4.30 గం.లు, ధర బిడ్ తెరచు తేది: 06-06-2023న మ.3.00 గం.లు, తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా www.tender.telangana.gov.inలో లభిస్తాయి.
DIPR RO No. 1582-PP/CL/ADVT/1/2023-24, Dt: 11-05-2023   సం/- చీఫ్ ఇంజనీర్ & COO, HRDCL, హైదరాబాద్

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
4వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్
HMDA చట్టం 2008లోని సెక్షన్ 15(3) క్రింద బహిరంగ ప్రకటన
(ప్రభుత్వ మెమో నం.4084/Plg.I(1)/2023, తేది: 12.04.2023)
HMDA చట్టం 2008 (యాక్ట్ నం.8 ఆఫ్ 2008)లోని సెక్షన్ 15 యొక్క ఉపసెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ, G.O.Ms.No.288 MA&UD తేది:03.04.2008 ప్రకారం రామచంద్రాపురం జోన్ సెగ్మెంట్‌లో ప్రకటిత ఇంతకుముందరి HUDA ఏరియా మాస్టర్ ప్లాన్‌లో ఉద్దేశించిన భూమి ఉపయోగానికి దిగువ తెలిపిన ముసాయిదా మార్పు చేయుటకు ప్రతిపాదించడమైనది. సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మండలం, పటాన్‌చెరు గ్రామంలోని సర్వే నం.641/P లోని 34799.03 చ.మీటర్లు (ఎ.8.24 గుంటలు) విస్తీర్ణం గల సైట్ అది ప్రస్తుతం G.O.Ms.No.288 MA&UD తేది:03.04.2008 ప్రకారం రామచంద్రాపురం జోన్ సెగ్మెంట్‌లో ప్రకటిత ఇంతకుముందరి HUDA ఏరియా మాస్టర్ ప్లాన్‌లో కన్జర్వేషన్ ఉపయోగ జోన్ కోసం కేటాయించబడినది, అది ఇప్పుడు నివాస ఉపయోగ జోన్ కోసం నిర్దేశించబడినది. పైన తెలిపిన వివరాలు http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in// వెబ్‌సైట్లలో లభిస్తాయి. సదరు ప్రతిపాదనలకు ఎవరేని వ్యక్తి లేదా సంస్థ నుండి అభ్యంతరాలు/ సూచనలు పరిశీలించబడతాయి. వారు లిఖితపూర్వక అభ్యంతరాలు/ సూచనలను M.C, HMDA వారికి లేదా స్పెషల్ చీఫ్ సెక్రటరీ, MA & UD శాఖ, తెలంగాణ సెక్రటేరియట్, హైదరాబాద్ వారికి ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి పదిహేను(15) రోజులలోగా దాఖలు చేయగలరు.   సం/- మెట్రోపాలిటన్ కమిషనర్, HMDA తరఫున
DIPR RO No.1634-PP/CL/Advt/1/2023-24, Dt. 12.05.2023

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
4వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్
HMDA చట్టం 2008లోని సెక్షన్ 15(3) క్రింద బహిరంగ ప్రకటన
(ప్రభుత్వ మెమో నం.5053/Plg.I(1)/2021, తేది: 04.04.2023)
HMDA చట్టం 2008 (యాక్ట్ నం.8 ఆఫ్ 2008)లోని సెక్షన్ 15 యొక్క ఉపసెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ, G.O.Ms.No.288 MA&UD తేది:03.04.2008 ప్రకారం ప్రభుత్వంచే ఆమోదించబడిన ప్రకటిత మాస్టర్ ప్లాన్‌లో ఉద్దేశించిన భూమి ఉపయోగానికి దిగువ తెలిపిన మార్పు చేయుటకు ప్రతిపాదించడమైనది. రంగారెడ్డి జిల్లా, GHMC, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, కర్మన్‌ఘాట్ గ్రామంలో గల సర్వే నం.170 నుండి 173లో మరియు సర్వే నం.305లోని ప్లాట్ నం.174 భాగంలోని 1441.47 చ.మీటర్ల విస్తీర్ణం గల సైట్ అది ప్రస్తుతం G.O.Ms.No.288 MA&UD తేది:03.04.2008 ప్రకారం ప్రభుత్వంచే ఆమోదించబడిన ప్రకటిత మాస్టర్ ప్లాన్ ప్రకారం తయారీ ఉపయోగ జోన్ కోసం కేటాయించబడినది, అది ఇప్పుడు నివాస ఉపయోగ జోన్ కోసం నిర్దేశించబడినది. పైన తెలిపిన వివరాలు http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in// వెబ్‌సైట్లలో లభిస్తాయి. సదరు ప్రతిపాదనలకు ఎవరేని వ్యక్తి లేదా సంస్థ నుండి అభ్యంతరాలు/ సూచనలు పరిశీలించబడతాయి. వారు లిఖితపూర్వక అభ్యంతరాలు/ సూచనలను M.C, HMDA వారికి లేదా స్పెషల్ చీఫ్ సెక్రటరీ, MA & UD శాఖ, తెలంగాణ సెక్రటేరియట్, హైదరాబాద్ వారికి ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి పదిహేను(15) రోజులలోగా దాఖలు చేయగలరు.   సం/- మెట్రోపాలిటన్ కమిషనర్, HMDA తరఫున
DIPR RO No.1630-PP/CL/Advt/1/2023-24, Dt. 12.05.2023

సాక్షి హైదరాబాద్

శనివారం । 13 । మే । 2023

ఓయూ హాస్టళ్లు, మెస్‌ల మూసివేత

ఉస్మానియా యూనివర్సిటీ: వేసవి సెలవుల కారణంగా ఆదివారం నుంచి యూనివర్సిటీ క్యాంపస్‌లోని వివిధ పీజీ హాస్టళ్లు, మెస్సులను మూసివేయనున్నట్లు చీఫ్ వార్డెన్ ప్రొ.శ్రీనివాస్ రావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తిరిగి వచ్చే నెల 5న పునఃప్రారంభించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు గమనించి..సహకరించాలని కోరారు.

అమ్మ లేని జీవితం వద్దు



అల్లారుముద్దుగా పెంచి విద్యాబుద్ధులు నేర్పిన అమ్మ మరణాన్ని తట్టుకోలేక డిప్రెషన్‌లోకి వెళ్లిన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన శుక్రవారం తెల్లవారుజామున జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. -10లో

జూన్ 12 నుంచి పీజీ వన్‌టైమ్ ఛాన్స్ పరీక్షలు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలో జూన్ 12 నుంచి వివిధ పీజీ కోర్సుల పూర్వ విద్యార్థుల వన్‌టైం ఛాన్స్ బ్యాక్‌లాగ్ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభంకానున్నాయి. వివిధ కాలేజీల్లో 2000-2017 బ్యాచ్‌లలో పీజీ కోర్సులు తప్పిన.. ఫీజు చెల్లించిన పూర్వవిద్యార్థులు పరీక్షకు హాజరుకావచ్చు. పూర్తి వివరాలను ఉస్మానియా వెబ్‌సైట్లో చూడవచ్చు.

ప్రాణం తీసిన హెడ్‌ఫోన్స్



మృతి చెందిన మున్నీ బేగం

- మొబైల్‌లో పాటలు వింటూ ట్రాక్ వెంబడి నడుస్తుండగా ఘటన
- రైలు ఢీకొని టెన్త్ విద్యార్థిని దుర్మరణం

నాంపల్లి: వేసవి సెలవుల్లో బంధువుల ఇంటికి వచ్చి...తిరిగి ఆనందంతో సొంతూరికి బయలుదేరిన ఓ టెన్త్ విద్యార్థిని రైలుకింద పడి మృత్యువాత పడింది. చెవిలో మొబైల్ హెడ్ ఫోన్స్ పెట్టుకుని పాటలు వింటూ రైల్వే ట్రాక్ వెంట నడుచుకుంటూ వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ చిన్నపాటి నిర్లక్ష్యానికి ఆమె ప్రాణం గాలిలో కలిసిపోయింది. ఈ విషాదకర సంఘటన నాంపల్లి జీఆర్పీ పోలీసు స్టేషన్ పరిధిలోని భరత్‌నగర్ –బోరబండ రైల్వే స్టేషన్ల మధ్యలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బీదర్ ప్రాంతానికి చెందిన అబ్దుల్ చోటూమియా కుమార్తె మున్నీ బేగం(16) వేసవి సెలవుల్లో కె.ఎస్.నగర్ ప్రాంతంలో నివాసం ఉండే అమ్మమ్మ ఇంటికి వచ్చింది. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షల్లో కూడా మున్నీ బేగం పాసైంది. పదిహేను రోజుల క్రితం నగరానికి వచ్చిన ఆమె గురువారం రాత్రి 7.30 గంటల సమయంలో సొంతూరుకు తిరుగు ప్రయాణమైంది. బీదర్ నుంచి లింగంపల్లి రైల్వే స్టేషన్‌కు చేరుకుని అక్కడి నుంచి ఎంఎంటిఎస్ రైలులో బోరబండ రైల్వే స్టేషన్‌లో దిగింది. చెవిలో హెడ్ ఫోన్ పెట్టుకుని పాటలు వింటూ రైలు పట్టాల వెంబడి వెళ్తుండగా ఆమెను గుర్తు తెలియని రైలు ఢీకొట్టింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందింది. హెడ్‌ఫోన్లు రెండు చెవుల్లో పెట్టుకొని నడవడం వల్ల రైలు శబ్దం వినపడలేదని, అందువల్లే ప్రమాదం జరిగిందని తెలిసింది. దీనిపై స్థానికులు అందించిన సమాచారంతో జీఆర్పీ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. శవ పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి, శవాన్ని బంధువులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

హెడ్‌ఫోన్లు చాలా ప్రమాదకరం

మొబైల్ హెడ్‌ఫోన్లు వాడుతూ రైలు పట్టాల వెంబడి నడవటం, రైలు పట్టాలను దాటడం, ఫోన్లో మాట్లాడుతూ, రైలు ఎక్కడం, దిగడం ప్రమాదకరమని నాంపల్లి జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ హెచ్చరించారు. ప్రయాణికులు ఫోన్లు వాడటం వల్ల రైళ్ల రాకపోకల శబ్దాలు వినపడవని, తద్వారా ప్రమాదం జరిగే ఆస్కారం ఉందన్నారు.

గూగుల్ మ్యాప్‌లో ఖాళీ స్థలం



గాజులరామారం సమీపంలో ప్రభుత్వ స్థలాల్లో వెలసిన అక్రమ కట్టడాలు



జస్ట్ మూడేళ్లు

ప్రభుత్వ భూముల్లో వేలాదిగా అక్రమ నిర్మాణాలు


కలెక్టర్ నివేదికతో కలకలం.. కుత్బుల్లాపూర్ పరిధిలో కబ్జాల బాగోతం

2500 అక్రమ నిర్మాణాలు..రూ.375 కోట్ల లావాదేవీలు?

- స్వయంగా కలెక్టర్ రహస్య విచారణతో వెలుగులోకి అక్రమాలు
- ఆర్ఐ సస్పెన్షన్‌తోనే ఆగిన వ్యవహారం
- పై అధికారుల సంగతేంటి అంటున్న స్థానికులు

కుత్బుల్లాపూర్: నగర శివారులో ప్రభుత్వ భూముల కబ్జాలు, అక్రమ నిర్మాణాలు, అడ్డగోలు అనుమతులు సర్వసాధారణమయ్యాయి. అధికారులు, కిందిస్థాయి సిబ్బంది అక్రమార్కులతో కుమ్మక్కై, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ భూముల్ని మింగేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్వయంగా కలెక్టర్ రంగంలోకి దిగి భూ ఆక్రమణలు, అక్రమ కట్టడాలపై విచారణ జరిపి ఓ ఆర్ఐను సస్పెండ్ చేయడం ఇప్పుడు కుత్బుల్లాపూర్ ప్రాంతంలో చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళ్తే...కుత్బుల్లాపూర్ మండలంలో తహసీల్దార్, ఆర్డీఓ, స్థానిక ఆర్ఐలు కలిసి భూ కబ్జాదారులకు సహకరిస్తున్నారని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్ గుర్తించారు. ఈ మేరకు ఆయన రహస్య విచారణ జరిపించారు. దీంతో ఎన్నో అక్రమాలు వెలుగుచూశాయి. ముఖ్యంగా గత మూడు సంవత్సరాలుగా కుత్బుల్లాపూర్ మండల పరిధి గాజులరామారంలోని సర్వేనెంబర్ 307, 308, 329, 342 చింతల్ చెరువు, పరికి చెరువు, అసైన్డ్ భూములు, చెరువు శిఖం స్థలాలు, ఎస్ఎఫ్‌సీ, హెచ్ఎండీఏలతో పాటు ప్రభుత్వ భూములను ఆక్రమించి దాదాపు 2500 అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు గుర్తించారు. ఈ వ్యవహారంలో అధికారికంగా రూ.75 కోట్లు, అనధికారికంగా దాదాపు రూ.375 కోట్ల రూపాయలు చేతులు మారినట్లు తెలుస్తోంది. ఒక్కో నిర్మాణానికి రూ.1.50 లక్షలు మొదలుకుని రూ.3 లక్షల వరకు వసూలు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల్లోనే పేర్కొనడం విశేషం. జిల్లాలో ఆర్డీవో స్థాయి అధికారి రిటైర్మెంట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో తహసీల్దార్, ఆర్ఐ, వీఆర్ఏలకు అండగా నిలిచినట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయి.

కలెక్టర్ నివేదిక బయటకు రావడంతో...



రూ.కోట్లల్లో డబ్బులు దండుకున్నారని మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి నివేదిక బయటకు రావడంతో ఒక్కసారిగా ఈ కబ్జాల బాగోతం వెలుగులోకి వచ్చింది. బాలానగర్ మండలంలో గతంలో తహసీల్దార్ సంజీవరావు, ఆర్ఐ పరమేశ్వర్ రెడ్డిలు పనిచేశారు. ఇదే క్రమంలో 2021లో కుత్బుల్లాపూర్‌లో మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సంజీవరావుకు తోడుగా పరమేశ్వర్‌రెడ్డి విధుల్లోకి రావడంతో కబ్జాల పర్వం మొదలైంది. తండ్రి స్థానంలో తాత్కాలిక వీఆర్ఏ గా పనిచేస్తున్న వాసుకు ఇక్కడ ప్రభుత్వ స్థలాలపై పూర్తి అవగాహన ఉండడంతో..అతన్ని అడ్డం పెట్టుకుని ఒక్కో నిర్మాణానికి లక్షన్నర నుంచి రూ.3 లక్షల వరకు వసూలు చేసినట్లు తెలుస్తోంది. అలాగే ప్రభుత్వ భూముల ఆక్రమణలను కూడా పట్టించుకోలేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కలెక్టర్ అమయ్‌కుమార్ రంగంలోకి దిగి విచారణ జరిపించారు. అయితే ఈ వ్యవహారంలో ఆర్ఐ పరమేశ్వర్‌రెడ్డిని సస్పెండ్ చేయగా...మిగతా ఇద్దరిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది. పూర్తిస్థాయి విచారణ జరిపితే మరిన్ని పేర్లు బయటకు వస్తాయని కూడా అంటున్నారు. ఇక వీఆర్ఏ వాసు థాయ్‌లాండ్‌లో కేసినోలు ఆడుతూ ఇటీవల అక్కడి పోలీసులకు పట్టుబడిన విషయం తెలిసిందే. దీంతో అతన్ని సస్పెండ్ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్ఏ పోస్టులో ఉన్న వాసు ఏకంగా థాయ్‌లాండ్‌లోని కేసినోల్లో పెట్టుబడులు పెట్టడాన్ని బట్టి ఏ మేరకు అక్రమంగా సంపాదించారో అంచనా వేయొచ్చని స్థానికులు చర్చించుకుంటున్నారు.

అప్పట్లో వణుకు..

కుత్బుల్లాపూర్ మండల తహసీల్దార్‌గా 2018–2019 నవంబర్ వరకు బాధ్యతలు చేపట్టిన గౌతమ్‌కుమార్ కబ్జాదారులను గడగడ లాడించారు. ఆ పేరు వెంటనే కబ్జాదారులకు వణుకు పుట్టించేలా పరుగులు పెట్టించాడు. ఎక్కడైనా ప్రభుత్వ స్థలం కబ్జా అయినట్లు గుర్తిస్తే వెంటనే పోలీసు కేసులు నమోదు చేయడం, జైలుకు పంపించడం పనిగా పెట్టుకుని ఎక్కడపడితే అక్కడ కూల్చివేతల పర్వం కొనసాగించాడు. ఏకంగా 41 మంది కబ్జాదారులను జైలుకు పంపించిన చరిత్ర అతనిది.. అంతేకాకుండా కబ్జాదారులకు సహకరిస్తున్న ఇంటి దొంగల పని కూడా పట్టేవారు.. గతంలో వీఆర్ఏ గా పనిచేస్తున్న ఇద్దరిని సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం సీన్ రివర్స్ అయ్యింది. కబ్జాదారులతో అధికారులు చేతులు కలపడం మూలంగా ప్రభుత్వ స్థలాలకు రెక్కలు వచ్చాయి. సస్పెండ్ అయిన ఇద్దరు వీఆర్ఏలు విధుల్లోకి చేరారు. ఇంకేముంది వందల ఎకరాలు కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లిపోయాయి. ఇక చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందాన..కబ్జాలు జరిగిన తర్వాత అధికారులు ఇప్పుడు ఏం చేస్తారో చూడాల్సి ఉంది.

ఎప్పటికయ్యేను ఎస్ఎన్‌డీపీ పనులు ?

- 40 శాతం కూడా పూర్తికాని వైనం..
- బిక్కుబిక్కుమంటున్న లోతట్టుప్రాంతాల ప్రజలు

నాలా.. ఎన్నాళ్లు ఇలా?

సాక్షి, సిటీబ్యూరో: ఏళ్లు గడుస్తున్నాయి కానీ వ్యూహాత్మక నాలా అభివృద్ధి (ఎస్ఎన్‌డీపీ) పనులు మాత్రం పూర్తి కావడం లేదు. ఎప్పటికప్పుడు పనుల పూర్తి గడువును పెంచుతూ పోతున్న అధికారులు తాజాగా వర్షాకాలం ప్రారంభానికి ముందే ఈ పనులు పూర్తిచేస్తామంటున్నారు. కానీవాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. 2020 అక్టోబర్‌లో కురిసిన భారీ వర్షాలకు పలు లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. దాదాపు 40 వేల కుటుంబాలు కొద్దిరోజులపాటు వాన నీటిలోనే బిక్కుబిక్కుమంటూ గడపాల్సి వచ్చింది. ఇందుకు కారణం నాలాలనుంచి వరదనీరు సాఫీగా వెళ్లకపోవడం...నాలాలపై ఆక్రమణలు కారణమని గుర్తించి ఈ పరిస్థితి నివారణకు వరదనీరు సాఫీగా వెళ్లేలా నాలాలను ఆధునీకరించాలని నిర్ణయించారు. ఆ పనుల కోసమే ప్రత్యేకంగా ఎస్ఎన్‌డీపీ విభాగాన్ని ఏర్పాటు చేశారు.

రెండేళ్లు గడిచిపోయినా..

గ్రేటర్ నగరం, శివారు ప్రాంతాల్లో వెరసి వరద వెళ్లేందుకు ప్రధానంగా 473 కి.మీ.ల మేర నాలాలున్నాయి. వరద సమస్యలు అరికట్టేందుకు వీటిల్లో 78 కి.మీ.ల మేర నాలాలను ఆధునీకరించినా మొత్తం నాలా నెట్‌వర్క్‌లో 45 శాతం మేర సమస్యలు తీరడంతోపాటు లోతట్టు ప్రాంతాల ముంపు సమస్యలు సగం తగ్గుతాయని అంచనా వేశారు. ఆమేరకు ఎస్ఎన్‌డీపీ ఫేజ్–1 కింద జీహెచ్ఎంసీ, శివారు ప్రాంతాల్లో వెరసి రూ.985.45 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టారు. 2021 వర్షాకాలం నాటికే పనులు పూర్తిచేయాలని భావించినప్పటికీ చేయలేకపోయారు. అన్నీ కాదు కదా ఏ ఒక్కటీ చేయలేకపోయారు. పనులు త్వరితంగా చేసేందుకని జోన్ల వారీగా ముగ్గురు చీఫ్ ఇంజినీర్లకు పర్యవేక్షణ బాధ్యతలప్పగించారు. ఆ సంవత్సరం అలా గడిచిపోగా, 2022 వేసవిలోగా పనులు పూర్తిచేస్తామన్నారు. కాకపోవడంతో డిసెంబర్ నాటికి పూర్తిచేయగలమన్నారు. ఎలాగోలా రెండు పనులు మాత్రం పూర్తిచేశారు. మిగతావి ఈ సంవత్సరం మార్చిలోగా పూర్తిచేస్తామన్నారు. ఎప్పటికప్పుడు 60 శాతానికి పైగా పూర్తయ్యాయని, మిగిలింది కొద్దిపనులే నని చెబుతున్నప్పటికీ ఎప్పటికీ పూర్తవుతాయో తెలియని పరిస్థితి నెలకొంది.

పూర్తిచేస్తామంటున్న ఇంజినీర్లు

ఇంజినీర్లు మాత్రం పనులు పూర్తికాకపోయినా..అన్నీ దాదాపు తుదిదశలోనే ఉన్నాయని, వర్షాకాలంలోగా పూర్తిచేస్తామని చెబుతున్నారు.అంతేకాదు.. ఫేజ్–1 పూర్తికావచ్చినందున ఫేజ్–2కు సైతం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. వాటి అంచనా వ్యయం జీహెచ్ఎంసీ పరిధిలో రూ. 2141.22 కోట్లు కాగా, శివారుల్లో రూ.2993.93 కోట్లని పేర్కొన్నారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు బిక్కుబిక్కు

అధికారులు పూర్తిచేస్తామంటున్నప్పటికీ, పనులు పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదని ఆయా ప్రాంతాల ప్రజలు చెబుతున్నారు. ఇటీవల కురిసిన ఒకటి రెండు వర్షాలకే నల్లకుంట, రామ్‌నగర్, పద్మాకాలనీ, నాగమయ్యకుంట, తదితర ప్రాంతాలు జలమయమయ్యాయి. ఇంట్లోని సామాగ్రితోపాటు కార్లు, బైక్‌లు నీటమునిగి మరమ్మతులకు గురయ్యాయి. వర్షానికి కొట్టుకు వచ్చిన టన్ను లకొద్దీ పూడిక, ప్లాస్టిక్‌వ్యర్థాలు, తదితరమైన వాటితో నడిచే దారి లేకుండా పోయింది. పనుల ప్రాంతాల్లోని తాత్కాలిక రిటైనింగ్‌వాల్స్ సైతం వర్షం ధాటికి దెబ్బతిని కాలనీలు నీట మునుగుతున్నాయి. పద్మాకాలనీలో స్థానికుల డిమాండ్ మేరకు నాలా అలైన్‌మెంట్ మార్చాల్సి వచ్చినందున పనుల్లో ఆలస్యమైందని అధికారులు పేర్కొన్నారు.

40 శాతం కూడా పూర్తికాని పనులు

శివార్లు కాకుండా జీహెచ్ఎంసీ పరిధిలో చేపట్టిన మొత్తం పనులు 36 కాగా, వాటిల్లో 14 మాత్రమే పూర్తయ్యాయి. మిగతావి పూర్తికాలేదు. జోన్ల వారీగా వివరాలిలా ఉన్నాయి.

జోన్	మొత్తం పనులు	పూర్తయినవి
సికింద్రాబాద్	8	3
కూకట్‌పల్లి	3	2
ఎల్బీనగర్	9	3
చార్మినార్	7	4
ఖైరతాబాద్	7	0
శేరిలింగంపల్లి	2	2
మొత్తం	36	14

- ఈ లెక్కన చూసినా 40 శాతం పనులు కూడా పూర్తికాలేదు. వీటిల్లో శేరిలింగంపల్లి జోన్‌లో నూరు శాతం పూర్తికాగా, ఖైరతాబాద్ జోన్‌లో ఒక్కటీ పూర్తికాకపోవడం గుర్తించవచ్చు. శివారు ప్రాంతాల్లోని పనులు ఇంతకంటే తక్కువగా జరిగాయి.



అంత్యక్రియలకు డబ్బులు లేక..

- అన్న శవాన్ని ముక్కలు చేసి పడేసిన తమ్ముడు, చెల్లి
- వీడిన 'గోనె సంచిలో మృతదేహం' మిస్టరీ

గోల్కొండ: వ్యక్తిని దారుణంగా ముక్కలు ముక్కలుగా నరికి గోనె సంచిలో పెట్టి రోడ్డు పక్కన పడేసిన కేసు మిస్టరీ వీడింది. అనారోగ్యంతో మృతి చెందిన వ్యక్తి దహన సంస్కారాలకు డబ్బులు లేకనే సొంత తమ్ముడు, చెల్లి అతని మృతదేహాన్ని ముక్కలుగా చేసి పారేశారు. లంగర్‌హౌస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం..పాతబస్తీలో నివాసం ఉండే అశోక్ కుమార్..తమ్ముడు రాజ్‌కుమార్, చెల్లి స్వరూపలతో కలిసి కాళీ మందిర్ సమీపంలో ఉంటున్నారు. కాంట్రాక్ట్ పోస్ట్‌మెన్‌గా విధులు నిర్వహించిన అశోక్ కుమార్ ఉద్యోగం మానేసి తాగుడుకు బానిస అయ్యాడు. అశోక్ కుమార్‌తో పాటు తమ్ముడు రాజ్‌కుమార్, చెల్లి స్వరూపలు ఇప్పటి వరకు పెళ్లిళ్లు చేసుకోలేదు. తల్లికి వచ్చే పెన్షన్ డబ్బులతో మద్యం తాగుతూ..విచ్చలవిడిగా మారి ఎవ్వరితో మాట్లాడకుండా ఉండేవారు. నెలరోజులుగా అశోక్‌కుమార్ ఎలాంటి ఆహారం తీసుకోకుండా మద్యం తాగడంతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. ఆస్పత్రిలో చికిత్స చేసినా ఫలితం దక్కలేదు. ఈ క్రమంలో బుధవారం అర్ధరాత్రి దాటాక అశోక్ మృతి చెందాడు. గురువారం మధ్యాహ్నం తర్వాత గమనించిన కుటుంబీకులు అంత్యక్రియలకు డబ్బులు లేక ఆలోచనలో పడ్డారు. చివరకు తమ్ముడు, చెల్లి కలిసి అన్న మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా నరికి రోడు పక్కన పడేయాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నట్లుగా అశోక్ మృతదేహాన్ని ముక్కలుగా నరికి గోనెసంచిలో కట్టుకొని ఆటోలో లంగర్‌హౌస్‌కు వచ్చారు. అక్కడ దర్గా వద్ద చీకట్లో జనాలు లేని ప్రాంతం చూసి సంచులను కిందకు దింపారు. దర్గా లోపలి నుండి గమనించిన స్థానికులు అరిచి రాజ్‌కుమార్‌ను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు రాజ్‌కుమార్, స్వరూపలను విచారించగా అంత్యక్రియలకు డబ్బులు లేకనే ఇలా చేశామని ఒప్పుకున్నారు. దీంతో పోలీసులు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

సన్‌రైజర్స్, లక్నో మ్యాచ్‌కు వేళాయె..



మరో ఐపీఎల్ సమరానికి భాగ్యనగరం సిద్ధమైంది. ఉప్పల్ స్టేడియంలో శనివారం లక్నో సూపర్ జెయింట్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడనుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉప్పల్ స్టేడియంలో లక్నో ఆటగాళ్లు ప్రాక్టీస్ చేశారు.
–సాక్షి, హైదరాబాద్



నసీర్ ఖాన్ మెడకు 'బినామీ' ఉచ్చు

- గతేడాది మెక్ లారెన్ కారు సొంతం చేసుకుని వార్తల్లోకి
- బినామీ పేరుతో మెర్సిడెస్ ఖరీదు చేసినట్లు ఆరోపణలు
- అటాచ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసిన ఆదాయపు పన్ను శాఖ
- మిగిలిన ఖరీదైన కార్ల వివరాలు ఆరా తీస్తున్న అధికారులు





సాక్షి, సిటీబ్యూరో: సూపర్ కార్ మెక్‌లారెన్ 765 ఎల్‌టీని సొంతం చేసుకుని గతేడాది వార్తల్లోకి ఎక్కిన నగరానికి చెందిన వ్యాపారవేత్త మహ్మద్ నసీరుద్దీన్ అలియాస్ నసీర్ ఖాన్ మెడకు బినామీ ప్రాపర్టీ ట్రాన్సాక్షన్ యాక్ట్ ఉచ్చు బిగుస్తోంది. ఆయన తన బినామీ పేరుతో ఖరీదు చేసిన మెర్సిడెస్ బెంజ్ జీ350డీ కారును అటాచ్ చేస్తూ ఆదాయపు పన్ను శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రవాణా శాఖ అధికారులకూ సమాచారం ఇచ్చారు. ప్రస్తుతం దేశీయ మార్కెట్‌లో అందుబాటులో ఉన్న అత్యంత ఖరీదైన కార్లలో మెక్‌లారెన్ ఒకటి. ఈ కంపెనీ గతేడాది తన మొదటి డీలర్ షిప్‌ను ముంబైలో ప్రారంభించింది. అప్పట్లో మొదటి కారును కోల్‌కతాకు చెందిన వ్యాపారవేత్త సొంతం చేసుకోగా... రెండో వాహనాన్ని నగరానికి చెందిన నసీర్ ఖాన్ ఖరీదు చేశారు. దీని ఎక్స్‌షోరూమ్ ధర రూ.12 కోట్లుగా అంచనా. తన కారును హైదరాబాద్‌కు తీసుకువచ్చిన నసీర్ ఖాన్ పాతబస్తీలోని తాజ్ ఫలక్‌నుమలో ఉంచారు. అక్కడే కారుతో సహా దిగిన ఫొటో, వీడియోలను తన ఇన్‌స్టాగామ్ ఖాతాలో పోస్టు చేశారు. అప్పట్లో ఇవి సోషల్‌మీడియాలో వైరల్‌గా మారడంతో అనేక మంది ఈ కారును చూడటానికి క్యూ కట్టారు. దీంతో మీడియా సైతం నసీర్ ఖాన్ వ్యవహారాన్ని హైలైట్ చేసింది. ఈ ఏడాది జనవరిలో జహనుమ ప్రాంతంలో ఉన్న తన బంగ్లాలో ఇచ్చిన పార్టీకి తెలుగు సినీ ప్రముఖులతో పాటు ఇండియన్ క్రికెట్ టీమ్ ఆటగాళ్లు, అనేక మంది వీఐపీలు హాజరయ్యారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. రూ.1,27,68,000 ఖరీదు చేసే మెర్సిడెస్ బెంజ్ జీ350డీ కారు నసీర్ ఖాన్‌ను చిక్కులు తెచ్చిపెట్టింది. ఈ కారును టోలిచౌకి సాలార్జంగ్ కాలనీకి చెందిన మొహిసిన్ బిన్ అహ్మద్ 2021 ఫిబ్రవరి 2న తన పేరుతో నార్త్‌జోన్ ఆర్టీఓ ఆఫీస్‌లో రిజిస్టర్ చేసుకున్నారు. ఆర్టీఏ అధికారులు ఈ వాహనానికి టీఎస్13ఈఎస్0003 నెంబర్ కేటాయించారు. రూ.5,40, 820 డిసౌంట్‌తో ఖరీదు చేసిన ఈ కారు వ్యవహారం ఆదాయపు పన్ను శాఖలోని బినామీ ప్రొహిబిషన్ యూనిట్ (బీపీయూ) దృష్టిలో పడింది. మొహిసిన్ బిన్ అహ్మద్ పూర్వాపరాలు, ఇతడికి నసీర్ ఖాన్‌తో ఉన్న సంబంధాలను అధికారులు ఆరా తీశారు. ఈ నేపథ్యంలోనే నసీర్‌కు మొహిసిన్ బినామీగా తేల్చారు. దీంతో బినామీ ప్రాపర్టీస్ ట్రాన్సాక్షన్ యాక్ట్–1988 వినియోగించారు. దీనిలోని సెక్షన్ 24 ప్రకారం ఇరువురికీ నోటీసులు జారీ చేశారు. మెర్సిడెస్ బెంజ్ జీ350డీ కారును అటాచ్ చేస్తున్నామని, దాన్ని విక్రయించడం, వేరొకరికి బదిలీ చేయడం చేయద్దని బీపీయూ స్పష్టం చేసింది. ఈ మేరకు ఆర్టీఏ అధికారులకు సమాచారం ఇచ్చింది. కార్ల కలెక్షన్ హాబీగా ఉన్న నసీర్ ఖాన్ వద్ద ఫెరారీ, రోల్స్ రాయిస్, లాంబోర్గినీ సహా 13 రకాలైన అత్యంత ఖరీదు చేసే కార్లు ఉన్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో వీటిని ఖరీదు చేసిన తీరు, యాజమాన్యం వివరాలను ఆరా తీయాలని ఆదాయపు పన్ను శాఖ అధికారులు నిర్ణయించారు.

ఉల్లంఘనలకు కేరాఫ్ అడ్రస్

ఇదిలా ఉండగా.. 2021 ఫిబ్రవరిలో రోడ్డెక్కిన ఈ మెర్సిడెస్ బెంజ్ జీ350డీ వాహనం ఉల్లంఘనలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉంది. గతేడాది మార్చి నుంచి ఈ నెల ఒకటో తేదీ వరకు దీనిపై మొత్తం ఆరు ఈ–చలాన్లు జారీ అయ్యాయి. గతేడాది మార్చి 7న పుప్పాలగూడ ప్రాంతంలో మద్యం మత్తులో వాహనం నడుపుతూ దీని డ్రైవర్ పట్టుబడ్డారు. ఈ కారును అధికారులు విడిచిపెట్టినా దీనికి సంబంధించిన డ్రంక్ డ్రైవింగ్ కేసు ఇప్పటికీ నార్సింగి ట్రాఫిక్ ఠాణాలో పెండింగ్‌లో ఉంది. ఓవర్ స్పీడింగ్, అద్దాలకు నల్ల రంగు ఫిల్మ్, ప్రమాదకరమైన డ్రైవింగ్ తదితర ఉల్లంఘనలకు సంబంధించిన రూ.4505 జరిమానా పెండింగ్‌లో ఉన్నట్లు ట్రాఫిక్ పోలీసు వెబ్‌సైట్ స్పష్టం చేస్తోంది.

ఫ్లై ఓవర్‌పై కారు బీభత్సం

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీకాలనీ నాలుగో ఫేజులోని ఫ్లై ఓవర్‌పై శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. మాదాపూర్‌లోని ఓ ప్రైవేట్ సంస్థకు క్యాబ్ సర్వీస్‌లో భాగంగా కంపెనీ ఉద్యోగులను మహీంద్ర జైలో వాహనంలో కూకట్‌పల్లి ప్రాంతంలో దింపి జేఎన్‌టీయు నుంచి మాదాపూర్ వైపు అతి వేగంగా వెళుతోంది. దీంతో వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి అవతల వైపు వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొట్టింది. దీంతో జైలో డ్రైవర్ ఆంజనేయులుతో పాటు ఇద్దరు ద్విచక్ర వాహనదారులకు స్వల్ప గాయాలయ్యాయి.ఈ ప్రమాదంలో మూడు ద్విచక్ర వాహనాలు ధ్వంసం అయ్యాయి. డ్రైవర్‌తో పాటు గాయపడిన వారిని 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఫ్లై ఓవర్ కావడంతో ప్రమాదం సమయంలో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

హస్తినాపురం: వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీలో కారు బీభత్సం సృష్టించింది. పోలీసులు తెలిపిన మేరకు.. వేగంగా వచ్చిన కారును నిర్లక్ష్యంగా నడపడంతో ముందువెళుతున్న ప్లాటినం బైకును ఢీకొట్టి ఎదురుగా ఉన్నహోటల్‌లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళుతున్న పూర్ణచందర్‌రావు(65) తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడు పూర్ణచందర్‌రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అసత్య ప్రచారాలు నమ్మి ఇన్వెస్టర్లు ఆందోళన చెందొద్దు

హీరా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సీఈఓ డాక్టర్ నౌహీరా షేక్



డాక్టర్ నౌహీరా షేక్

కాచిగూడ: లక్ష ఓట్ల విలువైన హీరా గ్రూప్ కంపెనీపై అసత్య ప్రచారాలు నమ్మి ఇన్వెస్టర్లు ఆందోళన చెందవద్దని హీరా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సీఈఓ డాక్టర్ నౌహీరా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. కంపెనీ నికర విలువను లెక్కించడానికి నేను ఎప్పుడూ ప్రయత్నించలేదని పేర్కొన్నారు. హీరా గ్రూప్ నికర విలువలను కొన్ని ఏజెన్సీలు రూ.లక్షకోట్లు అని అంచనా వేశాయని అన్నారు. నౌహెరా షేక్ ఆపేలో ఇన్వెస్టర్లందరికీ ఒకే ఇన్‌స్టాల్‌మెంట్‌లో తిరిగి చెల్లించడానికి తన వద్ద తగినంద వనరులు ఉన్నాయన్నారు. కానీ ప్రతిదానికీ ఒక విధానం ఉంటుందని, చట్టాన్ని గౌవరవించే పౌరులుగా దేశం యొక్క నిర్దిష్ట నియమాలు, నిబంధనలను అనుసరించాలని, ఏ చట్టాన్ని ఎప్పుడూ ఉల్లంఘించబోనని చెప్పారు.

అమ్మ లేని జీవితం వద్దు

- ఉరివేసుకొని యువకుడి ఆత్మహత్య



మృతుడు హరికృష్ణ

బంజారాహిల్స్: అల్లారుముద్దుగా పెంచి విద్యాబుద్ధులు నేర్పిన అమ్మ మరణాన్ని తట్టుకోలేక డిప్రెషన్‌లోకి వెళ్ళిన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా నేదులూరు మండలం ముక్కేశ్వరం గ్రామానికి చెందిన బొక్కా హరికృష్ణ(22) ఐటీఐ పూర్తి చేసి గత నాలుగు సంవత్సరాలుగా ఏసీ టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు. స్నేహితుడితో కలిసి శ్రీకృష్ణానగర్‌లో అద్దెకుంటున్నాడు. 2021లో హరికృష్ణ తల్లి సత్యవాణి గుండెపోటుతో మృతి చెందింది. అప్పటి నుంచే తల్లిలేని జీవితం వృథా అంటూ హరికృష్ణ డిప్రెషన్‌లోకి వెళ్ళాడు. తల్లి జ్ఞాపకాలతోనే గడిపేవాడు. పనికి కూడా సరిగ్గా వెళ్ళకుండా ఆలోచనలతోనే ఇంట్లో గడిపేవాడు. ఈ నేపథ్యంలోనే స్నేహితుడు వెంకటేశ్వర్‌రావు డ్యూటీకి వెళ్ళిన కొద్దిసేపటికే శుక్రవారం తెల్లవారుజామున ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి మరణాన్ని జీర్ణించుకోలేక తన కొడుకు మానసికంగా బాధపడుతూ కరెంటు వైరుతో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తండ్రి అర్జున్‌రావు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పెట్టుబడి పేరుతో స్వాహా

- ఇద్దరి నుంచి రూ.30లక్షలు లూటీ

హిమాయత్‌నగర్: పెట్టుబడి పేరుతో సైబర్ నేరగాళ్లు ఇద్దరి నుంచి భారీ మొత్తంలో కాజేశారు. పెట్టుబడి పెడితే కోట్లు వస్తాయంటూ నమ్మిన ఆ ఇద్దరూ అందినకాడికి పంపుతూనే మోసపోయారు. లాభాలు ఇవ్వకపోగా పెట్టుబడి పెట్టిన డబ్బును తీసుకోవాలంటే టాస్కులు చేయాలంటూ మాయ మాటలు చెప్పారు. ఇలా లక్షలు రూపాయిలు మోసపోయిన తర్వాత శుక్రవారం సిటీ సైబర్‌క్రైం పోలీసుల్ని ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. నగరానికి చెందిన మహిళకు ఓ వ్యక్తి టెలిగ్రామ్ ద్వారా పరిచమయ్యాడు. పెట్టుబడి పెడితే తక్కువ సమయంలో చక్కగా సంపాదించొచ్చంటూ మాట కలిపాడు. ఈ మాటలు నమ్మిన మహిళ పెట్టుబడి పెట్టడం ప్రారంభించింది. తొలిరోజుల్లో లాభాలు ఇచ్చి ఆశ ఎర వేశారు. ఆ తర్వాత రూ.10లక్షలు దోచుకున్నారు. మరో వ్యక్తిని ఇదే విధంగా ట్రాప్ చేసి అతగాడి నుంచి రూ.20లక్షలు స్వాహా చేశారు. దీంతో ఈ ఇద్దరి వేర్వేరు ఫిర్యాదులతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఏసీపీ కేవీఎం ప్రసాద్ తెలిపారు.

సెల్లార్ గుంతలో పడి వ్యక్తి మృతి



రూబి ప్రకాష్ మృతదేహం

రసూల్‌పురా: అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి సెల్లార్ గుంతలో పడి మృతి చెందిన సంఘటన తిరుమలగిరి పీఎస్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. సీఐ శ్రవణ్ తెలిపిన మేరకు.. శాస్త్రీనగర్ పిట్టల బస్తికి చెందిన రూబి ప్రకాష్ (47) పెయింటర్‌గా పనిచేస్తున్నాడు. డైరీఫాం రోడ్ లోని గన్‌రాక్ రిలయన్స్ మార్ట్ పక్కన ఉన్న సెల్లార్ గుంతలో వ్యక్తి మృతదేహం ఉన్నట్లు స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు. విచారణలో శాస్త్రీనగర్‌కు చెందిన వ్యక్తిగా తేలిందని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

హ్యుందయ్ ఎక్స్‌టర్ బుకింగ్స్ ప్రారంభం

- రూ.11వేలకే బుకింగ్



సాక్షి, సిటీబ్యూరో: హ్యుందయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో నూతనంగా ప్రారంభమైన హ్యుందయ్ ఎక్స్‌టర్ బుకింగ్‌లను ప్రారంభించింది. ఈ సందర్భంగా సంస్థ సీఓఓ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ.. హ్యుందయ్ ఎక్స్‌టర్ బుకింగ్‌లను రూ.11,000కే ప్రారంభిస్తున్నామని అన్నారు. మార్కెట్‌లోకి విడుదలైన ఈ ఎక్స్‌టర్ 3 పవర్‌ట్రెయిన్ ఎంపికలతో, 5–స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌తో పెట్రోల్–సీఎన్‌జీ సదుపాయలతో అందుబాటులో ఉందని ఆయన పేర్కొన్నారు. జెన్–జెడ్ కస్టమర్ల ఆకాంక్షలు, జీవనశైలిని సంతృప్తిపరిచే అనుకూలమైన ఫీచర్లతో హ్యుందయ్ ఎక్స్‌టర్ అలరిస్తుందని అన్నారు. కస్టమర్‌లు ఈఎక్స్, ఎస్, ఎస్ఎక్స్, ఎస్ఎక్స్(ఓ) వంటి 5 విభిన్న శ్రేణులను ఎంచుకోవచ్చని అన్నారు.

నేడు మూట్ ట్రిబ్యునల్ పోటీలు

సాక్షి, సిటీబ్యూరో: యువతరానికి ఆదాయపు పన్ను, అప్పిలేట్ ట్రిబ్యునల్స్ రంగంపై అవగాహన కల్పించేందుకు, ప్రోత్సహించేందుకు ది తెలంగాణ అండ్ ఆంధ్రప్రదేశ్ ట్యాక్ బార్ అసోసియేషన్ (టీఏపీటీబీఏ) 3వ ఎడిషన్ మూట్ ట్రిబ్యునల్ కాంపిటీషన్స్‌ను నిర్వహించనుంది. ఆదర్శనగర్‌లోని బీఎం బిర్లా సైన్స్ మ్యూజియంలోని భాస్కరా ఆడిటోరియంలో శనివారం ఉదయం 10:30 గంటలకు ఈ పోటీలు ప్రారంభమవుతాయని టీఏపీటీబీఏ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్‌కం ట్యాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఐటీఏటీ) గౌరవ ప్రెసిడెంట్ జీఎస్ పన్ను హాజరుకానున్నారు. హైకోర్టు జస్టిస్ బీ విజయ్‌సేన్ రెడ్డి, తెలంగాణ, ఏపీ ఇన్‌కం ట్యాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ చాయ్‌తలిపనామై విజేతలను సత్కరిస్తారు. టీఏపీటీబీఏలో తెలంగాణ, ఏపీలో 850 మంది సభ్యులున్నారు.

14న కోదాడ ఆత్మీయ ప్రవాస సమితి సత్కార సభ

సాక్షి, సిటీబ్యూరో: కోదాడ ఆత్మీయ ప్రవాస సమితి(కేపీపీఎస్), నాన్–రెసిడెంట్ కోదాడియన్స్(ఎన్ఆర్‌కే) సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 14న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వేదికగా కోదాడ ఆత్మీయ ప్రవాస సమితి సత్కార సభను ఏర్పాటు చేయనున్నామని నిర్వాహకులు తెలిపారు. దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న నాన్–రెసిడెంట్ కోదాడియన్స్ అందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడానికి ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కేపీపీఎస్, ఎన్ఆర్‌కే ప్రతినిధులు పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు, మంత్రి ప్రగడ భరతరావు, డాక్టర్ జాస్తి సుబ్బారావులు హాజరుకానున్నారని తెలిపారు. వివరాలకు 9849637370 నెంబరుకు ఫోన్ చేయవచ్చన్నారు.

51 మంది ఈవ్‌టీజర్లపై ఎఫ్ఐఆర్‌లు

సాక్షి, సిటీబ్యూరో: మహిళలను వెంబడిస్తూ, వేధిస్తున్న ఆకతాయిలపై రాచకొండ పోలీసులు చర్యలు తీసుకున్నారు. మఫ్టీలో తిరుగుతూ, డెకాయ్ ఆపరేషన్లు చేస్తూ ఈవ్‌టీజర్లను పట్టుకుంటున్నారు. గత నాలుగు నెలల్లో రాచకొండ కమిషనరేట్ పరిధిలో 385 మంది ఆకతాయిలను పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వీరిలో 51 మందిపై ఎఫ్ఐఆర్‌లు, 61 మందిపై పెట్టీ కేసులు నమోదు చేశారు. మిగిలిన ఈవ్‌టీజర్లకు భూమిక ఎన్‌జీఓ ఆధ్వర్యంలో శుక్రవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎల్బీనగర్ డీసీపీ సాయి శ్రీ, ఉమెన్ సేఫ్టీ డీసీపీ శ్రీబాల పాల్గొన్నారు.

ఆకతాయిలకు జైలు శిక్ష

సాక్షి, సిటీబ్యూరో: తమకు జరుగుతున్న వేధింపులపై బాధితులు హైదరాబాద్ షీ టీమ్స్ బాధితులు ఈమెయిల్, వాట్సాప్ ద్వారా పలువురు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయా పిర్యాదులపై పోలీసులు చర్యలు తీసుకొని నిందితులను కోర్టులో హాజరు పరిచారు. ఈ నేపథ్యంలో న్యాయస్థానంలో ఐదుగురికి ఒక్కొక్కరికి 5 నుంచి 8 రోజుల జైలు శిక్షలు విధిస్తూ న్యాయస్థానం తీర్పు చెప్పిందని నగర అదనపు పోలీస్ కమిషనర్ ఏఆర్ శ్రీనివాస్ శుక్రవారం వెల్లడించారు.

బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలి



గన్‌ఫౌండ్రీ : బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లను కల్పించకపోవడం దారుణమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. శుక్రవారం రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పదవీ విరమణ పొందిన ఉద్యోగులను ప్రత్యేక అధికారులుగా కొనసాగిస్తున్నారని వారిని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. బీసీ ఉద్యోగులకు క్రిమిలేయర్ ధృవీకరణ పత్రాలను ఇవ్వకపోతే ఎమ్మార్వో ఆఫీసులను ముట్టడిస్తామని హెచ్చరించారు. బీసీ ఉద్యోగుల ఐక్యతను చాటే విధంగా త్వరలోనే బీసీ ఉద్యోగుల గర్జన ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. అనంతరం బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్.బాలచారి, ప్రధాన కార్యదర్శిగా ఎం.చంద్రశేఖర్ గౌడ్‌లను ఎన్నుకున్నారు.

గొంతు నులిమి వ్యక్తి హత్య



మృతుడు సాయికిరణ్ (ఫైల్)

కుత్బుల్లాపూర్: చిన్న చిన్న దొంగతనాలు చేస్తూ మద్యం తాగి రోడ్డు పక్కన పడుకునే ఒక వ్యక్తిని గొంతు నులిమి హత్య చేసిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ ప్రశాంత్ తెలిపిన మేరకు.. విజయనగరం జిల్లాకు చెందిన రామకృష్ణ కుమారుడు కాల సాయికిరణ్ (33) అమ్మానాన్నలతో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పోలీస్ స్టేషన్‌కు కొద్ది దూరంలో ఉంటున్నాడు. కరోనా సమయంలో ధనలక్ష్మి అనే మహిళను పెళ్లి చేసుకోగా తర్వాత విడిపోయారు.. కొద్ది రోజులుగా ఉప్పల్‌లో ఉన్న షాపింగ్ మాల్‌లో పనిచేస్తూ మద్యం తాగి రోడ్లపైనే పడిపోతూ ఉండేవాడు. ఈ నెల మొదటి వారంలో కుటుంబ సభ్యులు విజయనగరం వెళ్లగా ఒక్కడే ఒంటరిగా తిరుగుతూ చిన్న చిన్న దొంగతనాలు చేస్తూ తప్పించుకుంటూ తిరుగుతున్నాడు. ఈ క్రమంలో ఓ వ్యక్తితో బుధవారం రాత్రి తిరిగిన సాయికిరణ్ గురువారం సుభాష్‌నగర్ పైప్‌లైన్ రోడ్డు సమీపంలో ఉన్న మయూర బార్ పక్కనే పడి ఉన్నాడు. శుక్రవారం వరకు అతనిలో కదలిక లేకపోవడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి చూడగా గొంతునులిమి చంపినట్లు తేలింది. ఈ విషయంపై సీఐ ప్రశాంత్ స్థానికంగా ఉన్న పలు సీసీ కెమెరాలు పరిశీలిస్తే ఇద్దరు కలిసి వచ్చినట్లు గుర్తించారు. తాగిన మైకంలో గొడవ జరిగి ఉంటుందని.. ఉంటారని ఇదే క్రమంలో చంపి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

■ నం॥నికి 10వేలు ఆదాయం 10నం॥లు రోడ్డు ప్రక్కన 200గ॥లు ఫ్రీ. కనిగిరి దగ్గర కోరుకొండ మేదరమెట్ల హైవేకి దగ్గర్లో ఎకరం 18లక్షలు. 400 ఎర్ర చందనం చెట్లుతో కోట్ల ఆదాయం. 6281123084 [G-6911]

FLAT FOR SALE

■ 1600 Sft. 3BHK, 1St Floor, అనుపమ నగర్, Opp.: అనుపమ నగర్ కమ్యూనిటి హాల్, హస్తినాపురం, 99 లక్షలు సంప్రదించండి 8282828296. [H-797472]

■ LAUNCHING OFFER: రూ. 3లక్షలకే 18 లక్షల విలువ గల 1050Sft. గల 2BHK Flat సొంతం చేసుకోండి. ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి Temple నుండి 2కి.మీ. మాత్రమే. ఫోన్ 9948525151, 6262838353 మార్కెటింగ్ కు ఏజెంట్లు కావలెను. [HA-3219]

■ 3 BHK Flat For Sale Fully Furnished 1460 SFT West Facing Panjala Anil Kumar Colony Saroor Nagar, Hyd. Ph: 9000076159 [H-797534]

■ KONDAPUR, MASJID BANDA, Flat For Sale, West Facing, 5th Floor, only 2 FLATS per floor, 3BHK, 2157 SFT SBUA, 1 Car parking, UDS 70 Sq. Yds, PH: 8143513826 [HA-1159]

■ 3BHK Flats At Kukatpally. Don't miss out on Hyderabad's Most Unique Amenity - 1000 Sq.Yards Of Mini Forest, 7 Mins From KPHB Metro, G+3 Clubhouse. Starting From RS 95L. Pay Only 10% To Book. Don't miss Out. Call Now 9513370073 [HA-93090]

■ Mallapur, Near Nacharam, Habsiguda, 3BHK Premium Flats for Resale Gated Community, Club House, Read to Occupy, Brand New Call: 7702226063. [H-797591]

■ Ramanthapur 3BHK Deluxe Flat E/F, 1350 Sft @90L 3rd Floor Flat 302 Fully Furnished With Car Parking. Contact: 9121867777 [HA-93290]

HOUSE FOR SALE

■ బండ్లగూడ జాగీర్ కిస్మత్‌పూర్, యాదాద్రి కాలనీ 140గ॥లు. ఇండి పెండెంట్ ఇల్లు (G+1, E/F 40Ft Road) Rs. 1.65Cr. అమ్మకమునకు కలదు. గండిపేట (మం), రంగారెడ్డి (జిల్లా). ఫోన్ : 8008843871, 8555919283 [H-792867]

■ Nagole Bandlaguda, Vasanth Vihar Function hall lane, Kethan Enclave Colony, 200, 172, Sq.yds new Const House for Sale (E/F) only G Floor Construction owner G. Srinivas Ph: 9000776436 [H-781370]

LAND FOR SALE

■ 93 ఎకరాల విస్త గ్రా॥ బీదర్ జి॥ బసవేశ్వర టెంపుల్ దగ్గర 5కి.మీ. దూరంలో ముంబై హైవే ఫుల్ డెవలప్ తో 8 బోర్లు, & రూమ్‌లు. అంజూరా, మామిడి, జామ, సీతాఫల్, చందనం ఫుల్ డ్రిప్పింగ్, ఫెన్సింగ్‌తో ల్యాండ్. ఫోన్ : 8499858885 [H-781674]

HOUSE FOR SALE
B.N.Reddy Nagar-ALMASGUDA
★ 150 Sq.Yds, 4750 Sft, G+3 Building
★ Newly Construction
★ Wood Work Completed
★ Ready to Occupy
Genuine Buyers Contact Ph: 98856 77787

■ FREE HOLD Land 41400 Sq.Yards &1Lac Sq.feet Shed Ready to Utilize. Second Bit on Warangal Highway Near AIIMS @ Bibinagar. Fastest Growing Place For Sale / Lease / Rent. Ph : 9985444442/ 7699799899. [HA-10774]

LEASE

■ Abids, Methodist Complex Next to SBI Gunfoundry, Shops / Off, CES from 270 to 11,000 Sft. Onwards for Lease Call: 9502300199. [H-797590]

SALE/LEASE

■ మియాపూర్‌లోని ప్రముఖ రెస్టారెంట్ అమ్మకానికి కలదు. లేదా లీజుకి ఇవ్వబడును. వెంటనే సంప్రదించండి. 9908888296, 8247775196 [H-797477]

PLOT FOR SALE

■ కేవలం గజం 7,500/– మాత్రమే బెంగళూర్ హైవే, షాద్‌నగర్, రాజాపూర్, *DTCP Layout, (*స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంక్ లోన్ సదుపాయం కలదు) సంప్రదించండి : 9032922944 [H-797679]

■ నాగోల్ బండ్లగూడ సహారా ఎస్టేట్ బ్యాక్‌సైడ్ జడ్జస్ కాలనీ 300 Sq.yes, East Facing Plot అమ్మబడును. సంప్రదించండి : 9949673877 [H-797479]

■ హైదరాబాద్–బెంగళూర్ హైవే ప్రక్కన బాలానగర్ వద్ద 100 ఎకరాల డీటీసీపీ, "రెరా" అప్రూవ్ వెంచర్ ప్లాట్లు కలవు. ప్లాట్ కొంటే ఇల్లు ఉచితంగా కట్టి ఇవ్వబడును. ప్లాట్ బుక్ చేస్తే 5 గ్రాముల గోల్డ్ ఉచితం. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సంప్రదించండి: 9121423425 [HA-14618]

■ JB Infra : Low రేట్స్ & హై రిటర్న్స్ DTCP ప్లాట్స్ విజయవాడ హైవే ఫేసింగ్ చౌటుప్పల్‌లో, RRR దగ్గరగా, సాగర్ హైవే, ఇబ్రహీంపట్నంలో HMDA ప్లాట్స్ & విల్లాస్ ✆ 94914 87423 [B-921]

■ నారాయణఖేడ్ దగ్గర అన్ని డెవలప్‌మెంట్ తో ఫామ్ ల్యాండ్ ప్లాట్స్ (Out Rate, Monthly Rental, Byback) గుంట-5, 10 గుంటలు క్లియర్ టైటిల్. ఫ్రీ ఫ్యామిలీ సైట్ విజిట్ & రిజి॥ ఫ్రీ. Limited Offer. ఫోన్ : 7842161232 [H-797592]

■ VJA, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. గన్నవరం, బందరురోడ్డు, కంచికచర్ల దగ్గర శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/-, నుండి 17,500 ✆ 93906 65999, 77939 47790 [B-21]

■ ముంబై హైవే సదాశివ పేట్ సమీపంలో @ కొహిర్ 'X' రోడ్ దగ్గర 100 ఎకరాల DTCP ప్రాజెక్ట్, గజం : 2500/– సంప్ర: 7306202389. [HA-1919]

■ Suchitra 'X' Roads, 445 Sqyd @ Ratna Enclave, Behind Metro & Ombooks, Plot No. 9, N/F, 40ft Road, LRS, Per Sqyd 95000/-. 8500192457 [H-793684]

SRIKRUTHI ELITE
Bongloor Junction (ORR Exit No.12)
ADIBATLA MUNICIPALITY
HMDA PLOTS FOR SALE
On Sagar Road
100 Feet Road Facing
hmda
LP No.000121/LO/PLG/HMDA/2022
TS RERA P024005164
Registration Free, Bank Loan
SGD 9100446677

Services

■ SLGC సెంట్రింగ్ వర్క్స్, మా వద్ద అన్ని రకాల సెంట్రింగ్ వర్క్స్ Hyd లో ఎక్కడైనా చేయబడును. ఫోన్: 9848044886, 9393119991. [H-781311]

FOR SALE

■ నాచారం – హైదరాబాద్‌నందు ప్రముఖ వెజిటేరియన్ రెస్టారెంట్ అమ్మకానికి కలదు. వెంటనే సంప్రదించండి : 8328400515, 9908888296 [H-797478]

■ 30 Bedded Running Hospital for Sale in Shapur Nagar Jeedimella, Hyderabad. Ph : 8374479682 [H-781369]

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-797532]

BUSINESS OFFER

■ Cafe Rosca is up for Sale a Cafe with a Lovely Ambience, Equipped with Perfect Kitchen Equipment & the Perfect Menu to Complement it. Ph:8074030934, 9705482292 [HA-13762]

PERSONAL CARE


CHANGE OF NAME

■ I, Sandeep Patel, S/o Ram Narayan Singh, R/o 203, Hillside Residency, Padma Sree Hills, Suncity, Bandaguda Jagir, Rajendranagar, Telangana-500086. Have changed my name from Sandeep Patel to Sandeep Singh for all purposes and records. [HA-106]

LOST

■ I, Rami Reddy Uttam, R/o. HNo: 1-60/B/B/B-6, gachibowli, R.R.D - 500032, T.S. Lost my Original Passport No : W13B6447 While Traveling Nr . gachibowli If found Call : 9849777770 [H-793482]

green wood HEIGHTS
కొంపల్లి, సికింద్రాబాద్



సికింద్రాబాద్ కంటోన్మెంట్ నందు నిశ్శబ్ద, ప్రశాంతమైన మరియు కాలుష్యరహిత గేటెడ్ కమ్యూనిటీ లో 3 BHK ఫ్లాట్లు కొన్ని మాత్రమే ఉన్నవి. క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్ సౌకర్యాలు కలవు.
MODI PROPERTIES MEHTA CONSTRUCTIONS
సంప్రదించండి: 94904 39711

Wanted

■ హైటెక్ సిటీలో గల Govt ఆఫీస్‌లో పనిచేయుటకు సెక్యూరిటీగార్డులు, ఉప్పల్ ఆర్టీసీ క్యాంటీన్‌లో పనిచేయుటకు వర్కర్స్ కావలెను. జీతం : 8గం॥లు. 12000/–. 9246355129, 8185919524 [H-792880]

■ ఉప్పల్ డిపో వద్ద మా ఫార్మా కంపెనీకి ఆ పరిసరాల నుంచి ప్యాకింగ్ గర్ల్స్ హెల్పర్స్ బాయ్స్, లేడి కంప్యూటర్ ఆపరేటర్, సూపర్‌వైజర్స్ కావలెను. Ph: 7989823219 [H-781675]

■ అనుభవం గల ఫోటోషాప్ డిజైనర్ & ఫ్లెక్స్ ప్రింటింగ్ ఆపరేటర్ జీతం : 15K-25K చిన్న ఫ్లెక్స్ ప్రింటింగ్, అశోక్‌నగర్, Hyd. 9848234571 [HA-93088]

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786302]

■ అమీర్‌పేట్ ప్రముఖ రియల్‌ఎస్టేట్ కం.లో పనిచే॥ ఫార్మ్ ల్యాండ్ లో అనుభవం గల (M/F) మార్కెటింగ్ చే॥ & టెలి కాలర్స్ కా. మంచి కమిషన్. VRS, LIC, Chits, Rtd MLM హౌస్ వైఫ్స్. ఫోన్ : 7842161232 [H-797593]

■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీలో DIRECT - మార్కెటింగ్ చేయుటకు యువతి, యువకులు కావలెను. జీతం + వసతి + ఇన్సెంటివ్స్ కలవు. ఫోన్ : 8121020116. [HA-2195]

■ వంటమాస్టర్, కొంపల్లిలోని ప్రముఖ విద్యాసంస్థకు హాస్టల్ లో పని చేయుటకు అనుభవం కలిగిన వంట మాస్టర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + భోజనం వసతి. ఫోన్ : 9492124308, 9493979566. [HA-2154]

■ ట్రేడింగ్‌లో అనుభవం ఉన్నవారు Male / Female కావలెను. జీతం మరియు కమిషన్ కలదు. ఫోన్: 7013168624. [H-796782]

■ "డైరెక్ట్ జాబ్" మహిళలు/పురుషులు మా కంపెనీలో పనిచేయుటకు వెంటనే కావలెను.ఫ్రీ రూం+భోజనం+ జీతం. 18000 –28000 వరకు. ఫోన్ : 7799087387. [H-781482]

■ డైరెక్ట్ హోటల్ జాబ్స్ ఫీజ లేదు, హైదరాబాద్‌లోని 5 స్టార్ హోటల్స్‌లో పనిచేయుటకు క్యాటరింగ్ బాయ్స్ కావలెను. జీ: 12-16K రూమ్+ఫుడ్ ఫ్రీ. ఐడి కన్సల్టెన్సీ కాదు. Age: 18-30 Ph: 9618888546 [H-797533]

■ అమీన్‌పూర్ & కూకట్‌పల్లి లో 12 గం. పనిచే॥ A.S.O. & సెక్యూరిటీ గార్డ్స్ కావలెను & లేడి సెక్యూరిటీగార్డ్స్ జీతం: 12–15వేలు+ రూం సౌకర్యం కలదు. సంప్ర: 9100051847/848/844 [H-797589]

■ హాస్పిటల్ క్యాంటీన్‌లో పనిచేయుటకు బాయ్స్ కావలెను. జీతం: 12వేల వరకు. ఉచిత వసతి+భోజనం. వివేకానంద హాస్పిటల్ క్యాంటీన్, CM క్యాంప్ ఆఫీస్ ప్రక్కన, సోమాజిగూడ. ఫోన్ : 9247192984 [H-793425]

■ లేపాక్షి హెల్త్‌కేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను ఫ్రీ వసతి+భోజనం. జీ: 18K ఏజెంట్ కమీషన్ 6K. ఫోన్: 9640400073. [HA-148]

NEST INFRA DEVELOPERS
నెస్ట్ ఇంఫ్రా డెవలపర్స్ కంపెనీ నందు మార్కెటింగ్ చేయుటకు యంగ్ & డైనమిక్ మార్కెటింగ్ సిబ్బంది కావలెను.జీతం : 12K + Buspass+ Incentives ఇవ్వబడును.
కాల్:9618727173

■ సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్, కా॥ L.B. నగర్, ఘట్‌కేసర్, బాచుపల్లి, కొల్లూర్, జీడిమెట్ల, కాజగూడ & ఆఫీస్ బాయ్స్, హౌస్ కీపింగ్ కా॥ మంచి జీతం. మెట్రో మేనేజ్‌మెంట్. ఫోన్ : 9885657755, 9963077722. [H-781417]

■ హైదరాబాద్‌లో పనిచేయుటకు ఉత్సాహవంతమైన యువతీ యువకులు కావలెను. POS : టెలీకాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, ఫీల్డ్ స్టాఫ్, Qul : Inter / Degree, P/F, Food, Accomidation Free ✆ 88971 70985 [B-786305]

■ మల్లాపూర్, తార్నాక, Hydలో ఇంట్లో ఉండి ఇంటిపని, వంటపని చేయుటకు ఆడపనిమనిషి కావలెను, మంచి జీతం, భోజనం+వసతి, కొంచెం శారీరక వైకల్యం ఉన్న పర్వాలేదు. ఫోన్: 9849837483 [H-781305]

■ "Interior Planet : KPHB Needed Receptionist 12K Sal. 8886192484 [HA-1477]

■ Catta Associates Constructions Co. Requires Site Supervisor's Diploma Civil Engineers & BDO's, www.catta associates.com Call : 9966888830 [H-797678]

■ Required Civil Engineers (Freshers Only) Diploma/Degree for Design office. STAAD PRO, AUTOCAD Preferred Send CV/Resume Send to 98669 37786 [H-781673]

■ Require Marketing Executives/Service Engineers with 1-2Yrs. Exp. 2 Wheeler Must. Preble Area Kukatpally Upto Miyapur, Salary Nego. Ph: 9390181109 /08 [HA-10773]

■ Wanted Computer Operator, Marketing incharges, Vice Principals, Marketing Team Leaders, Female Hostel Wardens. Salary: 10,000 to 25,000/- Job Location: Dilsukh nagar, Hyd. Qualification: Any Degree / B.Tech. Contact: 8978180857, 9100069079 [G-4246]

FACULTY TEACHERS

■ WANTED TEACHERS Pre-Primary to High School for Maths, Physics, Hindi, English, P.E.T @ St. Hannah's High School, Tilak Nagar, Amberpet, Hyd. Ph: 9885222265 [HA-93317]

■ Wanted Teachers For All Subjects For Primary & Higher Classes & Female Telecaller Kakatiya Techno School, Boduppal Ph : 9866286000,8978652999 [H-781314]

■ Req Exp Teachers, All Subjects. LKG to Xth class. Sri Saraswathi H School B.Hills Rd-10&11... Ph. 9133444774 / 9000998725 [H-781592]

■ Wanted High School Telugu (TPT), Maths (Exp) Incharge (Degree), I to V Maths Good Salary. Prashanthi H'S. Vanasthali Puram. Ph : 7075163322, 9440036918 [HA-10775]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
సాక్షి క్లాసిఫైడ్స్
3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్స్), ప్రతి అదనపు లైనుకు రూ. 540/-
గమనిక : ఇక్కడ మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

జోన్ సెంటర్స్

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

క్లుప్తంగా...

ఐఐటీ, నీట్‌లకు ఉచిత అవగాహన తరగతులు

పంజగుట్ట: టెన్త్ పూర్తిచేసుకున్న విద్యార్థులు మొదటి ప్రయత్నంలోనే ఐఐటీ, నీట్ సాధించడం ఎలా అనే అంశంపై ఈ నెల 14 నుంచి 18వ తేదీ వరకు ఐదు రోజులపాటు ఉచిత అవగాహన తరగతులు నిర్వహించనున్నట్లు మిటా మైండ్ అకాడమీ డైరెక్టర్ మనోజ్ కుమార్ తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు, విషయ నిపుణుల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ శిక్షణ తరగతుల్లో సిలబస్, పరీక్షా విధానం, మెంటర్షిప్, టెస్ట్ సిరీస్, ఒత్తిడిని జయించడం ఎలా, రైటింగ్ స్కిల్స్, టైం మేనేజిమెంట్ తదితర అంశాలపై ఉచిత క్లాసులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దోమల్‌గూడలోని తమ అకాడమీలో నిర్వహించే ఈ క్లాసులకు ఉచిత రిజిస్ట్రేషన్, హాస్టల్ వసతి ఉందన్నారు. వివరాలకు ఫోన్: 85229 58575లో సంప్రదించాలన్నారు.

సమస్యల పరిష్కారంలో దానం విఫలం: చింతల



పంజగుట్ట: ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారంతోపాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే విషయంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ విఫలం అయ్యారని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆరోపించారు. బీజేపీ చేపట్టిన బూత్ దర్శన్ కార్యక్రమంలో భాగంగా చింతల శుక్రవారం సోమాజిగూడ, పోచమ్మబస్తీలలో పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్లి వారు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వారికి వివరించారు. నమ్మి అధికారం అప్పగిస్తే బీఆర్ఎస్ నాయకులు నిండా ముంచారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఈ సందర్భంగా చింతల పేర్కొన్నారు. బస్తీలు, కాలనీల్లో డ్రైనేజీలు పొంగి పొర్లుతున్నాయని, రోడ్లు మొత్తం గోతులమయం అయ్యాని, కొత్త పింఛన్‌లు ఇవ్వడం లేదని, ఇంటికో ఉద్యోగం అని ఆశపెట్టి నోటిఫికేషన్లే లేవని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ఖైరతాబాద్ ప్రగతి డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే సాధ్యం అవుతుందని చింతల అన్నారు.

ఫుట్‌పాత్ వ్యాపారులపై కేసులు

బంజారాహిల్స్: బంజారాహిల్స్ రోడ్ నెం. 12లోని కమాన్ సమీపంలో ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు నిర్వహిస్తూ పాదచారులకు ఆటంకాలు కలిగిస్తున్న నలుగురు వ్యాపారులపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బంజారాహిల్స్ ట్రాఫిక్ ఎస్ఐ ఎ. రాకేష్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు ఫుట్‌పాత్ ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఫుట్‌పాత్‌లపై డబ్బాలు ఏర్పాటు చేసి న్యూసెన్స్‌కు పాల్పడుతున్న ఎం.డి.నిసార్, ఇందిరమ్మ, విజయ కుమార్, రవీందర్‌యాదవ్‌లపై ఐపీసీ సెక్షన్ 341, 285 కింద కేసు నమోదు చేశారు. గ్యాస్ సిలిండర్లు, స్టవ్‌లు, చైనీస్ ఫాస్ట్‌ఫుడ్ తోపుడు బండి, మిక్సీలు, ప్లాస్టిక్ కుర్చీలను స్వాధీనం చేసుకున్నారు. బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

స్మోక్‌బార్‌పై పోలీసుల దాడులు

బంజారాహిల్స్: నిషేధిత ఈ-సిగరెట్లను కస్టమర్లకు సరఫరా చేస్తున్న స్మోక్‌బార్‌పై బంజారాహిల్స్ పోలీసులు దాడులు నిర్వహించి యజమానిపై కేసు నమోదు చేశారు. వివరాలివీ... శాలిబండ సమీపంలోని సయ్యద్ అలీ ఛబుత్రా వికాస్ విల్లాలో నివసించే సల్మాన్ పర్వీన్ బంజారాహిల్స్ రోడ్ నెం. 12లో ది స్మోక్ బార్ నిర్వహిస్తున్నారు. కొంత కాలంగా ఇక్కడికి వస్తున్న కస్టమర్లకు నిషేధిత ఈ-సిగరెట్లను (ఎల్రక్టానిక్) సరఫరా చేస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు గురువారం రాత్రి దాడులు చేసి పెద్ద ఎత్తున ఈ-సిగరెట్లను, రూ. 7340ను స్వాధీనం చేసుకున్నారు. యజమాని సల్మాన్ పర్వీన్‌పై నిషేధిత ఎల్రక్టానిక్ సిగరెట్స్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డబ్బులు ఇవ్వడం లేదని డ్రైవర్‌పై కత్తితో దాడి

బంజారాహిల్స్: డబ్బులు ఇవ్వకపోగా తనపై దాడి చేశాడని కక్ష పెంచుకొని దారికాచి డ్రైవర్‌ను కత్తితో పొడిచి పారిపోయాడు ఓ వ్యక్తి. సంజీవరెడ్డి నగర్ బుద్ధనగర్‌లో నివసించే కోయ్యాడ హరిప్రసాద్ కారు డ్రైవర్. కొద్దికాలం క్రితం అతనికి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన బోయ శ్రీనివాస్‌తో పరిచయం ఏర్పడింది. హరిప్రసాద్ పేరు మీద బోయ శ్రీనివాస్ ఓ కారు కొన్నాడు. ఈ వ్యవహారంలో ఇద్దరి మధ్య ఆర్థిక లావాదేవీలు జరిగాయి. ఇదిలా ఉండగా బోయ శ్రీనివాస్ డబ్బులు ఇవ్వాల్సి ఉందని గత నెలలో హరిప్రసాద్ సంజీవరెడ్డినగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. స్టేషన్‌లోనే బోయ శ్రీనివాస్‌పై దాడి చేశాడు. దీంతో ఆయనపై కక్ష పెంచుకున్న బోయ శ్రీనివాస్ శుక్రవారం రాత్రి విధులు ముగించుకొని ఇందిరానగర్ నుంచి కృష్ణానగర్‌కు వెళ్తున్న హరిప్రసాద్‌ను టీడీపీ భవన్ వెనుక అడ్డగించాడు. నా పైన కేసు పెడతావా అంటూ తనతో తెచ్చుకున్న కత్తితో హరిప్రసాద్‌పై దాడి చేసి పారిపోయాడు. 100 డయల్ చేసి హరిప్రసాద్ ఫిర్యాదు చేయడంతో బంజారాహిల్స్ పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని బాధితుడిని ఆస్పత్రి తరలించారు. కేసు నమోదు చేసుకొని బోయ శ్రీనివాస్ కోసం గాలింపు చేపట్టారు.

సీబీఎస్ఈ ఫలితాల్లో సత్తాచాటిన

'హిల్స్' విద్యార్థులు

సీబీఎస్ఈ పరీక్షల్లో ఖైరతాబాద్ జోన్ పరిధిలోని విద్యాసంస్థల విద్యార్థులు సత్తాచాటారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో పలు ప్రధాన విద్యా సంస్థలు ఉన్నాయి. ఆయా విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు సీబీఎస్ఈ పదో తరగతి, 12వ తరగతుల పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చాటుకున్నారు. పరీక్ష ఫలితాల్లో మెరిసిన విద్యార్థులకు సంబంధిత విద్యా సంస్థల నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. – బంజారాహిల్స్

ఓబుల్‌రెడ్డి స్కూల్...



జోసితా జోసెఫ్, సాయిసుజన సన్నిధి, నక్షత్రా జైశ్వాల్

జూబ్లీహిల్స్ రోడ్ నెం. 25లోని దుర్గాభాయి దేశ్‌ముఖ్ ఆంధ్రమహిళా సభ పి.ఓబుల్‌రెడ్డి పబ్లిక్ స్కూల్ సీబీఎస్ఈ విద్యార్థులు శుక్రవారం విడుదలైన పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించి తమ సత్తాను చాటారు. మొత్తం 321 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 321 మంది పాస్ అయ్యారు. 97 శాతం మార్కులు సాధించిన జోసితా జోసెఫ్ స్కూల్ టాపర్‌గా నిలవగా 96.4 శాతం మార్కులతో పెరుగు సాయిసుజన సన్నిధి రెండో స్థానంలో నిలిచారు. 97 శాతం మార్కులతో నక్షత్ర జైశ్వాల్ స్కూల్ టాపర్‌గా నిలిచారు. 98.75 శాతం విద్యార్థులు 60 శాతానికి పైగా మార్కులు సాధించారు. 81.6 శాతం విద్యార్థులు సెకండ్ డిస్టింక్షన్‌లో పాస్ అయ్యారు. 28 శాతం మంది విద్యార్థులు 90 శాతానికి పైగా మార్కులు సాధించారు. 42 శాతం మంది విద్యార్థులు 80 నుంచి 89 శాతం మార్కులు సాధించారు. కెమిస్ట్రీలో జోసితా, నిహారికా, కేశవరెడ్డిగారి రుషికేష్‌రెడ్డి వంద మార్కులు సాధించారు. పాఠశాలకు చెందిన 17 మంది విద్యార్థులు అత్యధిక మార్కులతో అదరగొట్టారు. వీరందరినీ స్కూల్ ప్రిన్సిపాల్ రేఖారావు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల హార్డ్‌వర్క్, ఉపాధ్యాయుల ప్రత్యేక శ్రద్ధ ఈ విజయాలకు బాటలు వేశాయన్నారు.

జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్...



శాన్వి అగర్వాల్, ఝాన్వీ, అభయ్ భరత్

జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో సీబీఎస్ఈ పదో తరగతి పరీక్షా ఫలితాలు శుక్రవారం వెలువడగా వందశాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి స్కూల్ ఘనతను మరోసారి చాటుకున్నారు. ఈ ఫలితాల్లో శాన్వీ అగర్వాల్ 97.2 శాతం మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచింది. 97 శాతం మార్కులతో ఝాన్వీ గొలుసుపుడి రెండో స్థానంలో 96.8 శాతం మార్కులతో అభయ్ భరత్‌మూడో స్థానంలో నిలిచారు. శాన్వీ అగర్వాల్ అత్యం ధన సిద్దార్థ్ అభయ్ భరత్, అబాస్ గుప్తా గణితంలో వందశాతం మార్కులు సాధించారు. రోహిత్ ఆదర్స్, విష్ణుసుహాస్ సాంఘిక శాస్త్రంలో వంద శాతం మార్కులు సాధించారు. నందిని సెంథిల్ ఆంగ్లంలో వంద మార్కులు సాధించారు. పాఠశాల వైస్ ప్రిన్సిపల్ కాంచనవల్లి ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. 240 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయగా 166 మంది విద్యార్థులు 75 శాతానికి పైగా విద్యార్థులు ఫలితాలు సాధించారన్నారు. విద్యార్థులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను స్కూల్ చైర్మన్ ఎ.మురళీముకుంద్ ప్రత్యేకంగా అభినందించారు.

బీవీబీపీ స్కూల్...



అభినవ్ నివాన్ రిషిత్‌రెడ్డి

జూబ్లీహిల్స్‌లోని భారతీయ విద్యాభవన్ పబ్లిక్ స్కూల్ సీబీఎస్ఈ పదో తరగతి పరీక్షా ఫలితాలు శుక్రవారం వెలువడ్డాయి. తమ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారని స్కూల్ ప్రిన్సిపాల్ అరుణశ్రీ తెలిపారు. 97.8 శాతం మార్కులతో పి. అభినవ్ స్కూల్ టాపర్‌గా నిలవగా 96.6 శాతం మార్కులతో నివాన్, 96 శాతం మార్కులతో పి. వరుణిత తరువాత స్థానాల్లో నిలిచారు. 95 శాతం మార్కులతో లింగాల రిషిత్‌రెడ్డి సత్తా చాటగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌లో వందశాతం మార్కులు సాధించారు. పాఠశాలలో మొత్తం 156 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ పాస్ అయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు.

మెరీడియన్ స్కూల్...



సాయి శ్రీవర్షిణి, అనన్య

బంజారాహిల్స్ రోడ్ నెం.7లోని మెరీడియన్ స్కూల్ పదవ తరగతి సీబీఎస్ఈ ఫలితాలు శుక్రవారం వెలువడగా ఇక్కడ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణుల య్యారు. సాయి సిరి వర్షిణి మద్దాల, మహ్మద్ ముస్తఫా బుఖారి ఇద్దరూ 98 శాతం మార్కులతో స్కూల్ టాపర్లుగా నిలిచారు. 97.6 శాతం మార్కులతో అనన్య అట్లూరి, మనుశ్రీ దేవా రెండో స్థానంలో నిలిచారు. 27 మంది విద్యార్థులు వంద శాతం మార్కులతో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ విభాగంలో సత్తా చాటారని స్కూల్ ప్రిన్సిపాల్ నిశీరాణా వెల్లడించారు. మ్యాథమెటిక్స్, సోషల్, తెలుగు, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, ఉర్దూలో వంద శాతం మార్కులు సాధించారన్నారు. ప్రతిభచాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు.

12వ తరగతి ఫలితాల్లో జేహెచ్‌పీఎస్ విద్యార్థుల ప్రతిభ



మంతెన నిత్య మాన్సిషా సయ్యద్ అలీ అసద్

బంజారాహిల్స్: సీబీఎస్ఈ 12వ తరగతి పరీక్ష ఫలితాల్లో జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు సత్తాచాటారు. శుక్రవారం విడుదలైన ఫలితాల్లో మరోసారి తమ సత్తా చాటారు. 93.2 శాతం మార్కులతో నిత్యా మంతెన స్కూల్ టాపర్‌గా నిలిచింది. 91.4 శాతం మార్కులతో మాన్సిషా, 91.2 శాతం మార్కులతో సయ్యద్ అలీ అసద్ హుస్సేని టాపర్లుగా నిలిచారు. బిజినెస్ స్టడీస్‌లో నిత్యం వంద శాతం మార్కులు సాధించింది. పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించామని వైస్ ప్రిన్సిపాల్ పి.కాంచనవల్లి తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను స్కూల్ చైర్మన్ ఎ.మురళీముకుంద్ అభినందించారు.

స్కూల్ టాపర్లకు డిప్యూటీ డీఈవో అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న డిప్యూటీ డీఈవో శామ్యూల్‌రాజు



హిమవర్షను సన్మానిస్తున్న బీజేపీ నాయకురాళ్లు అనంతలక్ష్మి, రూప

బంజారాహిల్స్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో బంజారాహిల్స్ రోడ్ నెం. 12లోని ఎన్బీటీ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయఢంకా మోగించారు. 9.3 జీపీఏతో మహాలక్ష్మి, 9.2 జీపీఏతో యాస్మిన్ స్కూల్ టాపర్లుగా నిలిచారు. తెలుగు మీడియంలో 8.5 జీపీఏ సాధించి రమ్య టాపర్‌గా నిలిచింది. శుక్రవారం పాఠశాలను సందర్శించిన ఖైరతాబాద్ డిప్యూటీ డీఈవో శామ్యూల్‌రాజు స్కూల్ టాపర్లుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు. మొత్తం 108 మంది విద్యార్థులు ఈ పాఠశాల నుంచి పరీక్ష రాయగా తెలుగు మీడియంలో 30 మందికిగాను 27 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంగ్లిష్ మీడియంలో 78 మంది విద్యార్థులకుగాను 62 మంది ఉత్తీర్ణులయ్యారు. స్కూల్‌లో 82 శాతం ఉత్తీర్ణత సాధించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ అనిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రత్యేక తరగతులు, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం వల్లనే ఉత్తమ ఫలితాలు సాధ్యమయ్యాయని ఉపాధ్యాయులు ప్రసాద్, పద్మ ఆనందం వ్యక్తం చేశారు.

స్టేట్ ర్యాంక్ సాధించిన హిమవర్షకు సన్మానం

శ్రీనగర్‌కాలనీ: ఇంటర్ ఫలితాల్లో స్టేట్ ర్యాంక్ సాధించిన మాజీ కార్పొరేటర్, బీజేపీ నేత కిలారి మనోహర్ కుమార్తె కిలారి హిమవర్ష మరిన్ని ర్యాంక్‌లతో పాటు ఉన్నత శిఖరాలను అవరోధించాలని రాష్ట్రానికి, దేశానికి ఖ్యాతి తీసుకురావాలని బీజేపీ సెంట్రల్ జిల్లా మహిళా ప్రెసిడెంట్ గారపాటి అనంతలక్ష్మి, ఓబీసీ నేత బి.రూప ఆకాంక్షించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 98.8 పర్సెంటేజీతో స్టేట్ ర్యాంక్ సాధించిన హిమవర్షను శుక్రవారం రాజీవ్‌నగర్‌కాలనీలో అభినందించి సన్మానించారు.

ఐస్ స్కేటింగ్‌లో రాణిస్తున్న అఖిలేశ్వర్



సిల్వర్ మెడల్ సాధించిన అఖిలేశ్వర్

రహమత్‌నగర్: రహమత్‌నగర్ హైస్కూల్‌లో మూడవ తరగతి చదువుతున్న టి. అఖిలేశ్వర్ ఐస్ స్కేటింగ్‌లో ప్రతిభ కనబరుస్తూ పతకాలను సొంతం చేసుకుంటున్నాడు. స్థానికంగా నివాసముండే ఉమాశంకర్, రాధిక దంపతుల కుమారుడైన అఖిలేశ్వర్ ఢిల్లీలోని గురుగావ్‌లో ఇటీవల నిర్వహించిన తెలంగాణ ఐస్ స్కేటింగ్ కాంపిటేషన్ టోర్నీలో ఎనిమిది సంవత్సరాల విభాగంలో రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించాడు. పాఠశాల ప్రిన్సిపాల్ అజీజ్, కరస్పాండెంట్ జాకీర్, స్కేటింగ్ కోచ్ ఖదీర్, ఫిట్‌నెస్ కోచ్ విజయ్ కిరణ్ తదితరులు శుక్రవారం అఖిలేశ్వర్‌ను అభినందించారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలని వినతి



వినతిని అందిస్తున్న బీజేపీ నేతలు

శ్రీనగర్‌కాలనీ: ప్రస్తుత వేసవిలో యూసుఫ్‌గూడ లక్ష్మీనర్సింహనగర్, కృష్ణానగర్ బీ బ్లాక్‌లలో తీవ్రంగా ఉన్న తాగునీటి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని బీజేపీ నేతలు ప్రేమ్‌కుమార్, కుంబాల గంగరాజు, బంగారు ప్రశాంత్ కోరారు. ఈ మేరకు వినతి పత్రాన్ని శుక్రవారం ఎల్లారెడ్డిగూడ వాటర్‌వర్క్స్ జీఎం శ్యామ్‌రావుకు సమర్పించారు. నల్లాల్లో నీటిని సక్రమంగా వేళల ప్రకారం సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నేతలు అవినాష్, వెంకటేష్, మహేష్, పవన్, శ్రీహరి, విఘ్నేష్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల వద్ద అధికారుల విచారణ



దుర్గా భవానీనగర్‌లో వివరాలు సేకరిస్తున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు

ఫిలింనగర్: అక్రమంగా రోడ్డును కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని బస్తీవాసులు ఫిర్యాదు చేయడంతో జీహెచ్ఎంసీ సర్కిల్–18 టౌన్‌ప్లానింగ్ అధికారులు శుక్రవారం జూబ్లీహిల్స్ డివిజన్ దుర్గా భవానీనగర్‌లో పర్యటించారు. కొన్ని రోజుల క్రితం ఓ కుటుంబం దారిని కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నదని దీంతో బస్తీవాసులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని జీహెచ్ఎంసీ అధికారులతో పాటు, జిల్లా కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేశారు. మరో వైపు సదరు నిర్మాణదారుడి పట్టా కూడా అక్రమంగా ఉందని ఫిర్యాదు చేశారు. ఆ కుటుంబానికి ఉన్న భూమి కంటే అదనంగా ఉన్న భూమిలో సైతం నిర్మాణాలు చేపడుతున్నా షేక్‌పేట రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదని బస్తీవాసులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది బస్తీలో పర్యటించి సదరు నిర్మాణాలను పరిశీలించారు. సంబంధిత వ్యక్తులకు నోటీసులు ఇస్తామని తెలిపారు.

కల్యాణ మండప నిర్మాణానికి సహకరించాలని వినతి



ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇజేస్తున్న గురుబ్రహ్మనగర్ బస్తీవాసులు

వెంకటేశ్వరకాలనీ: బంజారాహిల్స్ రోడ్ నెం. 10లోని గురుబ్రహ్మనగర్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో కల్యాణ మండప నిర్మాణానికి సహకరించాలని కమిటీ సభ్యులు శుక్రవారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు వినతి పత్రం సమర్పించారు. కల్యాణ మండప నిర్మాణానికి రూ. 15 లక్షలు అంచనా వ్యయంతో ప్రతిపాదనలు రూపొందించారని ప్లాన్ కూడా సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ నిర్మాణ పనులకు సహకరించడం ద్వారా స్థానికంగా ఎంతో మందికి శుభకార్యాలు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సలహాదారు రాజిరెడ్డి, ప్రెసిడెంట్ రాజయ్య, సెక్రటరీ రాజేందర్, ఈశ్వర్‌రావు, రాములు, వినోద్, శ్రీనివాస్‌రెడ్డి, భూమేష్‌చారి, బీసీ సెల్ ప్రెసిడెంట్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలివర్ లేక్ స్పాలో వ్యభిచారం

బంజారాహిల్స్: ఫిలింనగర్ రోడ్ నెం–9లోని ప్లాట్ నెంబర్ సి–12లో కొంత కాలంగా ఆలివర్ లేక్ స్పా పేరుతో ఓ వ్యక్తి స్పా నిర్వహిస్తున్నాడు. అయితే స్పా ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లుగా క్రాస్ మసాజ్ చేస్తూ ఈజీమనీకి అలవాటు పడినట్లుగా పోలీసులకు సమాచారం అందింది. బంజారాహిల్స్ ఎస్ఐ హరీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఈ మసాజ్ సెంటర్‌పై దాడులు నిర్వహించగా ఇందులో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లుగా గుర్తించారు. వివిధ ప్రాంతాల నుంచి యువతులను మసాజ్ థెరపిస్ట్‌ల పేరుతో రప్పిస్తూ వ్యభిచారానికి పాల్పడుతున్నట్లుగా తేలింది. నిబంధనలకు విరుద్ధంగా స్పా ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్న మేనేజర్ సుమంత్, యజమాని సోమాకమల్‌పై పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. స్పాను సీజ్ చేశారు. మసాజ్ థెరపిస్ట్‌ల పేరుతో వ్యభిచారం నిర్వహిస్తున్న యువతులకు రూ. 21వేల చొప్పున, కస్టమర్ల నుంచి రూ. 2 వేల చొప్పున వసూలు చేస్తున్నట్లుగా పోలీసుల దర్యాప్తులో తేలింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం


ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్

హిమాయత్‌నగర్: రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి ఆయా కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్‌లో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్–ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ 3వ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలరాజ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో నేటికీ జీఓ 4 ప్రకారం అనేక మున్సిపాల్టీలలో కార్మికులకు 11వ పీఆర్‌సీ విడుదలై రెండేళ్లు గడుస్తున్నా అరియర్స్ చెల్లించలేదన్నారు. మున్సిపల్ కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, అరియర్స్ చెల్లించేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.ఏసురత్నం, కార్యదర్శి మందా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్–ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ 3వ రాష్ట్ర మహాసభలను జూన్ 6, 7వ తేదీలలో మేడ్చల్‌లోని జేఎల్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నండూరి కరుణకుమారి, యూనియన్ రాష్ట్ర నేతలు పి. వెంకటయ్య, కె.రవిచంద్ర, కె.జయచంద్ర, పి.నర్సింగరావు, బొడ్డుపల్లి కిషన్ పాల్గొన్నారు.

ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్‌పై చీటింగ్ కేసు నమోదు

బంజారాహిల్స్: తన ప్రమేయం లేకుండానే తన స్థలాన్ని విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సబ్ రిజిస్ట్రార్‌తో పాటు మరో ఇద్దరిపై జూబ్లీహిల్స్ పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. వివరాలివీ... జూబ్లీహిల్స్ రోడ్ నెం 21లో నివసించే బోయపాటి శారదారాణి అలియాస్ బోయపాటి రాణి 1985లో షాద్‌నగర్ మండలం అన్నారం గ్రామంలో 15 ఎకరాల 16 గుంటల స్థలాన్ని కొనుక్కుంది. ఈ స్థలాన్ని తన భర్త బోయపాటి రాంప్రసాద్ స్నేహితుడు మండవ రవీంద్రకు వ్యవసాయం చేసుకునేందుకు జీపీఏ రాసిస్తూ తన ప్రమేయం లేకుండా అమ్మవద్దని ఎలాంటి రుణాలు తీసుకోవద్దని ఒప్పందం కుదుర్చుకుంది. 2018లో తమకు తెలియకుండానే మండవ రవీంద్ర ఫారుఖ్‌నగర్ ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్ కె. ప్రకాశ్‌తో కుమ్మక్కై చుండూరు చంద్రశేఖర్‌రావుకు 7.16 గుంటల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపిస్తూ వీరిపై చర్యలు తీసుకోవాల్సిందిగా జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జీపీఏ ఇచ్చిన పాపానికి అక్రమ పద్ధతుల్లో డాక్యుమెంట్లు సృష్టించి తన ప్రమేయం లేకుండానే ఖరీదైన స్థలాన్ని విక్రయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మండవ రవీంద్ర, చుండూరు చంద్రశేఖర్‌రావు, ఫారూఖ్‌నగర్ అప్పటి ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్ ప్రకాశ్‌లపై పోలీసులు ఐపీసీ సెక్షన్ 420, 406, 120–బి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టీఎన్‌జీవో నాయకులకు సన్మానం



పంజగుట్ట: తెలంగాణ నాన్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీఎన్‌జీవో) కేంద్ర ఫోరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుక్రవారం ఎర్రమంజిల్‌లోని జలసౌధలో ఘనంగా సన్మానించారు. టీఎన్‌జీవో కేంద్ర ఫోరం అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి మారం జగదీష్, ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, శ్రీనివాస్ గౌడ్, సహ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఎం.సత్యనారాయణలకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవో నాయకులు మర్యాదపూర్వకంగా జలసౌధ ఈఎన్‌సీ అనీల్ కుమార్, డిప్యూటీ ఈఎన్‌సీ అనితను కలిసి ఉద్యోగుల సమస్యల గూర్చి చర్చించారు. ఇరిగేషన్ శాఖ సమస్యలతో పాటు వివిధ సమస్యలు జలసౌధా టీఎన్‌జీవో నాయకులు వారి దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ పెద్దలతో కలిసి సమస్యలన్నీ త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎంజీఏ బేగ్, కె.నాగేశ్వర్‌రావు, మహేష్, మాన్యా నాయక్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

భారతీయ చీరకట్టుతో 'ఆర్ట్ ఆఫ్ డ్రేపింగ్'



సాక్షి, సిటీబ్యూరో: భారతీయ మహిళల చీరకట్టులోని ప్రత్యేకను ప్రదర్శించడం కోసం కంకటాల ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆర్ట్ ఆఫ్ డ్రేపింగ్' కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. శుక్రవారం జూబ్లీ రోడ్‌లోని కంకటాల వస్త్ర నిలయం వేదికగా ప్రఖ్యాత సారీ స్టైలిస్ట్ విన్నీ నారాయణ్ భారతీయ చీరకట్టులోని మెళకువలపై అవగాహన కల్పించారు. 'ఆర్ట్ ఆఫ్ డ్రేపింగ్' కార్యక్రమంలో వంద మందికి పైగా ఫ్యాషన్ ఔత్సాహికులు పాల్గొని దేశీయ చీరకట్టులోని టెక్నిక్‌లను నేర్చుకున్నారు. ఈ సందర్భంగా స్టైలిస్ట్ విన్నీ నారాయణ్ మాట్లాడుతూ... చీరను సాధారణీకరించడంలో, వారి రోజువారీ వస్త్రధారణలో ఒక భాగం చేయడంలో మా ప్రయత్నాలకు మహిళలు ఆసక్తి చూపడం గొప్ప అనుభూతి అని అన్నారు. భారతీయ మహిళలకు సాధికారత కల్పించడానికి, చీరను బహుముఖ వస్త్రంగా ప్రచారం చేయడానికి ఈ వినూత్న కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని కంకటాల డైరెక్టర్ అనిరుధ్ తెలిపారు. భారతీయ చేనేత పరిశ్రమకు, దేశంలోని 40 చేనేత క్లస్టర్లలోని నేత కార్మికుల జీవనోపాధికి నగరం ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు. ఇందులో భాగంగా స్టైలిస్ట్ అశ్విని స్టైప్ మేకింగ్ పై ప్రత్యేక వర్క్ షాప్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ ఫ్యాషన్ తారలు నిహారికానాథ్, హాసినీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

MGM International School Estd. 1976
(K.J.MEMORIAL)
(Co-Education, English Medium) - (Affiliated to CBSE)
Maruthi Nagar, Srinagar Colony Hyderabad - 500 045.
Ph: 2374 3350, 2374 0842. www.mgmkjhighschool.com
Affiliated to CBSE Board upto Std. 10th Affiliation No.3630222
CBSE RESULTS 2022-23
Dear Parents,
MGM international School, Srinagar Colony is proud to state that we have once again achieved 100% results in CBSE Std X board examinations For 8 Consecutive Years Since Inception.
K. Sree Tejaswini
G. Shivani Reddy
Two students topped with 9.8 GPA namely
K. Sree Tejaswini & G. Shivani Reddy
Hearty Congratulations to one and all.
"Toppers Always Come From MGM"
- Warm Regards PRINCIPAL, MGM School
MGM High School
For more details visit School campus...

ఘనంగా నర్సుల దినోత్సవం



నర్సుల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆస్పత్రి సిబ్బంది, నర్సులు

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్‌లోని 'మా' ఈఎన్‌టీ ఆస్పత్రిలో శుక్రవారం నర్సుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని నర్సింగ్ విద్యార్థులత పాటు నర్సులతో మా ఈఎన్‌టీ సీఎండి సునీతా కుమార్ పాల్గొని కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆస్పత్రుల్లో నర్సుల ప్రాముఖ్యతో ఎంతో ఉందని మన దేశంలోని నర్సులకు వివిధ దేశాల్లో ఎంతో ఆదరణ ఉందన్నారు.

మందుబాబులకు జైలు శిక్ష

బంజారాహిల్స్: పీకల దాకా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో చిక్కిన 27 మందిని శుక్రవారం నాంపల్లిలోని 8వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చారు. ఇందులో 24 మందికి రూ. 2100 చొప్పున జరిమానా, ముగ్గురికి జరిమానాతో పాటు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. గోల్కొండకు చెందిన షేక్ బాబ్జీ, బాలనగర్‌కు చెందిన ఎం.సైదులు, కార్మికనగర్‌కు చెందిన ఎం.రాజులకు రెండు రోజుల చొప్పున జైలు శిక్షతో పాటు రూ. 2100 జరిమానా విధించారు. జరిమానాల రూపంలో మొత్తం రూ. 56,700 వసూలైనట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220379
9640081203

క్లుప్తంగా...

సకాలంలోనే నైరుతి రుతుపవనాలు

సాక్షి, అమరావతి: నైరుతి రుతుపవనాలు ఈ సంవత్సరం కూడా సకాలంలోనే వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటీవల కురిసిన అకాల వర్షాలు, బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుపాను ప్రభావం రుతుపవనాలపై ఉంటుందనే వార్తలు వినిపిస్తున్నా అందుకు అవకాశం లేదని వాతావరణ శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు. అకాల వర్షాల ప్రభావం రుతుపవనాలపై ఉండే అవకాశం ఏమాత్రం లేదని అమరావతి వాతావరణ కేంద్రం శాస్త్రవేత్త కరుణసాగర్ తెలిపారు. అరేబియా సముద్రంలో తుపాను వస్తే దాని ప్రభావం రుతుపవనాలపై కొంత ఉండే అవకాశం ఉంటుందని చెప్పారు. బంగాళాఖాతంలో వచ్చే తుపానుల ప్రభావం రుతుపవనాలపై ఉండదన్నారు. సాధారణంగా నైరుతి రుతుపవనాలు జూన్ 1న కేరళలో ప్రవేశిస్తాయి. ఈసారి కూడా అదే సమయానికి వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లు వాతావరణశాఖ అధికారులు చెబుతున్నారు.

ఆకతాయితనంతోనే ఆనంద నిలయం చిత్రీకరణ

నిందితుడు రాహుల్‌రెడ్డి అరెస్ట్

తిరుమల: తిరుమల ఆనంద నిలయాన్ని వీడియో తీసిన సీఏ విద్యార్థి రాహుల్‌రెడ్డి (19)ని అరెస్టు చేసినట్లు తిరుమల ఏఎస్పీ మునిరామయ్య తెలిపారు. అతడు ఆకతాయితనం వల్లే వీడియో తీశాడని చెప్పారు. తిరుమల వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ ఈ వివరాలు తెలిపారు. వీడియో చిత్రీకరించిన తెలంగాణ రాష్ట్రం కరీంనగర్‌కు చెందిన లింగారెడ్డి కుమారుడు రాహుల్‌రెడ్డి గుంటూరులో సీఏ మొదటి సంవత్సరం చదువుతున్నట్లు చెప్పారు. ఈనెల 7వ తేదీ సాయంత్రం రాహుల్‌రెడ్డి శ్రీవారి దర్శనానికి వెళ్లేటప్పుడు భద్రతా సిబ్బంది కళ్లుగప్పి సెల్‌ఫోన్ తీసుకెళ్లినట్లు తెలిపారు. రాత్రి 12.15 నుంచి 12.20 గంటల మధ్యలో స్వామిని దర్శించుకుని తరువాత బంగారు బావి వద్ద నుంచి వీడియో చిత్రీకరించాడని, దాన్ని స్టేటస్‌లో పెట్టుకుని తన చెల్లెలికి పంపాడని చెప్పారు. వీడియో వైరల్ కావడంతో తన సెల్‌ఫోన్‌లోని వీడియోను తొలగించి ఫోన్ స్విచ్‌ఆఫ్ చేశాడన్నారు. వీడియో చిత్రీకరణపై టీటీడీ విజిలెన్స్ అధికారుల ఫిర్యాదు మేరకు తిరుమల వన్‌టౌన్ సీఐ జగన్మోహన్‌రెడ్డి కేసు నమోదు చేశారని, బృందాలతో దర్యాప్తుచేసి నిందితుడిని పట్టుకున్నారని చెప్పారు. నిందితుడిని అరెస్ట్ చేయడంలో ప్రతిభ చూపించిన సీఐ జగన్మోహన్‌రెడ్డి, ఎస్‌ఐలు సాయినాథ్‌చౌదరి, సుధాకర్‌లను రివార్డులకు సిఫారసు చేస్తామని ఏఎస్పీ తెలిపారు.

'మహాయజ్ఞం'లో ముఖ్యమంత్రి

సంకల్పం తీసుకొని ప్రారంభించిన సీఎం జగన్



యజ్ఞశాలలోని మండపంలో అమ్మవారికి హారతి ఇస్తున్న సీఎం జగన్

సాక్షి, అమరావతి: సనాతన ధర్మాలను గౌరవిస్తూ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, ప్రజలందరికీ ఆయురారోగ్య ఐశ్వర్య ప్రాప్తి కోసం రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా దేవదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీ మహాయజ్ఞ కార్యక్రమానికి శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఆరు రోజుల పాటు కొనసాగనున్న అష్టోత్తర శతకుండాత్మక చండీ, రుద్ర, రాజ శ్యామల, సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞ కార్యక్రమాలు విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ప్రారంభమయ్యాయి. 'సమస్త ప్రజానాం క్షేమ, స్థైర్య, విజయ, అభయ, ఆరోగ్య, ఐశ్వర్య అభివృద్ధ్యర్థం...' అంటూ ముఖ్యమంత్రి జగన్ వేద పండితుల ఉచ్చారణల మధ్య సంకల్పం చేపట్టడంతో యజ్ఞ కార్యక్రమాలు లాంఛనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యమంత్రి దంపతులతో పాటు వారి పిల్లల గోత్ర నామాలతో వేద పండితులు పూజలు నిర్వహించారు. అనంతరం యజ్ఞశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో శ్రీ మహాలక్ష్మీ దేవి విగ్రహం ముందు స్వర్ణలక్ష్మీ అమ్మవారి ప్రతిమకు ముఖ్యమంత్రి జగన్ స్వయంగా పంచామృతాలతో అభిషేకం చేశారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అమ్మవారి విగ్రహానికి హారతి ఇచ్చారు. తొలిరోజు యజ్ఞ కార్యక్రమాలలో పాల్గొనేందుకు వచ్చిన కుర్తాళం శ్రీసిద్ధేశ్వరీ పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానంద భారతీస్వామి ముఖ్యమంత్రికి ఆశీర్వచనం అందజేశారు.

లక్ష కుటుంబాలకు ఊరట.. చిక్కులకు విముక్తి

చుక్కల భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం: కావలి సభలో సీఎం జగన్



సభకు హాజరైన జనవాహినిని ఉద్దేశించి ప్రసంగిస్తున్న సీఎం వైఎస్ జగన్

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: "రైతు బాగుంటేనే.. రాష్ట్రం బాగుంటుందని నమ్మిన ప్రభుత్వం మనది. నా ప్రతి అడుగులోనూ రైతు సంక్షేమం ఉంటుంది. భూమితో వారికున్న అనుబంధం తెలిసిన వ్యక్తిగా రైతన్నలకు మేలు చేసే కార్యక్రమాలను చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 97 వేలకుపైగా రైతు కుటుంబాలకు మంచి చేస్తూ చుక్కల భూములపై సర్వ హక్కులు కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం" అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలిలో చుక్కల భూములపై రైతులకు హక్కుపత్రాల పంపిణీ సందర్భంగా నిర్వహించిన సభలో సీఎం జగన్ మాట్లాడారు. '2016లో చంద్రబాబు ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు జరగకుండా ఒక మెమో ద్వారా 22–ఏ నిషేధిత జాబితాలో వీటిని చేర్చి అన్నదాతల జీవితాలతో ఆడుకుంది. ఇప్పుడు కార్యాలయాలు, కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, ఒక్క రూపాయి కూడా ఎవరికీ లంచాలు ఇవ్వాల్సిన పని లేకుండా కలెక్టర్ల ద్వారా ఈ భూములన్నీ గుర్తించాం. 22–ఏ నిషేధిత జాబితా నుంచి చుక్కల భూములకు విముక్తి కల్పిస్తూ రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేసి 2 లక్షల ఎకరాలకు చెందిన దాదాపు లక్ష రైతు కుటుంబాలకు మంచి చేస్తూ వారికి ఈ భూములపై పూర్తి హక్కులు కల్పిస్తున్నాం. ఇన్నాళ్లూ 22–ఏలో ఉన్న ఈ భూముల రిజిస్ట్రేషన్ విలువ దాదాపు రూ.8 వేల కోట్లు. బయట వీటి మార్కెట్ విలువ కనీసం రూ.20 వేల కోట్లు ఉంటుంది' అని చెప్పారు.

చంద్రబాబు శపథం నెరవేర్చడమే పవన్ లక్ష్యం

- పవన్ జనసేనను ప్రారంభించింది ప్రజల కోసం కాదు.. బాబు కోసం
- జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు



సాక్షి, అమరావతి: మళ్లీ సీఎంగానే అసెంబ్లీలోకి అడుగు పెడతానంటూ టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు చేసిన శపథాన్ని నెరవేర్చడమే ధ్యేయమని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చాటి చెప్పుకున్నారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ధ్వజమెత్తారు. ఆయన శుక్రవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. జనసేన కార్యకర్తలు, కాపులను చంద్రబాబుకు పవన్ తాకట్టు పెడుతున్నారని చెప్పారు. పవన్ జనసేనను ప్రారంభించింది ప్రజల కోసం కాదని, చంద్రబాబు కోసమేనన్నారు. 2014లో ఎక్కడా పోటీ చేయకుండా టీడీపీకి మద్దతిచ్చారని, 2019లో ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చడం ద్వారా బాబును అధికారంలోకి తేవడం కోసం కేవలం 137 స్థానాల్లో పోటీచేశారని చెప్పారు. 2024 ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చూడటం ద్వారా బాబును సీఎంగా చేయడం కోసం పొత్తుల డ్రామా ఆడుతున్నారన్నారు. ఆయన అన్నలాగా పార్టీ నడిపే శక్తి లేకపోతే జనసేనను టీడీపీలో విలీనం చెయ్యాలని అన్నారు. టీడీపీ కాపుల వ్యతిరేక పార్టీ అని చెప్పారు. వంగవీటి రంగాను హత్య చేసి, వేలాది మంది కాపులపై కేసులు బనాయించింది టీడీపీ సర్కారేనని చెప్పారు. కాపు రిజర్వేషన్ల ఉద్యమంలో ముద్రగడతో సహా వేలాది కాపు యువకులపై అక్రమ కేసులు పెట్టింది టీడీపీ సర్కారేనన్నారు. సీఎం వైఎస్ జగన్ ఆ కేసులను ఎత్తేసి.. కాపు నేస్తం, కేబినెట్ నుంచి నామినేటెడ్ పదవుల వరకూ రాజకీయ ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. ఇప్పటికైనా పవన్ వెంట ఉన్న జన సైనికులు, వీర మహిళలు, కాపులు ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలని హితవు పలికారు. కాపులకు అండగా ఉన్న సీఎం వైఎస్ జగన్ వెంట నడుస్తారా లేక అణిచివేసిన చంద్రబాబు వెంట నడుస్తారా అన్నది కాపులు ఆలోచించుకోవాలని చెప్పారు. టీడీపీ, జనసేన కలిసొచ్చినా ప్రజల ఆశీస్సులు, ఆదరణ ఉన్న సీఎం వైఎస్ జగన్ చేతిలో చిత్తుగా ఓడిపోవడం ఖాయమని స్పష్టం చేశారు.

చంద్రబాబు కోసమే పవన్ రాజకీయం

జనసేన టెంట్ హౌస్ పార్టీ • వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే పేర్ని నాని



చిలకలపూడి (మచిలీపట్నం): గోదావరి జిల్లాల్లో పవన్ కళ్యాణ్ పర్యటించింది రైతుల కోసమా.. రాజకీయం కోసమా అని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే పేర్ని నాని నిలదీశారు. ఆ పర్యటనలో పవన్ రైతుల గురించి మాట్లాడింది తక్కువ.. రాజకీయం గురించి మాట్లాడింది ఎక్కువ అని మండిపడ్డారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం కలెక్టరేట్‌లో పేర్ని నాని శుక్రవారం మీడియాతో మాట్లాడారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న రైతులను పరామర్శించేందుకు వచ్చిన పవన్ రైతుల గురించి కాకుండా రాజకీయం కోసమే ఎక్కువ వ్యాఖ్యలు చేశారని ధ్వజమెత్తారు. పార్టీ స్థాపించిన నాటి నుంచే జనసేన పార్టీకి బలం లేదన్నారు. 2019 ఎన్నికల్లో చంద్రబాబుకు వ్యతిరేకంగా ఉన్న ఓట్లను జగన్‌కు వెళ్లకుండా చేయడానికి అన్ని స్థానాల్లో జనసేన పోటీ చేసిందని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా బాబుతో లాలూచీ పడి ఆయన కోసమే పవన్ రాజకీయాలు చేస్తున్నారని నిప్పులు చెరిగారు. టెంట్‌హౌస్‌లో ఏ విధంగా సామాన్లు అద్దెకిస్తారో ఆ విధంగా పవన్ తన పార్టీని టెంట్‌హౌస్ పార్టీగా నడుపుతున్నారన్నారు. మంచి భవిష్యత్తు ఉన్నవారు వారి ఉద్యోగాలను సైతం వదిలిపెట్టి మరీ జనసేన పార్టీ కోసం పనిచేస్తున్నారని పేర్ని నాని ఆవేదన వ్యక్తం చేశారు. పవన్ సీఎం కావాలనే ఆశతో వారు పార్టీలో ఉంటున్నారని.. ఆయన మాత్రం బాబు కోసం పనిచేస్తున్నారన్నారు.

నిన్‌హైడ్రిన్ పరీక్షకు అనుమతించండి

- వివేకా లేఖపై ప్రత్యేక న్యాయస్థానానికి సీబీఐ విజ్ఞప్తి

సాక్షి, హైదరాబాద్: మాజీమంత్రి వైఎస్ వివేకా హత్యకేసు దర్యాప్తులో లభించిన ఆయన రాసిన లేఖను నిన్‌హైడ్రిన్ పరీక్షకు పంపాలని సీబీఐ నిర్ణయించింది. ఈ పరీక్షలో లేఖపై ఉన్న వేలిముద్రలు స్పష్టంగా గుర్తించవచ్చని భావిస్తోంది. ఈ పరీక్ష చేస్తే కంటికి కనిపించని, సాధారణ పరీక్షల్లో బయటపడని వేలిముద్రలు కూడా గుర్తించొచ్చు. దీంతో ఈ పరీక్షకు అనుమతించాలని కోరుతూ ప్రత్యేక న్యాయస్థానంలో సీబీఐ తాజాగా పిటిషన్ దాఖలు చేసింది. అయితే, లేఖలో అక్షరాలు ఇంక్‌తో రాసినందున నిన్‌హైడ్రిన్ పరీక్ష కారణంగా అవి దెబ్బతినే అవకాశం ఉంది. లేఖలోని అక్షరాలు చెరిగిపోతే విచారణపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ఆ లేఖ స్థానంలో కలర్ జిరాక్స్‌ను అనుమతించాలని పిటిషన్‌లో విజ్ఞప్తి చేసింది. ఈ పిటిషన్‌ను సీబీఐ కోర్టు విచారణకు తీసుకొని, నిందితులకు నోటీసులు జారీచేసింది. విచారణను జూన్ 2కి వాయిదా వేసింది.

జనసేన, టీడీపీ, బీజేపీ పొత్తు ఖాయం

- జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పునరుద్ఘాటన
- త్రిముఖ పోటీ జరిగి ఇంకోసారి బలికావడానికి నేను సిద్ధంగా లేను
- వైఎస్సార్‌సీపీని గద్దె దించడమే జనసేన ప్రథమ ఆలోచన
- సీఎం అభ్యర్థి ఎవరన్నది ఎన్నికలయ్యాక చూసుకుంటాం



సాక్షి, అమరావతి: ఇప్పుడు పొత్తుల్లో సీఎం అభ్యర్థిగా ఎవరుండాలన్నది ప్రధానం కానే కాదు.. వచ్చే ఎన్నికల్లో జనసేన, టీడీపీ, బీజేపీలు ఖచ్చితంగా పొత్తులో కలిసిపోటీ చేస్తాయని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ పునరుద్ఘాటించారు. మంగళగిరిలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన పార్టీ నేతల సమావేశంలో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే.. పొత్తు ఉండి తీరుతుంది. బీజేపీనో లేదంటే టీడీపీనో ఈ పొత్తు వద్దనుకుంటే నాకు తెలియదు. నేను మాట్లాడిన చర్చల ప్రకారం ఈ మాట చెబుతున్నా. నేను పొత్తుకు సిద్ధమని ప్రకటించాను తప్ప పొత్తుల చర్చలు ఆ స్థాయిలో జరగలేదు. ఒకవేళ పొత్తులు ఒకే అయితే ఓ కామన్ మినిమం ప్రోగ్రాంను అన్ని పార్టీలు కలిసి ప్రకటిస్తాం. ప్రస్తుతం జనసేన పార్టీకి కృష్ణాజిల్లా నుంచి శ్రీకాకుళం జిల్లా వరకు సరాసరిన 25 శాతం ఓట్ల బలం ఉంది. అయితే, ఇది ఎన్నికల్లో పోటీచేయడానికి పనికొచ్చే బలమేగానీ, జనసేన సొంతంగా ప్రభుత్వాన్ని స్థాపించే బలంకాదు. మళ్లీ ఇంకోసారి ఓడిపోవడానికి నేను బలికావడానికి సిద్ధంగాలేను. మీకు నచ్చినా నచ్చకపోయినా త్రిముఖ పోటీలో బలికావడానికి జనసేన సిద్ధంగాలేదు. ఖచ్చితంగా పొత్తులే ఉంటాయి. పొత్తులో ముఖ్యమంత్రి ఎవరు కావాలన్నది ఎన్నికలు అయిపోయాక మాట్లాడదాం. ఇప్పుడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని దించడమే జనసేన ప్రథమ ఆలోచన. అలాగే, టీడీపీ నేతలను సీఎంను చేయడానికి జనసేన లేదు. అది మనం బలంగా చెప్పాలి. ముఖ్యమంత్రి చేస్తా రని బేషజాలు పెట్టుకోవద్దని ఇప్పుడు మాట్లాడే కొంతమంది కాపు నాయకులకు చెబుతున్నా.

నేనెప్పుడూ అలా ఆశించలేదు..

ఒక వ్యక్తికి పాపులారిటీ ఉన్నంత మాత్రాన రాత్రికి రాత్రి అధికారం వచ్చేయడం కలే. అది ఎన్టీఆర్ విషయంలో జరిగిందేమోగానీ, నాకు కూడా జరుగుతుందని ఎప్పుడూ ఆశించలేదు. నేనెక్కడికి వెళ్లినా సీఎం సీఎం అని అరుస్తారు. నినాదాలతో సీఎం కాలేం. ఓట్లు వేస్తేనే సీఎం అవుతాం. ఇంత జనాదరణ ఉండి కూడా పట్టుమని పది సీట్లు కూడా మనం నిలబెట్టుకోలేకపోతే ఏం చేయగలం? ఓట్లే లేవు, ఎమ్మెల్యేలు ఇవ్వలేదు, ముఖ్యమంత్రి పదవి అంటే ఎందుకు ఇస్తారు? రాజకీయాల్లో వ్యూహం చాలా కీలకం. వాటిని పార్టీలోని బాధ్యతగల వ్యక్తులకు వదిలేయండి. నాదెండ్ల మనోహర్ జనసేన పార్టీకి వెన్నెముక లాంటి వారు. ఎవరైనా ఆయన్ను టార్గెట్ చేస్తే క్రమశిక్షణా చర్యలుంటాయి. సస్పెండ్ చేయడానికి కూడా వెనుకాడం. నాకు అండగా ఉండే వ్యక్తులను తూలనాడే వారిని వైఎస్సార్‌సీపీ కోవర్టులని నేను అంటా.

నగర వార్తలు

అంకితభావంతో ఉన్నత శిఖరాలు



మాట్లాడుతున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

'మీట్ ఎ లీడింగ్ లైట్'లో గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్

సాక్షి, సిటీబ్యూరో: సమాజానికి సేవ చేయాలనే తన సంకల్పమే తన మార్గంలో ఎదురయ్యే అడ్డంకులు, సవాళ్లను అధిగమించేలా ప్రేరేపిస్తుందని రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఇఫ్లూ) వేదికగా ఏర్పాటు చేసిన 'మీట్ ఎ లీడింగ్ లైట్' కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ పలు సమస్యలపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ... తనలోని ఆత్మవిశ్వాసం, దృఢవిశ్వాసం, ధైర్యం, సవాళ్లకు భయపడని స్వభావమే తన సక్సెస్ మంత్రా అని స్పష్టం చేశారు. విద్యార్థులు తమను తాము నమ్ముకోవాలని, దేనికీ భయపడవద్దని సూచించారు. మీ ఉద్దేశాలు స్వచ్ఛత, నిబద్ధత, అంకితభావంతో కొనసాగినప్పుడు కొత్త శిఖరాలను అధిరోహిస్తారని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఒక మహిళగా వివక్షను ఎలా ఎదుర్కొంటారని విద్యార్థులు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ... తన విమర్శకులు, ఇతర పురుష సహచరులతో పోటీ పడటానికి కష్టపడి పని చేస్తానని వివరించారు. రాజకీయాలు ఇప్పటికీ పురుషాధిక్యాన్ని కొనసాగిస్తున్నాయని విమర్శించారు. తన పనిని ఆస్వాదిస్తున్నంత వరకు ఒత్తిడి తన దరి చేరదని అన్నారు. ఒత్తిడిని ఎదుర్కొంటున్న సమయంలో బయటపడటానికి తనకు తానే నవ్వుకుంటానని వివరించారు. బలహీనతతో విద్యార్థులు కన్నీళ్లు పెట్టుకోవద్దని, తమ ప్రయత్నాల్లో వైఫల్యాలను ఎదుర్కొనేందుకు సిద్ధపడాలన్నారు. స్వీయ చరిత్రలు, జీవిత చరిత్రలు, వ్యక్తిగత అభివృద్ధి వంటి పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలని, ప్రతి క్షణాన్ని ఆస్వాదిస్తూ సంతృప్తిని చేరుకోవాలని అన్నారు. న్యూ ఢిల్లీలోని ఇఫ్లూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఇ.సురేష్ కుమార్ పాల్గొన్నారు.

3 నుంచి గోదావరి హారతి



పంజగుట్ట: ప్రజల్లో దైవభక్తి, దేశభక్తి పెంపొందించేందుకు జూన్ 3 నుంచి 8వ తేదీ వరకు గోదావరి హారతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రజ్ఞా భారతి సంస్థ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి హనుమాన్ చౌదరి తెలిపారు. నదులు, వనాలను ఆరాధించడం మన సంస్కృతి అని ఆ సంస్కృతిని కాపాడుకునే ప్రయత్నంలో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గోదావరి హారతి రాష్ట్ర కన్వీనర్ ఎల్.వీరగోపాల్‌తో కలిసి కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వంద కార్లతో నగరం నుంచి బయలుదేరి జూన్ 3వ తేదీన త్రివేణి సంగమంలోని కందకుర్తి చేరుకుంటామన్నారు. అక్కడ హరిద్వార్ పీఠాధిపతి ఉమాకాంతానంద గోదావరి హారతిని ప్రారంభిస్తారన్నారు. మహారాష్ట్రలో పుట్టి తెలుగు రాష్ట్రాల్లో ప్రవహించే జీవనది గోదావరి పొడవునా ఉన్న దేవాలయాలు, పుణ్యక్షేత్రాలు, స్నాన ఘట్టాలను సందర్శిస్తూ ఆ మార్గంలో రోజూ ఒక గ్రామంలో పచ్చదనం, పర్యావరణం, అటవీ సంపద తదితర అంశాలపై సదస్సులు నిర్వహిస్తామన్నారు. మొదటిరోజు యాత్ర విడిది బాసరలో, రెండోరోజు సావెల్, మూడవరోజు ధర్మపురి, నాలుగోరోజు కాళేశ్వరం, ఐదోరోజు ఏటూరు నాగారం, చివరిరోజైన 8వ తేదీన భద్రాచలంలో బస ఉంటుందని వివరించారు. సభ్యులు వీరేందర్, మనోహర్‌రావు, సంతోష్‌రావు, నర్సింగరావు పాల్గొన్నారు.

వైద్య సేవల్లో నర్సుల పాత్ర కీలకం



నర్సులను సన్మానిస్తున్న డాక్టర్ గీతాప్రసాదిని తదితరులు



నైటింగేల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాజారావు, నర్సింగ్ సిబ్బంది

- ఏపీ వైద్య ఆరోగ్య శాఖ రిటైర్డ్ డైరెక్టర్ డాక్టర్ గీతాప్రసాదిని

శేరిలింగంపల్లి: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే విషయంలో నర్సుల పాత్ర కీలకమని, ఫ్లారెన్స్ నైటింగేల్‌ను ఆదర్శంగా తీసుకొని రోగులకు సేవలు అందించాలని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ రిటైర్డ్ డైరెక్టర్ డాక్టర్ గీతాప్రసాదిని, గచ్చిబౌలి టిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ ఇషాన్ అహ్మద్‌ఖాన్ అన్నారు. ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఫ్లారెన్స్ నైటింగేల్ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ గీతాప్రసాదిని, డాక్టర్ ఇషాన్ అహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ... నర్సులు అంటే సేవా మూర్తులు అన్నారు. రోగి హాస్పిటల్‌లో చేరిన దగ్గర నుంచి కోలుకొని ఇంటికి వెళ్లే వరకు వెన్నంటే ఉండి సేవలు అందిస్తారన్నారు. రోగులకు వైద్యులు ఇచ్చే మందులు ఎంత ముఖ్యమో, నర్సుల సేవలూ అంతే ముఖ్యం అన్నారు. నర్సింగ్ విభాగంలో ఉత్తమ సేవలు అందించిన బీహెచ్‌ఈఎల్, నిమ్స్, గచ్చిబౌలి టిమ్స్, కొండాపూర్ జిల్లా హాస్పిటల్, సరోజినీదేవి హాస్పిటల్, శేరిలింగంపల్లి, హఫీజ్‌పేట్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు, ఈఎస్‌ఐ రామచంద్రాపురం, ఉర్దూ యూనివర్సిటీ, సెంట్రల్ యూనివర్సిటీ హెల్త్ సెంటర్ తదితర హాస్పిటల్స్‌లో పని చేసిన 80 మంది నర్సులను ఘనంగా సన్మానించారు. దేవానంద్ యాదవ్ సౌజన్యంతో నర్సుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు కొండిన్య శ్రీ, వెంకటేశ్వరరాజు, పాలం శ్రీను, జనార్ధన్, విష్ణుప్రసాద్, ఉమాచంద్రశేఖర్, జీవీ రావు, శివరామకృష్ణ, రాణి, బాలాజీ, దివ్య, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాంధీలో నర్సుల దినోత్సవం

గాంధీఆస్పత్రి: సికింద్రాబాద్ గాంధీఆస్పత్రిలోని పలు విభాగాల్లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలును శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఆస్పత్రి ప్రాంగణంలో రంగవల్లులతో రూపొందించిన నైటింగేల్ ఆకృతి ఆకట్టుకుంది. నర్సింగ్ సూపరింటెండెంట్ మంగమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రాజారావు, డిప్యూటీ సూపరింటెండెంట్ శోభన్‌బాబులు పాల్గొని మాట్లాడుతు నర్సింగ్ వృత్తికి మెరుగులు అద్ది, ఆధునికత వైపు నడిపించిన 'లేడీ విత్ ది ల్యాంప్' ఫ్లోరెన్స్ నైటింగేల్ ఆశలు, ఆశయ సాధనకు కృషి చేయాలని, ఆధునిక వైద్యరంగంలో నర్సింగ్ సిబ్బంది పాత్ర కీలకమన్నారు. ఆస్పత్రిలోని పలు విభాగాల్లో నర్సుల దినోత్సవ వేడుకలు సందడిగా నిర్వహించి, చిత్తశుద్ధితో పనిచేసి, నిరుపేద రోగులకు మరింత మెరుగైన వైద్యసేవలు అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. గాంధీ నర్సింగ్ సూపరింటెండెంట్ మంగమ్మ, చంద్రకళ, ఫ్లోరెన్స్, సునీత, శశికళ, అమృత, పలువురు ఆర్‌ఎంఓలతోపాటు పెద్దసంఖ్యలో నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ చర్చకు సిద్ధమా?

- బండి సంజయ్‌కు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సవాల్



లేఖను చూపుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై దొంగ దీక్ష చేసిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌కు శుక్రవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అబద్ధాలతో పబ్బం గడుపుకునే పార్టీ బీజేపీ అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకురాని అబద్ధాల సంజయ్ బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్ర ప్రభుత్వానికి నిధులు ఇస్తున్నది తెలంగాణ రాష్ట్రం కాదా అని ప్రశ్నించారు. 'గురువారం కూకట్‌పల్లిలో అసత్య ప్రచారాలు చేసిన బండి సంజయ్‌కు విలేకరుల సమక్షంలో బహిరంగ చర్చకు రావడానికి నువ్వు సిద్ధమా?' అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ ఇళ్లు కట్టించిన దానిలో కేంద్ర ప్రభుత్వ వాటా ఉందని చెప్పిన మాట వాస్తవమా కాదా.? ప్రతి ఏటా కేంద్ర ప్రభుత్వం నుంచి స్మార్ట్ సిటీ పేరు మీద జీహెచ్‌ఎంసీకి రూ.500కోట్లు రావాల్సి ఉండగా ఐదేళ్లగా రూ.2500 కోట్లు నిధులు రావాల్సిన మాట వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. 'నిన్ను గెలిపించిన కరీంనగర్‌లో ఎంతమందికి డబుల్ బెడ్ రూమ్‌లు ఇచ్చావు.. మొదటి నిన్ను గెలిపించిన కరీంనగర్ ప్రజలకు ఇళ్లు ఇప్పించి తర్వాత మాట్లాడాలని సూటిగా ప్రశ్నించారు'. అబద్ధపు మాటలతో ప్రజలను మోసం చేయడం తప్ప రాష్ట్ర ప్రజలకు బీజేపీ పార్టీ చేసిందేమీ లేదన్నారు.

కొత్వాల్‌కు అభినందన



సీపీ సీవీ ఆనంద్‌ను సత్కరిస్తున్న సెంట్రల్ పీస్ కమిటీ ప్రతినిధులు

కాచిగూడ: విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ 2022వ సంవత్సరానికిగాను 'అతి ఉత్కృష్ట' కేంద్ర సేవా పతకాన్ని అందుకున్నారు. ఈ నేపథ్యంలో సెంట్రల్ పీస్ కమిటీ అసిస్టెంట్ సెక్రటరీ ఎస్.శరత్ శ్యామ్ ఆధ్వర్యంలో ప్రతినిధులు శుక్రవారం సీపీ సీవీ ఆనంద్‌ను సీపీ కార్యాలయంలో కలిసి ఘనంగా సత్కరించారు. సెంట్రల్ పీస్ కమిటీ ప్రతినిధులు శరత్ శ్యామ్, డాక్టర్ యూసుఫ్ హమ్మద్, డాక్టర్ మజారుద్దీన్, వేముల విజయ్ కుమార్ తదితరులు

హైటెక్స్‌లో 'ఇండోమాచ్' ప్రారంభం

- దక్షణాదిలోనే అతిపెద్ద పారిశ్రామిక ప్రదర్శన

మాదాపూర్: దక్షణ భారతదేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక ప్రదర్శన ఇండోమాచ్ అని ఎంఎస్‌ఎంఈ ప్రమోషన్ కౌన్సిల్ చైర్మన్ ఇ.ముత్తురామన్ పేర్కొన్నారు. మాదాపూర్‌లోని హైటెక్స్‌లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఇండోమాచ్ ప్రదర్శనను తెలంగాణ ప్రభుత్వ ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్ డైరెక్టర్ రమాదేవితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎంఎస్ఎంఈలు పెద్ద పరిశ్రమలకు అనుబంధ యూనిట్లుగా పనిచేస్తున్నాయన్నారు. స్మార్ట్ ఉత్పత్తి విధానం భవిష్యత్తుకు మార్గమని తెలంగాణ ప్రభుత్వ ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్ డైరెక్టర్ రమాదేవి పేర్కొన్నారు. హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌లో పురోగతి మెషిన్ టూల్ పరిశ్రమను మారుస్తుందన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఎగ్జిబిషన్‌లో ఇండస్ట్రియల్ ఆటోమేషన్, స్మార్ట్, ఎఫెక్టివ్, ఇంటెలిజెంట్ మెషనరీ, ఇండస్ట్రియల్ రోబోలు, ఇండస్ట్రియల్ సాఫ్ట్‌వేర్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. దాదాపు 500లకు పైగా మెషన్లను ప్రత్యక్షంగా 400 బ్రాండ్‌లకుపైగా ప్రదర్శనలో ఉంచారు. ప్రదర్శన ఉదయం 11 నుంచి రాత్రి 7 గంటల వరకు సందర్శకులకు అందుబాటులో ఉంటుంది. కార్యక్రమంలో ఇండోమ్యాక్ నిర్వాహకులు సచిన్, సోమ, సుధీర్‌భలే, మనీష్ సిన్హా, సుమిత్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.



ఇండోమాచ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న చైర్మన్ ముత్తురామన్, తెలంగాణ ప్రభుత్వ ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్ డైరెక్టర్ రమాదేవి

రియల్ హీరో నాయిని

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- ముగిసిన ఎన్ఎస్ఆర్ మెమోరియల్ క్రికెట్ లీగ్–2

కవాడిగూడ: తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించి నిర్బంధం, జైలు జీవితం గడిపి రాష్ట్రాన్ని సాధించిన కార్మిక పక్షపాతి నాయిని నర్సింహారెడ్డి జీవితంలో రియల్ హీరోగా నిలిచారని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. ఎన్ఎస్ఆర్ జయంతి సందర్భంగా నాయిని నర్సింహారెడ్డి మెమోరియల్ క్రికెట్ లీగ్–2 మ్యాచ్‌లను ఎన్‌టీఆర్ స్టేడియంలో నిర్వహించారు. శుక్రవారంతో ముగిసిన క్రికెట్ మ్యాచ్‌లను తిలకించేందుకు హాజరైన మంత్రి తలసాని క్రీడాకారులను అభినందించారు.

ఎన్ఎస్ఆర్ చిత్రపటానికి నాయిని అల్లుడు, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, కుమారుడు దేవేందర్‌రెడ్డిలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తలసాని మాట్లాడుతూ... నాయిని నర్సింహారెడ్డి జీవితాంతం కార్మిక హక్కుల సాధన కోసం ఉద్యమించారని కొనియాడారు. ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు చిరస్మరణీయ సేవలు అందించారని అన్నారు. చిరువ్యాపారులు, తోపుడు బండ్ల కార్మికులకు అండగా నిలిచారని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత తొలి హోం శాఖ, కార్మిక శాఖలు నిర్వహించి ఆయా వర్గాలవారికి న్యాయం చేశారని పేర్కొన్నారు. నాయినితో కలిసి మంత్రి వర్గంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని తలసాని అన్నారు. నాయిని సేవలు ప్రజల్లో నిరంతరం గుర్తుండేలా అల్లుడు శ్రీనివాస్‌రెడ్డి, కుమారుడు దేవేందర్‌రెడ్డి సేవా కార్యమాలతోపాటు ప్రతి సంవత్సరం క్రికెట్ లీగ్ మ్యాచ్‌లు నిర్వహించడం అభినందనీయమన్నారు.



ఎన్ఎస్ఆర్ చిత్రపటానికి వీఎస్ఆర్, దేవేందర్‌రెడ్డిలతో కలిసి నివాళులర్పిస్తున్న మంత్రి తలసాని

సేవ చేసే అవకాశమిచ్చిన సీఎంకు కృతజ్ఞతలు

ప్రధాన సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన సోమేశ్‌కుమార్



సాక్షి, హైదరాబాద్: ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారుగా మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ శుక్రవారం బీఆర్ అంబేడ్కర్ సచివాలయంలోని ఆరో అంతస్తులో తనకు కేటాయించిన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సోమేశ్‌కుమార్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి రాష్ట్రానికి సేవ చేసే అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా సచివాలయంలోని అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

ఐటీ కొత్త నిబంధనలపై అవగాహన సదస్సు

సాక్షి, హైదరాబాద్: పన్ను మినహాయింపు నిబంధనల్లో వచ్చిన మార్పులను పన్ను చెల్లింపుదారులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు గమనించాలని న్యూఢిల్లీ చీఫ్ కమిషనర్ (మినహాయింపులు) రేణు జౌహ్రీ సూచించారు. ఆదాయపు పన్ను మినహాయింపులో కొత్త, సవరించిన నిబంధనలను వివరించడానికి, హైదరాబాద్ ఏసీగార్డ్స్‌లోని ఆదాయపు పన్ను టవర్స్‌లో అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రేణు జౌహ్రీ మాట్లాడుతూ.. ఆదాయపు పన్నులో మినహాయింపు సెక్షన్లలో తెచ్చిన కొత్త నిబంధనలు, సవరణలను తెలిపారు. నాన్ ప్రాఫిటబుల్ ఆర్గనైజేషన్స్ (ఎన్‌పీఓ)ల నమోదులో ఏప్రిల్ 1 నుంచి కొత్త విధానం ప్రారంభమైందని, ఇప్పటికే ఉన్న ఎన్‌పీఓలు, కొత్త ఎన్‌పీఓలు ఏదైనా మినహాయింపును క్లెయిమ్ చేయడానికి కొత్త రిజిస్ట్రేషన్ విధానాన్ని అనుసరించాలని సూచించారు. కొత్త నిబంధనల ప్రకారం, నిర్దిష్ట ఉల్లంఘనలకు పాల్పడితే రిజిస్ట్రేషన్ రద్దు చేయబడుతుందని స్పష్టం చేశారు. మినహాయింపును క్లెయిమ్ చేయడానికి, ఆదాయ రిటర్న్‌ను దాఖలు చేయడం తప్పనిసరని, అవసరమైన ఆడిట్ నివేదికలు, ఇతర నివేదికలను సమయానుకూలంగా సమర్పించాలని వెల్లడించారు. కార్యక్రమంలో జేసీఐటీ (మినహాయింపులు) వి.కోటేశ్వరమ్మ, డీసీఐటీ (మినహాయింపులు) సుధా కొరివి, డీసీఐటీ (మినహాయింపులు) ధృవాప్ప, ఆదాయపు పన్ను అధికారులు, పన్ను బార్ అసోసియేషన్ సభ్యులు, చార్టర్డ్ అకౌంటెంట్లు పాల్గొన్నారు.

కాచిగూడ-కాకినాడ మధ్య ప్రత్యేక రైళ్లు

సాక్షి, హైదరాబాద్: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా కాచిగూడ-కాకినాడ మధ్య ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు దక్షిణమధ్య రైల్వే సీపీఆర్వో సీహెచ్.రాకేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కాచిగూడ-కాకినాడ (07417/07418) ప్రత్యేక రైలు ఈ నెల 13వ తేదీ రాత్రి 8.45 గంటలకు బయలుదేరి మర్నాడు ఉదయం 8.45 గంటలకు కాకినాడ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 14వ తేదీ రాత్రి 9.55 గంటలకు కాకినాడ నుంచి బయల్దేరి మర్నాడు ఉదయం 9.45 గంటలకు కాచిగూడ చేరుకుంటుంది.

అధ్యాపకుడు మధుసూదన్ రెడ్డిని తొలగించండి

ప్రభుత్వానికి ఇంటర్ బోర్డ్ కార్యదర్శి సిఫార్సు

సాక్షి, హైదరాబాద్: సస్పెండైన సరూర్‌నగర్ జూనియర్ కళాశాల అధ్యాపకుడు పి.మధుసూదన్ రెడ్డిని విధుల నుంచి శాశ్వతంగా తొలగించాలని ప్రభుత్వానికి ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి నవీన్ మిత్తల్ సిఫార్సు చేశారు. మధుసూదన్ రెడ్డిపై అవినీతితో పాటు, బాధ్యతారాహిత్యం, విధుల్లో క్రమశిక్షణ రాహిత్యం, ఉద్యోగులను బెదిరించడం, మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఆరోపణలున్నాయని పేర్కొన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని ఆయనను విధుల నుంచి తొలగించడం సరైన నిర్ణయమని ప్రభుత్వ కార్యదర్శికి పంపిన ఫైల్‌లో నవీన్ మిత్తల్ పేర్కొన్నారు.

ఐసీఐడీ వేదికలో భాగస్వామి కండి

సాక్షి, హైదరాబాద్: వ్యవసాయ సాగులో నీటి ఎద్దడి నివారణ అనే థీమ్‌తో నవంబర్ 1 నుంచి 8వ తేదీ వరకు విశాఖపట్నంలో జరగనున్న అంతర్జాతీయ ఇరిగేషన్, డ్రైనేజీ కమిషన్ (ఐసీఐడీ) అంతర్జాతీయ కాంగ్రెస్‌లో భాగస్వామి కావాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఐసీఐడీ ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి కోరారు. ఈమేరకు శుక్రవారం ఈఎన్సీ మురళీధర్‌ను కలిసి సమావేశం వివరాలను తెలిపారు. 57 ఏళ్ల సుదీర్ఘ కాలం తర్వాత భారతదేశానికి ఈ అవకాశం వచ్చిందని, విశాఖ వేదిక కానుందని పేర్కొన్నారు.

కొత్త ఫీజు నియంత్రణ చట్టం తీసుకురండి

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు అధిక ఫీజుల వసూళ్లను అరికట్టేందుకు కొత్త ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) డిమాండ్ చేసింది. ఫీజు రెగ్యులేటరీ కమిటీలను బలోపేతం చేసి ప్రజాభిప్రాయ సేకరణ ప్రకారం రూపొందించిన నివేదికతో ప్రైవేట్ సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని కోరింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ పి.మదన్మోహన్‌కు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రకాష్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం వినతి పత్రం సమర్పించింది.


కాలులేని భార్యను భుజంపై మోసుకొని..

వరంగల్ ఎంజీఎంలో స్ట్రెచర్‌లేక రోగి అవస్థ ● చికిత్స కోసం వచ్చి తిరిగి వెళ్లే క్రమంలో ఘటన

ఎంజీఎం: వరంగల్ ఎంజీఎంలో స్ట్రెచర్ అందుబాటులో లేక చికిత్స అనంతరం ఓ వృద్ధుడు తన భార్యను భుజాలపై మోసుకెళ్లిన ఘటన శుక్రవారం సోషల్ మీడియాలో వైరల్ అయింది. భద్రాది కొత్తగూడెం జిల్లాకు చెందిన మాలోతు లక్ష్మికి నవంబర్‌లో కుడికాలి రక్తప్రసరణ ఆగిపోయింది. శస్త్ర చికిత్స నిర్వహించిన వైద్యులు మోకాలు కింద నుంచి కాలును తొలగించారు. రోగిని 15 రోజులకోసారి డ్రెస్సింగ్ కోసం తీసుకురావాలని సూచించారు. దీంతో లక్ష్మిని ఆమె భర్త శుక్రవారం ఆస్పత్రికి తీసుకుచ్చాడు. అక్కడున్న సిబ్బంది 'పెద్ద సార్ లేరు.. రేపు రావాలని చెప్పారు. ఆ సమయంలో స్ట్రెచర్ అందుబాటులో లేకపోవడంతో మండుతున్న ఎండలోనే భుజాలపై మోసుకుంటూ తీసుకెళ్లాడు. ఈ ఘటనపై ఎంజీఎం సూపరింటెండెంట్ చంద్రశేఖర్ స్పందించారు. డ్రెస్సింగ్ అనంతరం సిబ్బంది రోగిని వీల్‌చైర్‌లో క్యాజువాలిటీ నుంచి బయటకు తీసుకొచ్చారన్నారు. కాలిపర్ (కాలుకు అమర్చే లోహ పరికరం) కోసం వెళ్లగా శనివారం అందుబాటులో ఉంటుందని, అప్పుడు రావాలని సిబ్బంది చెప్పారన్నారు. తిరిగి వెళ్లే క్రమంలో ఎండ తీవ్రత దృష్ట్యా భర్త తన భార్యను ఒక చెట్టు వద్దకు తీసుకెళ్లేందుకు భుజంపై ఎక్కించుకొని వెళ్తుండగా వీడియో తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశారన్నారు. ఇలాంటి ఘటనలతో ఆస్పత్రిని అభాసుపాలు చేయవద్దని కోరారు.


టుడేస్ గ్రాఫిక్

మీకో విషయం తెలుసా? ప్రతి నాలుగు నిమిషాలకు ఈ భూమ్మీద వెయ్యి మంది పుడతారట. అయితే, ఆ వెయ్యి మందిలో ఏ దేశంలో ఎంత మంది జన్మిస్తారు? అల్రెడీ జనాభాలో నంబర్ వన్‌గా ఉన్న మనం.. ఈ విషయంలోనూ మొదటి స్థానంలోనే ఉన్నాం. వచ్చే నాలుగు నిమిషాల్లో ఆ వెయ్యిమందిలో 172 మంది భారత్‌లోనే పుడతారట. మరి మిగతా దేశాల సంగతేంటో.. ఓసారి చూద్దామా..



అడవులే కేంద్రంగా ఉగ్రవాద శిక్షణ

- ఆయుధాలు సమీకరించింది మహ్మద్ సలీం
- అక్కడి బృందానికీ ఇతడితోనే శిక్షణ
- ఈ ఐదుగురి నుంచి విదేశాలకు ఫోన్ కాల్స్



నగరంలో అరెస్టు చేసిన ఐదుగురినీ భోపాల్ కోర్టులో హాజరుపరుస్తున్న ఏటీఎస్

సాక్షి, హైదరాబాద్: నగరంతో పాటు భోపాల్‌లో పట్టుబడిన 16 మంది ఉగ్రవాదులు సమీపంలో ఉన్న అటవీ ప్రాంతాల్లోనే శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసుకున్నారు. నగర శివార్లలో ఉన్న వికారాబాద్‌లోని అనంతగిరి అడవుల మాదిరిగానే భోపాల్ సరిహద్దుల్లోని రైసెన్ అడవిని ఎంచుకున్నట్లు ఏటీఎస్ అధికారులు నిర్ధారించారు. అక్కడ అరెస్టయిన 11 మందితో పాటు నగరంలో చిక్కిన ఐదుగురినీ ప్రస్తుతం ఏటీఎస్ తమ కస్టడీలోకి తీసుకుని విచారిస్తోంది. భోపాల్‌లోని సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ సయ్యద్ దానిష్ అలీ ఇంటిలో సూత్రధారి యాసిర్ ఖాన్ నిర్వహించిన సమావేశాలకు నగరం నుంచి సలీంతో పాటు అబ్దుల్ రెహ్మాన్, షేక్ జునైద్ కూడా హాజరయ్యారని ఏటీఎస్ చెప్తోంది. దానికి సంబంధించిన ఆధారాలు సైతం తమకు లభించినట్లు స్పష్టం చేస్తోంది. గోల్కొండలోని సలీం నివాసంలో ఎయిర్ పిస్టల్, పిల్లెట్స్, భోపాల్‌లోని యాసిర్ ఇంటి నుంచి నాటు తుపాకీ, తూటాలు సీజ్ చేశారు. ఈ నాటు తుపాకీ సేకరించింది, భోపాల్ మాడ్యుల్‌కు శిక్షణ ఇచ్చింది కూడా సలీం అని ఏటీఎస్ అనుమానిస్తోంది. ఆ కోణంలో అతడిని ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది.

విదేశీ నంబర్లకు ఫోన్లపై ఆరా

నగర మాడ్యుల్‌కు చెందిన ఐదుగురు సభ్యుల ఫోన్ల నుంచి విదేశీ నెంబర్లకు ఫోన్లు వెళ్లినట్లు అనుమానిస్తున్న దర్యాప్తు అధికారులు వాటి వివరాలు ఆరా తీస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వీరికి విదేశాల్లో ఉన్న వారితో ఉన్న సంబంధాల పైనా దర్యాప్తు చేయనున్నారు. ఉగ్రవాద సాహిత్యాన్ని తన ల్యాప్‌టాప్ వినియోగించి సొంతంగా తయారు చేసిన సలీం అందులో అనేక అంశాలు చేర్చాడు. ఆన్‌లైన్‌లో ఉన్న విషయాలతో పాటు వివిధ పుస్తకాల్లోని అంశాలు క్రోడీకరించి రూపొందించిన ఇందులో జిహాద్, ముజాహిదీన్ అంటే ఏమిటి? తాము ఏం చేయాలి? అనే వివరాలతో పాటు ఉగ్రవాద చర్యల్లో పాల్గొంటూ చనిపోయిన వారి కుటుంబాలను ఎలా ఆదుకోవాలి? ఎలాంటి ఆయుధాలు సమీకరించుకోవాలి? క్యాడర్‌ను ఎలా రిక్రూట్ చేసుకోవాలి? వివరాలు పొందుపరిచాడు.

ఈ కేసులో సాక్షులుగా 'వారు': సలీం, రెహ్మాన్ గతంలో మరికొందరిని ఆకర్షించారు. వీళ్లు కేవలం మతపరమైన కార్యక్రమాలు చేపడుతున్నారని భావించిన వాళ్లు కొన్ని సమావేశాలకు హాజరయ్యారు. కొన్నాళ్లకే వీరి వ్యవహారశైలి, కార్యకలాపాలు అనుమానాస్పదంగా భావించిన వారంతా దూరయమ్యారు. వీరిని గుర్తించి, ఈ కేసులో సాక్షులుగా మార్చాలని పోలీసులు భావిస్తున్నారు.

ముగ్గురి ఇళ్లకు సీసీ కెమెరాలు

నగరంలోని వివిధ ప్రాంతాల్లో చిక్కిన ఐదుగురి ఉగ్రవాదుల్లో ముగ్గురి ఇళ్లకు బయట సీసీ కెమెరాలు ఉన్నాయి. మంగళవారం ఉదయం ఏటీఎస్ అధికారులు, పోలీసులు దాడి చేయడానికి వచ్చారనే విషయం వీటిలో చూసి వాళ్లు గుర్తించారు. దీంతో ఉగ్రవాద సాహిత్యం దొరక్కుండా చేయడానికి ప్రయత్నాలు చేశారు.

ఈనెల 15 నుంచి సీఎం కప్

- పురుషులు, మహిళలకు వేర్వేరుగా క్రీడలు
- మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పోటీలు
- గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకేనన్న శాట్స్ చైర్మన్



కబడ్డీ ఫైల్

గన్‌ఫౌండ్రీ: సీఎం కప్-2023 పేరిట ప్రభుత్వం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో క్రీడా సంబరాలను నిర్వహించనుంది, ఈనెల 15 నుంచి 31వరకు వివిధ క్రీడా పోటీలు జరగనున్నాయి. 15 ఏళ్ల నుంచి 36 ఏళ్ల వయస్సుగల పురుషులు, మహిళలకు వేర్వేరుగా నిర్వహించే క్రీడలు, వాటి నిర్వహణ, అందులో ఎవరెవరు ఉండాలనే అంశాలను రాష్ట్ర క్రీడా ప్రాదిరాన సంస్థ (శాట్స్) విడుదల చేసింది.

నిర్వహించనున్న క్రీడలు..

ఈనెల 15 నుంచి 17 వరకు మండల స్థాయిలో, 22 నుంచి 24 వరకు జిల్లా స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహించనున్నారు. 28 నుంచి 31 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరగనున్నాయి. మండల స్థాయిలో మహిళలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్ పోటీలు ఉంటాయి. పురుషులకు వాలీబాల్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, రెజ్లింగ్, ఈత పోటీలు నిర్వహించనున్నారు. క్రీడల నిర్వహణకు మండల స్థాయికి రూ.15 వేలు, జిల్లా స్థాయికి రూ.75 ఇవ్వనున్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు స్వచ్ఛంద సంస్థలు, ఔత్సాహికుల నుంచి నిధులను సమకూర్చుకోవచ్చు.

నగదు ప్రోత్సాహకాలు..

రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందే జట్లకు మొదటి బహుమతిగా రూ.లక్ష, ద్వితీయ బహుమతిగా రూ.75 వేలు, తృతీయ బహుమతిగా రూ.50 వేలు అందజేస్తారు. వ్యక్తిగత క్రీడల్లో బహుమతిగా ప్రథమ-రూ.20 వేలు, ద్వితీయ-రూ.15 వేలు, తృతీయ-రూ.10 వేల నగదు అందజేయనున్నారు. క్రీడా పోటీల్లో పాల్గొన్నవారికి ప్రశంసా పత్రాలనూ అందజేస్తారు. క్రీడల్లో పాల్గొనాలనుకునేవారు కలెక్టర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీల్లో పేర్లు నమోదు చేసుకోవాలి.

గొప్ప అవకాశం..



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీలు క్రీడాకారులకు గొప్ప అవకాశం. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లోని ప్రతిభను గుర్తించేందుకు ఈ పోటీలను నిర్వహిస్తున్నాం. క్రీడాకారులు ఈ పోటీలను సద్వినియోగం చేసుకోవాలి. క్రీడల నిర్వహణకై ఆయా జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులు పంపాం.
– ఆంజనేయగౌడ్, శాట్స్ చైర్మన్

బండి కొనిస్తేనే పెళ్లి చేసుకుంటా!

- తాళి కట్టేందుకు మొండికేసిన వరుడు
- బైక్‌కు డబ్బులిచ్చి.. పెళ్లికి ఒప్పించిన ఎమ్మెల్యే రసమయి
- కరీంనగర్ జిల్లాలో ఘటన



పెళ్లి జరిపిస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

శంకరపట్నం (మానకొండూర్): పెళ్లికూతురు మెడలో తాళికట్టే సమయానికి బండి కొనిస్తేనే పెళ్లి చేసుకుంటా.. అని వరుడు మొండికేయడంతో అతిథిగా వెళ్లిన ఎమ్మెల్యే తానుబండి కొనిస్తా అని డబ్బులు ఇచ్చి వివాహంజరిపించిన ఘటన కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్‌లో చోటుచేసుకుంది. శంకరపట్నం మండలం అంబాల్‌పూర్ మాజీ సర్పంచ్ గాజుల లచ్చమ్మ, మాజీ ఉపసర్పంచ్ మల్లయ్య కూతురు అనూష వివాహం సైదాపూర్ మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన సంఘాల వినయ్‌తో కుదిరింది. రూ.5 లక్షల కట్నంతో పాటు మోటార్ సైకిల్ కొనిస్తామని ఒప్పందం కుదుర్చుకున్నారు. కట్నం డబ్బులు ముట్టచెప్పారు. మొలంగూర్ శివారులోని ఓ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం పెళ్లి మండపానికి వధువు, వరుడి బంధువులు చేరుకున్నారు. కొత్తజంటను ఆశీర్వదించేందుకు మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కూడా హాజరయ్యారు. తీరా.. తాళికట్టే సమయంలో మోటార్ సైకిల్ కొనిస్తేనే పెళ్లి చేసుకుంటా.. అని వరుడు వినయ్ మొండికేశాడు. దీంతో వరుడు, వధువు బంధువులు గొడవకు దిగడంతో ఎమ్మెల్యే రసమయి జోక్యం చేసుకుని పెళ్లి కొడుకు వినయ్‌తో మాట్లాడి మోటార్ సైకిల్ కొనుక్కోమని సొంత డబ్బులను (సుమారు రూ.50వేలు) అప్పటికప్పుడే పందిట్లోనే అందించారు. మిగతా సొమ్ము కూడా తానే ఇస్తానని హామీ ఇచ్చారు. అనంతరం దగ్గరుండి వివాహం జరిపించి నూతన జంటను ఆశీర్వదించారు. తోడబుట్టిన అన్నగా పెళ్లి మండపంలో పరువు కాపాడావని మాజీ సర్పంచ్ గాజుల లచ్చమ్మ కన్నీరు పెట్టుకుంది.

జూన్ 2న రాజీవ్‌గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీ

- 119 నియోజకవర్గాల యువతకు అవకాశం
- ప్రియాంకా గాంధీతో బహుమతుల ప్రదానం: రేవంత్ రెడ్డి వెల్లడి
- గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌కు సన్మానం



ఆన్‌లైన్ క్విజ్ బ్రోచర్ ఆవిష్కరిస్తున్న రేవంత్ తదితరులు

రసూల్‌పురా: హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా రాజీవ్‌గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నామని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ లాంచింగ్, బ్రోచర్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 16 నుంచి 35 సంవత్సరాల వయసున్న తెలంగాణ యువశక్తిని భాగస్వాములు చేస్తూ ఈ క్విజ్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నామని చెప్పారు. పోటీల విజేతలకు బహుమతి ప్రదానం చేసేందుకు ప్రియాంకగాంధీ హాజరు కానున్నారని, ఆ కార్యక్రమంలో ఆస్కార్ అవార్డు గ్రహీత, గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌ను ఘనంగా సన్మానించి పార్టీ తరపున రూ.పది లక్షలను బహుమతిగా అందజేస్తామని రేవంత్ ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కోటి రూపాయల బహుమతి వెంటనే ఇస్తామని తెలిపారు. రాహుల్ సిప్లిగంజ్ మాట్లాడుతూ యువత తమకు అంది వచ్చిన అవకాశాలను ఉపయోగించుకోవాలని కోరారు. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ మాట్లాడుతూ యువత ఆన్‌లైన్ క్విజ్‌లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ కోసం 7661 899 899 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే పాల్గొన్నారు.

సాక్షి రియల్టీ

విలాసం..!

హైదరాబాద్‌లో లగ్జరీ గృహాలకు ఆదరణ



సాక్షి, హైదరాబాద్: కరోనా ప్రజల జీవనం, పని విధానంలో అనుకోని మార్పులను తీసుకొచ్చింది. హైబ్రిడ్, రిమోట్ వర్కింగ్‌తో పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్‌లో వచ్చిన మార్పుల నేపథ్యంలో ప్రజలకు విలాస, సౌకర్యవంతమైన గృహాల అవసరం ఏర్పడింది. దీంతో కోవిడ్ తర్వాతి నుంచి లగ్జరీ ఇళ్లకు డిమాండ్ పెరిగింది. ఏడాది కాలంలో హైదరాబాద్‌లో రూ.కోటిన్నరకు పైగా ధర ఉన్న ప్రీమియం గృహాల విక్రయాలలో ఏకంగా 800 శాతం వృద్ధి రేటు నమోదయిందని సీబీఆర్ఈ సౌత్ ఏషియా సర్వే వెల్లడించింది.

- నగరంలో ఈ ఏడాది జనవరి - మార్చి నెలలో 8,500 యూనిట్లు అమ్ముడుపోయాయి. ఇందులో 450 ఇళ్లు లగ్జరీ గృహాలే. అదే గతేడాది ఇదే మూడు నెలల కాలంలో చూస్తే.. 7,700 యూనిట్లు అమ్ముడుపోగా ఇందులో 50 ఇళ్లే ప్రీమియం.
- ఈ ఏడాది తొలి త్రైమాసికంలో ఇతర నగరాలలో లగ్జరీ ఇళ్ల గణాంకాలను పరిశీలిస్తే.. బెంగళూరులో 50, పుణేలో 150, ముంబైలో 1,150, ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో 1,900 యూనిట్లు అమ్ముడుపోయాయి. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో 216%, ముంబైలో 44%, కోల్‌కతాలో 100 శాతం లగ్జరీ గృహాల విక్రయాలలో వృద్ధి రేటు కనిపించింది. ఆధునిక వసతులు, ఆరోగ్యకరమైన వాతావరణం, కట్టుదిట్టమైన భద్రత, మెరుగైన నిర్వహణ ఉన్న ప్రాజెక్ట్‌లలో కొనుగోళ్లకు కస్టమర్లు ఆసక్తి చూపిస్తున్నారని సీబీఆర్ఈ ఇండియా చైర్మన్ అండ్ సీఈఓ అన్షుమన్ మేగజైన్ తెలిపారు.

నగరాల వారీగా గృహ విక్రయాలు

నగరం	2023 జనవరి-మార్చి	2022 జనవరి-మార్చి
హైదరాబాద్	8,500	7,700
బెంగళూరు	11,500	9,100
పుణే	18,000	18,800
ముంబై	19,900	13,800
ఢిల్లీ-ఎన్‌సీఆర్	11,600	15,000

నిర్వహణతోనే రెట్టింపు విలువ



సాక్షి, హైదరాబాద్: మన ఇంటికి అధిక ధర రావాలంటే అది ఉన్న ప్రాంతమూ ముఖ్యమే. ఇంట్లోని వసతులను మార్చినట్టుగా ప్రాంతాన్ని మార్చలేమనుకోండి. కాకపోతే మన ఇంటి నిర్మాణం ఎంత అభివృద్ధి చెంది ఉంటుందో ఆ ప్రాంతం కూడా అంతే వృద్ధి చెంది ఉంటుందనేది మర్చిపోవద్దు. అంటే ఇంట్లోని వసతులకే కాదు ఇంటికి దగ్గర్లో పాఠశాలలు, ఆసుపత్రులు, సినిమా థియేటర్లు, షాపింగ్ మాళ్లు ఉండాలన్నమాట. అలాగే ఆ ఇంటికొచ్చేందుకు లిఫ్ట్, పార్కింగ్ వంటి వసతులతో పాటుగా అడ్రస్ సులువుగా అర్థమయ్యేలా ల్యాండ్‌మార్క్, ఇంటి నుంచి మెయిన్ రోడ్డుకు వెళ్లేందుకు అనువైన రోడ్డు ఉండాలి. గేటెడ్ కమ్యూనిటీల్లో పిల్లలకు, పెద్దలకు ప్రత్యేకంగా పార్కులు, ఆట స్థలాలు, స్విమ్మింగ్ పూల్, జిమ్ వంటి ఆధునిక సదుపాయాలు కల్పించగానే సరిపోదు. వాటిని పక్కాగా నిర్వహించే సామర్థ్యముండాలి. అప్పుడే ఇంటి విలువ రెట్టింపవుతుంది. అందుకే సొసైటీ మెంబర్లు సక్రమంగా ఉండాలి. ప్రతి పైసా ఖర్చు లెక్కుండాలి. ప్రతి ఫ్లాట్ యజమానులతో స్నేహపూర్వకంగా మెలగాలి. విద్యుత్, డ్రైనేజీ, మంచినీటి, లిఫ్టు వంటి మౌలిక వసతుల నిర్వహణకు ప్రత్యేకంగా ఉద్యోగులుండాలి.

భూమి కోసం వృద్ధుడి ఆత్మహత్యాయత్నం

- కలెక్టరేట్ ఎదుటే ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని..
- ఫోర్జరీ సంతకాలతో భూమి కాజేశారని ఆక్రోశం



ఆస్పత్రిలో రాంచందర్‌రావుకు చికిత్స

అది అన్నదమ్ముల వివాదమే..

ధర్మారం మండలం ఖిలావనపర్తికి చెందిన రాంచందర్‌రావు.. తన సోదరులతో ఉన్న భూవివాదంపై ఈనెల 5న ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదులో సమస్యకు సంబంధించి సరైన సమాచారం ఇవ్వలేదు. ఈ వ్యవహారానికి ధరణి పోర్టల్‌తో సంబంధం లేదు. అన్నదమ్ముల మధ్య ఉన్న ఆస్తి తగాదా మాత్రమే.
– ప్రసాద్, కలెక్టరేట్ ఏవో

పెద్దపల్లిరూరల్: ఫోర్జరీ సంతకాలతో తన భూమి కాజేసినా అధికారులు పట్టించుకోవడం లేదంటూ పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామానికి చెందిన మెట్టుపల్లి రాంచందర్‌రావు(75) శుక్రవారం కలెక్టరేట్, డీసీపీ కార్యాలయాల ప్రవేశద్వారం వద్ద ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం.. ఖిలావనపర్తి గ్రామంలో మూడు సర్వే నంబర్లలోని 12.30 గుంటలను తన సోదరులు మహేశ్వర్‌రావు, ప్రతాప్‌రావు ఫోర్జరీ సంతకాలతో ఆక్రమించుకుని అమ్ముకుంటున్నారంటూ కొంతకాలంగా బాధితుడు కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేస్తూ వస్తున్నాడు. చివరగా ఈనెల 5న కూడా కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేసినట్టు సమాచారం. అయితే, తన ఫిర్యాదును ఎవరూ పట్టించుకోవడం లేదనే మనస్తాపంతో శుక్రవారం కలెక్టరేట్, డీసీపీ కార్యాలయం ప్రధాన గేట్ వరకు వచ్చిన రాంచందర్‌రావు.. ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. మంటలు ఎగిసిపడడాన్ని గమనించిన స్థానికులు వెంటనే అదుపులోకి తెచ్చి పెద్దపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు కరీంనగర్‌లోని ఆస్పత్రికి తరలించారు. ప్రావిడెండ్ ఫండ్ కార్యాలయంలో పనిచేసి పదవీ విరమణ పొందిన రాంచందర్‌రావు..కుటుంబంతో సహా హైదరాబాద్‌లో స్థిరపడ్డాడు. ఆయనకు ఇద్దరు కుమారులు. సుమారు 80శాతం కాలిన గాయాలతో రాంచందర్‌రావు పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారని సీఐ ప్రదీప్‌కుమార్ చెప్పారు.

గాంధీభవన్ జోలికొస్తే తెలంగాణ భవన్ పేల్చేస్తాం

మీకూ పార్టీ ఆఫీసులున్నాయని గుర్తుంచుకోవాలి

- తలసానిని అన్న మాటలు యాదవ కులానికి పూస్తారా?
- రేవంత్‌ను అన్న మాటలు మేం రెడ్డి కులానికి పూయాలా?
- తలసానిపై కాంగ్రెస్ నేతలు అంజన్‌కుమార్, అద్దంకి దయాకర్, మల్లు రవి ఫైర్



అంజన్‌కుమార్ దయాకర్ మల్లు రవి

సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు దేవాలయం లాంటి గాంధీభవన్ జోలికిస్తే బీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయమైన తెలంగాణ భవన్‌ను పేల్చేస్తామని కాంగ్రెస్ పార్టీ నేతలు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై దాడి చేస్తామని కొందరు బీఆర్ఎస్ నేతలు బెదిరిస్తున్నారని, ఆ బెదిరించే వారికి కూడా పార్టీ కార్యాలయాలున్నాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అహంకారంతో ప్రియాంకాగాంధీ, రేవంత్‌రెడ్డిల నుద్దేశించి చేసిన వ్యాఖ్యలకు బదులుగా తాము తలసాని గురించి మాట్లాడితే ఆ మాటలను యాదవ కులానికి అంటగట్టడం ఎంతవరకు సబబని టీపీసీసీ నేతలు అంజన్‌కుమార్ యాదవ్, అద్దంకి దయాకర్, ఈరవత్రి అనిల్, మల్లు రవిలు ప్రశ్నించారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో వారు మాట్లాడారు. రేవంత్‌రెడ్డి యాదవ కులాన్ని ఒక్క మాట కూడా అనలేదని, పిసికేస్తా అన్న తలసాని మాటలకు కౌంటర్ ఇస్తూ తలసాని పేడ పిసుక్కోవాలని మాత్రమే అన్నారని గుర్తు చేశారు. పీసీసీ అధ్యక్షుడిని పట్టుకుని పొట్టోడు అంటే తాము తలసానిని దొబ్బోడు అనాలా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తలసాని ఇదే అహంకారంతో కేసీఆర్‌ను కూడా ఘోరంగా తిట్టాడని, మళ్లీ ఇప్పుడు కేసీఆర్ కాళ్లు పట్టుకుంటున్నాడని ఎద్దేవా చేశారు.

కాలిన్స్‌తో టీ-హబ్ ఒప్పందం

చిన్న, మధ్యతరహా సంస్థలకు సాంకేతిక ఆవిష్కరణలకు ఊతం

సాక్షి, హైదరాబాద్: ఏరోస్పేస్ రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఏరోస్పేస్, రక్షణరంగ దిగ్గజ సంస్థ 'కాలిన్స్ ఏరోస్పేస్'తో టీ-హబ్ శుక్రవారం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా చిన్న, మధ్యతరహా సంస్థలకు కాలిన్స్ భాగస్వామ్యంతో టీ-హబ్ అత్యాధునిక సాంకేతికతను అందుబాటులోకి తెస్తుంది. కాలిన్స్‌తో భాగస్వామ్య ఒప్పందాలు, నిధులు తదితరాల రూపంలో స్టార్టప్‌లు లబ్ధి పొందుతాయి. ప్రపంచస్థాయి స్టార్టప్‌లకు ఈ భాగస్వామ్యం ద్వారా నాలుగు అంశాల్లో నైపుణ్య సాధనకు అవసరమైన సాయం లభిస్తుంది. ఏరోస్పేస్ రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో కాలిన్స్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు టీ-హబ్ సీఈఓ మహంకాళి శ్రీనివాస్‌రావు వెల్లడించారు. భారతీయ స్టార్టప్‌లు తమ నైపుణ్యం, సామర్థ్యాన్ని పరీక్షించుకొనేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో కాలిన్స్ ఏరోస్పేస్ వైస్ ప్రెసిడెంట్ మేరీ లాంబార్డో పాల్గొన్నారు.

సర్కారు ఆధ్వర్యంలో జొన్న కొనుగోలు



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో పండిన యాసంగి జొన్న పంటకు మద్దతు ధర చెల్లించి రాష్ట్ర ప్రభుత్వమే సేకరించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. సీఎం ఆదేశాలతో మార్క్‌ఫెడ్‌ను నోడల్ ఏజెన్సీగా నియమిస్తూ ప్రభుత్వం శుక్ర వారం ఉత్త ర్వులు జారీచేసింది. యాసంగి సీజన్‌లో పండిన 65,494 మెట్రిక్ టన్నుల జొన్న పంటను కొనేందుకు కావా ల్సిన రూ.219.92 కోట్లకు ప్రభుత్వం బ్యాంకు గ్యారెంటీ ఇచ్చింది. తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా ఆదిలా బాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణ పేట్, గద్వాల జిల్లాల పరిధిలో జొన్న పంటను పండించిన దాదాపు లక్ష మంది రైతులకు లబ్ధి చేకూరనుందని మార్క్ ఫెడ్ చైర్మన్ ఎం.గంగారెడ్డి తెలి పారు. ఈ మేరకు ఆయన సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

నిర్మల్ మెడికల్ కాలేజీకి ఎన్‌ఎంసీ అనుమతి

సాక్షి, హైదరాబాద్: నిర్మల్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటుకు నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్‌ఎంసీ) అనుమతిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. నిర్మల్‌లో 100 ఎంబీబీఎస్ సీట్లతో 2023–24 సంవత్సరం నుంచి కళాశాల నిర్వహణకు ఎన్ఎంసీ అనుమతి ఇచ్చింది. ఇటీవల నీట్‌లో అర్హత సాధించిన విద్యార్థులు ఈ కాలేజీలో చేరేందుకు అర్హులని పేర్కొంది.

ఇంజనీరింగ్ ఎంసెట్ పరీక్షకు 94% హాజరు

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ ఎంసెట్ పరీక్ష శుక్రవారం తొలిరోజు ప్రశాంతంగా ముగిసింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు మొత్తం 94.80 శాతం హాజరైనట్లు ఎంసెట్ కన్వీనర్ డీన్‌కుమార్ తెలిపారు. పరీక్ష మరో 2 రోజులు జరగాల్సి ఉంది. మొత్తం 65,120 మంది పరీక్ష హాజరు కాగా, తెలంగాణలో ఉదయం సెషన్‌లో 26, 654 మంది రిజిస్టర్ చేసుకోగా, 25,396 మంది విద్యార్థులు హాజరయ్యారు. సాయంత్రం సెషన్‌లో 26,389 మంది రిజిస్టర్ చేసుకుంటే 25,142 మంది పరీక్ష రాశారు. ఏపీలో ఉద యం సెషన్‌లో 7,853 మంది రిజిస్టర్ చేసు కుంటే 7,260 మంది పరీక్షకు హాజరయ్యారని, సాయంత్రం 7,853 మంది దరఖాస్తు చేసుకోగా 7,322 మంది హాజరైనట్లు వెల్లడించారు.

సీబీఎస్ఈ ఫలితాల్లో నారాయణ జైత్రయాత్ర

సాక్షి, హైదరాబాద్: సీబీఎస్ఈ 2023 టెన్త్ ఫలితాల్లో నారాయణ స్కూల్స్ జైత్రయాత్ర కొనసాగింది. అత్యుత్తమ మార్కులతో మరోసారి అగ్రస్థానం కై వసం చేసుకుందని నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్లు డా.పి.సింధూర, పి.శరణి తెలిపారు. నయేషా గోయల్ 500 మార్కులకు గాను 497, సాహిల్ నితిన్ 495, హర్మన్‌జ్యోత్ సింగ్ 495 మార్కులు సాధించారన్నారు. 488 ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు 57 మంది, 450 ఆపైన మార్కులు 1570 మంది విద్యార్థులు ఆలిండియా స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించారని వివరించారు. అలాగే సీబీఎస్ఈ 12వ తరగతి ఫలితాల్లోనూ అత్యుత్తమ మార్కులతో నెంబర్ వన్ స్థానాన్ని నిలుపుకొందని తెలిపారు. ఆఫ్రాన్ అలిఫాకీ 500 మార్కులకు గాను 492, ఎ.ఎల్.శంకర్ 491, అక్షత్ పాండే 491, రింమ్‌జిమ్ గోర్రై 490, వి.హర్షవర్ధన్ 489 మార్కులు సాధించినట్లు చెప్పారు. ఈ విజయాలకు కారణమైన విద్యార్థులు, సిబ్బందిని నారాయణ సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.పునీత్ అభినందించారు.

సీబీఎస్ఈ టెన్త్ ఫలితాల్లో శ్రీ చైతన్య ప్రభంజనం

సాక్షి, హైదరాబాద్: సీబీఎస్ఈ –2023 టెన్త్ ఫలితాల్లో శ్రీ చైతన్య స్కూల్స్ ప్రభంజనం సృష్టించింది. మెజారిటీ రాష్ట్రాలలో స్టేట్ టాప్ మార్కులతో రికార్డ్ నమోదు చేసిందని శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 498 టాప్ మార్కులతో నంబర్ వన్ రికార్డు సృష్టించిందన్నారు. 497 మార్కులతో ఇద్దరు, 497 మార్కులు ఆపై ముగ్గురు, 495 మార్కులు ఆపైన ఐదుగురు, 490 మార్కులు ఆపైన 46 మంది, 480 మార్కులు ఆపైన 442, 470 ఆపైన మార్కులు 1136 మంది సాధించినట్లు పేర్కొన్నారు. 496 మంది విద్యార్థులు సబ్జెక్టుల వారీగా 100/100 మార్కులు సాధించారని, ఓవరాల్‌గా 89% బ్రాంచీలలో 100% పాసయ్యారని మొత్తం పాస్ పర్సంటేజ్ 99.2% ఉందని తెలిపారు. ఇంతటి విజయం సాధించిన విద్యార్థులకు, అధ్యాపక బృందానికి శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బీఎస్ రావు అభినందనలు తెలిపారు.

సీబీఎస్ఈ ఫలితాల్లో ఎస్‌ఆర్ విద్యార్థుల ప్రతిభ

హన్మకొండ: సీబీఎస్ఈ ఫలితాల్లో ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జాతీయ స్థాయి ర్యాంకులు సాధించారని ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ నగదుల వరదా రెడ్డి తెలిపారు. సీబీఎస్ఈ 12 తరగతిలో బుర్ర సహర్ష 500 మార్కులకు గాను 480, కలకుంట్ల రిషిక 470, గుండపనేని సాత్విక్ 469 మార్కులను సాధించి ఎస్ఆర్ ప్రతిష్టను జాతీయ స్థాయిలో నిలబెట్టారన్నారు. సీబీఎస్ఈ 10లో రావుల అక్షయ 488/500, వల్లాల హాసిని 487, గోలి సాయి హర్షిణి 485 మార్కులు సాధించారని వివరించారు.

డిగ్రీకి డిమాండ్ పెరిగేనా?

మార్కెట్ అవసరాల దిశగా డిగ్రీలో మార్పులు

- పెరుగుతున్న ఆనర్స్ కోర్సులు
- ఇంజనీరింగ్‌కు దీటుగా కంప్యూటర్ సైన్స్

విద్యార్థులను డిగ్రీ కోర్సుల వైపు మళ్లించేందుకు దేశవ్యాప్తంగా కసరత్తు జరుగుతోంది. ఇందులోభాగంగా కొత్త కొత్త ప్రయోగాలు చేస్తున్నారు. మార్కెట్ అవసరాలకు అనువైన కోర్సులను తెస్తున్నారు. ఈ ఏడాది ఇంటర్మీడియెట్‌లో 2.95 లక్షల మంది పాసయ్యారు. రాష్ట్రంలో 1.10 లక్షల ఇంజనీరింగ్ సీట్లుండగా, వీటిలో ఏటా 90 వేల మంది వరకు చేరుతున్నారు. మిగతా వాళ్లంతా డిగ్రీ వైపే మొగ్గు చూపుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకునే నాలుగేళ్ల డిగ్రీ కోర్సులు, ఇంజనీరింగ్‌తో సమానమైన కంప్యూటర్ సైన్స్, డేటాసైన్స్ కోర్సులను ఉన్నత విద్యామండలి తెస్తోంది. ఈ ఏడాది నుంచి 11 డిగ్రీ కాలేజీల్లో కంప్యూటర్ సైన్స్‌ను ఆనర్స్ కోర్సుగా అందిస్తున్నారు. అయితే ఈ ప్రయత్నాలు ఏమేరకు ఫలితాలిస్తాయన్నది వేచి చూడాలని, ఇది అనేక అంశాలపై ఆధారపడి ఉందని అధికారులు చెబుతున్నారు.

-సాక్షి, హైదరాబాద్



రాష్ట్రంలో మొత్తం 1,073 డిగ్రీ కాలేజీలుండగా, 4,68,880 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఏటా వీటిలో సగం కూడా భర్తీ అవ్వడం లేదు. దీంతో గత ఏడాది 3,86,544కు సీట్లను కుదించారు. అయినా భర్తీ అయినవి 2,12,818 మాత్రమే. ఈ నేపథ్యంలో అధికారులు ఈసారి మరో 82,336 సీట్లకు కోత పెట్టారు. కొత్త కోర్సులు పెట్టుకుంటే తప్ప సీట్లకు అనుమతించలేమని ఉన్నత విద్యామండలి స్పష్టం చేసింది. కంప్యూటర్ సైన్స్, బీకాం కంప్యూటర్స్, డేటా సైన్స్ వంటి కోర్సులు

సీట్లు నిండేనా?

కేవలం ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లోనే ఎక్కువగా పెడుతున్నారు. హైదరాబాద్ వంటి నగర ప్రాంతాల్లో ఉండే కాలేజీలు కొత్త కోర్సులను పెడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో కాలేజీలు మాత్రం దీన్ని సాహసంగానే భావిస్తున్నాయి. కంప్యూటర్ కోర్సులు తెచ్చినా, అత్యధిక వేతనాలిచ్చి ఫ్యాకల్టీ సమకూర్చడం, మౌలిక వసతులు ఏర్పాటు చేయడం కష్టమనే ధోరణితో ఉన్నాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో కాలేజీల్లోని సీట్లు మిగిలిపోతున్నాయి. విద్యార్థులు కూడా ఇంటర్ తర్వాత రాజధాని బాట పడుతున్నారు. డిగ్రీతోపాటు ఉపాధి లభించే కొన్ని సాఫ్ట్‌వేర్ కోర్సులు నేర్చుకోవచ్చనే యోచనతో ఉన్నారు.

కారణాలేంటి?

- సెంటర్ ఫర్ ఎకనమిక్ అండ్ సోషల్ స్టడీస్ (సెస్) అధ్యయనం ప్రకారం రాష్ట్రంలో పేద, మధ్య తరగతి విద్యార్థులు చాలా వరకూ డిగ్రీ తర్వాత ఏదో ఒక ఉపాధిని ఎంచుకుంటున్నారు. కరోనా తర్వాత ఈ పరిస్థితి స్పష్టంగా కన్పిస్తోంది.
- ఇంజనీరింగ్‌లో సాఫ్ట్‌వేర్ రంగంలో సులభంగా స్థిరపడొచ్చని విద్యార్థులు భావిస్తున్నారు. దీంతో సీఎస్ఈ, ఇతర కంప్యూటర్ సైన్స్ కోర్సుల వైపు వెళ్తున్నారు. గత ఐదేళ్లలో 90 శాతం విద్యార్థుల కౌన్సెలింగ్ ఆప్షన్లు ఈవిధంగానే ఉన్నాయి.
- డిగ్రీలో కామర్స్ వైపు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. అకౌంటింగ్‌తోపాటు, కంప్యూటర్ కోర్సులూ దీనికి అనుసంధానమై ఉన్నాయి. దీంతో ప్రైవేటు సెక్టార్‌లో డిగ్రీ తర్వాత స్థిరపడే వీలుందని భావిస్తున్నారు. గత ఏడాది దోస్త్‌లో కూడా 37 శాతం మంది విద్యార్థులు కామర్స్‌ను ఎంచుకున్నారు.
- లైఫ్ సైన్స్‌కూ ఓ మోస్తరు డిమాండ్ పెరుగుతోంది. కార్పొరేట్ సెక్టార్‌లో ఉపాధికి అవకాశాలున్నాయని విద్యార్థులు అంచనా వేస్తున్నారు. దీంతో 19 శాతం మంది లైఫ్ సైన్స్‌ను ఎంచుకుంటున్నారు. తర్వాత స్థానాల్లో ఆర్ట్స్, ఫిజికల్ సైన్స్ కోర్సులున్నాయి.


డిమాండ్ పెరగొచ్చు



ఈ ఏడాది కొత్త కోర్సులు తేవాలని అన్ని కాలేజీలకు చెప్పాం. డిమాండ్ లేని కోర్సుల్లో సీట్లు తగ్గించినా, డిమాండ్ ఉండే కోర్సుల్లో మార్పులు తెస్తే అనుమతిస్తాం. ఇంజనీరింగ్‌తో సమానంగా డిగ్రీ కోర్సులూ ఉపాధి మార్గాలు కావాలన్నదే మండలి లక్ష్యం. ఈ దిశగా గుణాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాం. డిగ్రీ కోర్సులకు మంచి ఆదరణ పెరుగుతుందనే విశ్వాసం ఉంది.


– ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి, ఉన్నత విద్యామండలి చైర్మన్

2018–19 నుంచి 2022–23 వరకూ డిగ్రీ సీట్ల భర్తీ ఇలా...



డియర్ అచ్చూ.. కంగ్రాట్స్..

హరీశ్ రావు కుమారుడికి ఇంజనీరింగ్ పట్టా ట్విట్టర్‌లో తన ఆనందాన్ని పంచుకున్న మంత్రి



సాక్షి, హైదరాబాద్/సిద్దిపేట జోన్: అమెరికాలోని కొలరాడో విశ్వవిద్యాలయం నుంచి ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు కుమారుడు అర్చిష్మాన్ పట్టభద్రుడయ్యాడు. భారత కాలమానం ప్రకారం గురువారం యూనివర్సిటీలో జరిగిన పట్టా ప్రదానోత్సవంలో అర్చిష్మాన్ సివిల్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్ పట్టా అందుకున్నాడు. పట్టా ప్రదానోత్సవానికి హాజరైన మంత్రి హరీశ్ రావు తన సంతోషాన్ని ట్విట్టర్ ద్వారా పంచుకున్నారు. 'నా కుమారుడు అర్చిష్మాన్ కొలరాడో యూనివర్సిటీ నుంచి సివిల్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేషన్ పట్టాతో పాటు గ్లోబల్ ఎంగేజ్మెంట్ అవార్డును కూడా అందుకున్నాడు' అని పేర్కొన్నారు. డియర్ అచ్చూ.. కంగ్రాట్స్ అని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. తన కుమారుడి ప్రతిభకు గర్వపడుతునట్టు ట్విట్టర్‌లో పేర్కొన్నారు. భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని హరీశ్ ఆకాంక్షించారు.

విదేశీ వైద్య విద్యార్థులకు ఇంటర్న్‌షిప్

- రాష్ట్రంలోని 51 కళాశాలల్లో చేసేందుకు అనుమతి
- 3,585 మందికి అవకాశం కల్పించిన ఎన్ఎంసీ
- వారందరికీ స్టైపెండ్ కూడా ఇవ్వాలని స్పష్టీకరణ



సాక్షి, హైదరాబాద్: విదేశాల్లో ఎంబీబీఎస్, తత్సమాన మెడికల్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన విద్యారులు రాష్ట్రంలో కంపల్సరీ రొటేటింగ్ మెడికల్ ఇంటర్న్‌షిప్ (సీఆర్ఎంఐ) చేసుకునేందుకు జాతీయ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) ప్రత్యేక అనుమతిచ్చింది. ఈ మేరకు శుక్రవారం ఆదేశాలు జారీచేసింది. ఇంటర్న్‌షిప్‌కు అవకాశం ఉన్న రాష్ట్రంలోని 51 ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్ కాలేజీల వివరాలను పొందుపరిచింది. ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ ఎగ్జామ్ (ఎఫ్ఎంజీఈ) పాసైన విద్యార్థులంతా రాష్ట్రంలో ఇంటర్న్‌షిప్ చేసుకోవచ్చని తెలిపింది. ఈ విధంగా ఇంటర్న్‌షిప్ చేసే వారికి స్టైఫండ్ కూడా ఇవ్వాలని ఎన్ఎంసీ స్పష్టమైన ఆదేశాలిచ్చింది.

3,585 మందికి అవకాశం

కరోనా కాలంలోనూ, ఆ తర్వాత అనేకమంది విదేశీ ఎంబీబీఎస్ గ్రాడ్యుయేట్లు వైద్యవిద్యను అభ్యసించేందుకు నానా ఇబ్బందులు పడ్డారు. కొందరు అక్కడకు వెళ్లి చదవగా, చాలామంది ఆన్‌లైన్ క్లాసుల ద్వారా మెడికల్ కోర్సు పూర్తిచేశారు. అలా విదేశీ వైద్యవిద్య పూర్తి చేసినవారు తర్వాత దేశంలో మెడికల్ రిజిస్ట్రేషన్ కోసం, ప్రాక్టీస్ కోసం ఎఫ్ఎంజీఈ పరీక్ష రాయాల్సి ఉందన్న సంగతి తెలిసిందే. అలా ఎఫ్ఎంజీఈ పరీక్ష పాసైన వారు ఇంటర్న్‌షిప్ చేయాల్సి ఉంది. గతంలోనూ విదేశీ గ్రాడ్యుయేట్ల కోసం కొన్ని కాలేజీల్లో ఇంటర్న్‌షిప్‌కు అవకాశం ఉండగా, ఇప్పుడు ప్రత్యేక పరిస్థితుల్లో రాష్ట్రంలో ఉన్న 51 ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీల్లో ఇంటర్న్‌షిప్ చేయడానికి వీలు కల్పించారు. మొత్తం 3,585 మంది ఇంటర్న్‌షిప్ చేసేందుకు అవకాశం ఉంది. ఇప్పటివరకు ఎంబీబీఎస్ బ్యాచ్ బయటకు రాని మెడికల్ కాలేజీల్లో ఆయా కాలేజీలకు చెందినవారు ఇంటర్న్‌షిప్‌కు చేరుకోనందున, అక్కడ పూర్తిస్థాయిలో విదేశీ గ్రాడ్యుయేట్లకు ఇంటర్న్‌షిప్‌కు అవకాశం కల్పించారు. అనుమతించిన మెడికల్ కాలేజీల్లోనే ఇంటర్న్‌షిప్ చేయాలి. వారికి సంబంధిత రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ ద్వారానే మెడికల్ కాలేజీ కేటాయింపు జరుగుతుంది. ఎంబీబీఎస్ చివరి సంవత్సరం లేదా ఎఫ్ఎంజీఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన రెండేళ్లలోపు దీనిని పూర్తిచేయాలి. విదేశీ మెడికల్ గ్రాడ్యుయేట్‌లను మెరిట్ ఆధారంగా కౌన్సెలింగ్ లేదా సీట్ల కేటాయింపు ద్వారా వివిధ వైద్య కళాశాలలకు కేటాయిస్తారు. ఎంబీబీఎస్ చివరి సంవత్సరంలో ఉండి, కోవిడ్ లేదా ఉక్రెయిన్–రష్యా యుద్ధం కారణంగా భారత్‌కు వచ్చిన విద్యార్థులకు కూడా ఇది వర్తిస్తుంది.

మెడికల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు కౌన్సెలింగ్

ఈ నెల 15 నుంచి 19 వరకు నిర్వహణ

సాక్షి, హైదరాబాద్: మెడికల్ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థుల భర్తీకి కౌన్సిలింగ్ ప్రక్రియ ఈ నెల 15వ తేదీ నుంచి 19వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు వైద్య విద్యా సంచాలకులు (డీఎంఈ) డాక్టర్ రమేష్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రతీ రోజూ ఉదయం 10 గంటల నుంచి కోఠిలో ఉన్న డీఎంఈ ఆడిటోరియంలో కౌన్సిలింగ్ జరుగుతుందని ఆయన తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు పారదర్శకంగా కౌన్సిలింగ్ పద్ధతిలో పోస్టింగ్‌లు ఇస్తామని తెలిపారు. మల్టీ జోన్ –1 అభ్యర్థులకు 15, 16 తేదీల్లో కౌన్సిలింగ్ ఉంటుంది. మల్టీ జోన్ –2 అభ్యర్థులకు 17, 18 తేదీల్లో కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. మల్టీ జోన్ 1, 2 రెండింటిలోని సూపర్ స్పెషాలిటీ అభ్యర్థులకు 19వ తేదీన కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. ఎంపికై న అభ్యర్థులందరికీ ఎస్ఎంఎస్, ఈ–మెయిల్ ద్వారా సమాచారం పంపిస్తారు. అభ్యర్థులందరూ డీఎంఈ వెబ్‌సైట్‌లో పేర్కొన్న సూచనలు పాటించాలని, ఆ ప్రకారం సంబంధిత ధ్రువీకరణపత్రాలతో పాటు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని కోరారు. జోన్ వారీగా, సబ్జెక్ట్ వారీగా వివరాల షెడ్యూల్ వివరాలను అధికారిక వెబ్‌సైట్ https://dme.telangana.gov.inలో ఉంచామని తెలిపారు.

1442 పోస్టుల భర్తీ

రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 34 స్పెషాలిటీలకు చెందిన 1,442 అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామక ప్రక్రియను మెడికల్ – హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఎంపికైన అభ్యర్థుల జాబితాను ఈ నెల 8వ తేదీన ప్రకటించారు. కౌన్సిలింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులు తమవెంట తప్పనిసరిగా ఆధార్ జిరాక్స్ కాపీని తీసుకొని రావాలి. బోర్డుకు అందజేసిన దరఖాస్తు ఫారం కాపీ, బీసీ రిజర్వేషన్‌కు సంబంధించిన నాన్ క్రీమీలేయర్ ఒరిజినల్, జిరాక్స్ కాపీలను తీసుకొని రావాలి. అలాగే ఎస్టీ రిజర్వేషన్ అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్‌లు తీసుకొని రావాలి. సీట్ మ్యాట్రిక్స్‌ను కౌన్సిలింగ్ కేంద్రం వద్ద ప్రదర్శిస్తారు. ఉదయం పూట కౌన్సిలింగ్ ఉన్న అభ్యర్థులు 10 గంటలకు కౌన్సిలింగ్ కేంద్రానికి చేరుకోవాలి. మధ్యాహ్నం సమయం కలిగిన అభ్యర్థులు 1.30 గంటల కల్లా చేరుకోవాలి.

ఏ రోజు ఎవరికి కౌన్సిలింగ్?

- 15వ తేదీన మల్టీ జోన్–1 అభ్యర్థులకు అనాటమీ, ఫిజియాలజీ, బయో కెమిస్ట్రీ, పాథాలజీ, మైక్రోబయాలజీ, ఫోరెన్సిక్ మెడిసిన్, కమ్యూనిటీ మెడిసిన్, రేడియాడయాగ్నసిస్, సైకియాట్రీ, పీడియాట్రిక్స్, డీవీఎల్, జనరల్ మెడిసిన్, టీబీసీడీ విభాగాల్లో కౌన్సిలింగ్ ఉంటుంది.
- 16వ తేదీన మల్టీ జోన్–1 అభ్యర్థులకే జనరల్ సర్జరీ, ఆప్తాల్, ఓబీజీ, ఆర్థోపెడిక్స్, అనెస్థీషియా, ఈఎన్‌టీ విభాగాల్లో నిర్వహిస్తారు.
- 17వ తేదీన మల్టీ జోన్–2 అభ్యర్థులకు అనాటమీ, ఫిజియాలజీ, బయో కెమిస్ట్రీ, పాథాలజీ, మైక్రోబయాలజీ, ఫోరెన్సిక్ మెడిసిన్, కమ్యూనిటీ మెడిసిన్, జనరల్ మెడిసిన్, సైకియాట్రీ, పీడియాట్రిక్స్, డీవీఎల్, టీబీసీడీ, జనరల్ సర్జరీ విభాగాల్లో కౌన్సిలింగ్ ఉంటుంది.
- 18వ తేదీన ఆప్తాల్, ఓబీజీ, ఆర్థోపెడిక్స్, అనెస్థీషియా, ఈఎన్‌టీ రేడియో డయాగ్నసిస్ విభాగాల్లో కౌన్సిలింగ్ నిర్వహిస్తారు.
- 19వ తేదీ ఉదయం 10.30 గంటల నుంచి మల్టీ జోన్ –1 అభ్యర్థులకు... మధ్యాహ్నం 12 గంటల నుంచి మల్టీ జోన్–2 అభ్యర్థులకు ఈఎండీ, రేడియేషన్ ఆంకాలజీ, ట్రాన్స్‌ఫ్యూజన్ ఎఈడీ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, కార్డియాలజీ, సీటీవీఎస్, ఎండోక్రైనాలజీ, ఎంఈడీ గ్యాస్ట్రో, న్యూరాలజీ, న్యూరో సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ, పీడియాట్రిక్ సర్జరీ, యూరాలజీ, నెఫ్రాలజీ విభాగాల్లో కౌన్సెలింగ్ నిర్వహిస్తారు.

తెయూ పీహెచ్‌డీ కుంభకోణంపై విచారణకు కమిటీ

ఈసీ తీర్మానం

సాక్షి ప్రతినిధి, నిజామాబాద్: తెలంగాణ విశ్వవిద్యాలయంలో జరిగిన పీహెచ్‌డీ కుంభకోణంపై విచారణ చేయించాలని పాలకమండలి తీర్మానం చేసింది. తెయూ పాలకమండలి 58వ సమావేశం శుక్రవారం హైదరాబాద్‌లోని రూసా భవనంలో జరిగింది. ఉన్నత విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ చైర్మన్‌గా వ్యవహరించిన సమావేశంలో.. వర్సిటీలో పీహెచ్‌డీ కుంభకోణంపై విచారణకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీలో ఈసీ సభ్యులు వసుంధరాదేవి, గంగాధర్‌గౌడ్, ప్రవీణ్ కుమార్ ఉన్నారు. తెలుగు విభాగం స్కాలర్ పుప్పాల రవీందర్‌కు ఇచ్చిన పీహెచ్‌డీ అవార్డుపై విచారించాలని నిర్ణయించారు. అదేవిధంగా ఆర్ట్స్ విభాగం డీన్ కనకయ్య ఇచ్చిన సూపర్ న్యూమరరీ కోటా పీహెచ్‌డీ అడ్మిషన్లపైనా విచారణకు తీర్మానం చేశారు. గత నెల 26న, ఈ నెల 5న నిర్వహించిన సమావేశాల్లో చేసిన తీర్మానాలను తక్షణమే అమలు చేయాలని రిజిస్ట్రార్ యాదగిరిని ఈసీ ఆదేశించింది. జీతాలతో సహా చేసే ప్రతి ఖర్చు వివరాలన్ని ప్రతి వారం పంపి, ఈసీ ఆమోదం తీసుకోవాలని నిర్ణయించారు. గత రిజిస్ట్రార్ విద్యావర్ధిని చెల్లించిన జీతాలను రికవరీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. విద్యావర్ధిని, శివశంకర్ చేసిన నిధుల దుర్వినియోగం వివరాలను తదుపరి ఈ నెల 25న నిర్వహించే ఈసీ సమావేశంలో ఇవ్వాలని నిర్ణయించారు. విద్యావర్ధినికి ఈ నెల 15న సస్పెన్షన్ ఆర్డర్ జారీ చేయాలని రిజిస్ట్రార్‌ను ఆదేశించారు. నియామకాలపై ఇప్పటివరకు వివాదం నడుస్తున్న నేపథ్యంలో.. అవసరం మేరకు నియామకాలు చేయాల్సి ఉంటుందని రిజిస్ట్రార్ యాదగిరి చెప్పడంతో ఈసీ సీరియస్ అయ్యింది. యాదగిరిని నవీన్ మిట్టల్ మందలించారు. ప్రభుత్వం, ఈసీ అనుమతి లేకుండా ఎలాంటి నియామకాలు చేపట్టవద్దని ఆదేశించారు.

సాహిత్య రంగానికి సీఎం కేసీఆర్ ఎనలేని కృషి

మంత్రి శ్రీనివాస్‌గౌడ్



సాక్షి, హైదరాబాద్: సాహిత్య రంగానికి సీఎం కేసీఆర్ ఎనలేని కృషి చేస్తున్నారని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతికశాఖల మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ సంపాదకత్వంలో ప్రముఖ రచయిత వడ్డేపల్లి కృష్ణ రచించిన 'తెలంగాణ ప్రముఖ కవులు– కావ్యాలు'పుస్తక సంపుటిని శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీస్తుశకం 941 సంవత్సరంలోని పంపన్న కవి కాలం నుంచి 1975 వరకు తెలంగాణలో జన్మించిన కవులు, వారి కావ్యాల పరిచయం, విశ్లేషణ ఈ పుస్తకంలో పొందుపర్చారని తెలిపారు. గత పాలకుల వివక్ష వల్ల తెలంగాణ ప్రాంతంలోని అనేక కావ్యాలు, గ్రంథాలు కాలగమనంలో కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో ఆ సాహిత్య చరిత్రను వెలికి తీసి భవిష్యత్ తరాలకు అందించాలని అధికారులను ఆదేశించారు. కవులు, రచయితలు, కళాకారులు, చరిత్రకారులు, సాహితీవేత్తలను గుర్తించి వారిని గౌరవిస్తున్నామని చెప్పారు. మరోవైపు నాటక, సాహిత్య, భాషాభివృద్ధికీ చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు.

భౌతిక దాడి చేసిన పోలీసులపై చర్య తీసుకోండి

హుమాయిన్ నగర్ పోలీసులపై డీజీపీకి ఫిర్యాదు చేసిన ఏబీవీపీ నాయకులు

సాక్షి, హైదరాబాద్: ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా చేస్తున్న సందర్భంలో తమపై భౌతిక దాడి చేసిన హుమాయిన్ నగర్ పోలీసులపై తగిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు శుక్రవారం డీజీపీ అంజనీకుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్సీ ఎన్ రామ్‌చందర్‌రావుతో కలిసి డీజీపీ కార్యాలయానికి వెళ్లిన ఏబీవీపీ నాయకులు డీజీపీని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీని తీవ్రంగా కొట్టడంతో తాను ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఘటనపై ఆరా తీసి తగిన చర్యలు తీసుకుంటామని డీజీపీ ఏబీవీపీ నాయకులు హామీ ఇచ్చారు.

జూన్ 1 నుంచి ఇంటర్ ఫస్టియర్ తరగతులు

- ఈ నెల 15 నుంచి అడ్మిషన్లు.. టెన్త్ జీపీఏ ఆధారంగానే సీట్లు
- కాలేజీలు ప్రవేశ పరీక్ష పెట్టొద్దు.. రిజర్వేషన్ విధిగా పాటించాలి
- నిబంధనలు ఉల్లంఘించే కాలేజీలపై కొరడా
- అడ్మిషన్ షెడ్యూల్ ప్రకటించిన ఇంటర్ బోర్డ్

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో ఇంటర్ ఫస్టియర్ ప్రవేశాలు ఈ నెల 15 నుంచి ప్రారంభించవచ్చు. ఇందుకు సంబంధించి షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డ్ కార్యదర్శి నవీన్ మిత్తల్ శుక్రవారం విడుదల చేశారు. జూన్ 30లోగా ప్రవేశాలు పూర్తి చేయాలని,ఇంటర్ మొదటి సంవత్సరం క్లాసులు జూన్ 1 నుంచి ప్రారంభించాలని సూచించారు. అడ్మిషన్ల ప్రక్రియకు ఎలాంటి ప్రవేశ పరీక్ష నిర్వహించవద్దని కాలేజీలకు సూచించారు. టెన్త్ గ్రేడింగ్ ఆధారంగానే ప్రవేశాలు జరపాలని ఆదేశించారు. ఇంటర్ బోర్డ్ గుర్తింపు ఉన్న కాలేజీల జాబితాను టీఎస్‌బీఐఈ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచుతామని, ఆ కాలేజీల్లోనే విద్యార్థులు చేరాలని సూచించారు. ప్రతీ కాలేజీ రిజర్వేషన్ పాటించాలని ఆదేశించారు. సీట్లలో ఎస్సీలకు 15, ఎస్టీలకు 10, బీసీలకు 29, వికలాంగులకు 3, ఎన్‌సీసీ, స్పోర్ట్స్, ఇతర అర్హతలున్న వారికి 5, మాజీ సైనికోద్యోగుల పిల్లలకు 3, ఆర్థికంగా వెనుకబడిన వారికి 10 శాతం కేటాయించాలన్నారు. ప్రతీ కాలేజీ బాలికలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కొన్ని మార్గదర్శకాలను బోర్డ్ విడుదల చేసింది.

మార్గదర్శకాలు ఇవీ...

- ఇంటర్‌లో ప్రతీ సెక్షన్‌లో 88 మంది విద్యార్థులనే చేర్చుకోవాలి. అదనపు సెక్షన్లు నిర్వహించాలంటే కాలేజీ విధిగా బోర్డ్ అనుమతి తీసుకోవాలి. ఇందుకు విరుద్ధంగా ఏ కాలేజీ వ్యవహరించినా కఠిన చర్యలుంటాయి.
- విద్యార్థుల ఆధార్ నెంబర్ తప్పకుండా నమోదు చేయాలి. అడ్మిషన్ల వివరాలను ప్రతీ రోజూ కాలేజీ బోర్డుపై ఉంచాలి. ఎన్ని సీట్లు భర్తీ అయ్యాయి? ఎన్ని మిగిలి ఉన్నాయి? అప్‌డేట్ సమాచారం బోర్డ్‌పై ప్రదర్శించాలి.
- జోగిని, తండ్రి లేని పిల్లల విషయంలో పేరెంట్స్ కాలమ్‌లో తల్లి పేరు నమోదు చేయాలి. బాలికలకు అన్ని రకాల రక్షణ వ్యవస్థను కాలేజీలే కల్పించాలి.

టెక్ పవర్‌హౌస్‌గా హైదరాబాద్

- పెట్టుబడులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా తెలంగాణ
- లండన్ రౌండ్ టేబుల్ సమావేశంలో కేటీఆర్

సాక్షి, హైదరాబాద్: దేశంలో ఎక్కువ సంఖ్యలో సాంకేతిక ఆధారిత (టెక్) ఉద్యోగాలను సృష్టించడం ద్వారా హైదరాబాద్ 'టెక్ పవర్‌హౌజ్'గా మారిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీ రామారావు చెప్పారు. ఎలక్ట్రానిక్స్, విమానయాన, అంతరిక్ష, రక్షణ, ఫుడ్ ప్రాసెసింగ్, రవాణా, వస్త్రోత్పత్తి రంగాలకు తెలంగాణ నిలయంగా ఉందన్నారు. యూకే పర్యటనలో భాగంగా కేటీఆర్ శుక్రవారం లండన్‌లో భారత హైకమిషనర్ విక్రమ్ కె. దొరైస్వామి నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రసంగించారు. వివిధ రంగాలకు చెందిన పెట్టుబడిదారులు పాల్గొన్న ఈ సమావేశంలో తెలంగాణలోని పెట్టుబడి అవకాశాలను కేటీఆర్ వివరించారు.

పుంజుకున్న పారిశ్రామికీకరణ

రాష్ట్రంలో ప్రాథమిక సమస్యలన్నింటిపైనా దృష్టి సారించి వాటి పరిష్కారానికి ప్రయత్నించామని కేటీఆర్ చెప్పారు. ఆవిష్కరణలు, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై తొమ్మిదేళ్లుగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. దీంతో వ్యవసాయం, ఐటీ మొదలుకొని అన్ని రంగాల్లో అద్భుతమైన ప్రగతి సాధ్యమైందని, పారిశ్రామికీకరణ కూడా వేగం పుంజుకుందని తెలిపారు. 'టీఎస్‌ఐపాస్ ద్వారా పారిశ్రామిక అనుమతుల విధానంలో పారదర్శకత, వేగం పెరిగాయి. హైదరాబాద్‌లోని ఆవిష్కరణల వాతావరణం, పరిశోధనా సంస్థలు, విద్యాసంస్థలు, స్టార్టప్‌లు, ప్రపంచ ప్రసిద్ధ కంపెనీల మూలంగా ఆయా రంగాల్లో అభివృద్ధి వేగంగా కొనసాగుతోంది. రాష్ట్రానికి పెట్టుబడులతో ముందుకొచ్చే సంస్థలకు సహకరించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం'అని కేటీఆర్ వెల్లడించారు. యూకే విద్యాసంస్థలు కింగ్స్ కాలేజ్, క్రాన్ ఫీల్డ్ యూనివర్సిటీ వంటి ప్రసిద్ధ సంస్థలతో తెలంగాణ చేసుకున్న భాగస్వామ్యాలను ఆయన ప్రస్తావించారు. భారత హై కమిషనర్ విక్రమ్ కే. దొరైస్వామి మాట్లాడుతూ.. భారీ యంత్రాలు, వైమానిక, రక్షణ, వినోద, విద్యారంగాల్లో యూకే కంపెనీలతో తెలంగాణ భాగస్వామ్యానికి అనేక అవకాశాలు ఉన్నాయని స్పష్టంచేశారు. తెలంగాణలో నూతన సచివాలయం, అంబేడ్కర్ భారీ విగ్రహం ఏర్పాటుతో సహా తొమ్మిదేళ్లగా సాధించిన ప్రగతిని బ్రిటిష్ భారత వ్యాపారవేత్త బిల్లీమోరియా ప్రస్తావించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్, తెలంగాణ పెట్టుబడుల ప్రోత్సాహక విభాగం ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

బ్యాంకింగ్, బీమాలో ఏటా వేయి మందికి ఉపాధి

- హైదరాబాద్‌లో లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ గ్రూప్ 'టెక్నాలజీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు
- మంత్రి కేటీఆర్ లండన్ పర్యటనలో భాగంగా ఒప్పందం



లండన్‌లో ఎల్ఎస్ఈజీ ప్రతినిధి బృందంతో మంత్రి కేటీఆర్. చిత్రంలో జయేశ్ రంజన్ తదితరులు

సాక్షి, హైదరాబాద్: నాలుగు రోజుల యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) పర్యటనలో భాగంగా మంత్రి కేటీ రామారావు శుక్రవారం కీలకమైన పెట్టుబడిని ఆకర్షించారు. హైదరాబాద్‌లో ఏటా వేయి మందికి ఉపాధి కల్పించేలా లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ గ్రూప్ (ఎల్ఎస్ఈజీ) 'టెక్నాలజీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. లండన్ ఎల్ఎస్ఈజీ గ్రూప్ సీఐఓ ఆంటోనీ మెక్ కేథీ, కేటీఆర్ మధ్య జరిగిన భేటీ ఫలితంగా ఈ ఒప్పందం కుదిరింది. హైదరాబాద్‌లో ఎల్ఎస్ఈజీ 'టెక్నాలజీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు ద్వారా బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా రంగానికి ఊతం లభించనుంది. తద్వారా ఆయా రంగాల వృద్ధితోపాటు ఉద్యోగ అవకాశాలు కూడా పెరుగుతాయని భావిస్తున్నారు. అంతర్జా తీయంగా 70కి పైగా దేశాల్లో డేటా ఫైనాన్షియల్ మార్కెట్‌లో మౌలిక వసతుల కల్పన చేస్తున్న ఎల్ఎస్ఈజీ.. 190 దేశాల్లో ఆర్థిక సేవలను అందిస్తోంది. శుక్రవారం ఎల్ఎస్ఈజీతో కుదిరిన అవగాహన ఒప్పందంపై ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్, ఎల్ఎస్ఈజీ సీఐఓ మెక్ కేథీ సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెట్టుబడుల ప్రోత్సాహక విభాగం ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, తెలంగాణ డిజిటల్ మీడియా విభాగం డైరెక్టర్ కొణతం దిలీప్, చీఫ్ రిలేషన్స్ ఆఫీసర్ అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు		
సెన్సెక్స్ ▲	123	62,028
నిఫ్టీ ▲	18	18,315

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)			
నాస్‌డాక్	12,246	▽	82
డోజోన్స్	33,132	▽	176
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,754	▲	24
డాక్స్	15,914	▲	79
షాంఘై	3,272	▽	37
నికాయ్	29,388	▲	261

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ రూ.లలో — ముంబై			
బంగారం (24 క్యారట్)	60,964	▽	621
బంగారం (22 క్యారట్)	60,720	▽	619
వెండి (కిలో)	72,040	▽	2,755

భారతి సిమెంట్
అత్యుత్తమ నాణ్యతకు హామీ.
అల్ట్రాఫాస్ట్
ఫాస్ట్ సెట్టింగ్ సిమెంట్

మైనర్ల పేరిట పెట్టుబడి నిబంధనల్లో మార్పులు



న్యూఢిల్లీ: మ్యూచువల్ ఫండ్స్‌లో మైనర్ పేరిట సంరక్షకులు చేసే పెట్టుబడులకు సంబంధించిన నిబంధనల్లో సెబీ మార్పులు చేసింది. దీని కింద మైనర్ పేరిట చేసే పెట్టుబడులకు.. వారి ఖాతా లేదా తల్లిదండ్రులు లేదా సంరక్షకుల ఖాతాల నుంచి ఏ రూపంలో అయినా చెల్లింపులను మ్యూచువల్ ఫండ్స్ సంస్థలు అనుమతించాలి. తల్లిదండ్రి లేదా సంరక్షకులతో జాయింట్ అకౌంట్ నుంచి చెల్లింపులు చేసినా ఆమోదించాల్సి ఉంటుంది. జూన్ 15 నుంచి ఇందుకు అవకాశం కల్పించేందుకు కావాల్సిన ఏర్పాట్లను, సవరణలను చేసుకోవాలని అస్సెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలకు (ఏఎంసీలు) సెబీ ఆదేశాలు జారీ చేసింది. పెట్టుబడుల ఉపసంహరణ మొత్తాన్ని మైనర్ ఖాతా లేదా తల్లిదండ్రి, సంరక్షకులతో జాయింట్ ఖాతాకు మాత్రమే జమ చేయాల్సి ఉంటుంది.

రిటైల్ ధరలు దిగొచ్చాయ్!

ఏప్రిల్‌లో 4.7 శాతానికి తగ్గిన రిటైల్ ద్రవ్యోల్బణం • 18 నెలల కనిష్టం • ఆహారోత్పత్తుల రేట్లు డౌన్

న్యూఢిల్లీ: కూరగాయలు, నూనెలు తదితర ఆహారోత్పత్తుల ధరలు తగ్గుముఖం పట్టడంతో రిటైల్ ద్రవ్యోల్బణం 18 నెలల కనిష్టానికి తగ్గింది. రిజర్వ్ బ్యాంక్ నిర్దేశించుకున్న ద్రవ్యోల్బణ పరిమితి లక్ష్యానికి కాస్త చేరువగా 4.7 శాతానికి పరిమితమైంది. చివరిసారిగా 2021 అక్టోబర్‌లో ఇది 4.48 శాతం స్థాయిలో నమోదైంది. వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం ఇలా తగ్గడం ఇది వరుసగా రెండో నెల. గతేడాది ఏప్రిల్‌లో ఇది 7.79 శాతంగా ఉండగా ఈ ఏడాది మార్చ్‌లో 5.66 శాతానికి పరిమితమైంది. రిటైల్ ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి (రెండు శాతం అటూ ఇటుగా) కట్టడి చేయాలని రిజర్వ్ బ్యాంక్‌ను కేంద్ర ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే. తాజాగా జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్‌ఎస్‌వో) విడుదల చేసిన డేటా ప్రకారం ఏప్రిల్‌లో ఆహారోత్పత్తుల బాస్కెట్ ద్రవ్యోల్బణం 3.84 శాతంగా ఉంది. ఇది ఈ ఏడాది మార్చ్‌లో 4.79 శాతంగా, గత ఏప్రిల్‌లో 8.31 శాతంగా ఉంది. నూనెల ధరలు 12.33 శాతం, కూరగాయల రేట్లు



(6.5 శాతం), మాంసం..చేపలు (1.23 శాతం) తగ్గాయి. అటు సుగంధ ద్రవ్యాలు, పాలు.. పాల ఉత్పత్తులు మొదలైన వాటి రేట్లు పెరిగాయి. రిటైల్ ద్రవ్యోల్బణం గ్రామీణ ప్రాంతాల్లో 4.68 శాతంగా, పట్టణ ప్రాంతాల్లో 4.85 శాతంగా ఉంది. ఎంపిక చేసిన 1,114 పట్టణ మార్కెట్లు, 1,181 గ్రామాల నుంచి క్షేత్రస్థాయిలో సేకరించిన వివరాల ఆధారంగా ఎన్‌ఎస్‌వో ఈ డేటా రూపొందించింది. మే–జూన్ మధ్యకాలంలో సీపీఐ ద్రవ్యోల్బణం 4.7–5 శాతం శ్రేణిలో తిరుగాడవచ్చని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా తెలిపింది. తాజా గణాంకాలను బట్టి చూస్తే ఆర్‌బీఐ తదుపరి పాలసీ సమీక్షలో వడ్డీ రేట్ల పెంపును నిలిపే అవకాశాలు ఎక్కువే కనిపిస్తున్నాయని, అయితే రేట్ల తగ్గింపునకు మాత్రం చాలా కాలం పట్టేయవచ్చని పేర్కొంది.

సరైన దిశలోనే పరపతి విధానం: ఆర్‌బీఐ గవర్నర్



ఏప్రిల్‌లోనూ రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గడం 'చాలా సంతృప్తినిచ్చే' అంశమని ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. ఇది .. ద్రవ్యపరపతి విధానం సరైన దిశలోనే సాగుతోందనే నమ్మకం కలిగిస్తోందని పేర్కొన్నారు. అయితే, దీని ఆధారంగా పరపతి విధానంలో ఏవైనా మార్పులు ఉండవచ్చా అనే ప్రశ్నకు.. తదుపరి పాలసీ సమీక్ష రోజైన జూన్ 8న దీనిపై స్పష్టత వస్తుందని వ్యాఖ్యానించారు.

లాభాల్లోకి టాటా మోటార్స్

• క్యూ4లో రూ. 5,408 కోట్లు
• షేరుకి రూ. 2 డివిడెండ్



న్యూఢిల్లీ: ఆటో రంగ దేశీ దిగ్గజం టాటా మోటార్స్ గత ఆర్థిక సంవత్సరం(2022–23) చివరి త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జనవరి–మార్చి(క్యూ4)లో నష్టాలను వీడి రూ. 5,408 కోట్ల నికర లాభం ప్రకటించింది. అంతక్రితం ఏడాది(2021–22) ఇదే కాలంలో రూ. 1,033 కోట్ల నికర నష్టం నమోదైంది. మొత్తం ఆదాయం సైతం రూ. 78,439 కోట్ల నుంచి రూ. 1,05,932 కోట్లకు ఎగసింది. ఇక ఇదే కాలంలో స్టాండెలోన్ నికర లాభం రూ. 413 కోట్ల నుంచి రూ. 2,696 కోట్లకు జంప్‌చేసింది. కాగా.. మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి సైతం టర్న్‌అరౌండ్ సాధించింది. రూ. 2,414 కోట్ల కన్సాలిడేటెడ్ నికరలాభం ఆర్జించింది. 2021–22లో రూ. 11,441 కోట్ల నికర నష్టం ప్రకటించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 2,78,454 కోట్ల నుంచి రూ. 3,45,967 కోట్లకు ఎగసింది. వాటాదారులకు షేరుకి రూ. 2 డివిడెండ్ ప్రకటించింది. డీవీఆర్‌కు రూ. 2.1 చెల్లించనుంది.

భారీ పెట్టుబడులు: గతేడాది క్యూ4లో బ్రిటిష్ లగ్జరీ కార్ల అనుబంధ సంస్థ జాగ్వార్ ల్యాండ్‌రోవర్(జేఎల్‌ఆర్) ఆదాయం 49 శాతం జంప్‌చేసి 7.1 బిలియన్ డాలర్లకు చేరింది. పూర్తి ఏడాదికి 25 శాతం అధికంగా 22.8 బిలియన్ డాలర్ల టర్నోవర్ సాధించింది. క్యూ4లో 24 శాతం వృద్ధితో 94,649 జేఎల్‌ఆర్ వాహనాలు విక్రయమైనట్లు సంస్థ తాత్కాలిక సీఈవో ఆడ్రియన్ మార్డెల్ తెలియజేశారు. పూర్తి ఏడాదికి 9% అధికంగా 3,21,362 యూనిట్ల హోల్‌సేల్ అమ్మకాలు నమోదైనట్లు వెల్లడించారు. ఇక దేశీయంగా ప్యాసింజర్ వాహన హోల్‌సేల్ విక్రయాలు 45 శాతం ఎగసి 5.38 లక్షలను తాకినట్లు టాటా మోటార్స్ పీవీ ఎండీ శైలేష్ చంద్ర పేర్కొన్నారు. 2023–24లో రూ. 38,000 కోట్ల పెట్టుబడి ప్రణాళికలున్నట్లు టాటా మోటార్స్ గ్రూప్ సీఎఫ్‌వో పీబీ బాలాజీ వెల్లడించారు.

ఫలితాల నేపథ్యంలో టాటా మోటార్స్ షేరు 0.8 శాతం బలపడి రూ. 516 వద్ద ముగిసింది.

62,000 ఎగువకు సెన్సెక్స్



ముంబై: వారాంతాన తొలుత నీరసంగా ప్రారంభమైన దేశీ స్టాక్ మార్కెట్లు చివరికి కోలుకున్నాయి. స్వల్ప లాభాలతో నిలిచాయి. సెన్సెక్స్ దాదాపు ఐదు నెలల తదుపరి తిరిగి 62,000 పాయింట్ల మార్క్‌ను అధిగమించింది. 123 పాయింట్లు జమ చేసుకుని 62,028 వద్ద ముగిసింది. ఇంతక్రితం 2022 డిసెంబర్ 12న ఈ స్థాయిలో నిలిచింది. నిఫ్టీ 18 పాయింట్లు పుంజుకుని 18,315 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 61,578 వద్ద కనిష్టాన్ని, 62,111 వద్ద గరిష్టాన్ని తాకింది. నిఫ్టీ సైతం 18,343–18,195 పాయింట్ల మధ్య ఊగిసలాడింది. యూఎస్, చైనా ఆర్థిక గణాంకాలు మందగమన సంకేతాలివ్వడంతో తొలుత ఇన్వెస్టర్లు నిరాశకులోనైనట్లు నిపుణులు పేర్కొన్నారు. తదుపరి తగ్గనున్న ద్రవ్యోల్బణ అంచనాలు సెంటిమెంటుకు బలాన్నిచ్చినట్లు తెలియజేశారు.

బ్లూచిప్స్ డీలా: ఎన్‌ఎస్‌ఈలో ప్రధానంగా బ్యాంకింగ్, ఆటో రంగాలు 0.75% చొప్పున పుంజుకోగా.. మెటల్, మీడియా, ఆయిల్, ఫార్మా 1.9–0.6% మధ్య డీలా పడ్డాయి. నిఫ్టీ దిగ్గజాలలో ఐషర్ 6% జంప్‌చేయగా.. ఎంఅండ్‌ఎం, ఇండస్‌ఇండ్, యాక్సిస్, హెచ్‌యూఎల్, హెచ్‌సీఎల్ టెక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హీరో మోటో, బజాజ్ ఫైనాన్స్, ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ 2–0.5% బలపడ్డాయి. ఇతర బ్లూచిప్స్‌లో హిందాల్కో, బీపీసీఎల్, పవర్‌గ్రిడ్, ఎన్‌టీపీసీ, టాటా స్టీల్, అల్ట్రాటెక్, డాక్టర్ రెడ్డీస్, సిప్లా, అదానీ పోర్ట్స్, నెస్లే, జేఎస్ డబ్ల్యూ, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ 3.6–1% క్షీణించాయి.

చిన్న షేర్లు వీక్

చిన్న షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. బీఎస్‌ఈలో మిడ్ క్యాప్ 0.35 శాతం నీరసించింది. నగదు విభాగంలో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు రూ. 1,014 కోట్లు ఇన్వెస్ట్ చేయగా.. దేశీ ఫండ్స్ రూ. 922 కోట్ల విలువైన స్టాక్స్ విక్రయించాయి. ఇక డాలరుతో మారకంలో రూపాయి స్వల్పంగా 9 పైసలు తగ్గి 82.18 వద్ద ముగిసింది.

పారిశ్రామికోత్పత్తి డౌన్

• మార్చిలో 1.1%; 5 నెలల కనిష్టం
• తయారీ, విద్యుత్.. పేలవ పనితీరు



న్యూఢిల్లీ: దేశీయంగా పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ) వృద్ధి మార్చిలో మందగించింది. విద్యుత్, తయారీ రంగాల పేలవ పనితీరుతో అయిదు నెలల కనిష్టానికి పడిపోయి.. 1.1%గా నమోదైంది. చివరిసారిగా 2022 అక్టోబర్‌లో అత్యంత తక్కువ స్థాయి వృద్ధి నమోదైంది. అప్పట్లో ఐఐపీ 4.1% క్షీణించింది. గతేడాది మార్చిలో ఇది 2.2% కాగా.. ఈ ఏడాది ఫిబ్రవరిలో 5.8%గా ఉంది. జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్‌ఎస్‌వో) డేటా ప్రకారం ...

- విద్యుదుత్పత్తి రంగం 6.1 శాతం వృద్ధి నుండి 1.6 శాతం క్షీణత నమోదు చేసింది.
- తయారీ రంగం వృద్ధి 1.4 శాతం నుంచి 0.5 శాతానికి నెమ్మదించింది.
- మైనింగ్ రంగం ఉత్పత్తి 3.9 శాతం నుంచి 6.8 శాతానికి పెరిగింది.
- క్యాపిటల్ గూడ్స్ విభాగం వృద్ధి 2.4 శాతం నుంచి 8.1 శాతానికి ఎగసింది.
- ప్రైమరీ గూడ్స్ వృద్ధి గత మార్చిలో 5.7% ఉండగా ప్రస్తుతం 3.3%గా నమోదైంది.
- కన్జూమర్ డ్యూరబుల్స్ ఉత్పత్తి మైనస్ 3.1 శాతం నుంచి మైనస్ 8.4 శాతానికి పడిపోయింది. కన్జూమర్ నాన్–డ్యూరబుల్ గూడ్స్ తాజాగా మైనస్ 3.1%కి చేరింది.
- ఇన్‌ఫ్రా/ నిర్మాణ ఉత్పత్తుల వృద్ధి 5.4 శాతంగా ఉంది. గత మార్చిలో ఇది 6.7 శాతం.
- 2022–23 ఆర్థిక సంవత్సరానికి గాను ఐఐపీ వృద్ధి 5.1 శాతానికి పరిమితమైంది. అంతక్రితం ఆర్థిక సంవత్సరంలో ఇది 11.4%.

వేదాంతా లాభం క్షీణత

క్యూ4లో రూ. 3,132 కోట్లు



న్యూఢిల్లీ: డైవర్సిఫైడ్ దిగ్గజం వేదాంతా లిమిటెడ్ గత ఆర్థిక సంవత్సరం(2022–23) చివరి త్రైమాసికంలో నిరుత్సాహకర ఫలితాలు ప్రకటించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జనవరి–మార్చి(క్యూ4)లో నికర లాభం 57 శాతం క్షీణించి రూ. 3,132 కోట్లకు పరిమితమైంది. అంతక్రితం ఏడాది(2021–22) ఇదే కాలంలో రూ. 7,261 కోట్లు ఆర్జించింది. అల్యూమినియం బిజినెస్ తగ్గడం, రైటాఫ్‌లు లాభాలను దెబ్బతీశాయి. అయితే త్రైమాసికవారీగా(క్యూ3) చూస్తే నికర లాభం(రూ. 3,092 కోట్లు) 1 శాతం బలపడింది. అయితే మొత్తం ఆదాయం 5 శాతం క్షీణించి రూ. 37,225 కోట్లను తాకింది. అంతక్రితం క్యూ4లో రూ. 39,342 కోట్ల టర్నోవర్ సాధించింది. జింక్ నుంచి ముడిఇనుము వరకూ కమోడిటీ ధరలు తగ్గడం ఫలితాలను ప్రభావితం చేసింది. వీటికితోడు చమురు, గ్యాస్ బిజినెస్ నుంచి రూ. 1,336 కోట్ల మేర అనుకోని నష్టం వాటిల్లినట్లు కంపెనీ వెల్లడించింది. ఇక గతేడాది కంపెనీ చరిత్రలోనే అత్యధికంగా రూ. 1,45,404 కోట్ల టర్నోవర్ అందుకుంది.

పెట్టుబడులకు సై

గ్రూప్ వ్యవస్థాపకుడు, చైర్మన్ అనిల్ అగర్వాల్ సోదరుడు నవీన్ అగర్వాల్, కుమార్తె ప్రియా అగర్వాల్‌లను బోర్డు ఐదేళ్లపాటు డైరెక్టర్లుగా తిరిగి నియమించినట్లు వేదాంతా పేర్కొంది. చమురు, గ్యాస్ అన్వేషణకు 29.6 కోట్ల డాలర్ల పెట్టుబడి వ్యయాలకూ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలియజేసింది. ఈ ఆర్థిక సంవత్సరం(2023–24) 1.7 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రణాళికలున్నట్లు వెల్లడించింది.

ఫలితాల నేపథ్యంలో వేదాంతా షేరు 2.3 శాతం నీరసించి రూ. 275 వద్ద ముగిసింది.

మండు వేసవి. డీహైడ్రేషన్, తలనొప్పి, చెమట, ఒళ్లు పేలడం వంటి సమస్యలు ఎన్నింటినో మోసుకొస్తుంది. అయితే శతకోటి సమస్యలకు అనంతకోటి ఉపాయాలు అన్నట్లు... కొన్ని చిట్కాలను పాటించడం ద్వారా ఆయా సమస్యల నుంచి తప్పించుకోవచ్చు. అలాంటి వాటిలో ఆహారం ఒకటి. వేసవి కాలంలో ఆరోగ్యకరమైన కొన్ని ఆహార పదార్థాలను డైట్‌లో భాగం చేసుకుంటే అవి శరీరాన్ని చల్లబరుస్తాయి. చర్మాన్ని ఆరోగ్యంగా మారుస్తాయి. అవేంటో చూద్దాం.

ఈ ఫుడ్ సమ్మర్‌కి సో గుడ్!



ఎండా కాలంలో ఎదురయ్యే సమస్యల్లోచర్మం పొడిబారడం ఒకటి. శరీరంలోని నీటి శాతం తగ్గినప్పుడు దాని ప్రభావం చర్మంపై పడుతుంది. ఫలితంగా చర్మం పొడిబారుతుంది. దీన్ని నివారించాలంటే అరారగా మంచినీటిని తాగడం మంచిది.

మజ్జిగ



వేసవి రకరకాల శుభకార్యాలకు కూడా సీజనే. ఆయా శుభకార్యాలకు వెళ్లినప్పుడు మసాలాలూ, వేపుళ్లూ, స్వీట్లూ, పచ్చళ్లతో కడుపునిండా తినేస్తాం. దీంతో గుండెలో మంట, అజీర్తి వంటి ఇబ్బందులు తలెత్తుతాయి. అలాంటప్పుడు కొంచెం ఉప్పు వేసిన పల్చని మజ్జిగ తాగితే హాయిగా ఉంటుంది. మజ్జిగలో ఉండే ప్రోబయోటిక్స్ శరీరాన్ని తేమగా ఉంచడంతోపాటు, రోగనిరోధక శక్తిని పెంచుతాయి. మజ్జిగలోని కాల్షియం, ఇతర విటమిన్ల వల్ల నాడీ వ్యవస్థ పనితీరు బాగుంటుంది.

కొబ్బరి నీళ్లు



శరీరంలోని వేడిని తగ్గించి చల్లదనాన్ని ఇచ్చే అద్భుతమైన లక్షణం కొబ్బరి నీటిలో ఉంది. శరీరంలో సహజ లవణాల్ని కోల్పోయినప్పుడు కలిగే అలసట నుంచి కొబ్బరి నీరు కాపాడుతుంది. నీళ్ల విరేచనాలతో బాధపడే పిల్లలకు డీహైడ్రేషన్ రాకుండా కాపాడే పానీయం కొబ్బరి నీరు.

చెరుకు రసం



చెరకురసంలో ఖనిజలవణాలు అధిక పరిమాణంలో ఉండటం వల్ల నీరసంగా ఉన్నప్పుడు చెరకు రసం తాగగానే తక్షణ శక్తి వస్తుంది. చెరకు రస లో ఉండే పొటాషియం మూత్రాశయ ఇన్ఫెక్షన్లు, మంట వంటి సమస్యలను నివారిస్తుంది. కాల్షియం సమృద్ధిగా ఉండటం వల్ల దంతక్షయం రాదు.

వాల్ నట్స్



గింజల రాజుగా పిలవబడే వాల్‌నట్లలో ఫైబర్, ఒమెగా కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు, నిద్రని రప్పించే ట్రిప్టోఫాన్ మూలకం ఉంటుంది.

అంజీర (అత్తి పండ్లు)



పోషకాలతో పోల్చితే ఆపిల్, ఎండుద్రాక్షల కన్న అంజీరా చాలా మిన్న. పీచు పదార్థం ఎక్కువగా ఉన్న ఈ పండ్ల వల్ల మలబద్ధకం దూరమవుతుంది. చర్మ సమస్యలు రావు. అంతేకాదు, బరువు తగ్గాలనుకునేవారు వీటిని ఆహారంలో భాగం చేసుకోవడం మంచిది.

మామిడి



అధిక శాతం సి విటమిన్, ఏ విటమిన్ కలిగి ఉన్న మామిడిలో పీచు పదార్థాలు రోగనిరోధక శక్తిని పెంచే పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే పొటాషియం చెడు కొవ్వును తగ్గించి రక్తప్రసరణ వేగాన్ని మెరుగుపరుస్తుంది. దాని వల్ల గుండె సంబంధిత ఇబ్బందులు రావు.

నిమ్మ, బత్తాయి, కమలా



సిట్రిక్ జాతి పండ్లయిన నిమ్మ, బత్తాయి, కమలా వంటి వాటిలో విటమిన్ సి, ఐరన్ ఉంటుంది. ఎండాకాలంలో శరీరానికి కావల్సిన శక్తినిచ్చేవి ఇవి ఎండకు, వేడికి శరీరంలోని నీటి శాతం చెమట రూపంలో బయటికి పోతుంది.



సోడియం, మెగ్నీషియం, పొటాషియం, క్లోరిన్, బీటాకెరోటిన్లు, ఆల్కలైన్, విటమిన్–ఏ, విటమిన్ –బి 6, విటమిన్–సి, లెక్టోపిన్ సమృద్ధిగా ఉంటాయి.


తాజా ఆకుకూరలు, కూరగాయలు, కీరదోస, క్యారెట్ తీసుకోవడం వల్ల వేసవి లో వచ్చే ఎలర్జీలు, వాపు, ఇన్ఫెక్షన్లు రాకుండా చూసుకోవచ్చు. మండు వేసవిలోనూ ఆరోగ్యాన్ని పండించుకోవచ్చు.

కొత్తిమీర, పుదీనా



కొత్తిమీర, పుదీనాలు రసం చేసుకొని తాగొచ్చు, బయట పనుల నిమిత్తం ఎండల్లో తిరిగేవారికి కూరల్లో కొత్తిమీర, పుదీనాలు ఎక్కువ మోతాదులో వేస్తే ఇవి శరీరాన్ని వడదెబ్బ నుండి కాపాడుతాయి.

సబ్జా గింజలు



సబ్జా గింజలు నానబెట్టిన నీటిని తాగడం వల్ల జీవక్రియలు చురుగ్గా జరుగుతాయి. శరీర పనితీరుకి ఉపకరించే ఫ్యాటీయాసిడ్స్‌తో పాటు అధికంగా పీచును కలిగి ఉండడం వీటి ప్రత్యేకత. మహిళలకు అవసరమైన ఫోలేట్, నియాసిన్, చర్మాన్ని అందంగా ఉంచే విటమిన్ 'ఇ' సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో పేరుకొన్న వ్యర్థాలను తొలగించి, రక్తాన్ని శుద్ధి చేస్తాయి.

ముంజెలు



వేసవిలో తాటి ముంజెల ప్రత్యేకత చెప్పనక్కర్లేదు. ప్రత్యేకంగా వేసవిలోనే లభించే ఈ ముంజలు రుచిలోనే కాదు పోషకాల్లోనూ ముందే ఉంటాయి.

పుచ్చకాయ

ఎండాకాలంలో పుచ్చపండు తినడం వల్ల ఎంతో మేలు జరుగుతుంది. వేసవి తాపాన్ని, దాహార్తిని తీర్చేందుకు ఎంతో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా శరీరంలో ద్రవాల పరిమాణం తగ్గిపోకుండా ఉండేందుకు పుచ్చకాయ ఎంతగానో ఉపయోగ పడుతుంది. ఇందులో విటమిన్లు, పోషకాలు పుష్కలం. వ్యాధి నిరోధక శక్తి పెంచే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ 'బి', కాల్షియం,


అరటి, సపోటా, దానిమ్మ, ద్రాక్ష



ఎండాకాలం అయితే తక్షణశక్తి కోసం అరటిని ఆశ్రయించాల్సిందే. వేసవి కాలంలో దాహం ఎక్కువగా ఉంటుంది. దాహర్తిని తీర్చేందుకు సపోటా మంచి ఫలం. పోషకాలతో పాటు జీర్ణక్రియ సామర్థ్యాన్ని కూడా పెంచుతుంది. వడదెబ్బ నుంచి రక్షిస్తూ, అందాన్ని కాపాడే పండు దానిమ్మ. ఇందులో పీచు పదార్థాలు కూడా ఎక్కువే.

లైఫ్@360

హై బీపీని అదుపులో ఉంచే యోగం



అధిక రక్తపోటు ఉన్న రోగులకు గుండె జబ్బులు, స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఎక్కువ పవర్ ఉన్న మందులను వైద్యులు ప్రిస్క్రైబ్ చేస్తుంటారు. అయితే వాటివల్ల కొన్ని సైడ్ ఎఫెక్టులు తప్పవు. అలా కాకుండా కొన్ని రకాల యోగాసనాలను వేయడం ద్వారా అధిక రక్తపోటు అదుపులోకి వస్తుందని యోగనిపుణులు చెబుతున్నారు. అవేమిటో చూద్దాం.

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం , క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల అధిక రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. అనేక ఆరోగ్య సమస్యలను అధిగమించడానికి యోగా అనేది ఫిట్‌గా ఉండటానికి ఒక పురాతన మార్గం. యోగా అధిక రక్తపోటును నియంత్రించడంతోపాటు ఒత్తిడిని దూరం చేస్తుంది. ఏ యోగాసనాలు అధిక రక్తపోటును నియంత్రించగలవో తెలుసుకుందాం.

1. బాలాసన... అధిక రక్తపోటు ఉన్న రోగులకు బాలాసన భంగిమ ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది అనేక ఆరోగ్య సమస్యల నుండి మీకు ఉపశమనం కలిగిస్తుంది. ఇది అధిక రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఈ ఆసనం ఒత్తిడిని తగ్గిస్తుంది ,శరీరం అంతటా రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఈ ఆసనం మెడ, భుజాల నుండి ఒత్తిడిని తగ్గిస్తుంది.

2. సుఖాసనం... శ్వాసను నియంత్రించడం ఇందులో చాలా ముఖ్యమైన ప్రక్రియ. ఈ ముద్ర మీ మనస్సును ప్రశాంతపరుస్తుంది. ఒత్తిడిని తగ్గించడం ద్వారా అధిక రక్తపోటును తగ్గిస్తుంది. ప్రశాంతమైన మనస్సు మంచి ఆరోగ్యాన్నిస్తుంది.

3. శవాసనం... ఈ భంగిమ పూర్తి విశ్రాంతి కోసం. సులభమైన ఆసనాలలో ఇది ఒకటి. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. శవాసనం మనస్సును ప్రశాంతపరుస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది, శరీరానికి విశ్రాంతినిస్తుంది, తలనొప్పి, అలసట, నిద్రలేమిని తగ్గించడం ద్వారా అధిక రక్తపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

4. భుజంగాసన... భుజంగం అంటే పాము. తలను పాము పడగలా పైకి ఎత్తి, శరీరాన్ని సాగదీయడమే భుజంగాసనం. ఇది రక్త ప్రసరణను, ఆక్సిజన్‌ను మెరుగుపరుస్తుంది. ఈ భంగిమ ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. దీంతో శరీరంలో ఫ్లెక్సిబిలిటీ వస్తుంది. ఇది ఆస్తమా రోగులకు కూడా ప్రయోజనకరం.

యోగా ప్రధానంగా ఒత్తిడిని తగ్గించడం ద్వారా రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఆసనాలే కాకుండా ప్రాణాయామం కూడా చాలా ఉపయోగపడుతుంది. ఇది హైపర్ గ్లైసీమియా, అధిక రక్తపోటుకు ప్రధాన కారణాలలో ఒకటి. కపల్‌భతి ఇన్సులిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది.

తిన్న తర్వాత ఇలా చేయొద్దు!



మన అలవాట్లలో కొన్ని మన ఆరోగ్యానికి దగ్గరి సంబంధం కలిగి ఉంటాయి. ఆ అలవాట్లే మన ఆరోగ్యాన్ని క్షీణింపజేస్తాయి. మనం తిన్న తర్వాత అలవాటుగా చేసే కొన్ని పనులు ఆరోగ్యానికి హానికరం. అందుకే భోజనం చేసిన వెంటనే చేయకూడని కొన్ని పనుల గురించి తెలుసుకుందాం.

టీ, కాఫీ: తిన్న వెంటనే టీ, కాఫీలు తాగే అలవాటు చాలా మందికి ఉంటుంది. అయితే భోజనం చేసిన తర్వాత టీ, కాఫీలు తాగడం ఆరోగ్యానికి హానికరం. ఎందుకంటే ఇది మీ ఆహారం నుండి పోషకాలను గ్రహించడాన్ని నిరోధిస్తుంది.

స్నానం: భోజనం చేసిన తర్వాత స్నానం చేయకూడదు. తిన్న తర్వాత స్నానం చేయడం వల్ల శరీర ఉష్ణోగ్రత మారుతుంది. దీనితో పాటు జీర్ణక్రియ కూడా దెబ్బతింటుంది. ఇది మీ ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు.

నిద్ర: కొందరికి భోజనం చేసిన వెంటనే నిద్ర వస్తుంది. అదే సమయంలో కొంతమంది విశ్రాంతి కోసం భోజనం తర్వాత నిద్రపోతారు. అయితే, అలా చేయడం వల్ల మీ ఆరోగ్యానికి హాని కలుగుతుంది. తిన్న తర్వాత నిద్రపోవడం మీ జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతుంది. ఇది తీవ్రమైన గుండెల్లో మంటకు కూడా కారణం కావచ్చు.

వ్యాయామం: కొందరు తిన్న వెంటనే వ్యాయామం చేస్తుంటారు. ఈ అలవాటును వెంటనే మార్చుకోవాలి. మీరు తిన్న వెంటనే వ్యాయామం చేయడం వల్ల అజీర్ణం ఏర్పడుతుంది. ఇది వికారం, వాంతులు, కడుపు నొప్పి మొదలైన వాటికి కారణమవుతుంది.

పండ్లు: భోజనం చేయగానే పండ్లు తినడం వల్ల ఆహారం నుంచి శరీరం తనకు కావలసిన పోషకాలను గ్రహించలేదు. దీనివల్ల అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

మన అలవాట్లలో కొన్ని మార్పులు చేసుకోవడం వల్ల ఆరోగ్యం బాగుంటుందంటే మంచిదే కదా..!



రన్నరప్ నైశిక్ రెడ్డి జోడీ

అఖిల భారత టెన్నిస్ సంఘం (ఏఐటీఏ) జాతీయ అండర్-18 ర్యాంకింగ్ సిరీస్ టోర్నీలో జి.నైశిక్ రెడ్డి (తెలంగాణ)-ప్రణవ్ కొరాడె (మహారాష్ట్ర) జోడీ రన్నరప్‌గా నిలిచింది. బాంబే జింఖానా క్లబ్‌లో శుక్రవారం జరిగిన బాలుర డబుల్స్ ఫైనల్లో నైశిక్ రెడ్డి-ప్రణవ్ ద్వయం 4-6, 2-6తో శ్రీనికేత్ కన్నన్ (కర్ణాటక)-ఒమర్ సుమర్ (మహారాష్ట్ర) జంట చేతిలో ఓడి పోయింది. నైశిక్ రెడ్డి ప్రస్తుతం బెంగళూరులోని పడుకోన్-ద్రవిడ్ సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఎక్స్ లెన్స్‌లో అమెరికాకు చెందిన కోచ్ సీజర్ మొరాలెస్ వద్ద శిక్షణ తీసుకుంటున్నాడు.

కీలకపోరుకు సన్‌రైజర్స్ సిద్ధం

ఐపీఎల్‌లో ప్లే ఆఫ్ దశకు అర్హత సాధించే అవకాశాలను సజీవంగా నిలబెట్టుకునేందుకు ఉప్పల్ స్టేడియంలో నేడు జరిగే కీలక మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడనుంది. మార్క్‌రమ్ సారథ్యంలోని సన్‌రైజర్స్ ఈ సీజన్‌లో నిలకడలేని ఆటతీరుతో అభిమానులను నిరాశపరిచింది. ఉప్పల్ స్టేడియంలో ఐదు మ్యాచ్‌లు ఆడిన సన్‌రైజర్స్ కేవలం ఒక మ్యాచ్‌లో మాత్రమే గెలిచింది.



‘శత’క్కొట్టిన సూర్య...


సూర్యకుమార్

- 49 బంతుల్లో 11 ఫోర్లు, 6 సిక్స్‌లతో 103 నాటౌట్
- గుజరాత్‌పై ముంబై విజయం
- రషీద్ ఖాన్ ఆల్‌రౌండ్ ప్రదర్శన వృథా

ముంబై: సొంత మైదానంలో ముంబై ఇండియన్స్ మరోసారి గర్జించింది. వరుసగా మూడో మ్యాచ్‌లోనూ 200 పైచిలుకు పరుగులు నమోదు చేసింది. దాంతో ఐపీఎల్ డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటాన్స్‌తో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో ముంబై 27 పరుగులతో నెగ్గి ప్లే ఆఫ్ దశకు చేరువైంది.

ముందుగా ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 218 పరుగులు చేసింది. ఇషాన్ కిషన్ (20 బంతుల్లో 31; 4 ఫోర్లు, 1 సిక్స్), రోహిత్ శర్మ (18 బంతుల్లో 29; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు. ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’ సూర్యకుమార్ యాదవ్ (49 బంతుల్లో 103 నాటౌట్; 11 ఫోర్లు, 6 సిక్స్‌లు) గుజరాత్ బౌలర్ల భరతం పట్టి అజేయ సెంచరీతో మెరిశాడు. చివర్లో విష్ణు వినోద్ (20 బంతుల్లో 30; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) ధాటిగా ఆడాడు. గుజరాత్ స్పిన్నర్ రషీద్ ఖాన్ 30 పరుగులిచ్చి 4 వికెట్లు తీశాడు. అనంతరం 219 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 191 పరుగులు చేసి ఓడిపోయింది. 103 పరుగులకే 8 వికెట్లు కోల్పోయిన గుజరాత్ విజయంపై ఆశలు వదులుకుంది. ఈ దశలో రషీద్ ఖాన్ (32 బంతుల్లో 79 నాటౌట్; 3 ఫోర్లు, 10 సిక్స్‌లు) విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు.

టాస్ గెలిచిన గుజరాత్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా బౌలింగ్ ఎంచుకోగా... ముంబై ఓపెనర్లు ఇషాన్ కిషన్, రోహిత్ దూకుడుగా ఆడారు. పవర్‌ప్లే ముగిసే సరికి ముంబై 61/0తో ఉంది. పవర్‌ప్లే తర్వాత రషీద్ ఖాన్ తన తొలి ఓవర్ తొలి బంతికి రోహిత్‌ను, ఐదో బంతికి ఇషాన్ కిషన్‌ను అవుట్ చేశాడు. దాంతో ముంబై తడబడింది. అనంతరం రషీద్ తన రెండో ఓవర్లో చివరి బంతికి వధేరా (7 బంతుల్లో 15; 1 ఫోర్, 1 సిక్స్)ను బౌల్డ్ చేశాడు. ఈ దశలో సూర్యకుమార్, విష్ణు వినోద్ ముంబై ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. సూర్య నెమ్మదిగా జోరు పెంచి 32 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. విష్ణు, డేవిడ్ (5) వెంటవెంటనే అవుటైనా మరోవైపు సూర్య హడలెత్తించాడు. మోహిత్ వేసిన ఇన్నింగ్స్ 18వ ఓవర్లో సూర్య 4,4,6,2,4తో 20 పరుగులు... షమీ వేసిన 19వ ఓవర్లో 6,4,4తో సూర్య సెంచరీకి చేరువయ్యాడు. జోసెఫ్ వేసిన చివరి ఓవర్ చివరి బంతిని సిక్స్‌గా మలిచి సూర్య సెంచరీ పూర్తి చేసుకున్నాడు.

ఐపీఎల్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	ర	పా	నె.ర.
గుజరాత్	12	8	4	0	16	0.761
చెన్నై	12	7	4	1	15	0.493
ముంబై	12	7	5	0	14	-0.117
రాజస్తాన్	12	6	6	0	12	0.633
లక్నో	11	5	5	1	11	0.294
బెంగళూరు	11	5	6	0	10	-0.345
కోల్‌కతా	12	5	7	0	10	-0.357
పంజాబ్	11	5	6	0	10	-0.441
హైదరాబాద్	10	4	6	0	8	-0.472
ఢిల్లీ	11	4	7	0	8	-0.605

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, ర-రద్దు పా-పాయింట్లు, నె.ర.-నెట్ రన్‌రేట్

ఐపీఎల్‌లో నేడు

హైదరాబాద్ x లక్నో (మ. గం. 3:30 నుంచి)
ఢిల్లీ x పంజాబ్ (రాత్రి గం. 7:30 నుంచి)
స్టార్ స్పోర్ట్స్, జియో సినిమాలో ప్రత్యక్ష ప్రసారం

స్కోరు వివరాలు

ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్: ఇషాన్ (ఎల్బీడబ్ల్యూ) (బి) రషీద్ 31; రోహిత్ (సి) తెవాటియా (బి) రషీద్ 29; సూర్యకుమార్ యాదవ్ (నాటౌట్) 103; వధేరా (బి) రషీద్ 15; విష్ణు వినోద్ (సి) మనోహర్ (బి) మోహిత్ 30; టిమ్ డేవిడ్ (సి అండ్ బి) రషీద్ 5; గ్రీన్ (నాటౌట్) 3; ఎక్స్‌ట్రాలు 2; **మొత్తం (20 ఓవర్లలో 5 వికెట్లకు) 218. వికెట్ల పతనం:** 1-61, 2-66, 3-88, 4-153, 5-164. **బౌలింగ్:** షమీ 4-0-53-0, మోహిత్ శర్మ 4-0-43-1, రషీద్ ఖాన్ 4-0-30-4, నూర్ అహ్మద్ 4-0-38-0, అల్జారి జోసెఫ్ 4-0- 52-0. **గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్:** సాహా (ఎల్బీడబ్ల్యూ) (బి) మధ్వాల్ 2; గిల్ (బి) మధ్వాల్ 6; హార్దిక్ పాండ్యా (సి) ఇషాన్ (బి) బెహ్రన్‌డార్ఫ్ 4; విజయ్ శంకర్ (బి) చావ్లా 29; మిల్లర్ (ఎల్బీడబ్ల్యూ) (బి) మధ్వాల్ 41; మనోహర్ (బి) కార్తికేయ 2; తెవాటియా (సి) గ్రీన్ (బి) చావ్లా 14; రషీద్ ఖాన్ (నాటౌట్) 79; నూర్ అహ్మద్ (బి) కార్తికేయ 1; అల్జారి జోసెఫ్ (నాటౌట్) 7; ఎక్స్‌ట్రాలు 6; **మొత్తం (20 ఓవర్లలో 8 వికెట్లకు) 191. వికెట్ల పతనం:** 1-7, 2-12, 3-26, 4-48, 5-55, 6-100, 7-100, 8-103. **బౌలింగ్:** బెహ్రన్‌డార్ఫ్ 4-0-37-1, ఆకాశ్ మధ్వాల్ 4-0-31-3, క్రిస్ జోర్డాన్ 4-0-34-0, పీయూష్ చావ్లా 4-0-36-2, కుమార్ కార్తికేయ 3-0-37-2, గ్రీన్ 1-0-13-0.



కాంస్యాలతో ముగించారు...

- సెమీస్‌లో పోరాడి ఓడిన దీపక్, నిశాంత్ దేవ్
- గాయంతో ప్రత్యర్థికి ‘వాకోవర్’ ఇచ్చిన హుసాముద్దీన్


దీపక్


హుసాముద్దీన్


నిశాంత్ దేవ్

తాష్కెంట్: ప్రపంచ పురుషుల బాక్సింగ్ చాంపియన్‌షిప్‌ను భారత్ మూడు కాంస్య పతకాలతో ముగించింది. ఈ టోర్నీ చరిత్రలో భారత్‌కిదే అత్యుత్తమ ప్రదర్శన. శుక్రవారం జరిగిన మూడు సెమీఫైనల్స్‌లో భారత్‌కు నిరాశే ఎదురైంది. హరియాణాకు చెందిన దీపక్ భోరియా (51 కేజీలు), నిశాంత్ దేవ్ (71 కేజీలు) తమ శక్తినంతా ధారపోసి పోరాడినా ఫలితం లేకపోగా... మోకాలి గాయం కారణంగా తెలంగాణ బాక్సర్ హుసాముద్దీన్ (57 కేజీలు) జట్టు వైద్య బృందం సలహా మేరకు రింగ్‌లోకి దిగకుండానే ప్రత్యర్థికి ‘వాకోవర్’ ఇచ్చాడు. గతంలో రెండుసార్లు ప్రపంచ చాంపియన్‌షిప్‌లో కాంస్య పతకాలు నెగ్గిన ఫ్రాన్స్ బాక్సర్ బిలాల్ బెనామాతో జరిగిన సెమీఫైనల్లో దీపక్ 3-4తో ఓడిపోయాడు. మూడు రౌండ్లలో ఇద్దరూ హోరాహోరీగా తలపడ్డారు. దీపక్ పంచ్‌ల ధాటికి ఒకసారి రిఫరీ బెనామాకు కౌంట్‌బ్యాక్ ఇచ్చారు. ఇద్దరూ నువ్వా నేనా అన్నట్లు పోరాడటంతో నిర్ణీత మూడు రౌండ్ల తర్వాత రిఫరీలు బౌట్‌ను సమీక్షించి చివరకు బెనామా పైచేయి సాధించినట్లు తేల్చారు. ఆసియా చాంపియన్ అస్లాన్‌బెక్ షిమ్‌బెర్గనోవ్ (కజకిస్తాన్)తో జరిగిన సెమీఫైనల్లో నిశాంత్ దేవ్ 2-5తో ఓటమి చవిచూశాడు. అస్లాన్‌బెక్‌పై నిశాంత్ లెఫ్ట్, రైట్ క్రాస్ పంచ్‌లతో విరుచుకుపడినా వీటిలో కచ్చితత్వం లేకపోవడంతో చివరకు కజకిస్తాన్ బాక్సర్‌దే పైచేయి అయింది. సైడెల్ హోర్టా (క్యూబా)తో తలపడాల్సిన నిజామాబాద్ బాక్సర్ హుసాముద్దీన్ మోకాలి గాయం కారణంగా బరిలోకి దిగలేకపోయాడు. దియాజ్ ఇబనెజ్ (బల్గేరియా)తో జరిగిన క్వార్టర్ ఫైనల్ బౌట్‌లో హుసాముద్దీన్ మోకాలికి గాయమైంది. త్వరలోనే ఆసియా క్రీడలు ఉండటం... ఈ క్రీడలు పారిస్ ఒలింపిక్స్‌కు క్వాలిఫయింగ్ టోర్నీగా కూడా ఉండటంతో భారత బాక్సింగ్ వైద్య బృందం హుసాముద్దీన్ గాయం తీవ్రత పెరగకూడదనే ఉద్దేశంతో బరిలో దిగవద్దని సలహా ఇచ్చింది. దాంతో హుసాముద్దీన్ రింగ్‌లోకి దిగలేదు.

10 ప్రపంచ పురుషుల బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత్ గెలిచిన మొత్తం పతకాల సంఖ్య. అమిత్ పంఘాల్ (2019) రజతం సాధించాడు. విజేందర్ (2009), వికాస్ కృషన్ (2011), శివ థాపా (2015), గౌరవ్ బిధూరి (2017), మనీశ్ కౌశిక్ (2019), ఆకాశ్ కుమార్ (2021), హుసాముద్దీన్, దీపక్, నిశాంత్ దేవ్ (2023) కాంస్య పతకాలు గెలిచారు.

బ్రిజ్‌భూషణ్‌ను విచారించిన పోలీసులు

- మూడు గంటలపాటు ప్రశ్నించిన ఢిల్లీ పోలీసుల ప్రత్యేక బృందం
- కేసును ఈనెల 27కు వాయిదా వేసిన ఢిల్లీ కోర్టు



న్యూఢిల్లీ: పలువురు మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ సింగ్ పోలీసుల విచారణకు హాజరయ్యాడు. కేసు తీవ్రత దృష్ట్యా ఢిల్లీ పోలీసులు పది మందితో ప్రత్యేక పరిశోధన బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. ఈ బృందంలో నలుగురు మహిళా పోలీసు అధికారిణులు కూడా ఉన్నారు. గత నెలలో బ్రిజ్‌భూషణ్‌పై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. విచారణకు హాజరుకావాలని ఇటీవల బ్రిజ్‌భూషణ్‌కు నోటీసులు జారీ చేయగా... గురువారం ఆయన హాజరయ్యారని... ‘సిట్’ మూడు గంటలపాటు ఆయనను ప్రశ్నించిందని ఢిల్లీ పోలీసు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఈ సందర్భంగా తనపై వచ్చిన ఆరోపణలు నిరాధారమని, ఉద్దేశపూర్వకంగా తనను ఇరికిస్తున్నారని బ్రిజ్‌భూషణ్ సమాధానం ఇచ్చినట్లు ఆ పోలీసు అధికారి తెలిపారు. ఇప్పటికే 30 మంది సాక్షుల నుంచి వాంగ్మూలాలు తీసుకున్నామని, ఈ కేసుకు సంబంధించి ముున్ముందు కూడా బ్రిజ్‌భూషణ్‌ను విచారణ కోసం పిలుస్తామన్నారు. మరిన్ని ఆధారాలు సేకరించేందుకు ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, కర్ణాటక, హరియాణా రాష్ట్రాలకు ఢిల్లీ పోలీసులు ప్రత్యేక బృందాలు వెళ్లినట్లు ఆ పోలీసు అధికారి వివరించారు. ఇప్పటికైతే మేజిస్ట్రేట్ ఎదుట మైనర్ రెజ్లర్ వాంగ్మూలాన్ని తీసుకున్నామని... త్వరలోనే మరో ఆరుగురు మహిళా రెజ్లర్ల స్టేట్‌మెంట్‌ను కూడా మేజిస్ట్రేట్ సమక్షంలో నమోదు చేస్తామని ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఈ కేసు విచారణ నిమిత్తం ‘సిట్’ ఏర్పాటు చేశామని అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ హర్జీత్‌సింగ్ జస్పాల్‌కు శుక్రవారం ఢిల్లీ పోలీసులు నివేదిక సమర్పించగా.. తదుపరి విచారణను ఈనెల 27కు వాయిదా వేశారు.

రజతాలు నెగ్గిన హృదయ్, నాన్సీ





బకూ (అజర్‌బైజాన్): ప్రపంచకప్ షూటింగ్ టోర్నమెంట్‌లో భారత్ ఖాతాలో మరో రెండు పతకాలు చేరాయి. శుక్రవారం జరిగిన పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత ఈవెంట్‌లో భారత షూటర్ హృదయ్ హజారికా... మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత ఈవెంట్‌లో నాన్సీ రజత పతకాలు సాధించారు. ఫైనల్లో హృదయ్ 251.9 పాయింట్లు స్కోరు చేసి రెండో స్థానంలో నిలిచాడు. హరియాణకు చెందిన 19 ఏళ్ల నాన్సీ ఫైనల్లో నాన్సీ 253.3 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. ఈ టోర్నీలో భారత్ ఒక స్వర్ణం, రెండు రజతాలు, ఒక కాంస్యంతో కలిపి మొత్తం నాలుగు పతకాలతో రెండో స్థానంలో ఉంది.

సినిమా

నా సినిమాల్లో దేశభక్తి అలా కుదురుతోంది!

- సంకల్ప్ రెడ్డి

‘‘ఇండియన్ ఇంటెలిజెన్సీ బ్యూరో ప్రతినిధులు పాకిస్తాన్ వెళ్లి అక్కడ ఓ స్పై ఆపరేషన్‌ను సక్సెస్‌ఫుల్‌గా ఎగ్జిక్యూట్ చేశారు. ఈ మిషన్ సక్సెస్‌ఫుల్ కావడం వల్ల వేలాదిమంది భారతీయుల ప్రాణాలు రక్షించబడ్డాయి. ఈ మిషన్ తాలూకు విషయాలను తెలుసుకోవాలంటే ‘ఐబీ 71’ సినిమా చూడాలి. ఓ చారిత్రాత్మక ఘటనతో తీసిన ఈ చిత్రంలో దేశభక్తి తాలూకు మూమెంట్స్ ఉంటాయి’’ అన్నారు దర్శకుడు సంకల్ప్‌రెడ్డి. విద్యుత్ జమాల్ హీరోగా నటించి, నిర్మించిన హిందీ థ్రిల్లర్ ‘ఐబీ 71’. అనుపమ్ ఖేర్ కీలక పాత్రలో నటించిన ఈ సినిమాకు సంకల్ప్‌రెడ్డి దర్శకత్వం



వహించారు. ఈ చిత్రం ఈ శుక్రవారం విడుదలైంది. ఈ సందర్భంగా సంకల్ప్‌మాట్లాడుతూ– ‘‘ఘాజీ’ ఇన్సిడెంట్‌కు ముందు కశ్మీర్‌లో జరిగిన ఓ ఘటన ఆధారంగా తీసిన చిత్రమే ‘ఐబీ 71’. ‘ఘాజీ’, ‘రాజీ’, ఇప్పుడు ఈ ‘ఐబీ 71’.. ఇవన్నీ ఇండియా–పాకిస్తాన్ (1971) యుద్ధానికి ముందు జరిగిన ఘటనల నేపథ్యంలో వచ్చిన సినిమాలు. ఈ ఘటల తాలుకూ విషయాలు అప్పట్లో న్యూస్‌పేపర్స్‌లో ప్రచురితమయ్యాయి. ఆ సమాచారం ఆధారంగా, కొత్తమంది వ్యక్తుల ద్వారా కొన్ని కొత్త విషయాలు తెలిశాయి. ‘ఘాజీ’, ‘అంతరిక్షం’, ఇప్పుడు ‘ఐబీ 71’ కథల్లో భాగంగానే దేశభక్తి అంశం మిళితమై ఉంది. అంతేకానీ ప్రత్యేకంగా దేశభక్తి నేపథ్యాల్లో చేయాలని నేనే సినిమాలు చేయలేదు. అలా కుదురుతోంది.. అంతే. బహుశా అంతర్లీనంగా నాలో ఉన్న దేశభక్తి ఓ కారణమేమో! హిందీలో నాకు ‘ఐబీ 71’ తొలి సినిమా. తెలుగులో నా తొలి సినిమా ‘ఘాజీ’ అండర్‌వాటర్ బ్యాక్‌డ్రాప్, రెండో సినిమా ‘అంతరిక్షం’ స్పేస్ బ్యాక్‌డ్రాప్‌లో ఉంటాయి. ‘ఐబీ 71’ బ్యాక్‌డ్రాప్ ఆకాశం. అలాగే భూమి, నిప్పుల బ్యాక్‌డ్రాప్‌లో కూడా సినిమాలు చేయాలని ఉంది’’ అని అన్నారు.


● రష్మిక ● కీర్తి సురేశ్ ● నయనతార

లేడీ ఇన్ లీడ్

సాధారణంగా నాయకులు కథలను నడిపిస్తారు.. ఆ కథల్లో నాయికలు ఆటాపాటలకు పరిమితం అవుతారు. కొన్నిసార్లు నాయికలే కథలను నడిపిస్తారు. ఆ కథల్లో ఆటాపాటలు కాదు.. ఫైట్లు ఎక్కువ ఉంటాయి. నాయికలు పవర్‌ఫుల్‌గా కనిపిస్తారు. ఇప్పుడు కొందరు కథానాయికలు లీడ్ రోల్స్‌లో నటిస్తున్న లేడీ ఓరియంటెడ్ చిత్రాల గురించి తెలుసుకుందాం.

లేడీ సూపర్ స్టార్ @ 75

స్టార్ హీరోల సరసన రెగ్యులర్ కమర్షియల్ చిత్రాల్లో నటిస్తూ మరోవైపు హీరోయిన్ ఓరియంటెడ్ మూవీస్‌తో లేడీ సూపర్ స్టార్‌గా పేరు తెచ్చుకున్నారు నయనతార. ఎక్కువగా లేడీ ఓరియంటెడ్ సినిమాలపైనే దృష్టి సారిస్తుంటారామె. అందులో భాగంగా ప్రస్తుతం నూతన దర్శకుడు నీలేష్ కృష్ణతో ఓ మూవీ చేస్తున్నారామె. నయనతార కెరీర్‌లో ఇది 75వ చిత్రం. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా సాగే ఈ సినిమా ప్రేక్షకులకు ఓ సందేశం కూడా ఇవ్వనుంది. ఇప్పటివరకూ నయనతార నటించిన చిత్రాల్లోకెల్లా భారీ బడ్జెట్‌తో ఈ మూవీ రూపొందుతోంది.

నాలుగు లీడ్ రోల్స్‌లో...

తెలుగు, తమిళ భాషల్లో అరడజనుకుపైగా సినిమాలతో బిజీ బిజీగా ఉన్నారు హన్సిక. వాటిల్లో నాలుగు చిత్రాల్లో లీడ్ రోల్స్ చేస్తున్నారీ బ్యూటీ. తెలుగులో ఆమె నటించిన ‘105 మినిట్స్’ (రాజు దుస్సా దర్శకుడు), ‘మై నేమ్ ఈజ్ శృతి’ (శ్రీనివాస్ ఓంకార్ డైరెక్టర్) సినిమాలు విడుదలకు సిద్ధమవుతున్నాయి. అటు తమిళంలో జేఎం రాజా శరవణన్ దర్శకత్వంలో ‘రౌడీ బేబీ’, ఇగోర్ డైరెక్షన్‌లో ‘మాన్’ అనే సినిమాలు చేస్తున్నారు హన్సిక.


● ‘నేనేనా’లో రెజీనా


● ‘రౌడీ బేబీ’లో హన్సిక

నేనేనా..

హీరోయిన్ రెజీనా పురావస్తు శాస్త్రవేత్తగా లీడ్ రోల్‌లో నటించిన చిత్రం ‘నేనేనా’. కార్తీక్ రాజు దర్శకత్వంలో రాజశేఖర్ వర్మ నిర్మించిన ఈ చిత్రం తెలుగు, తమిళ (తమిళంలో ‘సూర్పనగై’) భాషల్లో విడుదల కానుంది. ఈ మిస్టరీ థ్రిల్లర్‌లో రెజీనా ఒక హత్య కేసు విచారణ చేస్తుండగా అది దాదాపు వందేళ్ల క్రితం జరిగిన ఘటన అని తెలుస్తుంది. 1920, ప్రస్తుతం.. ఇలా రెండు కాలాల్లో సాగే ఈ సినిమా రిలీజ్‌కి రెడీ అవుతోంది.

రెండు చిత్రాల్లో..

ఓ వైపు కమర్షియల్ సినిమాల్లో నటిస్తున్న కీర్తి సురేశ్ మరోవైపు ఫీమేల్ సెంట్రిక్ ఫిలిమ్స్‌కి గ్రీన్‌సిగ్నల్ ఇస్తున్నారు. ప్రస్తుతం ఆమె తమిళంలో ‘రఘు తాత’, ‘రివాల్వర్ రీటా’ అనే చిత్రాల్లో లీడ్ రోల్స్ చేస్తున్నారు. సుమన్ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ‘రఘు తాత’ చిత్రంతో హోంబలే ఫిలింస్ (కేజీఎఫ్, కేజీఎఫ్ 2, కాంతార) తమిళంలో అడుగు పెడుతోంది. ఈ చిత్రంలో విప్లవ భావాలున్న అమ్మాయి పాత్రలో కీర్తి నటిస్తున్నారు. అదే విధంగా కీర్తి లీడ్ రోల్ చేస్తున్న మరో చిత్రం ‘రివాల్వర్ రీటా’. కె. చంద్రు దర్శకత్వంలో కామెడీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం తెలుగులోనూ విడుదలయ్యే చాన్స్ ఉంది.

రెయిన్‌బోలో కొత్తగా...

దక్షిణాదిలోని స్టార్ హీరోయిన్లలో ఒకరిగా దూసుకెళుతున్న రష్మికా మందన్న తొలిసారి ‘రెయిన్‌బో’ అనే లేడీ ఓరియంటెడ్ సినిమా చేస్తున్నారు. ఈ చిత్రం ద్వారా శాంత రూబన్ దర్శకునిగా పరిచయమవుతున్నారు. రొమాంటిక్ ఫ్యాంటసీ నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమాలో రష్మికకు జోడీగా దేవ్ మోహన్ నటిస్తున్నారు. ఇందులో రష్మిక వినూత్న పాత్రలో కనిపిస్తారు.

ప్రేక్షకులకు ఈ సినిమా ఓ మంచి బహుమతి

- గౌతమి



‘‘సినిమా నా ఫస్ట్ లవ్. అందుకే నటిగా మాత్రమే కాకుండా సినిమాకి సంబంధించిన పలు విభాగాల్లో పని చేశాను. ఇప్పుడు ఫిల్మ్ మేకింగ్ మరింత ఆసక్తికరంగా ఉంది. నేర్చుకోవడానికి చాలా ఉంది. నటిగా షూటింగ్స్‌ని ఎంజాయ్ చేయగలుగుతున్నాను కాబట్టే ఇంకా ఇండస్ట్రీలో కొనసాగుతున్నాను. ఇందుకు సంతోషంగా ఉంది. ఒక రకంగా గర్వపడుతున్నాను కూడా’’ అన్నారు గౌతమి. సంతోష్ శోభన్, మాళవికా నాయర్ జంటగా నందినీ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన చిత్రం ‘అన్నీ మంచి శకునములే’. స్వప్న సినిమాస్, మిత్ర విందా మూవీస్ పతాకాలపై ప్రియాంకా దత్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 18న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో గౌతమి మాట్లాడుతూ– ‘‘అన్నీ మంచి..’లో ఫ్యామిలీని బ్యాలెన్స్ చేసే మీనాక్షీ పాత్ర చేశాను. ఓ డ్రీమ్ మదర్, వైఫ్, ఫ్రెండ్ ఎలా ఉండాలని కోరుకుంటారో అలా ఉంటుంది మీనాక్షీ పాత్ర. నా కెరీర్ తొలినాళ్లలో నేను రాజేంద్రప్రసాద్‌గారితో యాక్ట్ చేశాను. ఇప్పుడు ఈ సినిమాలో కలిసి నటించాను. నటన పట్ల ఆయన అంకితభావం సూపర్. వీకే నరేశ్, ‘షావుకారు’ జానకి, ఊర్వశి.. ఇలా అందరూ ఓకే సినిమాలో నటించడం చాలా సంతోషంగా ఉంది. అసలు.. ఇంతమంది మంచి నటీనటులను దర్శకురాలు నందినీ, నిర్మాతలు స్వప్న, ప్రియాంకాగార్లు ఓ చోటకు చేర్చి సినిమా చేయడం అద్భుతం. ప్రేక్షకులకు ఈ సినిమా మర్చిపోలేని బహుమతి. స్వీయనియంత్రణ ఉన్న దర్శకురాలు నందిని. మంచి నిర్మాతలకు ఉండాల్సిన లక్షణాలు ప్రియాంక, స్వప్నగార్లలో ఉన్నాయి. ప్రస్తుతం బోయపాటిగారి సినిమాలో నటిస్తున్నాను. రెండు వెబ్ సిరీస్‌లు చేస్తున్నాను’’ అన్నారు. ఇంకా మాట్లాడుతూ–‘‘మా అమ్మాయి ఫిల్మ్ మేకింగ్ చదువుతోంది. తనకు కెమెరా వెనక ఉండటం ఇష్టం’’ అని చెప్పారు గౌతమి.

స్టూడెంట్ రెడీ


● బెల్లంకొండ గణేశ్

స్టూడెంట్‌గా థియేటర్స్‌కు వచ్చేందుకు రెడీ అవుతున్నాడు బెల్లకొండ గణేశ్. రాఖీ ఉప్పలపాటి దర్శకత్వంలో బెల్లకొండ గణేశ్ హీరోగా ‘నాంది’ సతీష్ వర్మ నిర్మించిన చిత్రం ‘నేను స్టూడెంట్ సార్!’. ఇందులో అవంతిక దస్సాని హీరోయిన్‌గా నటించారు. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ సినిమాను జూన్ 2న రిలీజ్ చేస్తున్నట్లు శుక్రవారం యూనిట్ ప్రకటించింది. సముద్రఖని, సునీల్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో కనిపించనున్న ఈ చిత్రానికి సంగీతం: మహతి స్వర సాగర్.

మర్డర్ మిస్టరీ


● అజయ్

అజయ్, జ్ఞానేశ్వరి, వివేక్ త్రివేది, ఊర్వశి పరదేశి, ప్రజ్ఞా నయన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ‘చక్ర వ్యూహం’. ‘ది ట్రాప్’ అనేది ఈ సినిమా ఉపశీర్షిక. చెట్కూరి మధుసూదన్ దర్శకత్వంలో సావిత్రి నిర్మించిన ఈ చిత్రం జూన్ 2 రిలీజ్ కానుంది. ‘‘మర్డర్ మిస్టరీ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులను అలరిస్తుంది’’ అన్నారు మధుసూదన్. శుభలేఖ సుధాకర్, రాజీవ్ కనకాల కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమాకు సంగీతం: భరత్ మంచిరాజు, సహనిర్మాతలు: వెంకటేశ్, అనూష, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు: జాస్తి అజయ్, చిలుక మహేశ్.

సూపర్ హీరో

అరవింద్ కృష్ణ సూపర్ హీరోగా నటిస్తోన్న చిత్రం ‘ఏ మాస్టర్ పీస్’. ‘శుక్ర, మాటరాని మౌనమిది’ వంటి వరుస హిట్స్ అందుకున్న సుకు పూర్వాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకాంత్ కండ్రాగుల నిర్మిస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ‘‘ఏ మాస్టర్ పీస్’ టైటిల్‌కు తగ్గట్టుగానే సూపర్ హీరో సినిమా. ఇప్పటి వరకూ వచ్చిన సూపర్ హీరోస్‌కు ఏ మాత్రం తీసిపోని విధంగా మా ఫస్ట్ లుక్ ఉంది. విభిన్నమైన పాత్రలతో ఆకట్టుకున్న అరవింద్ కృష్ణ సూపర్ హీరోగా ప్రేక్షకులను అలరిస్తారు. పెద్దలకు, పిల్లలకు నచ్చేలా ఈ సూపర్ హీరో పాత్రను డిజైన్ చేశాడు సుకు పూర్వాజ్’’ అన్నారు శ్రీకాంత్ కండ్రాగుల.


● అరవింద్ కృష్ణ

కొత్త సినిమా షురూ

సుడిగాలి సుధీర్ హీరోగా నాలుగో సినిమా ‘ఎస్ఎస్4’ (వర్కింగ్ టైటిల్) షురూ అయింది. ‘పాగల్’ ఫేమ్ నరేష్ కుప్పిలి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో దివ్య భారతి హీరోయిన్. లక్కీ మీడియా–మహా రాజా క్రియేషన్స్ బ్యానర్స్‌పై చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ల, బెక్కం వేణుగోపాల్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా పూజా కార్యక్రమానికి నిర్మాతలు డి. సురేశ్ బాబు, కేఎస్ రామారావు, సూర్యదేవర రాధాకృష్ణ, కేఎల్ దామోదర ప్రసాద్ అతిథులుగా హాజరయ్యారు. తొలి సీన్‌కి నిర్మాత పి. కిరణ్ కెమెరా స్విచ్చాన్ చేయగా, మరో నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు క్లాప్ కొట్టారు. ‘‘మంచి కథాంశంతో రూపొందుతున్న చిత్రం ఇది’’ అన్నారు చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ల, బెక్కం వేణుగోపాల్. ‘‘ఒక గంట కథ వినగానే ఒప్పుకున్న సుధీర్‌కి థ్యాంక్స్’’ అన్నారు నరేష్ కుప్పిలి. ఈ చిత్రానికి సంగీతం: లియోన్ జేమ్స్, కెమెరా: బాలాజీ సుబ్రహ్మణ్యం.


● దివ్య భారతి, సుడిగాలి సుధీర్, చదలవాడ శ్రీనివాసరావు



SAATCHI & SAATCHI

'వన్ స్టేషన్- వన్ ప్రొడక్ట్' ఔట్‌లెట్స్‌కు ఆదరణ

- తెలంగాణలో 18, ఏపీలో 34 రైల్వే స్టేషన్లలో ఔట్‌లెట్ల ఏర్పాటు

సాక్షి, న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా 'వోకల్ ఫర్ లోకల్'ను ప్రోత్సహించడం, స్థానిక, స్వదేశీ ఉత్ప త్తులకు మార్కెట్‌ను అందించడం, అట్టడుగు వర్గా లకు అదనపు ఆదాయ అవకాశాలను కల్పించే లక్ష్యాలతో భారతీయ రైల్వే ప్రారంభించిన 'వన్ స్టేషన్-వన్ ప్రొడక్ట్ '728 స్టేషన్లకు చేరుకుంది. ఇప్పటివరకు తెలంగాణలో 18, ఆంధ్రప్రదేశ్‌లో 34 రైల్వే స్టేషన్లలో 'వన్ స్టేషన్-వన్ ప్రొడక్ట్'ఔట్‌లె ట్స్‌ను ఏర్పాటు చేసినట్లు రైల్వే శాఖ శుక్రవారం ప్రకటించింది. తెలంగాణలో ఆదిలాబాద్, బాసర, బేగంపేట్, గద్వాల, హైదరాబాద్, కాచిగూడ, కామారెడ్డి, కాజీపేట్, ఖమ్మం, లింగంపల్లి, మహ బూబ్ నగర్, మహబూబాబాద్, మల్కాజ్‌గిరి, నల్లగొండ, నిజామాబాద్, సికింద్రాబాద్, సిర్పూర్ కాగజ్‌నగర్, వరంగల్ స్టేషన్లలో తెలంగాణ వంట కాలు, హోం మేడ్ పికిల్స్, హ్యాండ్ లూమ్స్, మిల్లెట్స్, జూట్- ఫైబర్ ఉత్పత్తులను అందుబా టులో ఉంచారు. రైల్వే శాఖ గతేడాది మార్చి 25న ఈ పథకాన్ని ప్రారంభించింది. ఈ నెల 1వ తేదీ నాటికి 21 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లోని ఔట్‌లెట్స్ ఏర్పాటు చేశామని రైల్వేశాఖ తెలిపింది.



ఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్‌కు గాలెంట్ వారియర్ అవార్డు



సాక్షి, హైదరాబాద్: దక్షిణ మధ్య రైల్వే ఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ సరళకు 'వార్దీ నహీ యే కాల్ హై' సిటిజన్స్ గాలెంట్ వారియర్ అవార్డు 2023తో పాటు నగదు పురస్కారం లభించింది. న్యూఢిల్లీలో డాక్టర్ అంబేద్కర్ ఇంట ర్నేషనల్ సెంటర్‌లో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా రూ.50,000/- పురస్కారం అందిం చారు. కానిస్టేబుల్ సరళ ప్రస్తుతం నిజామాబాద్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తి స్తున్నారు. రైలు ప్రయాణీకుల రక్ష ణలో సమయస్ఫూర్తితో వ్యవహరిం చిన తీరుకు గానూ ఆమెకు ఈ ప్రతి ష్టాత్మక అవార్డు లభించింది. గతేడాది మార్చి 9న దేవగిరి ఎక్స్‌ప్రెస్ ప్లాట్ ఫారమ్ పైకి వస్తుండగా, ఒక మహిళా ప్రయాణీకురాలు దిగడానికి ప్రయత్నిస్తూ బ్యాలెన్స్ తప్పి ప్లాట్‌ఫా రమ్ మధ్య ఉన్న గ్యాప్‌లో పడిపో యింది. దీనిని గమనించిన సరళ అప్రమత్తమై ఆమెను వేగంగా ప్లాట్ ఫారమ్‌పైకి వెనక్కి లాగి ప్రాణాన్ని కాపాడింది. అదేవిధంగా గతేడాది సెప్టెంబర్ 19న నిజామాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫారమ్‌కు, నడుస్తున్న రైలుకు మధ్య ఉన్న గ్యాప్‌లో పడిన ఓ మహిళను సరళ మరో కానిస్టేబుల్‌తో కలిసి రక్షించింది. ఇలా ఇద్దరు ప్రాణా లను కాపాడి ప్రతిష్ఠాత్మకమైన సిటిజన్స్ గాలంట్ వారియర్ అవా ర్డుకు ఎంపికైంది. ఈ సందర్భంగా సరళను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కుమార్ జైన్ అభినందించారు. సరళ తన విధి నిర్వహణలో సమయస్ఫూర్తి, చూపిన ధైర్యసాహసాలను ప్రశంసించారు.





Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.